MADRAS

GOVERNMENT ORIENTAL SERIES

No. CLX

యామున విజయ విలాసము

YĀMUNA VIJAYA VILASAMU

MADRAS
GOVERNMENT ORIENTAL SERIES

PUBLISHED UNDER THE AUTHORITY OF
THE GOVERNMENT OF MADRAS.

General Editor

T. Chandrasekharan, M.A., L.T.,

Curator, Government Oriental Manuscripts Library, Madras.

No. CLX

యామున విజయ విలాసము

YĀMUNA VIJAYA VILĀSAMU

OF

SARASAKAVI

CHIGULĪṚĒVULA VĒṄKATAKRISHNAMĀCHĀRYULU

Edited by

Sri **Gannavarapu Subbaramayya**, Vidvān.

Government Oriental Manuscripts Library

MADRAS

1958

Price Rs. 4·50

ముద్రితము :

రత్నం ముద్రాక్షరశాల

11, బద్రయ్యాన్ వీథి,

మద్రాసు-1.

INTRODUCTION

The Government of Madras took up for consideration the question of publication of the various manuscripts in different languages on subjects like Philosophy, Medicine, Science, etc., early in May 1948. Important Manuscripts' Libraries in the Madras Presidency were requested to send a list of unpublished manuscripts with them for favour of being considered by the Government for publication. The Honorary Secretary of the Tanjore Maharaja Serfoji's Saraswathi Mahal Library, Tanjore, alone complied with this request. This list as well as a similar list of unpublished manuscripts in the Government Oriental Manuscripts' Library, Madras, were carefully examined and a tentative selection of manuscripts suitable for publication was made. The Government in their Memorandum No. 34913/48-10, Education, dated 4th April, 1949, constituted an Expert Committee with the Curator of the Government Oriental Manuscripts' Library, Madras, as the Secretary, for the final selection of manuscripts suitable for printing and for estimating the cost of publication.

The following were the members of the Committee :—

1. Sri T. M. Narayanaswami Pillai, M.A., B.L.
2. ,, R. P. Sethu Pillai, B.A., B.L.
3. ,, C. M. Ramachandran Chettiar, B.A., B.L.
4. ,, R. Krishnamoorthy (*Kalki*).
5. Dr. N. Venkataramanayya, M.A., PH.D.
6. Sri M. Ramanuja Rao Naidu, M.A.
7. ,, V. Prabhakara Sastri.
8. ,, N. Venkata Rao, M.A.
9. ,, H. Sesha Ayyangar.
10. ,, Masti Venkatesa Ayyangar.
11. ,, M. Mariappa Bhat, M.A., L.T.
12. Dr. C. Achyuta Menon, B.A., PH.D.
13. ,, C. Kunhan Raja, M.A., D.PHIL.
14. ,, A. Sankaran, M.A., PH.D., L.T.
15. Sri Polakam Rama Sastri.
16. ,, S. K. Ramanatha Sastri

17. Dr. M. Abdul Huq, M.A., D.PHIL. (Oxon.)
18. Sri Afzul-ul-Ulama Hakim Khader Ahamed.
19. Sri P. D. Joshi.
20. ,, S. Gopalan, B.A., B.L.
21. ,, T. Chandrasekharan, M.A., L.T., Curator.

With the exception of Sri Masti Venkatesa Ayyangar, and Dr. C. Kunhan Raja, the above members continued to be members of the Expert Committee for 1950-51 also to which the following gentlemen were added in Government Memo. No. 7297-E/50-3, Education, dated 19th May, 1950, and Government Memo. No. 15875-E/50-4, Education, dated 7th September, 1950:—

1. Dr. A. Chidambaranatha Chettiar, M.A. PH.D.
2. Sri S. Govindarajulu, B.A., B.L., LL.B., Bar-at-Law.
3. Capt. G. Srinivasamoorthy, B.A., B.L., M.B. & C.M.
4. Dr. Muhammad Hussain Nainar, M.A., PH.D.
5. Sri T. V. Subba Rao, B.A., B.L.
6. Principal, College of Indigenous Medicine, Madras.

In Government Memorandum No. 18947-E/52-2, Education, dated 7th August, 1952, a few changes were made in the personnel of the Expert Committee.

The names of the following members were deleted:—

1. Sri V. Prabhakara Sastri.
2. Dr. C. Achyuta Menon.
3. ,, M. Abdul Huq.

The following gentlemen were included as members of the Expert Committee:—

1. Sri M. Somasekhara Sarma.
2. Dr. V. Raghavan, M.A., PH.D.
3. ,, R. Nagaraja Sarma, M.A., PH.D.
4. ,, S. Krishnan Nayar, M.A., PH.D.
5. Prof. S. A. W. Bukhari, M.A., L.T.

In G. O. Ms. No. 1819 Edn., dated 8-11-1955, the Government reconstituted the Expert Committee with the following members:—

SANSKRIT

1. Dr. A. Sankaran, M.A., Ph. D., L.T.
2. Sri P. S. Rama Sastri.

3. Dr. V. Raghavan, M.A., Ph. D.
4. ,, R. Nagaraja Sarma, M.A., Ph. D., L.T.
5. Sri K. Balasubramania Iyer, B.A., B.L., M.L.C.

TAMIL

6. Sri T. M. Narayanaswami Pillai, M.A., B.L., M.L.C.
7. ,, R. P. Sethu Pillai, B.A., B.L.
8. ,, C. M. Ramachandran Chettiar, B.A., B.L.,
9. ,, T. P. Meenakshi Sundaram Pillai, M.A., M.O.L.
10. Dr. A. Chidambaranatha Chettiar, M.A. Ph. D.
11. Sri N. T. Viswanathan, B.A., B.L.

KANNAḌA

12. Captain G. Srinivasamurthi, B.A., B.L., M.B. & C.M.
13. Sri M. Mariappa Bhat, M.A., L.T.
14. ,, H. Sesha Iyengar.

MALAYĀḶAM

15. Dr. S. Krishnan Nayar, M.A., Ph. D.

MARĀTHI

16. Sri P. D. Joshi.

ISLAMIC LANGUAGES

17. Professor S. A. W. Bukhari, M.A., L.T.
18. Dr. M. Abdul Huq. M.A., D. Phil (Oxon).
19. Sri S. M. Fazlullah, M.A., L.T.

OTHERS

20. Sri S. K. Ramanatha Sastri, Sanskrit & Malayālam.
21. ,, T. V. Subba Rao, B.A., B.L., Music in all languages.
22. The Principal, College of Indigenous Medicine, Madras-10. Medicine in all languages.
23. Sri S. Gopalan, B.A. B.L. Sanskrit, Tamil and Telugu.
24. T. Chandrasekharan, M.A., L.T., In all languages (Secretary of all the Committees).

The members of the Committee met at Madras and at Tanjore to examine the manuscripts and make a selection. The recommendations of the Committee were accepted by the Government and they decided to call these publications as the "MADRAS GOVERNMENT ORIENTAL SERIES," and appointed the Curator, Government Oriental Manuscripts Library, Madras, as the General Editor of the publications under this series.

The following manuscripts were taken up for publication till now :—

"A" FROM THE GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY, MADRAS.

TAMIL

1. Kappal Śāttiram.
2. Anubhava Vaiddiya Muṟai. Vols. I and II
3. Āttānakōlāhalam.
4. Upadēśa Kāṇḍam.
5. Cōlaṉ Pūrva Paṭṭayam.
6. Śivajñāna Dīpam.
7. Daṭcaṉāyaṉār Vaiddiya Aṭṭavaṇai.
8. Vaiddiya-k-Kaḷañciyam.
9. Anubhava Vaiddiya Muṟai, Vol. III.
10. Saptariṣināḍi, Vol. I, Meṣa Lagnam.
11. Karnāṭakarājākkaḷ Savistāra Carittiram.
12. Bharata Siddhāntam.
13. Piḷḷai-p-piṇivākaṭam Vol. I.
14. Anubhava Vaiddiyam, Vol. IV.
15. Māṭṭuvākaṭam.
16. Saptariṣināḍi, Vol. II—Viruṣabha Lagnam.
17. South Indian Temple Inscriptions Vol. I
18. South Indian Temple Inscriptions Vol. II.
19. Saptariṣināḍi, Vol III, Mithuna Lagnam.
20. Piḷḷai-p-piṇi vākaṭam (on infantile diseases), Vol. II.
21. Saptariṣināḍi, Vol. IV, Kaṭaka Lagnam.
22. Pērūr-k-Kōvai.

23. Siddhāntaviḷakkam.
24. Sāmudrikalakṣaṇam.
25. Ānandaraṅgan-Kōvai.
26. South Indian Temple Inscriptions, Vol. III, Part I.
27. Saptariṣināḍi, Vol. V, (Simha Lagnam).
28. Māghasnāna Purāṇa Ammānai.
29. Kōlācala Stalapurāṇam.
30. Dina Kavitai.
31. South Indian Temple Inscriptions, Vol. III. Part II.

SANSKRIT

1. Viṣanārāyaṇīyam (Tantrasārasaṅgraha).
2. Bhārgava Nāḍikā.
3. Hariharacaturaṅgam.
4. Brahmasūtravṛtti—Mitākṣarā.
5. Nyāyasiddhānta Tattvāmṛtam.
6. Ārogyacintāmaṇi.
7. Tattvasāra with Ratnasāriṇi.
8. Sūtrārthāmṛta Laharī.
9. (*a*) Ratnadīpikā.
   (*b*) Ratnaśāstram.
10. Devakeraḷam—Candrakalā Nāḍi, Vol. I
11. Pātañjala yogasūtra bhāṣya vivaraṇa by Śrī Śaṅkarācārya.
12. Nyāyaratnam with the commentary Dyutimālikā.
13. Cikitsātilakam.
14. Nṛttaratnāvali.
15. Daivajñābharaṇam.
16. Ābhoga—Kalpatāru-Vyākhyā.
17. Aumāpatam.
18. Mahābhāskarīyam.
19. Devakeraḷam—Candrakalā Nāḍi, Vol. II.
20. Nayadyumaṇi.
21. Bhāvabodha—Tattvaprakāśikā-vyākhyā.

TELUGU

1. Auṣadhayōgamulu.
2. Vaidyanighaṇṭuvu.
3. Dhanurvidyā Vilāsamu.

4. Yōgadarśanaviṣayamu.
5. Khaḍgalakṣaṇaśirōmaṇi.
6. Śaivācārasaṅgrahamu.
7. Anubhavavaidyamu.
8. Abhinayadarpaṇamu.
9. Brahmavidyāsudhārṇavamu.
10. Rāgatāḷacintāmaṇi.
11. Vaidyacintāmaṇi.
12. Kumārarāmuni Kathā.
13. Kāṭamrāju Kathā.
14. Śārīramu.
15. Bharatasārasaṅgraha.
16. Bobbiliyuddhakathā
17. Haidarcaritramu.
18. Āryabhaṭīya Vyākhya.

MALAYĀḶAM

1. Garbha Cikitsā.
2. (a) Vāstulakṣaṇam.
   (b) Śilpaviṣayam.
3. Mahāsāram.
4. Kaṇakkusāram.
5. Kriyākramam.
6. Kaṇakkusāram (Bālaprabōdham).
7. Aśvacikitsā.
8. Phalasārasamuccayam.
9. Kiḷivaṇḍusamvādam.
10. Advaita Vēdāntam.
11. Bārhaspatyasūtra with Malayāḷam commentary.
12. Karaṇapaddhati.
13. Vidyāmādhavīyam.
14. Sarvasādhāraṇa Cikitsā.
15. Viṣacikitsā and Viṣappāṭṭusāram.
16. Jñānapīyūṣam.
17. Vētāḷapañcavimśati.
18. Yudhiṣṭhiravijayam.
19. Kathakaḷi Mañjari.
20. Vaidyagrantham.

KANNAḌA

1. Lōkōpakāram.
2. Raṭṭamatam.
3. Aśvaśāstram.
4. Vividhavaidyaviṣayagaḷu.
5. Saṅgītaratnākara.
6. Sūpaśāstra.
7. Vaidyasārasaṅgraham, Vol. I.
8. Sadgururahasyam.
9. Vaidyasārasaṅgraham, Vol. II.
10. Manmathavijaya.
11. Abhidhānaratnamālā.
12. Vyavahāragaṇita.
13. Jīvasambōdhanam.
14. Kāmandaka Nīti Sāra.

ISLAMIC LANGUAGES

PERSIAN

1. Jami-Al-Ashya.
2. Tibb-E-Faridi.
3. Tahqiq-Al-Buhran.
4. Safinat-Al-Najat.
6. Baharistan Sukhan.
7. Nuskha-e-Shajahani.
8. Tuhfa-e-Khani.
9. Ruqa'at-e-Wālājāhi.

ARABIC

1. Shawakil-Ul-Hur.

"B" FROM THE TANJORE MAHARAJA SERFOJI'S SARASWATHY MAHAL LIBRARY, TANJORE.

TAMIL

1. Śarabhendra Vaiddiya Murai (Diabetes).
2. Do. (Eyes).
3. Do. (Anaemia).
4. Do. (Śvāsakāśam).

5. Agastiyar 2000.
6. Koṅkaṉarśarkku Vaippu.
7. Tiruccirrambalakkōvaiyār with Padavurai.
8. Tāḷasamudram.
9. Bharatanāṭyam.
10. (*a*) Pāṇḍikēḷi Vilāsa Nāṭakam.
 (*b*) Purūravacakravarti Nāṭakam.
 (*c*) Madanasundaravilāsanāṭakam.
11. Percy Macqueen's Collection of Folklore in the Madras University Library.
12. Rāmaiyan Ammānai.

TELUGU

1. Kāmandakanītisāramu.
2. Tāladaśāprāṇapradīpikā.
3. Raghunātha Nāyakābhyudayamu.
4. Rājagōpāla Vilāsamu.
5. Rāmāyaṇamu by Kaṭṭa Varadarāju.

MAHRĀTHI

1. Nāṭyaśāstra Saṅgraha.
2. (*a*) Book of Knowledge.
 (*b*) Folk Songs.
 (*c*) Dora Darun Veṇi Paddhati.
 (*d*) Aśvasa Caṭula Dumaṇi.
3. (*a*) Pratāpasiṁhendra Vijaya Prabandha.
 (*b*) Sarabhendra Tīrthāvali.
 (*c*) Lāvaṇi.
4. Devendra Kuravañji.
5. Bhakta Vilāsa.
6. Śloka Baddha Rāmāyaṇa.

SANSKRIT

1. Aśvaśāstra with Tricolour illustrations.
2. Rājamṛgāṅka.
3. Ānandakandam.
4. Āyurvedamahodadhi.
5. Gīta Govinda Abhinaya.

6. (a) Colacampū.
 (b) Sahendra Vilāsa.
7. Dharmākūtam-Sundra Kāṇda.
8. Jātakasāra.
9. Viṣṇnutattvanirṇaya Vyākhyā.
10. Saṅgīta Darpaṇa.

The Government in their G. O. Ms. No. 1820, Education, dated 4th August 1952, sanctioned a grant of Rs. 9,000 to the Dr. V. Swaminatha Aiyar's Tamil Library, Adyar, towards the publication of the following manuscript as part of the "Madras Government Oriental Series":—

1. Tiruvācaka Vyākhyānam.
2. Mahābhārata Cūḍāmaṇi.

It is hoped that the publication of most of the important manuscripts will be completed within the next few years.

Some of the manuscripts taken up for publication are represented by single copies in the library and consequently the mistakes that are found in them could not be corrected by camparing them with other copies. The editors have, however, tried their best to suggest correct readings. The wrong readings are given in round brackets. When different readings are found, they have been given in the foot-notes except in the case of a few books in which the correct readings have been given in the foot-note or incorporated in the text itself.

The Government of Madras have to be thanked for financing the entire scheme of publication although there is a drive for economy in all the departments. My thanks are due to the members of the Expert Committee who spared no pains in selecting the manuscripts for publication. I have also to thank the various editors, who are experts in their own field, for readily consenting to edit the manuscripts and see them through the Press. The various Presses that have co-operated in printing the manuscripts in the best manner possible also deserve my thanks for the patience exhibited by them in carrying out the corrections made in the proofs.

The present edition of YĀMUNA VIJAYA VILASAMU is based on a single paper manuscript preserved in the Government Oriental Manuscripts Library, Madras, bearing R. No. 589. This manuscript was transcribed in the year 1919-20 from a manuscript of M. R. Ry. Mānavalli Rāmakrṣna Kavi Garu, M.A., of Madras.

It is of the size 10$\frac{3}{4}$ x 9$\frac{3}{4}$ inches and contains 208 pages.

Govt. Oriental Manuscripts Library, MADRAS-5,
2—4—1958.

T. CHANDRASEKHARAN,
General Editor.

యామున విజయ విలాసము

పీఠిక

యామున విజయ విలాసము ప్రాచీనులగు సుప్రసిద్ధ వైష్ణవ మతాచార్య పురుషులలో నొక్కఁడయిన యామునాచార్యులయొక్క వైభవము నభివర్ణించు ప్రబంధము. ఈ ప్రబంధమునకుఁ బ్రసక్తములైన విషయాదుల వివరములను దెలుపుటకుఁ బూర్వము, వైష్ణవమతమును, దాని నుజ్జీవింపఁజేసిన యాళ్వారులను, దానిని బ్రచారమునకుఁ దెచ్చి సుప్రతిష్ఠితము గావించిన యాద్యులగు నాచార్యపురుషులను గూర్చి యొకింత పరిచయము గలిగించు టావశ్యకము, ప్రసక్తము నగును.

వైష్ణవ మతము - దాని యుత్పత్తి :

భారతీయులు భగవద్భక్తి పరాయణులు. వారి యైహికాముష్మిక వ్యాపారములు భగవదిచ్ఛాధీనములని వారి గాఢవిశ్వాసము. అనిష్టనిరాసమును, ఇష్టావాప్తిని వాంఛించుచు వారు భగవంతునికి స్వాభిమతములగు నామరూపభేదములు కల్పించి తదారాధనము నొనరించుచుందురు. ఈ ప్రక్రియ మూలకముగా భగవంతునికి శివవిష్ణ్వాది నామములనేక మేర్పడినవి. అట్లు భిన్న భిన్న నామరూప విలక్షణ విశిష్టుఁడైన భగవంతు నారాధించుటకు భిన్న భిన్న విధానములును కల్పితములైనవి. ఈ విధానములే మతములను పేరఁ బరఁగినవి. ఇట్టి మతము లెన్నియో భారతదేశమున మొలకెత్తి చెట్టుకట్టి వేరు నాటుకొని పోయినవి. వానియందుఁ బ్రధానములైన మతములలో నొకటి వైష్ణవము. సృష్టిస్థితిలయ కార్యనిర్వాహకులుగా భావింపఁబడిన భగవంతుని త్రిమూర్తులగు

బ్రహ్మ విష్ణు మహేశ్వరులలో రక్షణభరణాది కార్యములచేఁ జరాచర ప్రపంచస్థితిని నిర్వహించు విష్ణుదేవుఁడు 'సమస్తకల్యాణగుణ పరిపూర్ణుఁడు, ఆర్తత్రాణ పరాయణుఁడు, దయా సముద్రుఁడు, సులభప్రాప్యుఁడు; ఆయనకంటెఁ బరమైనదైవ మన్యము లేదు' అను గాఢ విశ్వాసమే వైష్ణవమతము నుత్పత్తికి మూలకారణము. ఇట్టి విశ్వాసముతో ననన్యశరణ్యముగా విష్ణుదేవు నారాధించి ధన్యులైన భక్తాగ్రేసరులు ప్రహ్లాదాదులు పరస్సహస్రముగాఁ బురాణేతిహాసాదులందుఁ బరికీర్తింపఁబడి యున్నారు గదా!

ఆళ్వారులు :

ప్రహ్లాదాదులను బోలిన పరమభక్తశిఖామణులు చరిత్రప్రసిద్ధులు ననేకులు కలరు. వారిలో విష్ణుదేవుని యనంతమహిమలను బహుభంగులఁ గొనియాడుచు ద్రావిడ భాషలో గానముచేసి ముక్తిపదము నందిన ముగ్ధభక్తులు కొందఱు ప్రఖ్యాతి గాంచిరి. వారు నానాఁటికి క్షీణించుచుండిన విష్ణుతత్త్వము నుజ్జీవింపఁ జేసి దానిని స్థిరముగా నెలకొనఁ జేయుటకై విష్ణుదేవు నాదేశమునఁ దదీయ శంఖచక్రాద్యాయుధములయు, శ్రీవత్సాదులయు, తదనుచరులగు ననంత గరుడ విష్వక్సేనాదులయు నంశముల నుదయించినట్లు ప్రాచీన గ్రంథములు పేర్కొనుచున్నవి. వారి కాళ్వారులను నామము ప్రసిద్ధమైనది. ఈ యాళ్వారులు పదుగురని యొక మతము; పండ్రెండుగురని యింకొక మతము. వీరు :—
1. పొయ్‌గై యాళ్వార్, 2. బూతత్తాళ్వార్, 3. పేయాళ్వార్, 4. తిరుమళిశై యాళ్వార్, 5. నమ్మాళ్వార్, 6 కులశేఖరాళ్వార్ 7. పెరియాళ్వార్, 8. తొండరడిప్పొడియాళ్వార్, 9. తిరుమంగై యాళ్వార్, 10. తిరుప్పాణాళ్వార్. వీరు పదుగురును, వీరితో నమ్మాళ్వార్ శిష్యుఁడు 11. మధురకవి యాళ్వారును, పెరియాళ్వార్ పెంపుడు కూఁతురు 12. ఆండాళును కలిసి ఆళ్వారులు పండ్రెండుగు రగుచున్నారు.

ఆళ్వారుల వివరములు[1] :

1. పొయ్‌గై యాళ్వార్ :

సంస్కృతమున సరోముని, కాసారముని యని యితని నామములు. ఇతఁడు విష్ణుదేవుని శంఖమగు పాంచజన్యము సంశమునఁ గాంచీపురమం దొక సరోవరములోని పద్మమున జన్మించెను.

2. బూతత్తాళ్వార్ :

భూతయోగి యని ఇతని సంస్కృతనామము. విష్ణుదేవుని గదయగు కౌమోదకి యంశమున కడన్మల్లై (మహాబలి) పురమునందు మాధవీపుష్పముననుండి యితఁడు జననమందెను.

3. పేయాళ్వార్ :

ఇతనిని సంస్కృతమున మహాయోగి యందురు. విష్ణుదేవుని ఖడ్గమగు నందకము వంశమున మైలైపురము (మయూరపురము - మైలాపూరు) నందుఁ గైరవమున నితఁడు పుట్టువు గాంచెను.

4. తిరుమళిశై యాళ్వార్ :

భక్తిసారుఁడు, అక్షుపాదుఁడు అనునవి యితని సంస్కృత నామములు. ఇతఁడు విష్ణుదేవుని చక్రమగు సుదర్శనమునంశమున భృగు మహర్షి వీర్యమువలన తిరుమళిశై (మహీసారపురము) యందు జననమందెను. తిరుమళిశై మదరాసుకుఁ బడుమటఁ బదునాఱుమైళ్ల దూరమున నున్నది.

5. నమ్మాళ్వార్ :

శఠకోపయతి, పరాంకుశుఁడు, వకుళభూషణుఁడు - వకుళాభరణుఁడు, శఠారి అనునవి యితని సంస్కృతనామములు. కారిమారన్ అనునది నమ్మాళ్వారు ద్రావిడ నామము. ఇతఁడు విష్ణుదేవుని సేనాపతి

---

1. ఈవివరములను తెలిసికొనుటకు టి. ఏ. గోపీనాథరావుగారి **Sri Subrahmanya Ayyar Lectures on the History of Srivaishnavism** అను పుస్తక ముపకరించినది.

యగు విష్వక్సేను నంశమునఁ దిరునగరి (తిరుక్కురుకూర్, ఆళ్వార్ తిరునగరి, శ్రీపురము, కురుకాపురము అనునవి దీని నామాంతరములు) యందు బ్రాహ్మణ కుటుంబములో జన్మించెను. ఆళ్వార్ తిరునగరి తిరునల్వేలి జిల్లాలో నున్నది.

6. కులశేఖరాళ్వార్ :

ఈ కులశేఖరాళ్వారు విష్ణుదేవుని కౌస్తుభము నంశమున కేరళదేశములో మలబారుతీరమునందలి కొల్లినగరమున (తిరువంజికళం) జనియించెను. ఇతఁడు క్షత్రియకులసంజాతుఁడు. కొల్లికావలన్ (కొల్లి - కేరళ - రాజు), కూడల్ నాయకన్ (మధురాధిపతి - పాండ్యరాజు), కోళికోన్ (ఉఱైయూరు - చోళ - ప్రభువు) అనియు నితఁడు పేర్కొనఁబడెను.

7. పెరియాళ్వార్ :

సంస్కృతమున నితఁడు భట్టనాథుఁడు, విష్ణుచిత్తుఁడు అను పేరులతో వెలసెను. విష్ణుదేవుని వాహనమగు గరుడుని యంశమున నితఁడు శ్రీవిల్లిపుత్తూరు (ధన్విపురము) లో జన్మించెను. ఇతఁడు బ్రాహ్మణుఁడు.

8. తిరుప్పాణాళ్వార్ :

యోగివాహుఁ డనునది యితని సంస్కృతనామము. విష్ణుదేవుని లాంఛనమగు శ్రీవత్సము నంశమున ఉఱైయూరు (నిచుళాపురము) లో పాణార్ జాతియం దితఁ డుద్భవించెను.

9. తిరుమంగైయాళ్వార్ :

పరకాలుఁడు, షట్కృతి, చతుష్కవి, కలివైరి అను సంస్కృత నామములతో నితఁడు పేర్కొనఁబడెను. విష్ణుదేవుని కార్ముకమగు శార్ఙ్గము నంశమున, తిరుక్కుఱైయలూరులో, చతుర్థజాతియం దితఁడు పుట్టెను. ఇతనికిఁ దలిదండ్రులు పెట్టినపేరు నీలవర్ణుఁడు. ఇతఁడు చోరవృత్తి నవలంబించెను.

10. తొండరడిప్పొడియాళ్వార్ :

సంస్కృతమున నితఁడు విప్రనారాయణుఁడు, భక్తాంఘ్రిరేణువు అను పేరులతోఁ బ్రసిద్ధిగాంచెను. విష్ణుదేవుని వనమాలయగు వైజయంతి యంశమున నితఁడు మండంగుడి యను గ్రామములో బ్రాహ్మణ జాతియందు జన్మించెను.

11. మధురకవియాళ్వార్ :

ఈ మధురకవి నమ్మాళ్వారు ప్రియశిష్యుఁడు. కుముద గణేశాంశమున, తిరుక్కోళూ (పలూ) రను ప్రదేశమునందు, బ్రాహ్మణకుటుంబమున నితఁ డుద్భవించెను.

12. ఆండాళ్ :

గోద, ఆముక్తమాల్యద యని యీమె సంస్కృతమునఁ బేర్కొనఁబడెను. చూడికొడుత్తనాచ్చియార్, నాచ్చియార్ అనునవి యీమె ద్రావిడనామాంతరములు. భూదేవి యంశమున జననమొందిన యీమె పెరియాళ్వారునకుఁ దులసీవనములో దొరకినది.

ఈ యాళ్వారులు భక్తిపరవశులై విష్ణుదేవుని మహామహిమ ననంతవిధములఁ గొండాడిరి. వీరి కొండాటవాక్కులు వేలకొలఁది గేయముల రూపమున వెలువడినవి. ఆ గేయముల సముదాయమునకు నాలాయిర దివ్యప్రబంధమను పేరు వెలసినది. వీ రతిపురాతను లను నైతిహ్యమున్నను, చరిత్రకాలమువారని చరిత్రపరిశోధకులచే నిర్ణయింపఁబడినారు. ఈ నిర్ణయము ననుసరించి వీరికాలము క్రీ. శ. 7-9 శతాబ్దముల నడిమిదై యుండును. ఈ యాళ్వారుల యర్చారూపములు విష్ణుదేవాలయములలో నెలకొని నియమితకాలములందు పూజాపురస్కారాదులను నేఁటికిని బొందుచున్నవి.

ఆచార్యపురుషులు :

కాలక్రమమున వైష్ణవ మతవ్యాప్తికి భక్తిమార్గముకాక జ్ఞానమార్గ మావశ్యకమైనది. ఆ మార్గమున వైష్ణవమతమును బెంపొందించి

ప్రచారముచేసిన మహానుభావు లాచార్యులను నామములతోఁ బ్రఖ్యాతులైరి. ఆ మార్గమును దొలుతఁ బ్రతిపాదించిన యాచార్యపురుషుఁడు నాథముని. దానిని బెంపొందించిన మహనీయుఁడాతని పౌత్రుఁడు యామునాచార్యుఁడు. తరువాత దానినే విశిష్టాద్వైత వేదాంత మను పేర విపులీకరించి వ్యాపింపఁజేసిన మహానుభావుఁడు శ్రీరామానుజాచార్యులు. రామానుజాచార్యులు ఇంచుమించుగ క్రీ. శ. 1050 సంవత్సరముల ప్రాంతమునఁ బరమపదమును గాంచినట్లు చరిత్రకారులు పేర్కొనుచున్నారు. యామునాచార్యులు శ్రీ రామానుజాచార్యుల పూర్వవయస్సున జీవించి యుండినట్లు చరిత్రకారులు నిర్ణయించిరి. కాఁగా, యామునాచార్యులు పదియవ శతాబ్దియం దుండినవాఁడని తేలుచున్నది. వీరిలో నాథముని విష్వక్సేను నాద్యభృత్యుఁడగు గజాననుని యంశముననను, యామునాచార్యుఁడు విష్ణుదేవుని సింహాసనాంశముననను, శ్రీ రామానుజాచార్యు లనంతుని యంశముననను జననమందినట్లు ప్రాచీనైతిహ్యములు ప్రసిద్ధములు.

ఆళ్వారుల చరిత్రములు :

ఆళ్వారుల చరిత్రముల నభివర్ణించు గ్రంథము లనేకము సంస్కృతాంధ్ర ద్రావిడభాషలయందుఁ గలవు. అవి యాళ్వారుల చరిత్రములతో పాటు నాథముని యామున రామానుజాచార్యాదుల చరిత్రములను వర్ణించుచున్నవి. వానిలో ముఖ్యములు సంస్కృతాంధ్ర ద్రావిడభాషలలోనివి కొన్ని :.

1. దివ్యసూరి చరిత్రము :

అట్టి గ్రంథములలోఁ బ్రాచీనము, ప్రామాణికము నైనది దివ్యసూరి చరితము. ఇది పదునెనిమిది సర్గలు కల సంస్కృతకావ్యము. దీనిని గరుడవాహన పండితుఁడు రచించెను. ఇతఁడు కవియేకాక గొప్ప వైద్యుఁడు ; తాను శ్రీరంగాధి పారోగ్యశాలా వల్లభుఁడనియు, కవి వైద్యపురందరుఁ డనియు గ్రంథాంత గద్యమునఁ జెప్పికొనెను. మఱియు,

ఆరోగ్యోపపద మథాకలయ్య శాలాం
శ్రీధన్వంతరి హరిధామ తచ్చకార,
రంగేం దోస్స గరుడవాహభట్టక్ల్ప్తం
పథ్యా యానుదిన మదాపయ త్కషాయమ్.
[స. 17. శ్లో. 87]

అను నీ శ్లోకమువలన నితనిచేత శ్రీ రామానుజాచార్యులు రంగేశునికి వైద్యము చేయించినట్లు స్పష్టమగుచున్నది. ఈ గ్రంథమున నాళ్వారుల చరిత్రములును, నాథ, యామున, రామానుజుల చరిత్రములును వర్ణితములైనవి. ఇది ముద్రితము.

2. పరమయోగి విలాసము :

ఈ పేరుతో రెండు తెలుఁగు రచనము లున్నవి. అందు మొదటి దష్టాశ్వాస పరిమితము, సరసరచనము నైన ద్విపదకావ్యము. దీనిని దాళ్లపాక తిరువెంగళనాథుఁడు రచించెను. ఇతఁడు క్రీ. శ. 1550 ప్రాంతమువాఁడుగాఁ బేర్కొనఁబడెను. దివ్యసూరి చరితమునందువలెనే యిందును ఆళ్వారుల చరిత్రములతో పాటుగా నాచార్యులచరిత్రములు నభివర్ణింపఁబడినవి.

రెండవది పద్యరచనము ; పంచాశ్వాస పరిమితము. దీనిని సిద్ధరాజు తిమ్మభూపాలుఁడు రచించెను. ఇతఁడును ఇంచుమించుగఁ దాళ్లపాక తిరువెంగళనాథుని కాలమువాఁడే యగునఁట. పై ద్విపద రచనమునందువలెనే యిందును ఆళ్వారులయు, ఆచార్యులయు చరిత్రములు వర్ణితములైనవి. ఈ రెండుగ్రంథములును ముద్రితములేకాని ఇపుడు రెండును లభింపవు.

3. ఆచార్యసూక్తి ముక్తావళి :

ఇది పద్యరచనము ; వరుసగా నాఱు, పండ్రెండు, ఆఱు ఉల్లాసములు గల పూర్వ మధ్యోత్తర భాగములతో నొప్పు పెద్ద గ్రంథము. దీనిని నంబూరి కేశవాచార్యులు రచించెను. ఇతఁ డర్వాచీనుఁడు ; ప్రాయశః పందొమ్మిదవ శతాబ్దివాఁడయియుండునని యందురు. మీఁదఁ

చేర్కొనిన గ్రంథములలోవలె నాళ్వారాదుల వైభవములే కాక వేదాంత దేశికులవఱకుఁ గల యాచార్యపురుషుల వైభవములును విరివిగా నిందు వర్ణింపఁబడినవి. ఇది ముద్రితము.

యామునాచార్య చరిత్రలు :

సాముదాయికముగఁ గాక కేవలము యామునాచార్యుల చరిత్రను వర్ణించు గ్రంథములును గొన్ని గలవు. వానిలో నొకటి:

1. యామునాచార్య చరిత్రమ్ :

ఇది అముద్రితమగు చిన్న సంస్కృతకావ్యము. ఇందుఁ 149 వివిధ విధ వృత్తములు గల ప్రథమోచ్ఛ్వాసము మాత్ర మున్నది. యామునాచార్యుఁడు పుట్టినప్పటినుండి విద్వజ్జన కోలాహలుని జయించు వృత్తము ప్రధానముగా, అధికముగా, ఆయన శ్రీరంగమునకుఁ బోయి తురీయాశ్రమమును స్వీకరించునప్పటివఱకుఁ గల వృత్తాంత మిందు వర్ణితమైనది. దీనితాళపత్రప్రతి మదరాసుప్రభుత్వపు ప్రాచ్యలిఖిత పుస్తక భాండారమున నున్నది[1]. దీనిని మాద్గల్యగోత్రుఁడు నృసింహాచార్యుఁడు రచించెను. గ్రంథారంభము :

శ్రీరామచంద్రం హృదయే నిధాయ
        శ్రీ యామునాచార్య చరిత్ర మద్య,
వదామి గీర్వాణ గిరా ....
        .... ప్రసన్నాః

అతుల యుక్తినిధాన వరాననః
        కృత మతాంతర వాది నివారణః,
సితయశో .... గాననో
        విజయ తేస్మ గురు ర్భువి యామునః.

విపశ్చిజ్జన కోలాహలాభిధానం స పండితమ్,
జిగాయ సప్తమే వర్షే చోళ భూపాల సంసది.[2]

---

1. ఈ తాళపత్రప్రతి సంఖ్య 13594 L.

2. ఈ శ్లోకమువలన యామునుఁడు తన యేడవసంవత్సరమున విద్వజ్జన కోలాహలుని జయించినట్లు స్పష్టమగుచున్నది.

ఇత్యైతిహ్యం సమాకర్ణ్య సనకాది మునీశ్వరాః,
నైమిశాఖ్యే వనే సమ్య గ్బభుత్సాం ప్రతిపేదిరే.

కదాచి దాసన్న మవేక్ష్య సూతం
        గురుం చ తే ప్రాహు రముష్య వృత్తమ్,
జిజ్ఞాసమానాః కథ మేన మేష
        జిగాయ నో బ్రూహి గురో త్వమేవ.

అంత్యభాగము :

ఏవ ముక్తవతి సూతమహర్షౌ
        శౌనకాది మునయః పున రూచుః,
యామునార్యయతివర్తన మద్య
        ప్రస్ఫుటం వద గుహూత్తమ న స్త్వమ్.

శ్రీయామునార్యచరితం శ్రుణుయా ద్యో నరోఽనఘః,
ఇహ లోకే జయం విందన్ పరలోకే మహీయతే.

శ్రీమాద్గల్యసగోత్రేణ నృసింహార్యేణ నిర్మితే,
యామునాచార్య చారిత్రే చోచ్ఛ్వాసః ప్రథమోఽభవత్.

ఇది యసమగ్రముగాఁ జూపట్టుచున్నది.

విద్వజ్జనకోలాహలుఁడు యామునాచార్యునకు వ్రాసి పంపిన శ్లోకము :

సమస్తశాస్త్రేషు విశారదోఽహం
        ప్రతారణే చాతి విశారదశ్చ,
సుధీః పరేషా మితి వావదూకో
        వనా వముష్యా మితి మే న తుల్యః.

యామునాచార్యుఁడు వ్రాసిపంపిన శ్లోకము :

ఈశ్వరముని తనయోఽహం
        మాయావాది ప్రసంగతూలాగ్నిః,
శ్రీయామునార్యవర్యో
        జయామి సర్వాన్ మమ కః ప్రతివాదీ విద్వాన్. (?)

యామునాచార్యుని చీటిని గాంచిన కోలాహలుని చేష్టిత మిట్లు వర్ణింపఁబడినది:

చీటీస్థితం బిరుదపద్య మవేక్ష్య విద్వ
　　త్కోలాహలః కపిరి వానల మాస్పృశన్ సః,
పద్యాభ్యాం ననర్త నృపతే రపి తాం ప్రదాయ
　　ప్రోవాచ వాచ మవమాన విదీర్ణహృత్సన్.

రాజసభకుఁ జనుచున్న యామునుని వీక్షించి పురస్త్రీ లిట్లనుకొనిరి:

అయమ ప్యనివృత్త శైశవః
　　ప్రవయాః సోఽప్యపటూక్తి రప్యసౌ,
సతు వాదిసమాజ భీకరః
　　కథ మాశ్వేష గిరా జయేచ్ఛ తమ్.

2. యామునాచార్య చరిత్రము[1] :

ఇది తెలుఁగు పద్యకావ్యము. 1882-వ సంవత్సరమున ముద్రితమయినది. దీని ముద్రితప్రతి మద్రాసు రికార్డు ఆఫీసులో నున్నది. దీనిని సింగరాచార్యుఁడు రచించెను.

కథారంభము:

వ. శ్రీ యామునాచార్య చరిత్రంబను మహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

గ్రంథాంతము:

కం. అని సూతుఁడు తెల్పిన ముని
　జనములు శ్రీయామునార్యు చరితము విని యో
　యనఘాత్మ, యవలి వర్తన
　మును జెప్పు మనంగ సూతముని యిట్లనియెఁ.

1. ఈ పుస్తకమునుగూర్చిన వివరములు శ్రీ డాక్టరు నేలటూరి వెంకటరమణయ్యగారి యనన్య సుహృద్భావమువలన లభించినవి.

గద్య: ఇది శ్రీవత్ససగోత్ర, శ్రీరంగార్యపుత్ర సింగనాచార్యప్రణీతంబైన యామునాచార్యచరిత్రమునందుఁ బ్రథమాశ్వాసము.

మీఁది గ్రంథాద్యంత భాగములనుబట్టి యిది యసమగ్రమని తేలుచున్నది. ఇందు యామునునిజననము మొదలుకొని ఆయన రామమిశ్రుని వెంట శ్రీరంగమునకుఁ బోయి శ్రీరఁగనాథుని సేవించి విరక్తుఁడగు వఱకుఁగల కథ వర్ణితమైనది. అనంతర వృత్తాంతముగల యావలి గ్రంథభాగ ముత్సన్న మయ్యెనేమో!

యామునచరిత్ర మిట్లు ప్రత్యేక గ్రంథములుగ వెలసి యుండుటయే కాక, గ్రంథాంతర్భాగముగఁగూడ వర్ణితమైనది. విష్ణుభక్తాగ్రేసరుఁడగు శ్రీకృష్ణదేవరాయలు తాను రచించిన ఆముక్తమాల్యదయందు, విష్ణుచిత్తుసికథాభివర్ణనమున కనుబంధముగా యామునుని చరిత్రమును వర్ణించియున్నాఁడు. కాని, యా వర్ణనము తీరు వేఱు. అందలి యామునుఁడు జయించినది తన మూఁడు మాటలను ఖండింపఁజాలని రాజపురోహితునిఁగాదు; ఆనాఁడు తీవ్రప్రచారముననుండిన వెఱ్ఱి శైవమతమును, తత్ప్రచారకులగు పాషండులను. తత్పూర్వపు యామున చరిత్రములలోని రాజపురోహితపరాజయపద్ధతి యామునాచార్యుని పూజ్యతకు న్యూనత నాపాదింపఁజేయునని భావించి రాయలు దాని నట్లు మార్చియుండును. ఒండె, ఆయన వీరవైష్ణవుఁడు కావున నట్లు శైవమతఖండనమును గావించియుండును.

గురుపరంపరా ప్రభావము:

తమిళభాషయందు రచియింపఁబడిన గ్రంథములలో నిది యొకటి. దీనిని పిన్ బ్ఴగియ పెరుమాళ్ జీయరు [1]మణిప్రవాళరూపమున రచియించెను. గీర్వాణభాషయం దీయనను పశ్చాత్ సుందరుఁ డందురు. ఇతఁడు

1. సంస్కృతశబ్దభూయిష్ఠమైన తమిళ రచనమునకు మణిప్రవాళమని పేరు.

ప్రాచీనుఁడు - బహుశః పదునాల్గవశతాబ్దివాఁడు - కావచ్చును. ఇందును ఆళ్వారులయు, ఆచార్యులయు చరిత్రములు వర్ణితములైనవి. ప్రచార బాహుళ్యము గలిగియున్న యీ గ్రంథమునందు వర్ణింపఁబడిన యామునాచార్యుల చరిత్రమున కందే ప్రకారాంతర మొండధో జ్ఞాపికా రూపమునఁ గూర్పఁబడియున్నది.

మీఁదఁ బేర్కొనిన దివ్యసూరిచరిత్రాది గ్రంథములలో వర్ణితమైన యామునచరిత్రలు కొన్నివిషయములందొండొంటికి విభిన్నములై కాన వచ్చుచున్నవి. యామునుని జననము మొదలుకొని శ్రీరంగమునం దాయన తురీయాశ్రమమును స్వీకరించువఱకుఁ గల వృత్తాంతమునందలి విభేదములు దెలియుటకై ఆయా గ్రంథములందలి యాపట్టులు సంగ్రహముగా ననుబంధమున నుద్ధరింపఁబడినవి. యామునుని తురీయాశ్రమ స్వీకారానంతర వృత్తాంతము దానికిఁ బ్రసక్తిలేని యాముక్తమాల్యద కథలోఁ జేరకున్నను, తక్కిన యెల్ల రచనములలో నా వృత్తాంతమునను వైవిధ్యము కలచు. కాని, ఆవృత్తాంతముతో నిటఁ బ్రసక్తిలేదు. ఇటఁ బూర్వాశ్రమవృత్తాంతమే ప్రసక్తమైనది. ప్రకృతగ్రంథమునందలి విషయము యామునవిజయము కదా!

ఇన్ని తెఱఁగుల రచనములు బయలుదేఱినతరువాత నీ యామునార్యుని చరిత్రము ప్రబంధరూపమునను వెలువడినది. దాని నామము యామునవిజయవిలాసము. ప్రకృతము ముద్రితమైనగ్రంథ మదియే.

యామున విజయవిలాసము : మాతృక :

ఈ ప్రబంధముయొక్క మాతృక యొకటి మద్రాసు ప్రభుత్వ ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారమునఁ గలదు. అది యసమగ్రము;

అయిదవ యాశ్వాసమున-ప్రాయశః ఆశ్వాసాంత్య భాగమున-నంతరించి పోయినది. అసంపూర్ణమైనయా కావ్యమును ముద్రింపించి ప్రకటింపఁ దలఁచి తద్భాండాగారాధిపతులు శ్రీ టి. చంద్రశేఖరన్ గారు తత్సంస్కరణాది కార్యములు నిర్వహింప నియోగించిరి. వారి నియోగము నంగీకరించిన యనంతరము వారు భాండాగారమునందలి మాతృక కొక పుత్రికను వ్రాయించి, మాతృకతో దానిని సరిచూపించి సంస్కరణార్థ మందఁజేసిరి. ఆవ్రాఁతప్రతి వర్ణ శబ్ద వాక్యదోష బాహుళ్యమునకును, అట నట గ్రంథపాతములకును గుఱియై అర్థాన్వయావబోధమున కవకాశము లేని స్థితియం దుండినది. అందలి దోషములు ప్రాయశః ప్రతివిలేఖన సమయమున సంభవించియుండుననియు, దాని నింకొకమాఱు మాతృకతో స్వయముగా సరిచూచినయెడల నాలోపములు గొన్ని సవరింపఁ గుదురుననియు భావించి మాతృక నెరవొసంగవలసిన దని యర్థింపఁగా భాండాగారాధిపతులు దానిని దయచేయించిరి. ఆ మాతృక యందలి తుది పత్రమునఁగల యాంగ్ల లేఖనమునుబట్టి, అది 1919-20 వ సంవత్సరమున శ్రీ యం. (మానవల్లి) రామకృష్ణకవిగారి వ్రాఁత ప్రతిని జూచి వ్రాయఁబడి, సరిచూడఁబడిన దయినట్లు తెలిసినది. ఆ మాతృకతో సంస్కరణార్థ మొసఁగిన వ్రాఁతప్రతిని జాగరూకతతో సరిచూడఁగా, ప్రతివిలేఖనమున సంప్రాప్తములైన కొలఁదిపాటి దోషము లేవో తప్పఁ దక్కినవి యన్నియు మాతృకయం దున్నయవియే యని స్పష్టమైనది. మాతృకాంతరములు లభించినయెడల వానినిబట్టి వ్రాఁత ప్రతియందలి దోషములను సవరింపఁ గుదురునను నాశతో వానికొఱకుఁ బ్రయత్నింపఁగా నవి యెచ్చటను లభించినవి కావు. శ్రీ రామకృష్ణకవిగారి మాతృకయైన లభించునేమోయని దానికోసము కావించిన యత్నమును ప్రయోజనకారి కాదయ్యెను. కవిగారి గ్రంథసంచయము పోఁబడియే తెలియకపోయినది. కవిగారు కీర్తిశేషు లయినట్లే వారు జీవిత పరమార్థముగ సేకరించి దాఁచియుంచిన గ్రంథసంచయమును నామావశేషమైపోయిన దేమో! కాఁగా, లోపభూయిష్ఠమును, ఏకైకమును భాండారమునందలి

మాతృకయే గతిగా యథామతి గ్రంథ సంస్కరణమునకుఁ బూనుకొన వలసి వచ్చినది.

కృతికర్త :

కవి చరిత్రాదులను దెలిసికొనుటకుఁ గావ్యములోని యాశ్వాసాంతగద్యములే యాధారము లయినవి. వానినిబట్టి కవినిగూర్చిన యీ క్రింది యంశములు తెలియవచ్చుచున్నవి. కవి పేరు [1] తిరుమల చిగుళ్ళరేవుల వేంకటకృష్ణమాచార్యులు; శఠమర్షణసగోత్రుఁడు. ఇతనికి సరసకవి యను బిరుదము గలదు. కవి పితామహుఁడు వృద్ధానంత దేశికులు (పెద్ద అనంతాచార్యులేమో). భరతమత్తేభకోలాహల కంఠీరవుఁడను బిరుదముగల శ్రీనివాసాచార్యులు కవిజనకుఁడు. శ్రీనివాసాచార్యుల కీ బిరుద మితఁడు భరతశాస్త్రమున నుద్దండపండితుఁ డగుటచేఁ గాని, మత్తేభమువంటి భరతుఁడను ప్రత్యర్థిపండితునిఁ బరాజితు నొనరించుటచేఁగాని లభించినదై యుండవచ్చును. శ్రీ వీరరాఘవ పరివ్రాజకులు, శ్రీకాంతకృష్ణులు నీకవికి మత విద్యా గురువులు. ఇతఁడు శ్రీశైల దేశిక మహాప్రసాదలబ్ధ కవితావిచిత్రుఁడు. (ఈ శ్రీశైల దేశికుఁడు తిరుమల దేశికాచార్యులు కావచ్చును). కవికాలమును దెలిసికొనుట కాధారము లేవియు లేకున్నను, ఇతని కవితావైచిత్రినిబట్టి యితఁడు కేవల మప్రాచీనుఁడుగా భావింపఁ దగియున్నాఁడు.

కృతిపతి :

కవి [2]షడంతములలో నీ ప్రబంధమును 'కింగృహపతి' కర్పింతు ననెను. ఆశ్వాసాంతపద్యములం దటనట, 'కింగృహదేవా', 'కింగృహధామా', 'స్వర్ణవల్లీకళత్రా', 'భర్మవల్లీమనోజా', అను నిట్టి నామముల తోడ నాతఁడు కృతిపతిని సంబోధించెను. ఇట్లు కవి పేర్కొనిన యా కింగృహపతి యెవ్వఁడు ? కింగృహ మేది ?

1. అనంతపురంజిల్లా ధర్మవరంతాలూకాలో పెద్దచిగుళ్లరేవుల, చిన్నచిగుళ్లరేవుల అను గ్రామములు రెండున్నవి. వానిలో నేదేనొకటి కవినివాసస్థానము కావచ్చును. తిరుమల యనునది కవిగృహనామము.

2. 'షడంతములు' (ఆ. 1 ప. 31.) ఇది 'షష్ఠ్యంతములు' అను పదము పొందిన విచిత్రరూపము. ఇట్లు విచిత్రరూపములు దాల్చినపదము లీ ప్రబంధమున వేలకొలఁది నున్నవి. ఈ కవి కవితావిచిత్రుఁడు కదా!

[1]కింగృహము — తిరువళ్లూరు :

సుప్రసిద్ధులై వెలసిన పన్నిద్దఱాళ్వారులలో నొకఁడగు తిరుమంగైయాళ్వారు పెరియతిరుమొழி యను ద్రావిడప్రబంధముయొక్క రెండవదశకములో రెండవ తిరుమొழிయందలి పదిపాటలలో ఎవ్వుళ్ అను క్షేత్రమునందలి దైవముయొక్క మహిమను మిక్కిలి కొండాడినాఁడు. ఆ కొండాట ననుసరించి 'ఎవ్వుళ్' అను నా క్షేత్రము 'తిరువెవ్వుళూర్' అని తెలియవచ్చుచున్నది. ఏ+ఉళ్=ఎవ్వుళ్ కాఁగా, దానికి ముందు వెనుకల తిరు, ఊరు పదములు చేరుటచే నవి యేకమై సంధి మర్యాదనుబట్టి 'తిరువెవ్వుళూరు' అయినది, కాలక్రమమున నుచ్చారణ పరిణామము కారణముగా నా పదము నేఁటి తిరువళ్లూ రయినది. ఇది నూటయెనిమిది దివ్యతిరుపతులలో నొక్కటి. ఇచట వెలసిన దైవము వీరరాఘవస్వామి యగుటయు, అచటి దేవీమూర్తి కనకవల్లితాయా రగుటయు సుప్రసిద్ధమే కదా! కవి తనకు స్వప్నమున సాక్షాత్కరించినట్లు పేర్కొనిన 'వీరరాఘవునివంటి బలువింటిరాజు' వీరరాఘవుఁడే కాని, ఆయనవంటివాఁ డింకొక దైవము కాఁడు. కవి 'వీరరాఘవుని'కి, 'బలువింటిరాజు'నకు నడుమ 'వంటి' ని అంటించినాఁడు; అంతే.

1. కింగృహము = ఎవ్వుళ్ = తిరువళ్లూరు అను విషయమును శ్రీరాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు సోదరవాత్సల్యముతోఁ దెలియఁ బఱచిరి.

ఈ 'ఎవ్వుళ్' కు సంబంధించిన తిరువాయ్మొழிయందలి వివరములను మద్రాసు విశ్వవిద్యాలయ భాషాపరిశోధనాలయమునందలి తమిళభాషాశాఖలో నుపన్యాసకపదవి నధిష్ఠించియున్న శ్రీ బి. ఆర్. పురుషోత్తములు నాయుడుగారు సోదరభావముతో తెలుకపఱచిరి.

ఇంకను, ఈ గ్రంథమున నటనటఁ దోఁచిన మతవిషయకసంశయములను శ్రీఉ. వే. తిరుమలై నల్లాన్ రామకృష్ణఅయ్యంగారు సౌహార్దముతో నివారించిరి.

మీఁది వివరములవలన ఏ+ఉళ్ = ఎవ్వుళ్ అను తమిళపదము యొక్క సంస్కృతానువాదమే కింగృహమనియు, అదియే యిప్పటి తిరువళ్లూరనియు, కింగృహాధిపతి మున్నగుపదములతోఁ గవి సంబోధించిన దైవము వీరరాఘవస్వామియే యనియు, ధర్మవల్లి, స్వర్ణవల్లి మొదలైన పదములతోఁ బేర్కొనిన దేవి వీరరాఘవునియర్ధాంగి యగు కనకవల్లి తాయారే యనియు, కవి తన ప్రబంధమును వీరరాఘవస్వామికే అంకితమిచ్చె ననియు స్పష్టమయినది.

కనకవల్లీసమేతుఁడగు వీరరాఘవస్వామి నెలకొనియున్న యా తిరువళ్లూరు క్షేత్రమునకు వీక్షారణ్యమను పేరును ప్రసిద్ధము. ఈ విషయము వేంకటమఖికృతమగు విశ్వగుణాదర్శమున నిట్లు కలదు :

వీక్షారణ్య మిదం వదంతి సరసీ హృత్తాపనాశి న్యసా
వస్యా రోధసి వీరరాఘవఇతి ప్రఖ్యాతనామా హరిః,
వ్యక్తం రాజతి వీతిహోత్ర ఇవ యో విస్తీర్ణహేతిద్యుతిః
క్షేత్రం ప్రాప్తకుశస్థలం ప్రభజతి శ్రీశాలిహోత్రాంచితమ్.

* * * *

ఉపేత్య వీక్షావన మున్నత స్సదా
సువర్ణవల్ల్యా సుమనఃపుషా శ్రితః,
అహీనసేవ్యో హరిచందన స్తనో
త్యుపాశ్రితానా ముచితాం సువాసనామ్.

ఆచార్యసూక్తి ముక్తావళియందుఁగూడ నీ వీరరాఘవక్షేత్ర ప్రస్తావన గలదు :

పుణ్యవీక్షారణ్యమున రమ్యహృత్తాప
నాశనీతీర సన్మందిరమున
శాలిహోత్రమునిప్రసన్నుని శ్రీవీర
రాఘవు సీతాభిరాము భుజగ
రాజశయానుని రంగుమీఱ భజించి.

నాఁడట మనవాళమహాముని. (ఈయనయు సుప్రసిద్ధవైష్ణవాచార్యుఁడు.)

కవిమాత్రము తాను కృతియిచ్చిన దైవము. 'కింగృహ'మునకు అధిపతియని పేర్కొనెనే కాని, 'ఆ కింగృహ'మునకుఁ గల ప్రాచీనమగు వీక్షారణ్యనామమును గాని, జనసామాన్య వ్యవహారమున నున్న తిరువళ్లూరను పేరును గాని యీ గ్రంథమున నెచ్చటను పేర్కొనిన వాఁడుకాఁడు.

కథాసంగ్రహము

ప్రథమాశ్వాసము

పరమపావనమగు భాగీరథీతీరమున ధర్మనిలయమగు నైమిశారణ్యము గలదు. అందు భగవద్భక్తులు, తపస్సంపన్నులునగు శౌనకాది మహామునులు నివసించుచుండిరి. ఒకప్పు డా మహామునులు వివిధ కథాకథన కుశలుఁడగు సూతునిజూచి 'మహాత్మా! తమ శ్రీపాద తీర్థముచే జనులఁ బునీతుల నొనర్చి, పరమపదముఁ గలుగఁజేయు పరమభాగవతుల వైభవము నానతీయవలయునని ప్రార్థింపఁగా వారికి సూతుం డిట్లనియె.

తొల్లి సకలసంపదలతోఁ దులతూఁగు వైకుంఠనగరమున మహావిష్ణువు సహస్రస్తంభ మణిమండపమధ్యమున శ్రీభూనీళాదేవులతో సుఖాసీనుఁడై యుండెను. అప్పుడు శ్రీదేవి విష్ణువుతో 'ఓ దేవా! ప్రపంచమున జనించిన జీవు లవిద్యలోఁబడి, సంసారబంధములలోఁ దగుల్కొని, తా మొనర్చు పాతకములవలనఁ గాలకింకరులకు వశవర్తులై

నశించుచున్నారు. నీ తనయులగు నీ జీవులు జరామరణాది భవబాధలు పొందకుండ, వారి నుద్ధరింపవలెనని నా ప్రార్థన' అని వేఁడఁగా, విష్ణుదేవుఁడు తనయొక్కయు, దన దివ్యాయుధములయొక్కయు, శ్రీవత్సాదులయొక్కయు, శేష, గరుడ, విష్వక్సేనాదులయొక్కయు నంశముల వలన నుద్భవించినవా రీ జనుల నుద్ధరించిరని తెలియఁజేసి, యే యంశమున నెవ్వరెవ్వరు జనించినదియు వివరించెను. ఇట్లుచెప్పుచు, నొక శంకర సామ్యుఁడగు విద్వాంసుఁడు పంపినచీటిని జింపి, మూఁడు మాటలతో నాతనిని గెలిచిన యొక పరమ భాగవతునియొక్క చరిత్రమును శ్రీదేవి కోరికపయిఁ జెప్పఁదొడంగెను.

జంబూద్వీపమునందలి పాండ్యదేశమున వీరనారాయణపుర మను పట్టణము కలదు. అయ్యది వర్ణాశ్రమధర్మముల ననువర్తించు చాతుర్వర్ణ్యమున కునికిపట్టయి సిరిసంపదల కాలవాలమై యుండును. అచటి రథ, గజ, తురగ, పదాతులకు వేఱెయ్యెడ నీడు కానరాదు. అచ్చటి మచ్చెకంటుల చెలువమును వర్ణింప నాదిశేషునకయినను తరముకాదు. వైకుంఠనగరమున కీడగు నా పట్టణము కావేరీనదీతీరమున నున్నది. ఆ నగరమునఁగల గొప్ప దేవతాయతనమున శ్రీ భూనీళలతోఁగూడి వీరనారాయణదేవుఁడు నెలకొనియుండును. దయామయుఁడగు నా దేవుఁడు భక్తుల కెట్టి కష్టములు కలుగకుండఁ గాపాడుచుండును. ఆ నగరమున శ్రీహరి మానసపుత్రుఁడగు శఠమర్షణముని నివసించుచు, భగవంతుని సేవించుచు, భాగవతుల యభీష్టముల నెఱవేర్చుచుండెను. ఆతని వంశమునఁ గొన్ని తరములకు శాంతి, దాంతిసంయుతుఁడై విష్ణుసమానుఁడగు ఈశ్వరభట్టరు జన్మించెను. ఆతఁడు 'ఈశ్వరభట్టాళ్వా'రని ప్రసిద్ధి పడసెను. ఆతని వంశము శొట్టకుడి వంశమని పేరుపడెను. ఉత్తమ పతివ్రతయగు రంగమ్మ యాతని యిల్లాలు. ఆ పుణ్యదంపతులకు విష్వక్సేనుని యంశమున నాథముని యను కుమారుఁ డుదయించెను. మహావిద్వాంసుఁడగు నా నాథముని పురుషనిర్ణయ న్యాయతత్త్వాది గ్రంథములను, పెక్కు ప్రబంధములను రచించెను. ఆతని పుత్రుఁ డీశ్వరమాని.

ఆ యీశ్వరమానికి భార్యయగు రంగమ్మయందు మహావిష్ణుని సింహాసనాంశమున నొక కుమారుఁడు కలిగెను. ఆ కుటుంబమువారు, తీర్థయాత్రలకుఁబోయి, మథురయందలి యమునానదిలోఁ గృతావగాహులై శ్రీకృష్ణుని సేవించి వచ్చినందున, ఆ శ్రీకృష్ణుని యానతిని వానికిఁ యామునుఁడని పేరిడిరి. పదుమూఁడవనాఁ డాబాలునిఁ దొట్లఁబెట్టిరి. అతఁడు దినదిన ప్రవర్ధమానుఁ డగుచు మాతృ, పితృ, పితామహుల కల్లారు ముద్దుగఁ బెరుగుచుండెను. విద్యాభ్యాసమున కనువగు వయస్సు రాఁగా, యామునుని జనయిత్రి యాతని యుపనయనమును గనులారఁ గాంచ నువ్విళులూరుచుండి తనకోరికను బెనిమిటికిఁ దెల్పెను. ఆతఁడును భార్యకోరిక ననుసరించి వసంత సమయమున యామునుని యుపనయన మహోత్సవమును యథావిధి నిర్వర్తించెను. పిదప శ్రావణపూర్ణిమనాఁ డుపాకర్మమొనర్చి, యొక వైదికవిద్వాంసునియొద్దకు వేదాధ్యయనమున కంపెను. యామునుఁడు వైష్ణవుఁ డగుటవలన నవైష్ణవుఁడగు నా వైదిక దేశికునకు నమస్కరింపకయే కూర్చుండెను. ఆ వేదపండితుఁడు నాఁటి కొక యత్నము చెప్పఁగా, నది వెంటనే ఏకసంథాగ్రాహియగు యామునునకు వచ్చెను. మఱునాఁడు గురువు దానినే మఱలఁ జెప్పఁ బ్రారంభింపఁగా యామునుఁడు క్రొత్తదానిని జెప్పఁగోరెను. గురువు క్రొత్తదానిని జెప్పనందున యామునుఁడు నిరుత్సాహియై యింటికి వచ్చి, యా వృత్తాంతమును దండ్రి కెఱిఁగించెను. అతఁడు కుమారునిఁ బరీక్షించి, యతని ప్రతిభ కచ్చెరుపడి యొక వేదవిద్వాంసుని రప్పించి, తరవాయి చెప్పింపఁగా యామునున కవలీలగా పదక్రమాంతము స్వాధ్యాయము వచ్చెను.

ద్వితీయాశ్వాసము

వేదాధ్యయనము పూర్తియైనపిమ్మట నీశ్వరమాని యామునునికి వివాహముచేయ సంకల్పించి, యాతనికి సర్వవిధముల ననుకూలయగు వధు వున్నయెడలఁ దెల్పవలెనని యాప్తుల నడుగఁగా, నొకవృద్ధుఁ డిట్లు పల్కెను:

‘ఉత్తములగు చతుర్వర్ణములవారికిని నిలయమై సర్వసంపదలతో విలసిల్లు కాంచీనగరమున నుత్తమ వైష్ణవుఁడగు కిడాంబి వరదార్యుఁడు కలఁడు. పతివ్రతాతిలకమగు నాతని భార్య దేవకీదేవికి సాటి. తామర పూవున లక్ష్మీదేవి యుదయించినట్లును, తిరుత్తుళాయివనమున గోదాదేవి జనించినట్లును, ఆ పుణ్యాదంపతులకు కుముదవల్లి యను కన్యారత్నముదయించెను. ఆకన్య యీ బాలున కెంతయుఁ దగియుండును.’

ఈశ్వరమూని యామాట లాలించి, యా కుముదవల్లినే తన కోడలినిగా గ్రహింపఁదలఁచి, యా సంబంధమును కుదుర్పవలెనని యాప్తుఁడును విద్వాంసుడునగు రంగమూళిని ప్రార్థించెను. అతఁడు పెక్కు నదులు, పల్లెలు, పట్టణములు దాఁటి వేగవతీనదిని దరిసి, యా నదిని స్తుతించి, స్నాన మొనర్చి కాంచీనగరమును బ్రవేశించెను. అందు హస్తిశైలమున వరదరాజస్వామిని దర్శించి నమస్కరించి, వరదార్యుని గృహమునకు వెళ్లెను. వరదార్యుఁ డాతనిని గౌరవించి ‘ఆర్యా, తమ రెందుండి యెందుఁబోవుచు నిట కరుదెంచితిరి? ఈ యూరికే వచ్చితిరా? వేఱెటకైనఁ బోఁదలఁచితిరా? తమ పాదస్పర్శచే మా గృహము పావనమైనది’ అని పలికెను. అప్పుడు రంగమూళి ‘స్వామీ, మీ దర్శనముకంటె నా కిఁకఁ గావలసినది వేఱేదియును లేదు. మీ పుత్రిక కనురూపుఁడగు వరునిఁగూర్చి మీకుఁ దెలుపుటకయి యిచటికి వచ్చితిని. నేఁ జెప్పఁబోవు యామునార్యుని వృత్తాంతమును సావధానముగా వినుఁడు’ అని యీ రీతిని వచించెను:

‘వీరనారాయణపురమునందు సుప్రసిద్ధమగు శొట్టకుక్కడి వంశమున ఈశ్వరభట్టరను గొప్ప విద్వాంసుఁడు నివసించుచుండెను. అతఁడు శఠకోపుని సేవించి, పరమతస్థులను వాదమున నోడించి గొప్ప కీర్తిని గడించెను. అతనికి నాథముని యను సుతుఁ డుద్భవించెను. నాథమునికీశ్వరమూని కలిగెను. ఈశ్వరమూనికి వివాహమైనపిదపఁ దండ్రి కొడుకు

లిరువురును సకుటుంబముగ దివ్యదేశములు సేవించుట కుత్తరదేశముల కయోధ్యాదిక్కుగాఁ బయనమై పోయిరి. వారు పెక్కు క్షేత్రములను తీర్థములను సేవించుచు, యమునాతీరమునందలి గోవర్ధన క్షేత్రమునకు వచ్చి, యచటఁ గొన్నినాళ్లుండిరి. అక్కడ నుండునప్పుడే యీశ్వరమూని భార్య గర్భము దాల్చెను. వీరనారాయణుఁడు ఈశ్వరమూనికి స్వప్నమునఁ గానవచ్చి, వెంటనే వీరనారాయణపురమునకు రమ్మని చెప్పెను. అంత నాయన గోవర్ధనమందలి శౌరి ననుమతి వేఁడఁగా ఆ దేవుఁడు సమ్మతించి ‘నీకుఁ బుత్రుఁడు కలుగును; అతనికి యామునుఁ డని పేరుపెట్టుము’ అని చెప్పి పంపెను. వీరందఱును వీరనారాయణపురమునకు మఱలివచ్చిరి. నవమాసములు నిండఁగా నీశ్వరునిభార్య తేజోవిరాజితుఁడగు సుపుత్రునిఁ గనెను. అతనికి యామునుఁడని పేరుపెట్టఁబడెను. అతని సౌందర్యము, వైదుష్యము, కీర్తి దిగంతముల వ్యాపించినవి. ఆ యామునునికి మీ పుత్రిక నొసఁగి వివాహము చేయఁగోరెదను.’

ఈమాటలు విని వరదార్యుఁడు భార్యను జూచి యామెయభిప్రాయమడిగెను. భర్త యభీష్టమే తన యభీష్టమని యామె చెప్పెను. వరదార్యుఁడు యామునునికిఁ దనపుత్రిక నిచ్చుటకు సమ్మతించితినని రంగమూళితోఁ జెప్పిపంపెను. రంగమూళి వీరనారాయణపురమున కేఁగి యీశ్వరమూనితో ‘ఆత్రేయగోత్రజుఁడగు వరదార్యుఁడు తన పుత్రికయగు కుముదవల్లిని యామునున కిచ్చి వివాహముచేయ సమ్మతించె’ నని చెప్పి యామె చక్కఁదనము నభివర్ణించెను. మిథునమాసమున శుక్లపక్షమునందలి దశమీతిథిని సుముహూర్తము నిశ్చయింపఁబడినదనియు, మఱునాఁడే బయలుదేరవలెననియుఁ దెలిపెను.

ఈశ్వరమూని నాఁడే వలసిన పెండ్లియత్నములు చేయించి, దేవాలయమునకు సకుటుంబముగఁ బోయి వీరనారాయణస్వామిని సేవించెను. యామునుఁడు దేవుని స్తుతింపఁగా, ఆయన యర్చకులమూలమున

వనమాలికాంశుకవితానముల నిచ్చి, చతురంగబలమును దీసికొని వెళ్లుమని చెప్పెను. మఱునాఁటి ప్రాతఃకాలమున నీశ్వరమౌని సకుటుంబముగఁ గంచికి బయలుదేరెను. యామునుఁ డేనుఁగుపై నెక్కి, సేవకు లిరువంకలఁ జామరములు వీఁచుచుండఁగా రాజవైభవముతో బయలుదేరెను. ఆ సమయము వసంతర్తు వగుటవలనఁ బ్రయాణము హాయిగా సాఁగెను. కొలఁది దినములలోఁ బెండ్లివారందఱును కాంచీనగరము ప్రక్కనున్న వేగవతీనదీతీరమును జేరిరి.

తృతీయాశ్వాసము

అప్పటికి సాయంకాల మయ్యెను. ఆ రాత్రి వారచటనే విడిసిరి. కుముదవల్లియెడఁగల ప్రేమచే విరహవ్యథ ననుభవించిన యామునున కా రాత్రి నిద్రపట్టనేలేదు. మన్మథాద్యుపాలంభన మొనరించి యాతఁ డెట్లో యా రాత్రి గడపెను.

ఈశ్వరమౌని బంధుమిత్రపరివారములతో వచ్చి వేగవతీతీరమున విడిసియున్న వృత్తాంతమును చారులవలనఁ దెలిసికొని, వరదార్యుఁ డెదురేఁగి సగౌరవముగా వారిని నగరమునకుఁ దోడ్కొనివచ్చి విడిదింట బస చేయించి, వివాహమునకు వలయు పనులను శీఘ్రముగఁ జేయించెను. పిదప వారివారి నివాసములందు వధూవరులకు వివాహాలంకరణము జరుపఁబడెను.

పిదప యామునుఁడు వేదవ్రతములను నాందీవిధులను నిర్వర్తించుకొని కాశీయాత్రకు బయలువెడలెను. కుముచవల్లీసోదరుఁ డాతనికిఁ దన సోదరి నిచ్చి వివాహ మొనర్తునని చెప్పి యాత్రాప్రయాణమునుండి మల్లించి తెచ్చెను. పిదప వరదార్యుఁడు భార్యతోను, బంధువులతోను విడిదికి వచ్చి 'సుముహూర్తము సమీపించుచున్న' దని చెప్పి యామునేయుని, బంధుమిత్రులను స్వగృహమునకుఁ దీసికొని వెళ్లెను. వివాహవేదికకడకు వచ్చుటకుఁ గుముదవల్లి తొలుత సిగ్గుపడఁగా, చెలికత్తెలు

బుజ్జగించి యామె నటకుఁ దీసికొనివచ్చిరి. వరదార్యుఁడు యామునునకు మధుపర్కము నొసఁగి, పాదములు గడిగి కన్యాదాన మొసర్చెను. యామునుఁడు వధువుకంఠమున మంగళసూత్రమును గట్టెను. పిదప వధూవరులు తలఁబ్రాలు పోసికొనిరి. పదపడి శేషహోమాంతము వివాహవిధులు సక్రమముగా నెఱవేర్పఁబడినవి. నాగవల్లి జరిగినపిదప వధూవరు లిర్వురును వరదరాజస్వామి దేవాలయమునకుఁబోయి, యా దేవదేవుని దర్శించి, కన్యాగృహమునకు వచ్చిరి.

అనంతరము, అత్తమామలవలన నూత్నవస్త్రాభరణాదులం బడసి యామునుఁడు కుముదవల్లిం దోడుకొని బంధుజనపరివారముతో వీరనారాయణపురమునకు వచ్చెను. వీరందఱును కావేరీనదీతీరమున నాఁగి తమ రాకను వార్తాహరుల మూలమున వీరనారాయణ పురవాసులకుఁ దెలుపఁగా, నచటి వైష్ణవులు వీరనారాయణస్వామి తీర్థప్రసాదములఁ దీసికొని యెదురేఁగి యామునార్యాదుల కర్పించి, నగరమునకుఁ దీసికొని వచ్చిరి. గృహప్రవేశమునకయి నగరము చక్కఁగా నలంకరింపఁబడెను. యామునుఁడు సతీయుతముగ స్వగృహమునకు వచ్చి తొలుతఁ గుడిపాద ముంచి లోపలఁ బ్రవేశించెను. పిదపఁ బదునాఱవనాఁటిపండుగయు నత్యంతవైభవముతో జరిగెను.

చతుర్థాశ్వాసము

యామునార్యుఁడు వివిధశాస్త్రములను, ద్రావిడామ్నాయము నభ్యసించి, భాష్యము నభ్యసించు కోరికతో భాష్యగురుఁడను నుపాధ్యాయునికడ కేఁగి, దాని నభ్యసించుచుండెను.

ఆ నగరమున విద్వజ్జనకోలాహలుఁడని పేరొందిన ఆక్కియాళ్వా నను ఘనవిద్వాంసుఁడు, వేదశాస్త్రములపార మెఱిఁగినవాఁ డుండెను. అతఁడు చోళరాజగురువు. అతని పాండిత్యమును, పదవిని గాంచి విద్వ

త్కవు లాతనికి వెఱచుచుందురు. అతఁడు సమస్తదేశములందును జరించి విద్వాంసులను జయించి గొప్ప కీర్తిని గాంచెను. అతఁడు తన బిరుదపత్రమును సేవకులచేతి కిచ్చి పంపుచు ఇంటికి రూక, వేదవేత్త కడ్డుగ, గంటమునకు మాడ, కవికి నిష్కము, శాస్త్రవేత్తలకు సమృద్ధిగ మాడలు వార్షికములుగా విధించి, వచ్చిన ధనముతో సుఖముగఁ గాలము గడుపుచుండును. శుక సారణులను, కాలకౌశిక యమకాలయములను, తక్షక నివాతకవచాదులను బోలిన యాతని బంటులు జనులను బీడించి, వారివలన వార్షికములను, బలవంతముగనైన గ్రహించి తెచ్చుచుందురు. కోలాహలునకుఁ బన్నుల నీయలేక కవులును, విద్వాంసులును మిక్కిలి బాధపడుచు, తమ కాతని యుపద్రవ మెట్లు తప్పునా ? యని తలపోయసాగిరి.

ఒకనాఁడు కోలాహలుఁ డాప్తబంధువులతోఁ గొలువుండి కట్నములం దెచ్చిన సేవకులం జూచి 'రావలసినవాని నన్నింటిని దెచ్చినారా ?' అని ప్రశ్నింపఁగా వారు 'స్వామీ, అందఱు నీయవలసిన వర్తనల నిచ్చిరి ; కాని మన యూరిలోని భాష్యగురుఁడుమాత్ర మీయలేదు' అని తెల్పిరి. అంతఁ గోలాహలుఁడు కోపించి, తన బిరుదపత్రమును యోగదీక్షాసనుఁడను భృత్యునిచేతి కిచ్చి, దానిం జూపి, భాష్యగురుని కట్నమును దేవలెనని గట్టిగాఁ జెప్పిపంపెను.

ఆ సేవకుఁడు భాష్యగురుని గృహమున కేఁగి యా చీటి నతని కిచ్చెను. అతఁ డది చూచి మిక్కిలి దిగులొంది, యాతని కిచ్చుటకుఁ దనయొద్ద ధనము లేనందున విచారింపసాగెను. అపు డా చెంతనున్న యామునుఁడు గురువుగారిచేతిలోని చీటిని లాగుకొని, చదివి, యందలి విషయమును గ్రహించి 'గురువర్యా, వీఁ డెవఁడు ? ఈ చీటి నెవరు పంపిరి ? మిమ్ముఁ గట్నము నేలయడిగెను ? నాకు వివరముగాఁ దెల్పుఁడు' అని యడుగఁగా భాష్యగురుఁడు కోలాహలుని వృత్తాంతమునంతయు

వివరించి చెప్పెను. అంత యామునుఁడు భాష్యదేశికుని యాననముఁ గని 'మహామహులైన మీ రాయధమాధమునికి భయపడి కట్న మంపనేల ? కట్నము పంపుట మనకు గౌరవహీనము. వేదశాస్త్రముల నెఱిఁగిన మనకు దైన్యమేల ? మీరు నిర్విచారముగ నుండుఁడు' అని చీటిని దెచ్చిన దూతను నిందించి, కోలాహలుఁడు పంపిన చీటిని జించివైచి, తన బిరుదమును, శక్తిసామర్థ్యములను వివరించుచు బదులు చీటిని వ్రాసి, కోలాహలున కీయవలెనని చెప్పుచు దీక్షాసనుని చేతి కిచ్చెను. దీక్షాసనుఁ డా చీటిని గొనిపోయి విద్వజ్జనకోలాహలున కందిచ్చుచు నిట్లు పలికెను :

'అయ్యా, మీరిచ్చిన చీటిని నేను భాష్యగురున కిచ్చితిని. దానిని జదివి ఆయన ఖిన్నతఁ బొందఁగా, ఒక వైష్ణవబాలుఁడు వచ్చి యా చీటిని లాగికొని చించివేసెను. అతఁడు యామునుఁ డనెడి గొప్ప విద్వాంసుఁడట ! మిగుల సమర్థుఁడు ; గొప్ప విష్ణుభక్తుఁడు ; మిక్కిలియందగాఁడు. అతని వాలకముఁ జూడఁగా నిఁక మన బిరుదములు నిష్ప్రయోజనములనియు, మనకుఁ గానుకలు లభించుట మృష యనియుఁ దోఁచుచున్నది. అతఁడు తన బిరుదులతో నొక బదులు చీటిని వ్రాసి యిచ్చెను.'

అని యా భృత్యుఁడు యామునుఁ డొసఁగిన చీటిని గోలాహలున కందీయఁగా, నాతఁడు దండతాడిత భుజంగమువలె మిగులఁ గోపించి చిందులు త్రొక్కుచుండ నచ్చటివారు కోపముమాని శాంతము వహింపవలెననియు, ఏపుట్టలో నేపామున్నదో గ్రహించుట కష్టమనియు, యామునుఁడు సమర్థుఁడు కానియెడలఁ జీటిని జించి, బదులుచీటి లిఖించియుండఁడనియు బోధింపఁగాఁ గొంతతడవునకు నాక్కయాళ్వాను గొంత శాంతము వహించెను. పిదప నాలోచించి యామునుని శక్తిసామర్థ్యముల నెఱుఁగఁగోరి మఱలఁ జీటిని వ్రాసి యాతఁడు సేవకునిమూలమున యామునున కంపెను. అందు 'ఓయీ, నీవు కవివో, తంత్రపారగుఁడవో తెలియదు.

మాచీటి నవివేకమునఁ జించితివేమో తెలియదు. నేను నిన్నవమానించుటకుఁ బూర్వమే నీ శక్తి సామర్థ్యములను వెల్లడింపుము' అని కలదు. దానికి యామునుఁడు 'మేము కేవలము కవులము, కేవలము తంత్రపారగులము కాము; దుర్వాదులను మదపుటేనుఁగుల యాటోపము నణఁచుటలో మిక్కిలి సమర్థులము' అని సమాధానమును వ్రాసి పంపెను. దానిం జూచి కోలాహలుఁడు మిక్కిలి దిగులుపడి యా చీటిని బట్టుకొనియే రాజు కడకుఁ బోసాగెను. దారిలో నితని వైఖరిని జూచి జను లీతనికిఁ దప్పక పరాభవము కలుగక మానదనియును, తమ కోరిక లింతకాలమునకు ఫలించినవనియును, లోలోన సంతసింపసాగిరి. కోలాహలుఁడు రాచనగరికిఁ బోయి, ప్రభువును దర్శించి, యావద్వృత్తాంతమును వివరించి చెప్పి 'ప్రభూ, నాకుఁ దీఱనియవమానము కలిగినది; నా బ్రతుకగచాట్లపాలైనది. నే నిఁక నిచటనుండక వేఱెయ్యెడకయినను బోయెదను' అని యనెను.

రాజు 'మీ రెంతమాత్రము దిగులుపడ నక్కఱలేదు. సరస్వతీదేవి మీకు వశవర్తిని కదా! నేను యామునునికి వర్తమానమంపి రప్పింతును. ఆతనిని వాదమున నోడించి సుఖముండుఁడు' అని కోలాహలు నూఱడించి యామునునిఁ దనసభ కాహ్వానించుచుఁ జీటిని వ్రాసి భటులచేతఁ బంపెను. వారు పోయి యామునున కా చీటి నీయఁగా నతఁడు దానినిఁ జించివైచి. వారినిఁ దూలనాడి పంపెను. ఈవిషయమును భృత్యులు రాజున కెఱిఁగించిరి. యామునుని సగౌరవముగఁ బిలువనంపక సామాన్యునిఁ బిలిచినరీతిని భటులమూలమునఁ బిలువనంపుట తప్పని రాజు గ్రహించి మంత్రుల నంపి పిలిపించెను. మంత్రులు మిగుల గౌరవముతో నాహ్వానింపఁగా యామునుఁడు గురువగు భాష్యగురునితోఁ గూడ రాజాస్థానమునకు వచ్చెను. అపుడు రాజు మంత్రి సామంత బంధుమిత్రాదులతోఁ గొలువుండెను.

అపుడు యామునుఁడు రాజును జూచి 'రాజా, హిమాలయ సేతువులకును, తూర్పు పడమరకొండలకును నడుమఁగల భూభాగమునఁ బూర్వోత్తర మీమాంసాశాస్త్రములలో నా కీడైనవాఁ డింకొకఁడు లేఁడు. కోలాహలునితోడి వాదమున జయాపజయములను నిర్ణయింప మధ్యస్థులను బిల్వనంపుము.' అని పలుకఁగా జనవిభుఁ డట్లే సభకు విద్వత్కవుల నందఱిని రప్పించెను. మఱియు నతఁడు వాదవివాదములను గమనించుటకు రావలెనని తన పట్టపుదేవికి వర్తమాన మంపెను.

రాజమహిషి హంసతూలికాతల్పమున విశ్రాంతి గైకొనుచు, పాటకత్తెలు వీణలు మీటుచుఁ బాడఁగా సుఖపారవశ్యమున నించుకసేపు నిదురించి యొకకలఁ గని వెంటనే మేల్కొని, యాకలలోని విషయము నొక చెలికత్తెతో నిట్లు చెప్పెను: 'చెలీ, మన పురోహితుఁడగు కోలాహలుఁడు గర్వించి, తనకుఁ గట్నమును బంపవలె నని భాష్యగురునకుఁ జీటిని బంపెనఁట! ఆచీటి నాతని శిష్యుఁడగు యామునార్యుఁడు చించి. తన బిరుదులను దెలిపెనఁట! కోలాహలుఁ డీ విషయమును ప్రభువున కెఱిఁగించి, యామునుని సభకు రప్పించి, వాదించి మూఁడు వచనములలో నోడెనఁట!'

ఈ స్వప్నవృత్తాంతమును విని చెలి రాణితో నిట్లనెను: 'అమ్మా, ఇది మేలైనకల. యామునుఁడు మహావిద్వాంసుఁడు. అతఁడు వాదమున నాక్కియాళ్వాను నోడించుట యొకవింత కాదు. యామునుని తాతయగు నాథముని మన ప్రభువుల తాతగారి కాలమున నుండిన గొప్ప విద్వాంసుఁడు. ఒకప్పు డా రాజసభలోని పాటకత్తెలగు నిరువురు వేశ్యలలో నొకతె దేవగానమును, వేఱొక్కతె మానవగానమును వినిపింపఁగా ప్రభువులు మానవగాన మొనర్చినయువతిని మెచ్చి, దేవగాన మొనర్చిన జవ్వనిని గొంచెపఱచెను. ఆమె వెంటనే రాజాస్థానమును విడిచి పెక్కు

దివ్యదేశముల కేఁగి తన గానమాధుర్యమున జనులను మెప్పించి, బహుమానముల నందుచు వీరనారాయణపురమునకు వచ్చెను. దేవమనుష్యగానతారతమ్యము నెఱిఁగిన నాథముని యామె గానమును మిక్కిలి ప్రశంసించి గౌరవించెను. పిదప నామె మఱల చోళరాజధాని కేఁగి రాజును గాంచి 'ప్రభూ, దేవ మనుష్యగాన తారతమ్యము నెఱిఁగినవాఁ డొక్క నాథముని తప్ప వేఱొకరు లేరు. ఈ తత్త్వము నాయన మీకుఁ దెలుపఁగలఁడు' అని తెలిపెను. చోళరాజు నాథమునిని దన యాస్థానమునకు రప్పించెను. ఆతఁడు నానావిధ తాళమేళనమునఁ దన భాగినేయులచే వేర్వేఱుగ దేవ, మానవ గానములను బ్రదర్శింపఁ జేయఁగా, దేవగానమునందలి వైశిష్ట్యము రాజుమది కవగతమయ్యెను. రాజు నాథమునిని బ్రశంసించి కనకాభిషేకాది సత్కారముల గౌరవించెను. యామునుఁ డా మహామహుని పౌత్రుఁడు. కావున వాదమునఁ బ్రతివాదులను గెలువఁగలఁడు.'

రాణి చెలికత్తెలపలుకుల నాలించి యామునునిఁ దన మనమున నే ప్రశంసించి యాతని విజయమును గోరెను.

ఆ సమయమునఁ జెలికత్తెలు కొందఱు వచ్చి రాజసభలో యామునునికిని, రాజపురోహితునికిని వాదము జరుగనున్నదనియుఁ దానిని బరికించుటకుఁ దమ దేవేరి రావలెనని ప్రభువులు కోరుచున్నారనియుఁ దెలిపెను. రాణి రంగమదేవి తాను గనిన కల సత్యమగుచున్నందుకు సంతసించుచుఁ జెలికత్తెలతోఁ గూడ నాస్థానమండపమున కేఁగెను. చెలికత్తెలు తెఱనుబూనఁగా నామె కాంచన భద్రపీఠమున నాసీనయై, సభను గలయంగనుంగొని యామునేయునిఁ గాంచి యాతని చక్కఁదనమునకు, తేజమునకు నచ్చెరుపడి కొనియాడెను.

అపుడు రాజు యామునునిఁ గొంచె మసూయతోఁ జూచి 'మీరు మా శాసనమును గౌరవింపరైతిరి. మా పురోహితుని విద్యాలేఖను

లెక్కింపక చింపివైచితిరి. దాని ఫలిత మిపుడు తెలియఁగలదు' అని పలికెను. అపుడు పట్టపుదేవి రాజును జూచి 'ఓ శ్రీరంగపతీ, నాథముని తీర్థయాత్రకై యుత్తరదేశమున కేఁగి, యమునాతీరమునందలి విష్ణుదేవునిఁ గొల్వఁగా, ఆ దేవునియంశమున నాథముని కుమారుఁడు ఈశ్వరమానికిఁ బుత్రుఁడై యీ యామునుఁడు జన్మించెనని వింటిని. వాదమున నీతఁడు తప్పక జయింపఁగలఁడు. తొల్లి పరకాలుఁడు త్రికవిని గెలువలేదా? కంబనాథుఁడు శఠారిసూక్తుల కోడలేదా? అట్లే యామునునికి విద్వజ్జన కోలాహలుఁ డోడిపోవును' అని చెప్పి, రాజు కోరికపయి పరకాల, శఠారులవృత్తాంతముల నిట్లు వివరించెను :

'పూర్వము పరకాలుఁడను విష్ణుభక్తుఁడు చౌర్యమున ధనము గడించుచు భగవద్భక్తులపూజలకై దాని నుపయోగించుచుండెను. ఒకప్పు డొక బంగారు జైనవిగ్రహమును దెచ్చి, తిరిగి జైనులకు నిచ్చెదనని వారికిఁ జెప్పి, కొనవేలుమాత్ర మిచ్చెను. వారు దానిని దీసికొనక రాజునకుఁ దెలుపఁగా, వారిని వాదమున జయించెను. పిదప నొకప్పు డాతనిని ద్రికవి యెదిరించఁగా, హరిని స్తుతించి యద్భుతకవిత్వసంపదచేఁ బరకాలుఁ డా త్రికవి నోడించి చతుష్కవి యను బిరుదు నిలుపుకొనఁ గలిగెను.

పూర్వము మధురాపురమునఁ గంబనాథుఁడను విద్వాంసుఁడు దిగ్విజయమొనర్చి శంగపలక యను పేర నొక పలక నేర్పఱచి, దానిమూలమున నితరులపాండిత్యమును బరీక్షించి, యోడించుచు, విద్వాంసులవలనఁ గప్పము లందుచుండెను. అతఁడు విద్వాంసులకుఁ గంటకుఁడై యుండెను.

ఆ కాలమునఁ గురుకాపురమునఁ బగోపకారి యగు కారియను సుత్తమునకు కారిమారుఁడను పుత్రుఁడు కలిగెను. పుట్టిన బాలుఁ

ఏడువక, ఉగ్గు, పాలు త్రాగక, కనులు తెఱవక యుండుటవలనఁ దలిదండ్రు లా బాలు నొక చింతచెట్టుక్రింద నుంచిరి. ఆ బాలుఁడు పద్మాసనస్థుఁడై విష్ణుని వైభవము ననుభవించి, గొప్పవిద్వాంసుఁడై దివ్యప్రబంధములను రచించుచు హరిధ్యానతత్పరుఁడై యుండెను. అతని తేజము దిగంతరాళమున వ్యాపింపఁగా, ఉత్తరదేశమునుండి మధురకవి యను నతఁడు వచ్చి శఠరిపు నామమునఁ బ్రసిద్ధుఁడగు నా కారిమారునికిఁ బదునాఱేండ్లు భక్తితోఁ శుశ్రూష యొనర్చి ద్రావిడవేదము నభ్యసించి పేరుగాంచెను.

మధురకవికీర్తిని సహింపని కంబనాథుని కింకరులు 'కంబనాథుని గెల్చినఁగాని మీ బిరుదు చెల్ల' దని పలుకఁగా, నతఁడు 'నేను శఠరిపుని శిష్యుఁడను; అతఁడు రచించిన ద్రావిడవేదమునందలిపత్రము నొక దానిని మీ కిత్తును. దానిని మీరు కంబని కిండు. అతఁడు దానిని మెచ్చినచో మమ్ము గౌరవింపుఁడు. లేనిచో నేఁ బరాజితుఁడ నని యొప్పుకొందును' అనెను. ఆ కింకరులు దానికి సమ్మతించి, యా పత్రమును గొనిపోయి కంబని కిచ్చిరి. దాని నతఁడు శంగపలకపై నుంచి పరీక్షించి, ఉత్తమమైనదని గ్రహించి, తన యోటమిని సమ్మతించెను.

వారికంటె నీ కోలాహలుఁడు ఘనుఁడు కాఁడు. తొల్లి మధురానగరరాజసభలో విద్వాంసుల నోడించి, రాజు నిర్ణయించిన శుల్కమును నేలపైఁ బడునట్లు చేసిన విష్ణుచిత్తునివలె నీ యామునుఁడు కోలాహలుని జయింప వచ్చియున్నాఁడు.'

అంత రాజు విష్ణుచిత్తుని వృత్తాంతమును వివరింపఁగోరఁగా రాణి యిట్లు చెప్పెను :

'పాండ్యదేశమున సమస్తసంపదలకు నాలవాలమగు విలిపుత్తూరను నగరము కలదు. అందు భగవంతుఁడగు వటపత్రశాయి వెలసియుండెను. ఆ నగరమున, పెరియాళ్వారు (విష్ణుచిత్తుఁడు) అను పేరుగల విష్ణుభక్తుఁడు

పూఁదోఁటను బెంచుచు, అందలి పూవులతో మాలలుకట్టి యాభగవంతునికి సమర్పించుచుండును.

పాండ్యదేశమునకు మధురానగరి రాజధాని. అందుండి వరదుఁడను పాండ్యరాజు రాజ్యమును బాలించుచుండెను. ధర్మపరాయణుఁడగు నా రాజు ప్రజల కష్టసుఖములను స్వయముగఁ దెలిసికొని రాఁదలఁచి నడురేయి దేహము నిండుగఁ గంబళిని గప్పుకొని తిరుగుచు నొకయింటి ముంగిటి పంచం బండుకొనియున్న యొక బ్రాహ్మణునిఁ జూచి 'వాకిట నిదురించుటకుఁ గారణ మే' మని ప్రశ్నించెను. దాని కా బ్రాహ్మణుఁడు తాను పరదేశియనియు,గంగాదితీర్థములను సేవించి వచ్చుచు నిదుర రాఁగా నచట శయనించితి ననియుఁ జెప్పెను. అప్పుడు రాజు 'అయ్యా, అట్లయినచో గంగాతీరమున నుండు గొప్ప మునులవలన మీరు కొన్ని ధర్మములను వినియేయుందురు. మీరు వినిన ధర్మములను దెలుపఁ గోరెదను' అని యడుగఁగా నా బ్రాహ్మణుఁడు - వానకాలమునకై తక్కిన యెనిమిదినెలలు వలసిన వస్తువులు కూర్చుకొనవలెను. రాత్రి కొఱకుఁ బగటివేళ సామగ్రి సేకరించుకొనవలెను. ముసలితనమునకై యౌవనమున రాజేంద్రులను వేఁడి ధనము గడించుకొనవలెను. అట్లే, పరతత్త్వము నీ జన్మముననే యెఱుఁగవలెను - అను నర్థము గల శ్లోకము చెప్పెను.

ఆ పలుకు లాలకించి తా నింతవఱకును బరతత్త్వ మెఱుఁగఁ బ్రయత్నింపనందుకుఁ జింతించి, రాజు బంగారము విద్యాశుల్కముగా నొనర్చి తన సభలో వ్రేలఁగట్టి పరతత్త్వమును నిర్ణయించినవారు దానిని గ్రహింప వచ్చునని చాటించెను. పెక్కుమంది వచ్చి తమతమ మతములనుబట్టి దానిని వివరించిరి. కాని శుల్కము క్రిందఁ బడలేదు.

విల్లిపుత్తూరులోని వటపత్రశాయి విష్ణుచిత్తునిఁ బిలిచి 'విష్ణువే పరతత్త్వమని వివరించి, శుల్కముఁ గొనిరమ్ము' అని చెప్పి పంపఁగా నతఁడు వాదించి పరవాదులను గెలిచెను. అంత శుల్కము తనయంతఁ గ్రిందఁబడెను. రాజు విష్ణుచిత్తునిఁ బొగడి వైష్ణవమతమును స్వీకరించెను.

ఈ రీతిని యామునుఁడే కోలాహలుని గెలువఁగలఁడని నాకు గట్టి నమ్మిక మున్నది. అతఁ డోడినయెడల నీ ద్వారమును గావలికాఁచు కుక్కలను నేఁ బోషింతును.'

రాజమహిషి యిట్లు పల్కఁగా 'కోలాహలుఁడే జయించును. అతఁడు జయింపనియెడల నా రాజ్యమునం దర్ధరాజ్యము నిత్తు' నని రాజును ప్రతిన యొనర్చెను.

పంచమాశ్వాసము

పిదప రాజు కోలాహలుని వాదమునకుఁ బ్రోత్సహింపఁగా నతఁడు భాష్యగురు నధిక్షేపించెను. 'శక్తియున్న యామునునితో వాదింపుము; లేనిచో నతనిని శరణువేఁడుము' అని భాష్యగురుఁడు పల్కెను. అంత, యామునకోలాహలులు పరస్పరము నధిక్షేపించుకొనిరి. పిదపఁ గోలాహలుఁడు యామునునితో 'నీవు మూఁడునుడువులు నుడువుము. అవి కావని నేను సమర్థింతును. నేను సమర్థింపలేనియెడల నీ పాదరక్షచే నా మొగమును గొట్టుము' అని పలికెను. అంత యామునుఁడు 'ఈ రాజు సార్వభౌముఁడు; ఈ రాజు సతీలలామ మహాపతివ్రత; నీ తల్లి గొడ్రాలు కాదు' అని మూఁడుమాటలు పలుకఁగాఁ గోలాహలుఁడు నిర్ఘాంతపడెను. వానిని గాదని చెప్పుట కతనికి సాధ్యపడలేదు. తొందరపడి యట్లు చెప్పినందుల కతఁ డెంతయు విచారించెను. అతఁడు మాఱుపలుకక మౌనము వహించుటఁ గాంచి యామునుఁ డాతని నధిక్షేపించెను. సభాసదులు యామునుని స్తుతించిరి. యామునుని వాక్కులను గాదనలేని కోలాహలుఁడు తాను తొందరపడి ప్రతిజ్ఞ చేయుటకును, శాస్త్రచర్చకు దిగకుండుటకును మిగుల విచారించి, రాజువలనఁ దన కెట్టిప్రమాదము కలుగునో యని భయపడెను. వాదమున గెలిచిన యామునుని రాజపత్ని మిగులఁ గొనియాడెను. రాజుకూడ నాతనిని బ్రశంసించెను.

అంత యామునుఁడు కోలాహలునిఁ గాంచి 'ఓయీ, 'విద్యా వివాదాయ, ధనం మదాయ' అను సూక్తియు, 'శక్తిః పరేషాం పరిపీడనాయ' అను సూక్తియు నీయందే సమన్వయించుచున్నవి. 'రాజపాపం పురోహితః' అనుటకు నీవే తార్కాణమవు. మేలిగుణములు నీయెడఁ గఱవైనవి. నీవు లేనిపోనిప్రతిజ్ఞ నొనర్చి పరాభవ మొందితివి. నీ కోపమే నిన్నీగతికిఁ దెచ్చినది. విద్వాంసుఁడ వైనందుల కుత్తముఁడని పేరు తెచ్చుకొనలేకపోతివి. నీవు విప్రవిత్తమున జీవించితివి; పరహింసలకుఁ బాల్పడితివి; ఆర్యులవలనఁ బన్ను గ్రహించితివి; పెద్దలతోఁ గలహించితివి. ఇఁకనైనను, ఇట్టిగుణములను విడిచి, సుజనులపద్ధతి నవలంబింపుము' అని హితబోధ యొనర్చెను.

పిదప విద్వత్సభ కోలాహలుని నిందించి, యామునేయుని మిగులఁ బ్రశంసించెను.

యామునుఁడు గెల్చెనని రాజపత్ని మిక్కిలి యానందించి, తన సంతోషమును గరతాళధ్వనులచే వెల్లడించెను. ఆమె తెరమఱుఁగునుండి వచ్చి యామును నెత్తుకొని ముద్దాడెను. ఆమె తన భర్తనుజూచి 'ఈతఁడు శ్రీవిష్ణుని యవతారము. ఇతనికి సాష్టాంగనమస్కృతి యొనర్పుము' అని పలుకఁగా, అతఁ డట్లుచేసెను. మఱియు నాతఁడు యామునుని మిగులఁ బ్రశంసించి, తత్త్వము నుపదేశింపఁగోరెను. యామునేయుఁడు 'వల్లె' యని సుదర్శనహోమము నొనర్చి, రాజునకును, రాణికిని, కోలాహలునకును చక్రాంకనము చేసి, యా ముగ్గురికిని దత్త్వత్రయము నుపదేశించెను. 'మీ రెల్లపుడును భాగవత కైంకర్యము చేయుచు, లోకైకత్రాణపరాయణుఁడగు వాసుదేవునే ధ్యానించుచుండవలె' నని బోధించెను. వా రాతని యుపదేశములకు మిగుల సంతృప్తిఁజెందిరి.

పిదప, రాజు తాను రాణితోఁ బందెమువేసిన టర్ధరాజ్యమును యామునునకు ధారాదత్తము చేసెను. కోలాహలుఁడు యామునునికి శిష్యుఁడగుచు నతని యాదేశమున నాథమునిదాసుఁడను నామమును గ్రహించెను. అనంతరము యామునుఁడు రాచకీవితో నిజగృహమునకుఁ బోయెను. (శేషము లుప్తము.)

ఇతివృత్తపరామర్శ :

విద్యాగురువైనను వైష్ణవుఁడు కానిచో, నాతనికి నమస్కరింపరా దనునంత మతాభినివేశము (ఆ. 1-209) కల యీ యామునవిజయవిలాస కవి తన ప్రబంధమునకు సుప్రసిద్ధ వైష్ణవాచార్య పురుషుఁడును, స్వవంశ మూలపురుషుని సంతతిలోనివాఁడును నగు యామునునియొక్క చరిత్రము సముచితమగు నితివృత్తము కాఁగలదని భావించి, అందు యామునుని జననము మొద లాయన రాజపురోహితుని జయించి యర్ధరాజ్యమును బడయునంతవఱకును గల వృత్తాంతమునుమాత్రము స్వీకరించి యీ ప్రబంధమును నిబంధింప నుద్దేశించిన ట్లాతఁ డీ గ్రంథమున కిడిన యామునవిజయవిలాసమను పేరునుబట్టి తోఁచుచున్నది. కవి యీ ప్రబంధములో నర్ధభాగమునందు (నాలుగైదాశ్వాసములలో) యామునుని పురోహిత పరాజయ వృత్తాంతమును విస్తరించి వర్ణించియుండు టాతని యా యుద్దేశమున కనుగుణముగా నున్నది.

మఱియు, నీ ప్రబంధము నందలి,

‘పంకజనేత్రి, యింక నొక భాగవతప్రభవప్రభావ మేఁ
బొంకముగా వచింతు విను; భూమినిలింపులఁ దా నలంపుచున్
శంకరసామ్యుఁడై బహువిచారవిదూరుఁడు పాఱుఁ డంపుని
శ్శంకపుఁజేటిఁ జించి పెలుచన్ గెలిచెన్ వడి మూఁడుమాటలన్.
(ఆ. 1-86)

అన విని భార్గవీమణి మహాద్భుతమంది ముకుందుఁ గాంచి యో
యనఘచరిత్ర, వార లెవ? రన్వయ మెయ్యది? మూఁడుపల్కులన్
గొని యని గెల్చె నెట్లు? వినఁ గోరితి దీని సవిస్తరంబుగాఁ
దనుఁ గని తెల్పవే యనినఁ దత్కథఁ జెప్పఁదొడంగె దేవితోన్.’
(ఆ. 1-87)

అను పద్యములవలన విష్ణుదేవుఁడు లక్ష్మీదేవికి వివరింపఁదలఁచినదియు, ఆమె వినఁగోరినదియు యామునవిజయవృత్తాంతమే యని స్పష్టమగుచున్నది.

ఇంకను, ప్రబంధలక్షణములగు పురము, పుత్త్రోదయము, చంద్రోదయము, సూర్యోదయము, నాయకవిరహ, వివాహములు, నాయకవిజయము, నాయకాభ్యుదయము, మున్నగు కొన్ని వర్ణనలిందుఁ గవి కావించియున్నాఁడు.

ఇంతియకాక, ఈ ప్రబంధమునకు యామునుని నాయకునిఁగ, రాజపురోహితునిఁ బ్రతినాయకునిఁగ నొనరించి కవి క్రమముగా నా యిరువురకు నత్యంత ముత్కర్షాపకర్షలు కలుగునట్లు వర్ణించియున్నాఁడు; నాయకవిజయాభ్యుదయముల నత్యుజ్జ్వలముగ వర్ణించి మోదాంతమై యుండవలెనను ప్రబంధసామాన్య సంప్రదాయమును సైతముఁ బాటించి యున్నాఁడు.

మీఁద వివరించిన కారణములనుబట్టి యీ ప్రబంధము నాయకాభ్యుదయము తుదగా నైదవ యాశ్వాసముతోఁ బరిసమాప్తమగునని సంభావించుట సమర్థమే యగును. ఇట్లయినచో, గ్రంథ నామమును సార్థకమగును. ఇం దైదవయాశ్వాసముతుదిని లుప్తములైన పద్యములొకకొన్నియే యుండును.

కాఁగా, ఈ ప్రబంధమున యామునుని తురీయాశ్రమ వృత్తాంతము వర్ణితమై యుండుననియు, ఆ వృత్తాంతముగలభాగము లుప్తమై యుండుననియు నూహించుట కవకాశము కనుపింపదు.

కవి దివ్యసూరిచరిత్రాదులందలి యామునుని పూర్వాశ్రమ వృత్తాంతమును గ్రహించి అందు లేని యంశములను గొన్నింటిని జేర్చి కలవానిని మార్చి, వర్ణనాదులచే విస్తరిల్లఁజేసి వేయింటికిమించిన పద్య

ములుగల ఈ ప్రబంధమును రచించినాఁడు. యామునుఁడు రాజపురోహితుని జయించుట నిస్సంశయమనుటకై వర్ణింపఁబడిన నాథమునిమహిమ, పరకాలునిప్రభావము, శఠారివిజయము, విష్ణుచిత్తునిమాహాత్మ్యము (ఆ. 4), యామునుని పూర్వపురుషులగు శఠమర్షణాదుల చరిత్రలు (ఆ. 1) నిందుఁ గ్రొత్తగాఁ జేరిన విషయములలో ముఖ్యములైనవి. వర్ణనములలో నతివేలముగా వర్ణితమై మున్నూఱు పద్యములతోఁ, రెండు మూఁడు ఆశ్వాసములు నిండిన యామున వివాహోపనయనములకు సంబంధించిన విషయము మిక్కిలి ప్రధానము. మార్పులలో విచిత్రమైనది యామునుని సంప్రాప్తయౌవనునిగ వర్ణించుట.

దివ్యసూరిచరిత్రాదులలో యామునుఁడు వివాహితుఁడైనను బాలుఁడు. ఆముక్తమాల్యదయందు, గురుపరంపరా ప్రభావమున నాతఁ డుపనీతమాత్రుఁడైన బాలుఁడు. ఆముక్తమాల్యదలో వాద విజయియైన యామునుని మెచ్చి మధురాధినాథుఁడు వీరశైవుఁడగు తాను పరమవైష్ణవుఁ డగుటయేకాక యాతనికిఁ దన తోఁబుట్టువు నిచ్చి వివాహము గావించి యర్ధరాజ్యము నొసఁగెను. గురుపరంపరా ప్రభావమున వాద విజయానంతరము కొంతకాలము గడచినపిదప యామునునకుఁ దండ్రియే వివాహ మొనరించెను.

ఇట్లెల్లగ్రంథములు యామునుఁడు బాలుఁడనియే పేర్కొనుచుండ, ప్రబంధకవియశఃప్రార్థి యగుటచేఁ గాఁబోలు నీ యామున విజయవిలాసకవి తన కావ్యమున నాతని కత్యంత వైభవముతోఁ బెండ్లి జరిగించుటయేకాక యౌవనదశావిషయకమగు విరహ సంతాపమున కాతనిని గుఱిచేసి, యాతనిచేత మదనేందుమందమలయానిలాదులను దీవ్రముగ దూషింపఁజేసినాఁడు. తరువాత నీ కవియే నాలుగైదాశ్వాసములలో రాజపురోహిత పరాజయవృత్తాంత వర్ణనమునఁ బెక్కెడల యామునుని ‘బాలుఁడు, కుబ్జుఁడు, కుమారుఁడు, బుడుతఁడు, బ్రహ్మ

చారి’ (ఆ. 4-70, 100, 101 ; ఆ. 5-8, 33) మొదలగు పదములతోఁ బేర్కొనినాఁడు. ఇది యొక యసంగతి. మరల నితఁడే యామున విజయానంతరము రాణి యామును నెత్తికొని ముద్దాడినట్లు,

‘అప్పు డకుంఠవేగమున నప్పుడమిఱేనిరాణి పాణులన్
జప్పట లిచ్చి చాటుపఱ చప్పటముం దొలఁగించి వచ్చి మా
యప్ప యటంచు నెత్తికొని యప్పయఁటన్ గదియించి ముద్దులన్
దప్పునఁ బెట్టి డించె....................’ (ఆ. 5-149)

అని వర్ణించినాఁడు.

యౌవనవంతుఁడగు యామునుని మహాపతివ్రతయగు రాజ్ఞి యెత్తికొని ముద్దాడినట్లు వర్ణించుట మిక్కిలి యనుచితము! తక్కిన గ్రంథములందు యామును నామె యెత్తికొని ముద్దాడినట్లే యున్నది. అయిననేమి! వానియందలి యామునుఁడు బాలుఁడు. సంతోషాతిశయముచే బాలు నెత్తికొని కౌఁగిటఁ జేర్చి ముద్దాడుట యెవ్వరికిని తప్పు కాదుకదా!

ఈ ప్రబంధముల నింకనుగల చేర్పులు, మార్పులు, వర్ణనములు గ్రంథము నామూలము నొకమాఱు చదివిన విదితము కాఁగలవు.

కావ్యపరామర్శ :

యామునవిజయవిలాస రచయిత శబ్దాలంకారప్రియుఁడు; ఆంధ్ర వాఙ్మయమున వెలసిన శబ్దాలంకార ప్రచురములగు కావ్యముల నన్నింటిని వింతవింత తీరుల ననుకరించినాఁడు. ఇతఁడు పరమనిరంకుశుఁడు; శబ్దాలంకారసిద్ధికై భాషా నియమములకు లొంగని శబ్దపరంపరను విస్తారముగాఁ బ్రయోగించినాఁడు. ఇతఁడు ‘అపి మాషం మషం కుర్యాత్ ఛందోభంగం న కారయేత్[1]’ అను సిద్ధాంతమును జవదాఁటనివాఁడు;

1. ‘మాషం’ అను పదమును, అర్థము వ్యక్తముకాని ‘మషం’ అను రూపముతోఁ బ్రయోగించినను దోషము కాదు. ఛందస్సుమాత్రము చెడఁగూడదు.

ఛందోభంగదోషము సంప్రాప్తము కాకుండుటకై చ్యుతసంస్కారము లయ్యును, శూన్యార్థకములయ్యును లెక్కింపక శబ్దములను ద్రుంచియు, పెంచియు, మార్చియు విచ్చలవిడిగా వాడినాఁడు. ఇం దెక్కడనైనఁ గానవచ్చు ఛందోదోషములు లేఖకప్రమాదపతితములై సవరింపఁగుదురక నిలిచిపోయినవికాని కవికృతములు కావు. ఇంత స్వతంత్రముగా, ఇంత సాహసముతోఁ గావ్యములను రచించినకవి తత్పూర్వాంధ్రకవులలో నన్యుఁ డొక్కఁడు గానరాఁడు.

అయినను, నిరర్గళమయిన కవితాధార యితనికిఁ గొంత యలవడినది. ఇతని పద్యము లనేకము తాళ లయానుగుణములయి సరసముగా నడచుచుండును. కావుననే యితఁడు ‘సరసకవి’ యనఁబడినాఁడు.

ఏదేని శబ్దాలంకారములేని పద్యము లీప్రబంధమున సామాన్యముగాఁ గానరావు. అయినను, ఇది యర్థాలంకారశూన్యము కాదు; రచనాశిల్ప, కల్పనాకౌశలములు లేనిది కాదు. కాని, వానియందును కవి స్వాతంత్ర్యము, నిరంకుశత చూపట్టుచునే యుండును. పలు పలుకులఁ బనిలేదు: ఇది యొక విచిత్ర కవితాలక్షణ సంపన్నమగు నపూర్వ ప్రబంధము. ఆంధ్రప్రబంధ ప్రపంచమున దీని కిదియే సాటి. కవి ‘కవితా విచిత్రుఁడు’ కదా!

స్థాలీపులాకన్యాయానుసారముగా నీప్రబంధతత్త్వమును గ్రహించుట కీక్రింది యుదాహరణపరంపర పర్యాప్తము :

ఉదాహరణపరంపర :

1. అన్యగ్రంథానుకృతులు:

సీ. ఒకచాయ ననపాయపికగేయసముదాయ,
    మొకసీమ నానామయూరవిసర,
మొకవంక నకలంకమకరాంకహయహేష,
    లొకత్రేవ, వనదేవయువతిగీత,

మొకచెంత సురకాంతలకరాంతతతనాద,
    మొకదారి నవశారికోదితంబు,
లొకయోరఁ బటుచారణకుమారభణితంబు,
    లొకదండ నలిమండలికలగాన,
మొక్కమొగి మ్రోయఁ గదళీగృహోపపన్న
కిన్నరీబృందబృందసంగీతరీతి,
నమరు నతివేలకోలాహలములకలిమి
నధిప, యీయద్రి కోలాహలాఖ్య మొప్పు.

వసుచరిత్ర ఆ. 2-48.

సీ. ఒక కోన వనధానపికగాన మసమాన,
    మొకకోన శుకసేనరక మహీన,
మొకకొండచరిదండ సకలాండజవితండ,
    మొకసానువున ధేనువులకదంబ,
మొకదిక్కు రతిసొక్కులకుఁ జిక్కుజక్కవ,
    లొకచక్కి గిరు లెక్కి యొరలుకరులు,
నొకమూల హిమజాలమకరాలయవిశాల,
    మొకటెంకి బహుపంకజోద్భవంబు,
నొక్కతరి మించి గాంధర్వ ముర్వి నించి
వచ్చె ననఁ బర్వి సర్వ జీవవ్రజంబు
లచట ఘోషించుఁ దోషించు నతిశయించు
ననుసరించు వరించు హాయిని వసించు. ఆ. 1-48.

పై వసుచరిత్ర పద్యమున కిది యనుకరణ మగుట స్పష్టము.

ఉ. స్వైరవిహారధీరలగు సారసలోచన లున్నచోటికిన్
బోరన లాతివారు చొరఁ బూనినచో రసభంగమంచు నేఁ
జేరక పువ్వుఁదీవియలచెంతనె నిల్పి లతాంగిరూపు క
న్నారఁగఁ జూచి వచ్చితి నవాంబురుహాంబక, నీకుఁ దెల్పఁగన్.

వసు. ఆ. 2-54.

ఇందు సారసలోచనలు 'రస' భంగమయిన 'సాలోచనలు' అగుదు రనుట చమత్కారము. (సారసలోచనలు – రస = సాలోచనలు.)

ఇట్టిదే యింకొకటి :

మ. విహరించున్ మలయానిలుం డచట దావిం జిల్కు నెమ్మేనియా
వి హరించున్ బికనాదముల్ చెవికిఁ గావించున్ జవుల్ పోద మా
సహకారాళిపదంబుఁ జూడఁగ వయస్యా, హాళి వాటిల్లెడున్
సహకారాళిపదంబుఁ జూడఁగ వయస్యా, హాళి యానేకదా!
విజయవిలాసము ఆ. 2-53.

ఇందు హకారముతోఁగూడిన 'ఆళి' పదము 'హాళి' యగునని చమత్కారము. (హ + ఆళి = హాళి).

చ. సరసిజగంధి, నేఁడు ఘనసార మసార మనన్ ఘనంబు దాఁ
గురియదె ; మీననేత్రి, యిఁకఁ గోరకముఁన్నరఁ జేయఁ గోకమున్
గరవదె ; సత్ఫలాధ, రిదె కైరవమున్ గని, వా గదల్చినన్
గొఱుకదె కీరమున్ ముగుద, గొబ్బున వైర మదేల వీనితోన్.

సీ. కేతకి యనిన నీకృష్ణపన్నగవేణి
విదలించి తా నల్చి వేయు నమ్మ ;
మకరంద మనిన నీమత్తేభనిభయాన
వాదించి దముఁ దీసివైచు నమ్మ ;
సారసం బనిన నీచాంపేయసుమగంధి
సానుకూలముగాను సైఁప దమ్మ ;
మాలతి యనిన నీమహనీయకులజాత
తీదీపు గావింపఁ దివురునమ్మ ;

కేరలి మామాట వినకున్నఁ గేకి మకర
రసకులాంతము నీ కెట్లు పొసఁగు నమ్మ ;
చేల గదవమ్మ, యని నవ్వి బాల దువ్వి
వనవిహారంబురుచి జారి వసతిఁ జేరి. ఆ. 3-158, 159.

ఇవి మీఁది వసుచరిత్ర విజయవిలాసపద్యములఛాయలవియే ; కాని, చమత్కారావిష్కరణమందుఁ గవి కృతార్థుఁడు కాలేక పోయినాఁడు.

మ. కమనీయాకృతియోగ్యకీర్తనమునన్ గన్పట్టు నాశ్యామ యా
సుమనోవల్లరి యాసుధాసరసి యాసాంపొందుడాల్దీవి యా
సుమబాణాంబక యాయమూల్యమణి యాచొక్కంపుఁ బూబంతియా
కొమరుంబ్రాయపురంభ యాచిగురుటాకుంబోఁడి నీకే తగున్.
వసు. ఆ. 2-51.

పై పద్యమున కనుకరణప్రాయ మీక్రింది పద్యము :

మ. అనఘామోఘమనోహరాంగములతో నల్లారుముద్దైన యా
ఘననీలాలక నాతటిల్లతిక నాగాంగేయదివ్యాంగి నా
వనజాతాయతనేత్ర నాపొలఁతి నావామాక్షి నాశ్యామ నా
వనితారత్నము మీకుమారునకు నుద్వాహంబు సేయందగున్.
ఆ. 2-19.

పుష్పలావికలు :

సీ. వెలఁది, యీ నీదండవెల యెంత ? నా దండ
కును వెలఁబెట్ట నెవ్వనితరంబు !
కలువఁ దావులు గాన మలికదంబకవేణి ;
కలువదావులు వాడకయ కలుగునె !
కడివోదు నాకిమ్ము పదఁతి, యీ గేదంగి ;
ననఁ గడివోమి ముందటికిఁ జూడు ;
జాతు లేవంబుజేక్షణ; పద్మినులుసైత
మును నున్నయెడ జాతు లునికి యరుదె !

యనుచుఁ దోలినుడి నభిలాష లెనయ మూఁగి
పలుకుతోడనె నర్మగర్భంబుగాఁగ
నుత్తరము పల్లవశ్రేణి కొసఁగు చలరు
లమ్ముదురు పుష్పలావిక లప్పురమున. ఆముక్త. ఆ. 2-19.

దీనిదారి ననుసరించినవి యిందలి యీ క్రింది పద్యములు :

సీ. గోరంట వలెఁ జుమీ కొమరు మర్వముజోడు
మనుచు ముమ్మాటికి మాటవలదు ;
కలువగావలెఁ జుమీ కలికిజాతులుగూర్చి
వట్టివేరులు పూని వలవవలదు ;
దండగావలెఁ జుమీ తన్వి బొందునమర్చి
బాగడఁ జేపట్టి చూ పునుపఁ గొనదు ;
నీ వియ్యవలెఁజుమీ నేవడమ్ములపేరు
కోరకమ్ములమీఁదఁ గొసరు లరుదు ;

అనుచు నర్మోక్తు లలరంగ నాడువారి
కలిమి వెలసేసి విటులెల్లఁ గ్రమ్ముకొనఁగ
పుష్పలావిక లాధన్విపురమునందు
విటుల కెక్కుడునై పూలు విల్తు రధిప.

ఆ. 4-224.

సీ. చులుకఁగా నీయవే పొలఁతి మాకీదండ
ధరియింప సొంపుగాఁ దనరుఁగాదె ;
వేగిర మీయవే వెలఁది యీవగ చెండు
మనసు రాఁ బట్టఁగాఁ దనరుఁగాదె ;
తడవేల యీయవే తన్వి చేఁ దగుబొందు
తనమేన నూనఁగాఁ దసరుఁగాదె ;
కలువ నీ వీయవే కలికి బేరము సేసి
తలపూన మేలుగాఁ దనరుఁగాదె ;

యనుచు సరసులు గుప్తోక్తు లాడి వారి
ననయ మిగురొత్తఁ జిత్తముల్ పెనఁగొనంగ
పుష్పలావిక లావీటఁ బొలుపు మిగిలి
విరులు విల్తురు పురి వీథివీథులందు. ఆ 1-103.

పాంచజన్య వర్ణనము :

మ. హరి పూరింపఁ దదాస్యమారుతసుగంధాకృష్టమై నాభిపం
కరుహక్రోడమిళిందబృంద మెదురెక్కం దుష్ప్రేక్ష్యయాపంకసం
కరదైత్యాసుపరంపరం గముచు రేఖం బొల్చు రాకానిశా
కరగౌరద్యుతి పాంచజన్య మొసఁగున్ గల్యాణసాకల్యమున్.

ఆము. ఆ. 1-5.

దీనిని మనమున నుంచుకొని రచియించినది యీ దిగువ పద్యము :

చ. హరిముఖ నిర్గతోజ్జ్వల మహానిల ఘోరతర ధ్వనిన్ నిశా
చరజనసంఘ హృద్భయద శల్య మనంగ రుచించి యాసుధా
కరశతకోటి కాంతి గని కట్టినరీతి వసించి వెల్గు సుం
దరదర మాదరంబున మనంబున సన్నుతిఁ జేతు నేతఱిన్. ఆ. 1-7.

చ. జలరుహగంధి వీనులపసల్ నవసంఖ్య నదేమిలెక్కనున్ ;
జెలువనఖాంకురాళి నెలచేడియసైకముఁ దా నుచుక్కనున్ ;
బొలఁతుక గబ్బిచన్నుఁగవ పువ్వులచెండ్లను లేదుబంతనున్ ;
కలికిముఖారవింద మలకల్వలరాయనిఁ ద్రోసిరాజనున్.

విజయవిలాసము ఆ. 1-37.

మ. స్తనముల్ బంతుల లేదుబంతి యనుచున్ జైగూడియాడున్ ; విలో
కనముల్ మీనములన్ బుటంబు లిడుచున్ గాఁడన్ వలన్ వైచు ; నా
ననముల్ రాజును ద్రోసిరాజని కళల్ నానాఁట లెక్కించు ; నో
య్యన నింతుల్ కొనగోళ్ళఁ జుక్కల ను చుక్కంచెంచు నవ్వీడునన్.

ఆ. 4-225.

దీనికిని, పై విజయవిలాస పద్యమునకును గల పోలికలను పరికింపఁదగును.

సీ. ధాత్రీశ్వరులుగాని ధాత్రీశ్వరులు గారు
పురుడు వాగనుభూతిభూతిగతుల ;
మానవేంద్రులుగాని మానవేంద్రులు గారు
పోల్కి నయాభోగభోగకళల ;

రాజహంసలుగాని రాజహంసలు గారు
సరి సత్కళాసారసారరుచుల ;
నరపుంగవులుగాని నరపుంగవులు గారు
తరమెన్న వరధర్మ ధర్మభృతుల ;

జగతి నీమేటి కని నృపుల్ వొగడ నెగడె
నేబిరుదరాయ రాహుత్తాహితవధూ భు
జంగ బిరుదాంకపుంఖిత సమరవిజయ
కాహలుఁడు తిమ్మవిభుఁ డాజిదోహలుండు. వసుచరిత్ర ఆ. 1 - 4.

సీ. గురుచంద్రులేకాని గురుచంద్రులును గారు
సదృశమౌ మేధాప్రసాదవిధుల ;
బ్రహ్మర్షులేకాని బ్రహ్మర్షులును గా ర
తులవచో చాతుర్యధుర్యగతుల ;
బాడబేశులెకాని బాడబేశులు గారు
పౌలయుశుచిర్భూతిభూతిరతుల ;
మనుధర్మజులెకాని మనుధర్మజులు గారు
ప్రతినీతిధర్మధర్మాభిరుచుల ;

ననుచు భూజను లంతంత నభినుతింప
సకలబుధసేవ్య విభవాభిజాతశీల
చారుసుందర విద్యావిశారదాత్మ
లగుచు మునిజను లుందు రయ్యటవియందు. ఆ. 1-49.
పై వసుచరిత్రపద్యమే దీనికి వరవడి.

సీ. మందుల కెజేఁగించు మంత్రార్థములు గావు
కోలాహలాహలాకులిశవితతి ;
తలపడి బోధించు ద్రావిడంబులు గావు
వ్యాఖ్యానగుప్త గీర్వాణఫణితి ;

వెరవుగా నూహించు విష్ణుగాథలు గావు
వ్యాసఘట్టసమాస వచనతతులు ;
సౌలభ్యమును దెల్పు చరమార్థములు గావు
భీకరాద్వైత గంభీరకృతులు ;

పంచసంస్కారయుక్త సంపదలు గావు
భర్గ పంచాక్షరీమంత్ర బలము లహహా ;
వెఱ్ఱివైష్ణవ తత్త్వంబు విడువ విచట ;
ప్రేలెదవు బాలకరితోడఁ బెనఁగుకరణి. ఆ. 5-15.

సీ. సమద పుష్పంధయ ఝుంకారములు గావు
భీషణకుంభీంద్ర బృంహితములు ;
వాయునిర్గతపద్మ వన రేణువులు గావు
తురగరింఖాముఖోద్ధూతరజము ;
లాకీర్ణ జలతరంగాసారములు గావు
శత్రు ధనుర్ముక్త సాయకములు ;
కలహంస సారసకాసారములు గావు
దనుజేంద్ర సైన్యకదంబకములు ;

కమలకల్హార కుసుమసంఘములు గావు
చటులరిపు శూలఖడ్గాది సాధనములు ;
కన్య, నీవేడ ? రణరంగగమన మేడ ?
వత్తు వేగమ, నిలువుము ; వలదు వలదు.
భాగవతము, దశమస్కం. ఉత్తర. 153.

దీని ననుసరించి రచించినది మీఁది పద్యము.

ఉ. ఎక్కడివాఁడొ యక్షతన
యేందు జయంత వసంత కంతులం
జక్కఁదనంబునన్ గెలువఁ
జాలెడు ; వీని మహీసురాన్వయం
బెక్కడ ? యీతనూవిభవ
మెక్కడ ? యేలనిబంటుగా మరుం
డక్కఁగొనంగరాడె ? యక
టా, నను వీఁడు పరిగ్రహించినన్ ! మనుచరిత్ర ఆ. 2-35.

దీనిజాడల నడచినవి యీ క్రింది పద్యములు :

చ. అతఁ డతి శాంతుఁడై తగి జయంతునిఁ గంతుని నావసంతునిన్
గుతుకముతోడఁ జూడ నలకూబరునిన్ నలునిన్ నిశాకరున్
సతతము గెల్వఁజాలు బలుచక్కఁదనంబున మించి కాంచనా
కృతిఁ గలిగించు మించుల వరించుచు నీశ్వరు పేరుఁ గాంచుచున్. ఆ.1-138

ఉ. ఎక్కడివాఁడొ యింద్రుఁ డల కేంద్రుఁడు చంద్రుఁడు జోడుగాని వాఁ
డొక్కఁడు వైష్ణవుండు చెలువొప్పెడిబాలుఁడు వచ్చి మెచ్చఁగన్
గ్రక్కున భాష్యదేశికునికైఁ దగుపత్రికఁ దీసి రోసి దాఁ
బక్కనఁ జించివేసె, మనభాగ్యఫలం బిదియేమి తెల్పుదున్. ఆ. 4-58

ఈ కవి యను కరణవిధానముఁ దెలియుట కివి చాలును. ఇట్టి యనుకరణము లీ గ్రంథమున ననేకము. శబ్దాలంకార ప్రధానములైన ప్రాచీన రచనములనే యీ కవి యెక్కువగా ననుకరించెను.

2. వర్ణననైపుణ్యము :

నైమిశారణ్యము :

సీ. మాధవారాధనోన్మత్తశుకాలాప
భాగధేయామోదభాగవతము,
క్ష్మాభృద్ద్విరాజసామజధార్తరాష్ట్రపుం
భావపరంపరాభారతంబు,
సారార్కవంశభూజాతాప్రమేయార్థ
మహితప్రభావరామాయణంబు,
ఘనసారవృత్తలక్షణగణాలంకార
కవిసేవ్యకల్పితకల్పవల్లి,

ముఖ్యవకుళాభిముఖ్యాతిముక్తముక్త
వైజయంతిమణీరమావాస మగుచు
వాసుదేవునివక్షమై వన్నెకెక్కెఁ
బుణ్యజనగామి నైమిశారణ్యభూమి. ఆ. 1-44

ఈశ్వరభట్టాళ్వారు గృహము :

గీ. అల్లుఁదామరకొలను చుట్టాలసురభి
బంధుమందార మాఁకటిపంట పేద
వారిపెన్నిధి యాచకపారిజాత
మాశ్రితుల కల్పవృక్ష మాయనగృహంబు. ఆ. 1-141.

బాలెంతరాలు :

ఉ. నెచ్చెలు లెచ్చరింపఁ బటునింబపుటంబులతోఁ గరాంజలిన్
బిచ్చిలువంకకత్తి యెదఁ బెంచినకంబడి జాఱుఁగొప్పు మైఁ
బచ్చనిపూఁత కప్పురవుబాగపువీడ్యము పుక్కిటం దగన్
వచ్చి కొలంకుఁ జొచ్చె నటు వామవిలోచన స్నానసూచనన్.
ఆ. 1 - 165.

ఊయెలలోని యామునబాలుఁడు :

గీ. హాటకంబైనతొట్ల రత్నాకరంబు,
వసతిగలపచ్చపొత్తిలి వటదళంబు,
భువనసంశ్రితమైయొప్పుబొజ్జ యమృత,
మతఁడు స్వామ్యవతారుఁడై యలరు టరుదె ? ఆ. 1-178.

యామునుని శైశవక్రీడలు:

చ. పొరలుఁ, బరుండు, నొత్తగిలు, బోరగిలంబడు. నెత్తియెత్తు, మై
జరుగుఁ, గరంబు లానుకొను, సాఁగిలిదోఁగు, సడంచు, లేచు, బైల్
దిరుగు, మనోహరోక్తుల సుధీజనులన్ భ్రమయించు నందియల్
మురువులు మద్దికాయలును మువ్వలు గంటలు గల్లుగల్లనన్.
ఆ. 1-182.

కపోలములు :

ఉ. పాదరసంబు లోఁదవిలి పైఁ బొడఁ జూపుచు గాజుపాటి యా
మోదము లేక దారుఫులముట్టడిఁ జిక్కి ఘనాల్ప రూపముల్
ఛేదముఁ బుచ్చి భిన్నతకు భీతిలి యద్దము లామె చెక్కులం
దాదరమై వసించె నన నందముగున్ చెలికన్ గపోలముల్. ఆ. 2-99.

వేణి:

ఉ. వారిజనేత్రి వేణిఛవి వాసుకియో, లసదంబుదంబొ, క
స్తూరిబిడారొ, నీలమణిసోయగమో, వదనేందు భీతి వే
దూరిన మేచకంబొ, మదనోత్పలకృష్ణసరంబొ, సారకా
సారవిహారశైవలమొ, శ్యామలమూర్తియొ యెన్న శక్యమే.
ఆ. 2-106.

వెన్నెల:

సీ. కలిగినపాలు లోకముపాలు గావించె,
దుగ్ధసాగరుఁ డెంతదుండగీఁడు!
ఉండినవెండి బ్రహ్మాండంబు నిండించె,
భూతేశుఁ డెటువంటిబొండకొయ్య!
ఇంపైనఘనసార మెల్ల దిక్కులఁ జల్లె,
వెస నసంతుం డెంత వేరువిత్తు!
మధురామృతంబు సీమలకెల్ల నొప్పించె
వృద్ధశ్రవుం డెంత వెఱ్ఱివాఁడు!

కాని మనకేల లోకులకలిమిగొడవ
మించి కుడుచుచు వాసంబు లెంచుకొనుట
తగవు గాదని వెన్నెలల్ ద్రావి మోవి
చప్పరించి చకోరముల్ సంచరించె. ఆ. 3-24.

ఇందలి నుడికారములు పరికింపఁదగినవి.

యామునుని సౌందర్యము:

సీ. మొగసిరుల్ దొగతేనినగవెల్లఁ దొలఁగించు,
తారకల్ తొవ లమృతమునఁ దేల్చు,
పలుకులు నుడిబోటిచలనంబు శిక్షించు,
కరములు చివురులకందుఁ దీర్చు,

బొడ్డు కాండాశయంబులపాచి విదలించు,
నడుః మానతంబు శూన్యంబు నడుచు,
కటి గోత్రములభారకంపముల్ గలిగించు,
నూరు లంటులచవు లూరడించు,

జంఘ లమ్ములపొదు లంతఁ జక్కఁబెట్టు,
నడలు రాయంచలకును మానసము లిచ్చు,
నహహ, యామునవిభవ మేమనఁగవచ్చు
నజహరానంతశక్రాదు లతని కెదురె. ఆ. 4-116.

యామునుని ఘనత:

సీ. మహితశ్రీమద్వేదమార్గప్రతిష్ఠాప
నాచార్యబిరుదుచే నలరువాఁడ;
శ్రీవైష్ణవశ్రీవిశిష్ట సిద్ధాంతోభ
యాగమాంతప్రజ్ఞ నలరువాఁడు;
సారసోదరహంస శరమర్షణ సగోత్ర
సురుచిరాపస్తంబ సూత్రకులుఁడ;
ఈశ్వరభట్టశహితపౌత్ర నాథార్య
పుత్రేశ్వర తనూజ పుంగవుండ;

చండపాషండషండవేదండ తండ
ఖండనోద్దండ సింహాంశమండనుండ;
సర్వతంత్ర స్వతంత్ర సంస్థానవిజయ
యామునేయాభిధాన దివ్యాత్మయశుఁడ. ఆ. 4-52.

వేదగురుఁడు:

సీ. సప్తకచ్ఛలు పోసి సన్నంపువలిపనీ
ర్కావిదోవతి పింజె కాళ్ల జాఱ,
తొవరుఁ బచ్చడములో దోధూయమానమై
మెలఁగుజందెము చాల మెఱుఁగు లూర,

కనకకుండలకాంతి గండభాగములపై
హెచ్చి పచ్చనిచాయ హెచ్చుసేయ,
నరుణాక్షతవ్యాప్తి నవిరళంబై ఫాల
మున గోపిగంధోర్ధ్వపుండ్ర మలర,

గేదఁగులు బిళ్లసిగఁ గూడి క్రీడలాడ,
వక్కలాకులతిత్తి దోర్వల్లి మెఱయ,
వజ్రశుంఠలకెల్లఁ దర్వాయిఁ జెప్పు
వైదికునిఁజూచి తలయూఁచి వసతిఁజూచి. ఆ. 1-208.

రాజపురోహితుఁడు :

సీ. కూపపార్ష్ణిన్ రుచి కుంకుమపంచు ప
ట్టంచు దోవతిపింజె లావరింప,
వక్షస్థలంబుతో వయ్యార మొనరించు
తెలివైన జందెముల్ దీడితీడ,
మేని కడాని క్రొమ్మించు కాంతికి ఛాయ
నవరించుశాలు వంసమున నొత్త,
గండయుగీచంద్రఖండ పాండిమము వ
న్నెలఁ బెట్టు మకరకుండలము లూఁగ,

కేలు చిగురాకు పసిమితోఁ గ్రీడలాడ,
పొదలు పండాకు లంగుళచ్ఛదలఁ బొదువ,
మందహాసంబు గావించి మధురఫణితిఁ
బలికె భాష్యార్యుతోడఁ గోపంబు చిలుక. ఆ. 5-7

భాష్యగురుఁడు :

సీ. ఊర్ధ్వపుండ్ర ప్రసన్నౌషధీశాసన్న
ముఖమునఁ దిలకంబు ముద్దులూర,
సరసిజపత్ర విస్తారాంచిత ప్రలో
చనముల మేల్ సులోచనము లమర,

శంపాలతాహ్లాద చారువక్షస్స్థలా
శ్రయములై బ్రహ్మసూత్రములు మెఱయ,
అతులప్రవాళహస్తాంజలిపుటసీమ
సరసమై భాష్యకోశంబు దనర,

కటిని గన్నేరుపూఁజాయకావి వెలయ,
ఉత్తరీయంబు ధరియించి యుదుటు మించి
శిష్యులను గాంచి భాష్యంబు చెప్పుచున్న
భాష్యగురుఁజేరి యామునబాలకుండు. ఆ. 4-10.

యామునేయుఁ డంపిన చీటిని గాంచిన విద్వజ్జనకోలాహలుఁడు :

కనుఁగొని వెఱ్ఱిపట్టుశునకంబువలెన్ సురఁ ద్రావినట్టిమ్లే
చ్ఛునిగతి నిప్పుఁద్రొక్కుకపిసొంపున నున్మదురీతి మున్ను వె
న్ననలము గాలుచోఁ గొరవినంటినచీమనుబోలి బాష్పముల్
కనుఁగవ రాల విప్రుఁడు దికామొగమై యిలువెల్లి పాఱుచున్.
ఆ. 4-83.

లిఖితమును చేతఁబూని పరేతపురీముఖుఁడై పోవుచుండ నతనిఁ గాంచి నిఖిలజనులు :

'...ఇతనిన్ లయదేవత సంగ్రహించి తా
సుఖమునఁ గొంచుఁ బోవుగతి చొప్పడుచున్న దిదేమిచిత్రమో ;
ముఖమునఁ గత్తివాటిడిన మొల్వదు రోహిత మంచు' నెంచి రట.
ఆ. 4-88.

అతఁడు 'నరుతలవానరుఁ' డఁట. ఆ. 4-104.
'నరపిశాచ' మఁట. ఆ. 5-143.
ప్రతినాయకుఁడగు నతనియెడఁ గవి చూపిననిరసనభావ మతివేలము.

వైవాహికకాశీయాత్రకు బయలుదేరిన యామునుఁడు :

ఉ. చెక్కులఁ గజ్జలంబు, వలచే విశరిన్, గుడికేలఁ గోల, పే
రకుక్కన నొక్కబన్నసర, మాదలఁ బైఁడికుళాయి, యంతపై
బొక్కసమైనమూట, యిరుపొంతలఁ గాంతలు హెచ్చరింప సొం
పెక్కుచుఁ గాశియాత్రకని యేఁగె విరక్తియు రక్తియుం దగన్.
ఆ. 3-104.

మందమారుతదూషణము :

ఉ. మారునివంటితోడు, హనుమంతునివంటికుమారుఁ, డంజనీ
వారిజగంధివంటిచెలి, పావకువంటిసఖుండు, తావిబం
గారమువంటిమేను, సహకారమువంటిగృహంబు గల్గి నీ
పౌరుష మేలమానవు, ప్రభంజన, పాంథజనప్రభంజనా ? ఆ. 3-50.

ఉ. త్యాగము భోగముం గలసదాగతివై తగి ప్రాణమైన నీ
బాగులు కాలుచక్కి గొనుపాప మదేమిర, గంధవాహ, నీ
భోగము చెట్లపాలు, జవపూర్ణత లెప్పుడు గట్లపాలు, నీ
లాగులు నేలపాలు, కలలావులు లంకలపాలు నేతురే ? ఆ. 3-51.

పైపద్యమునందలి తెనుఁగు జాతీయములు గుర్తింపఁదగినవి.

యామున కోలాహలుల తారతమ్యము :

శా. శ్రీపుత్రుం డితఁ డుగ్రుఁ డాతఁడు ; బుధ
శ్రేష్ఠుం డితం డాసుర
వ్యాపారుం డతఁడుం; గురుం డితఁడు మా
యావాది యాతండు; భే
దోపాయుం డితఁ డాయభేదియతఁ ; డా
యుష్మంతుఁ డీతండు, ని
త్యాపాయుం డతఁ, డెట్లు వాదమగునో
యంచుం బుధుల్ గొందఱుం. ఆ. 4-126.

సీ. ఈ ధర్మమూర్తి దా నెట్లు సందర్శించు
నాభీమవిగ్రహు ననెడివారు ;
ఈ వామనస్వామి యేమార్గమునఁ బోవు
నామహాబలిఁ గూడ ననెడివారు ;
ఈ చిన్నిద్విజరా జదేరీతి వాదించు
నాతమోద్రేకుతో ననెడివారు ;
ఈ పుండరీకాక్షుఁ డేభంగి సరితూఁగు
నాపుణ్యజనునితో ననెడివారు ;

కాదు కా దార్యసింహుండు గదిసెనేని
వానిమదమెల్ల నేఁటితో వదలిపోవు
ననుచుఁ గొందఱు దీవించుకొనుచు మనుచుఁ
గనుచు వినుచును వెనువెంటఁ జనెడివారు. ఆ. 4-127.

పెక్కు తెఱఁగుల వర్ణన లిట్టి వీ ప్రబంధమునఁ గావలసినన్ని గలవు.

3. అర్థాలంకారములు :

శ్లేష :

సీ. హరి మహాబిలసీమ నలమి డాఁగకయున్న,
ఘనులు బొబ్బలు వెట్టఁ గడఁగకున్న,
పరమహంసలు తెల్లవాఱి తిరుగకున్న,
అచలముల్ చలియింప కమరియున్న,
వెస నీలకంఠాళి విసము ద్రావకయున్న,
అబ్జంబు లప్పాల నణఁగకున్న,
వాణి చింతలఁ దలవాకిటఁ బడకున్న,
అహిరాజు పాతాళ మానకున్న,

లలితయామున భోగావలగ్న దాన
కైశ్యరుచిగతి కటిధైర్య ఘనవిభూతి
గానశుచివక్త్ర కీర్తిసువాణులకును
చదువు మాఁగారులకును దీటాదవునొక్కొ. ఆ. 4-5.

క. ఋక్షాధిప, కృష్ణార్జున
పక్షంబులు గలిగి విష్ణుపదసంశ్రయతన్
లక్షణవంతుఁడవగు నీ
కక్షీణకృపీటజన్మ మది యెట్లబ్బెన్. ఆ. 3-45.

స్వభావోక్తి :

ఉ. క్రుళ్లినకచ్చడంబు తలగుడ్డ పటచ్చరమైనకూసముం
తెల్లనిరల్లకంబు, మసిదీడినచల్లడ మూఁడుకాళ్లు మై
నల్లినజందెముం మొగమునందుఁ ద్రిపుండ్రము మిట్టపండ్లు బైల్
వెల్లినగ్రుడ్లు దోఁపఁ గుడివేత్రము పత్రముఁ బూని వాఁడటన్.
ఆ. 4-32.

ఉత్ప్రేక్ష :

గీ. యామినీకామినీమణి యామునార్య
సోముపైఁ జల్లు కాంచనసుమము లనఁగ
గలిగెఁ జుక్కలు ; మిణుఁగుర్లు కానుపట్టె
మబ్బుచెలి దాల్చు తొడవుల మణులకరణి. ఆ. 3-18.

ఇందుత్తరార్థమున నుపమయు.

ఉ. పట్టపగల్ గనంగలిగె బాగరి యామునసూరి మోము నే
పట్టునఁ గానరాఁడు శశిఁ బట్టెటు తెమ్మని నిర్జరుల్ మొఱల్
వెట్టఁ దదాప్తు లేఁగి తమిపెంపునఁ బైఁడికడానిచేరులన్
గట్టి తెమల్చి చేఁదిరనఁ గన్పడెఁ బ్రాచిఁ గళాప్రసారముల్. ఆ. 3-20.

సీ. ప్రతిపత్తు పోవఁ బ్రకృతి తమోలతలెల్లఁ
గోసిన బంగారుకొడవ లనఁగ,
ఇంద్రభోగమ్మున కింద్రాణిముందల
నంకింపఁబడు చంద్రవంక యనఁగ,
పొడుపుఁగొండ నిలింపముఖసభాస్థలికి సొం
పిడు బిడౌజుని లోడుబిళ్ల యనఁగ,
కువలయంబులు వేఁడుకొనిన నిశాదేవి
కరుణఁ దెచ్చిన సుధాకలశ మనఁగ,

యామునాచార్య సందర్శనాభిలాషఁ
దివిరి ప్రాగ్దేవి పట్టించు దివటి యనఁగ
పొడిచి కనుపట్టె సగముబ్బి పూర్ణమగుచు
మండలస్ఫూర్తిఁ దగెఁ గళామండలంబు. ఆ. 3-21.

గీ. పవ్వళింపుచుఁ బుక్కిటఁ బట్టె తమ్మి
కొమ్మ లెల్లెడఁ గస్తూరిగుళిక లుమిసి
రనఁగ నిందిందిరములెల్ల నబ్జగృహము
లుచ్చి వెడలె నినాదంబు పిచ్చలింప. ఆ. 3-66.

ఉల్లేఖము :

'గురులకుఁ గల్పశాఖ ; బుధకోటికిఁ గొంగుఁ బసిండి ; దుర్జరా
మరులకు జీవగఱ్ఱ ; భవమగ్నులపాలికిఁ దెప్ప ; దీనులా
నరులకుఁ బారిజాతము ; ధనార్థులపెన్నిధి, బంధుమిత్రసో
దరులకు నోటిలోఁ గడి' యఁట యామునుఁడు. ఆ. 1-136.

ఇందలి నుడికారములు గుర్తింపఁదగినవి.

అర్థాంతరన్యాసము :

చ. బహుళశుచిప్రసాదము సుపర్వవినోదముఁ గృష్ణమోదమున్
మహితకళావధానము హిమావరణంబుఁ బ్రదోషభంగమున్
విహితమహోన్నతం బమృతవిస్ఫురణంబుఁ బయోధి నెంచుచో ;
సహజగుణమ్ముగాదె తనుజన్ములు తండ్రులఁబోలి పుట్టుటల్. ఆ. 3-22.

క్రమము :

సీ. నిమిషకాంతియెకాని నిలిచి కుందములందు
విరియని తేజమే వెల్లఁగలదె ?
నిశివిలాసమెకాని నిఖిల తారకలందు
నహరహంబులఁ గల్గుమహిమ గలదె ?
గుహల నీఁగుటెకాని కుంభీంద్రవైరికి
మహనీయ ధైర్యసంపదయుఁ గలదె ?
చూపి మోపుటెకాని సోగమించులయందు
నెడలేని కళలచె న్నెనయుఁ గలదె ;

యనుచు విరియించి డాయించి యతిశయించి
చాలు వట్రువ సైకంబు చాయ పల్కు-
లుంగరంబులు మొలనూలు నుదిరిసొమ్ము
లలర రద నఖ మధ్య కాయములు చెలఁగె. ఆ. 2-69.

4. శబ్దాలంకారములు :

సీ. బెదరించి కదిరించి విదిరించి మొదిరించి
సుదతుల వారిల్లు చూపుఁ డనుచు,
పోలించి గేలించి లాలించి తేలించి
చిఱుతల నతనాఖ్యఁ జెప్పుఁ డనుచు,
బోధించి సాధించి క్రోధించి బాధించి
పెద్దలఁగని రాజు పిలిచె ననుచు,
భూషించి భాషించి రోషించి ఘోషించి
యిరుగుపొరుగువారి నుఱుముకొనుచు.... ఆ. 4-113.

ఉ. చించి హసించి మించులు వచించి మదించిన రాజభృత్యులన్
గాంచి నిరాకరించి కొఱగాని ప్రయోజనమంచు నెంచి మ
ల్లించిన యామునేయు వగ లించుక సేపు నుతించి మ్రొక్కి దీ
వించి పురోహితున్ బరిభవించి నడంచి మహీశుఁ గాంచియున్.
ఆ. 4-114.

సీ. భూపాలరాగరిబు భూపాలరాగంబు
నాట వాయించెఁ దా నాటవెలఁది, ;
ఘంటారవంబు మేల్ ఘంటారవంబుతో
మించుఁ బుట్టించె నామించుఁబోఁడి ;
కల్యాణి పరిశుద్ధ కల్యాణిరుచిమీఱి
నాదమ్ము గావించె నాదరసిక;
శంకరాభరణమ్ము శంకరాభరణాస్య
గల్పించె రాజశేఖరులు మెచ్చ,

గౌళ కాంభోజి కేదారగౌళ కాఫి
కనడ రేగుప్తి మోహన కనడగౌళ
శ్రీ వరాళి ముఖారి పూరి వికురుంజి
దేవగాంధారి సౌరాష్ట్ర దీపకములు. ఆ. 4-153.

సీ. నెల నేలుమోము వెన్నెలఁ బోలునవ్వు వి
న్నెలఁదోలువేణి వన్నెలఁ జెలంగ,
కళ లెంచుకనులు కాయలఁ బెంచుచనులు చా
యల మించు తనువు రాయల భ్రమింప,
దరమానుగళము మందర మానుకటి జలో
దర మీనునాభి సుందరము మెఱయ,
రతివంటి సొబగు భారతివంటిచదువు నా
రతివంటికాంతి ధీరత వహింప,

చిలువచెలు వారు నయ్యారు చెలు వయారె,
కరిణికరణి హసించు నిల్కడలునడలు,
ఊట లూరించు రంభలనోరు లూరు,
లలరుఁదమ్ముల చవులెల్ల నడుగు లడుగు ఆ. 4-156.

సీ. చారుషోడశకళాసదనంబు వదనంబు,
వదనంబు వాడనివనజగంధి,
పదియాఱువన్నె చొప్పడుగిండ్లు పాలిండ్లు,
పాలిండ్లు వెలికిఁజూపనిలలామ,
స్మరశూన్యపుత్రికాసాధ్యంబు మధ్యంబు
మధ్యంబువంపని మందయాన,
విఱ్ఱవీగెడుమహోర్వీఘనంబు జఘనంబు,
జఘనంబు మాయని సారవాణి,

పద్మసమ్మోదఖగము లప్పాదయుగము,
పాదయుగ మెందు మెట్టనిభాగ్యశాలి..... ఆ. 4-172.

ఉ. అత్తఱి నెత్తుభిత్తికల హత్తి మహత్తరు లొత్తి యుత్తరాల్
తత్తరమెత్తి మెత్తగిలి దత్తకరేక్షణసంజ్ఞఁ జిత్తముల్
మత్తిలి యుత్తమోత్తముఁడు మత్తత నెత్తఱి విత్త మెత్తి దా
రిత్తవడన్ జెడెన్ గుడువ రేకడ నేకడ నీయపహ్నవుల్. ఆ. 4-93.

సీ. పరవాదిమదభిత్ప్రభావంబు భావంబు,
గురుతరశీలసంకులము కులము,
కమనీయశంపానికాయంబు కాయంబు,
ద్రవిడవేదార్థ ప్రదాత తాత,
చరణాశ్రితానందజనకుండు జనకుండు,
తరుణాంగయువతీమతల్లి తల్లి,
తతబుధస్తుతపరంధామంబు ధామంబు,
దారిద్ర్యజిత మహోదార దార,

భూరిలక్ష్మీప్రసాదనూపురము పురము,
వాదవిద్యావిభేదగీర్వాణి వాణి,
సకలసంపత్సమేత విశ్రాంతి శ్రాంతి,
గలిగి విలసిల్లి లోకవిఖ్యాతి గాంచె. ఆ. 4-127.

ఇట్లిందు శబ్దాలంకార మేదో యొకటి లేని పద్యము సామాన్యముగా నుండదు.

5. అనువాదవైఖరి :

మూలము :

వర్షార్థ మష్టౌ ప్రయతేత మాసాన్,
నిశార్థ మర్థం దివసం యతేత ;
వార్ధక్యహేతో ర్వయసా నవేన,
పరత్రహేతో రిహ జన్మనాచ.

అనువాదము :

సీ. అలజడినెల లెన్మి దలజడినెలలకై
వలయు వస్తువులు దా వలయుఁ గూర్ప ;
నిశి కనిశంబు మానిసి సర్వసామగ్రి
దా సమార్జించియు దాఁచవలయు;

వృద్ధాశ్రమకు రాజవృద్ధశ్రవుల వేఁడి
యింపైనపైఁడిఁ గడింపవలయు,
పరతత్వ మరయక పర తత్వనిర్ణయం
బీజన్మమున నరుం డెఱుఁగవలయు,

నను ఘనశ్లోక మొకటి దా నానతిచ్చి
దానియర్థంబు తెలుప నాధరణివిభుఁడు
విని మహానందరసవార్ధి మునిఁగి తేలి
యలరి పరతత్త్వ మేఁ గాంతు ననుచుఁ జెలఁగి. ఆ. 4-238.

మూలము :

శ్లో. నవయం కవయస్తు కేవలం నవయం కేవల తంత్రపారగాః ।
అపితు ప్రతివాది వారణ ప్రకటాటోప విపాటనక్షమాః ॥

అనువాదము :

మ. వికృత ప్రాకృత సంస్కృతోభయకళా విఖ్యాతితోఁ గేవల
ప్రకరశ్రీకవిఁ గాను; తర్కగురు శబ్దాడంబర ప్రాభవో
త్సుకమా కేవలతంత్ర పారగుఁడఁగాన్ దుర్వాదిమత్తేభరా
ట్ప్రకటాటోప విపాటనక్షముఁడ నా పాండిత్యముం జూడుమీ.
ఆ. 4-81.

మూలము :

ఆశైలా దద్రికన్యా చరణకిసలయ న్యాసధన్యోపకంఠా
దారక్షోనీత సీతాముఖకమల సముల్లాసహేతోశ్చ సేతోః ;
ఆచప్రాచ్యప్రతీచ్య క్షితిధరయుగళా దర్కసోమావతంసా
న్మీమాంసా శాస్త్రయుగ్మశ్రమ విమలమనా మృగ్యతాం
మాదృశోఽన్యః.

అనువాదము :

శా. ఆర్యాంధ్రప్యబ్జ విహారసమ్యగుపకంఠాశైలపర్యంత మా
చార్యక్ష్మాతనయానజాబ్జ కుశలేష్టాసేతుపర్యంత మా
సూర్యాబ్జార్యవతంస పూర్వచరమ క్షోణీధ్రపర్యంతమున్
మర్యాదాపరుఁ జూడు పూర్వయుత మీమాంసశ్రమున్ మాదృశున్.
ఆ. 4-138.

6. నుడికారములు, జాతీయములు మున్నగునవి :

ఈ గ్రంథమునఁ దెలుఁగు నుడికారములును, జాతీయములును గలవు. వానికిఁ గొన్ని యుదాహృతులు : గొన్గలాడు, నేలఁబడు, అరణ్యములపాలు, పుట్టుగ్రుడ్డయి చరించు, మూఁడుకాళ్లు, అప్పుల ముంచు, చీడపట్టించు, సుడిఁబెట్టు, వేరువిత్తు, విసపాలవిత్తు, కంటిలో నలుసు, కడిలోని యీఁగ, కాలిచిక్కిన మొద్దు, వలమీను, చిక్కఁపుఁ బిట్ట, పిశికాయపురువు, చిచ్చులో మిడుత, కంపఁబడ్డకాకి, కుప్పిగంతులిడు.

చైపట్టినదెల్లఁ బైఁడి - ఆ. 2-72.
పాముకుఁ బోయుపాలు - ఆ. 3-33.
పాలకెనయైనకులము పదటఁగలుపు - ఆ. 3-3 .
ముందరనే మీరుమీరెపో మురియువారు - ఆ. 3-121.
ఈనఁ గాఁచి శునకంబులపాలికిఁ ద్రోచు - ఆ. 4-96.
వేలువాచి రోలంతయైన రోలువాచిన నెంతగాఁబోలును - ఆ. 5-33.

ఈకవి నాంది, వేదవ్రతములు, కాశీయాత్ర, ఎదుర్కోలు, ప్రాలపుట్టికలు మెట్టుట, పాన్పువేయుట, తాంబూలచర్వణము, దంపతి తాంబూలములనిచ్చుట, నాగవల్లి, వధూగృహప్రవేశము, కుడికాలుం చుట, కొట్నముపెట్టుట, సుంకుచెరుగుట మున్నగు వైవాహికాది ప్రక్రియలను సైతము నీగ్రంథమున వర్ణించినాఁడు.

తెలుఁగు మాటాడు తెలుఁగునాటి వైష్ణవకుటుంబములు వాడుకొను తమిళపదములు నిందుఁ బ్రయుక్తము లయినవి: కవి తెలుఁగు దేశపు వైష్ణవుఁడుకదా !

ఉదాహరణములు కొన్ని :

తిరుమామణి మంటపము - ఆ. 1-70.
(వస్త్రము) చాదు - ఆ. 1-157.
పరిమారు, సాపడు - ఆ. 3-160.
విశిరి - ఆ. 3-104.
సాదము - ఆ. 1-201.
తిరుమణి - ఆ. 2-26.

7. కవినిరంకుశత :

ఈ యామునవిజయవిలాస కావ్యమున మిన్నండిన కవి నిరంకుశతను బ్రకటించు పద్యములు, పదములు చాలఁగలవు. వానికీ క్రిందివి కొన్ని యుదాహరణములు :

I పద్యములు :

క. కట్నంబు లెందుఁ గల వే
పట్నంబుల మెచ్చి యిచ్చుప్రభువులు లే రీ
రాట్నముల మనకు నేగతి
పుట్నంబులకైన దుడ్డుపుట్టద యహహా. ఆ. 4-21.

ఉ. కట్నముకట్నమంచుఁ బలుకం దగ దేము వసించి మించు నీ
పట్నమునందు నీకొసఁగుభవ్యుఁడు లేఁడిటమీఁదఁ బల్లెలన్
రాట్నము లాశ్రయింపు, మదిరాక్షు లొసంగిన కండెబొట్లతోఁ
గట్నములౌ నిజంబు తమకంబున మమ్మడుగన్ లభించునే. ఆ. 5-19.

క. కంటారా వాక్ప్రౌఢిమ
వింటారా యుక్తిబలము విహితావిహితం
బంటారా యూరకయే
యుంటారా యనుచు నల పురోహితుఁ డలుకన్. ఆ. 5-21.

శా. ఏమీ యామునదేశికాఖ్యుఁ డవు నీవేనా, భళా, కంటి మా
నే మాపత్రికఁ జింపివేసినది బాగేనా మఱిన్ గొన్ని యే
మేమో వ్రా సిటుపంపి యుంటివట నీవేనా, మహాభాగ్యమే
యేమీ రాజును దీసివేసినది నీవేనా యథార్థంబుగన్. ఆ. 5-22.

మ. తలిదండ్రుల్ గలరా ; సహోదరులు సంతానంబులుం గాంతురా ;
కులగోత్రంబులు వెల్గునా ; యెపుడు మీకున్ బంటలున్ బండునా ;
చెలులుంబంధువు లుందురా ; సిరు లవిచ్ఛిన్నంబుగా నొప్పునా ;
కలకావ్యంబులు వచ్చునా, పదము లాకాంక్షింపఁగా నేర్తురా !
ఆ. 5-23.

క. కూజంత మమర నమరము
రాఁజెప్పెడిచోటఁ జదువరాదా రాదా
నేఁజెల్ల యెజ్జ లేమో
యోజింపుచుఁ బెదవి దెరవకున్నాఁ డహహా ! ఆ. 5-24.

ఉ. ఏమనువాఁడ మేను విడ కేమనువాఁడ, కృతప్రతిజ్ఞ కే
నేమనువాఁడ రాజు నను నేమనువాఁ డని యోడనంటి నా
నోమది యేల యేలచెడెనో మది యేలగదా తురంగముల్
సామజముల్ నిజంబు పులిసామజముల్ విభజింప నేర్చునే. ఆ. 5-94.

చ. చని వెతదెల్ప నోట నుడి సాగకయాదల యూఁచి భీతిచేఁ
దనురుహముల్ గగుర్పొడిచి తందర లేచి విచార మూఁచి లోఁ
గనికర మీనఁగాచి శునకంబులపాలికి ద్రోచి నల్ దెసల్
గని చెయిఁ జాఁచి యూర్పు లవి గాసిలు విప్రునిఁ జూచి రాజనెన్.
ఆ. 4-96.

సీ. రోషియై స్వమతాభిలాషియై చటులదు
ర్భాషియై వైష్ణవద్వేషి యగుచు,
క్రోధియై బలవద్విరోధియై సంవాద
మేధియై యజ్ఞానబోధి యగుచు,
గర్వియై బుధభాండదర్వియై కవినెత్తి
కొర్వియై పూర్వసుపర్వుఁ డగుచు,
కటికయై గొంకైన మొటికయై యనృతంపుఁ
బుటికయై రసహీనఘుటిక యగుచు, ... ఆ. 5-62.

చ. భషభష యామునేయుఁడష ప్రాణముఁగొన్నష ; రామరామ మా
ఝషఝష లేమిసాగవష ; శాస్త్రవిదుండష సంధ్యముక్కలున్
మృషమృషగానె వచ్చునష ; మించష వజ్ఝలముందఱన్ మహా
ఘోషఘోష జేస్సువాఁడష ; సఖుల్ సభవారిషు జూస్సునారషే.
ఆ. 5-54.

చ. ధనములు దెత్తురా బుధులు ధాన్యము లన్యము లమ్మి యమ్మి సా
ధనములు పుత్తురా కవులు దారులు వేరులు మాని పూని దం
ధనములు నిత్తురా ఘనులు ధన్యులు దైన్యులు నీగి లోగి బం
ధనములు వల్తురా నిగమధర్మ్ములు కూర్మ్ములు గల్గి తల్తురా !

మ. వ్రతపర్వక్రతుహవ్యకవ్యకుశలోద్వాహర్క్షమాసాబ్దసత్
క్రతుదానగ్రహణప్రయోగశుభచాతుర్మాస్య సంక్రాంతి దం
పతిపూజాక్షవరోపవాస నిగమప్రారంభ కర్మంబులన్
క్షితిదేవోత్తమ, నీగృహంబు దినమున్ శ్రీమించునా నావుడున్.
ఆ. 5-28, 29.

సీ. కలఁగి పత్రిక కోడఁ గంబనాథుఁడఁగాను
సాహసోపేతకోలాహలుఁడను,
ఒకచతుష్కవి కోడఁ ద్రికవిని నేఁ గాను
ఘటికాశతగ్రంథఘటితమతుఁడ,
శుల్కాభిలాషచే సోలుసభ్యుఁడఁ గాను
తత్త్వమసీతి సంస్థాపకుఁడను,
చీటిఁ జించిన పెరచీటిలేకరి గాను
శతసహస్రాయత్తశాసనుఁడను,

బ్రహ్మవేత్తనుగాని నేఁబ్రహ్మచారిఁ
గాను ; నేనేడ నీవేడ ; కలహమేడ
అహహ, విను వేలువాఁచి రోలంతయైన
రోలువాచిన నెంత గాఁబోలు ననిన. ఆ. 5-33.

ఇట్లే అన్వయము, అర్థము కుదురని పద్యములు నీ గ్రంథమునం దున్నవి. ఉదాహరణముగా నొక్కటి :

సీ. తలఁప విద్యావివాదాయ ధనం మదా
        య ఇతి దుర్బుద్ధి నీయందుఁ బొందు ;
    సరస శక్తిః పరేషాం పరపీడనా
        యేతి బలంబు నిన్నెనసియుండు ;
    భావింపఁగా రాజపాపం పురోహిత
        యనెడి వాక్యంబు నీయందె చెల్లు ;
    గుణి ననారాధిత గోవిందచరణస్య
        కుతోభవేతు నిన్గొని పెనంగు, (?)

    సరవితోజ్ఞానదాన రక్షణపరత్వ
    శీలవత్వ వినాదైన్య జీవనత్వ
    లసదనాయాసమరణత్వ లక్షణంబు
    లవియు నీయందుఁ గలవారె నహహ నేఁడు.   ఆ. 5-132.

II పదములు :

వైజయంతియుత వక్షోపీఠము :

'స్తోమామ్రేడిత వైజయంతియుత వక్షోపీఠముం ద్రొక్కి.'   ఆ. 1-2.
'వైజయంతీయుతవక్షఃపీఠము' అని యుండవలయును. అట్లుండిన యెడల ఛందస్సు చెడును ; యతి తప్పును.

తిరువాయిమోళి ... ... తిర్వ్రుత్తముం :

'జఠరంబొ తిరువాయిమోళి తిరుపాశర్యంబు తిర్వ్రుత్తముం.' ఆ. 1-12.
'తిరువాయ్‌మొళి ... తిరువృత్తము' అని యుండవలెను. ఛందోభంగము కాకుండుటకై కవి యిట్లు పదములను మార్చినాఁడు.

వేత్రవతెచ్చరింప :

'నర్మద బోటిమై పొగడ నమ్మిక వేత్రవతెచ్చరింప.'   ఆ. 1-54.
'వేత్రవతి మెచ్చరింప' అనవలెను. అట్లయిన ఛందోభంగ మగును.

చతుర్విగుంశతి :

'రూపగు శబ్దపంచకము రూపగు దానఁ జతుర్విగుంశతి వ్యాపకభూత పంచకము.'   ఆ. 1-72.

'చతుర్వింశద్వ్యాపకభూతపంచకము' అని యుండవలెను. అట్లయిన ఛందస్సు చెడును.

వనమాల తార్క్ష్యవత్సాంకులు :

'శంఖగదాసి చక్రమణి శార్ఙ్గధరావనమాల తార్క్ష్యవత్సాంకులు.'
ఆ. 1-83.

ఈ సమస్తపదమునందు 'వనమాలా' 'శ్రీవత్స' అను సరియైన రూపము లుండిన గణభంగము కలుగును.

నిడూర్పులు :

'బలియుర గెల్చి కర్మములఁ బాల్పడి వేఁడి నిడూర్పులుం.'
ఆ. 1-98.

ఇందలి 'నిడూర్పులు' 'నిట్టూర్పు' లయినచో గణములు తప్పును.

వాకృచ్ఛుట :

'వాకృచ్ఛుటకై యజేశగుహకేశవశేషు లిలం ధరింపరే.' ఆ. 1-105.
ఇందు యతికోసము 'వాక్రుచ్చు' 'వాకృచ్చు' అయినది.

పోలకం :

'సురలోకంబు భయంబుతో ఘనులవేం జొచ్చెం సరింబోలకం.'
ఆ. 1-110.

'పోలక' అను కళ ఛందస్సుకోసము ద్రుతప్రకృతికమైనది.

త్రయారుషేయుఁడై :

'పున్నమచందురుం డితఁడె పో యనఁ బొల్చెఁ ద్రయారుషేయుఁడై.'
ఆ. 1-131.

'త్ర్యార్షేయుఁడై' యని యుండవలసిన శబ్దమును ఛందస్సు చెడకుండుటకై కవి యిట్లు ప్రయోగించెను.

ప్రహలాద :

'విద్యారణ్య ప్రహలాద వైశ్రవసదత్తాత్రేయమైత్రేయులన్.'

ఆ. 1-132.

ఇట 'ప్రహ్లాద' శబ్దము కవికిఁగల ఛందోభంగభీతిచే 'ప్రహలాద.' అయినది.

వల్దు, కల్దు :

'కాదేమో యంచుఁ దలంచవల్దనియెఁ గల్దీయెల్ల మేమెల్ల విన్నాము'

ఆ. 1-170.

'వలదు' 'కలదు' పదము లిట్లు 'వల్దు', 'కల్దు' అయినవి.

భవతీ భిక్షాం దేహీ

'లక్షణకరుఁడై భవతీ
భిక్షాందేహీ యనంగ ... ..' ఆ. 1-196.

'భవతి, భిక్షాం దేహి' యని యుండవలెను.

హరిహి ఓమని :

'ఓహోయని పల్కఁగా హరిహి ఓమని యాతఁ డుపక్రమించి.' ఆ.1-211.

'హరిః' అను పదము 'హరిహి' అయినది.

ఉపాధ్యాలు :

'మరునాఁ డత్తటి యామునేయుఁ డరుగన్ మన్నించుపాధ్యాలోగిన్.'

ఆ. 1-212.

ఇందు 'ఉపాధ్యాయులు' పదములో 'యు' ఊడిపోయినది.

వృంతము :

'ద్విరదస్కంధము నెక్కి వృంతముల నర్థిన్ వీవఁ బుణ్యాంగనల్.'

ఆ. 2-118.

ఈ పద్యములో 'తాళవృంతమునందలి' 'తాళ' త్రుంచివేయఁబడినది.

నడంచి (=నడచి) :

'పురోహితున్ బరిభవించి నడంచి మహీశుఁ గాంచియున్.' ఆ. 4-114.

కావ్యభవ్యాటోపకాల్వురు : (దుష్టసమాసము)

'పౌరాణరత్న సంపద్రథావళు లొప్పఁ గావ్య భవ్యాటోపకాల్వు
రొనర.' ఆ. 4-122.

భూనాయెడ (=భూనాయకుఁడ) :

'ఆయెడ వినుచుండెద భూనాయెడ, వినుతించి నమ్ము నాయెడ ననఁగన్.'

ఆ. 4-189.

వుడురాజాస్య (=ఉడురాజాస్య) :

'నావుడు రాజకులాంగన యావుడురాజాస్యపలుకు లన్నియు నిజమై.'

ఆ. 4-171.

'యాయుడురాజాస్య' అని యుండవలెను. అట్లయిన ప్రాసతప్పును.

పెద్దలొద్దికిన్ (=పెద్దలయొద్దకున్) :

'వేకువ లేచి స్వప్నమున విన్నది కన్నది పెద్దలొద్దికిన్ జేకొని యాల
కించి విన.' ఆ. 1-28.

ధరించిరి (=ధరింపఁజేసిరి) :

'..................................మణిమేఖలాకృతిన్
రుచిగొనెనో యనంగ మొలనూలు ధరించి రనూనకామినుల్.'
'అనూనకామిను' లఁట ! ఆ. 3-99.

హంసతూలిక (=హంసతూలికాతల్పము) :

'నిస్తంద్రప్రస్ఫుట హంసతూలికపయిన్ సౌఖ్యావహాసీనయై.' ఆ. 4-143.

కుమతాహంకారకుంభీంద్ర మత్తాహారోగ్రమృగేంద్ర :

'కుమతాహంకార మత్తకుంభీంద్రాహారోగ్రమృగేంద్ర' అని యన్వ
యించుకొనవలెను. ఆ. 5-82.

పౌరుషస్థుఁడు (=పౌరుషము కలవాఁడు) :

'విష్ణుపదాప్త భూవిష్ణుపదవ్యాప్త పౌరుషస్థుడు మాఱుపలుకు టరుదె.'

ఆ. 5-86.

బొంకులనే దిఁక నెట్లు (=ఇఁక బొంకులని యనుట యెట్లు) :

'వెన్కకున్ బోనిది చూడుమంటి నివి బొంకులనే దిఁక నెట్లు దైవమా.'
ఆ. 5-90.

సత్యాది పలుకులు (=సత్యాదులగు పలుకులు) :

'సత్యాది పలుకు లసత్యమనుచు.' ఆ. 5-95.

'సత్యాదులగు పలుకు లసత్యమనుచు' అని కాఁబోలునభిప్రాయము.

దుష్ప్రతిన (=దుష్టసమాసము) :

'దుష్ప్రతిన యొనర్చి లేని దోఁక పౌరుషముం దలపెట్టి.' ఆ. 5-133.

'దుష్ప్రతిజ్ఞ' యనవలెను; కాని పద్యము నడవదు. ఈ పద్యమునందే

కురూపి బహుచేష్టిత :

అను వింతప్రయోగ మున్నది.

'క్షితిజనముల్కు రూపి బహుచేష్టిత యన్నది నిక్క మియ్యెడన్.'

యథోచితకాన్క (=దుష్టసమాసము) :

'యథోచితకాన్కఁ జేతు నుత్తారకమైన.' ఆ. 5-153.

'యథోచితమగుకాన్క' అని యుండవలెను.

నప్రతి మీకు నాదుకఠినప్రతినన్ :

'నప్రతి మీకు నాదు కఠినప్రతినన్ సఫలంబుఁ జేసి.' ఆ. 5-154.

'మీకు సాటిలేదు. కఠినమైన నా ప్రతిజ్ఞను సఫలముచేసి' యనిభావము.

విష్ణుపదకాంతి గల కాయుఁ డెవ్వాఁడు. ఆ. 1-22.
వాఙ్మధురయుతసతులు. ఆ. 1-106.
ద్రావిడప్రబంధోదిత మొక్కటెంకి. ఆ. 1-142.
వజ్రశుంఠలకెల్లఁ దర్వాయిఁ జెప్పు. ఆ. 1-208.
మమ భవదీయ సత్కృప నమస్కృతి. ఆ. 2-37.
శబ్దము లబ్దంబు (=ఆకాశము) ముట్ట. ఆ. 3-110.
ఆబ్దికము (=వైవాహిక నాందికార్యము). ఆ. 3-110

ఆర్యమాశేఖరులు......రోఖది. ఆ. 4-36.
వంగభూమి సంస్ఫుటము కృశింపఁ జేసితి. ఆ. 4-66.
తా నొకప్రజ్ఞవాఁ డనే లిఖితము. ఆ. 4-102.
ఆలోకనచకోరములకు జ్యోత్స్నములు కరప. ఆ. 5-16.
ఆనాపూన సమర్థముం గలిగి. ఆ. 5-88.
వేదశిరో విచారసాహితుఁడు. ఆ. 5-99.
భవదీయ సుందరంబు. ఆ. 5-157.

అతివేలమైన యీ కవి సాహసమున కిట్టి వెన్నియేని యుదాహరణములు చూపవచ్చును.

గ్రంథసంస్కరణ విధానము :

శబ్దార్థజ్ఞానము చాలని లేఖకులవలన సంభవించినవియు, శబ్దార్థజ్ఞానము కలవాఁడయినను కవి నిరంకుశుఁడయి భాషానియమములను బాటింపకపోవుటవలన సంప్రాప్తములైనవియు నగు ననేక దోషములకుఁ దావలమైయున్న యీ ప్రబంధమున సాధ్యమయినంతవఱకు సవరింపఁ దగినవి లేఖకదోషములుకాని, కవి యుద్దేశపూర్వకముగాఁ గావించినవి కావు. కావున, ఒక్కటియేమైన వ్రాఁతప్రతియందలి వ్రాఁతతీరును, సందర్భమునుబట్టి యిందలి వ్రాఁతతప్పులు కొంతకుఁగొంత సవరింపనలవియైనవి. సవరణలు గ్రంథమునను, తప్పు లధోజ్ఞాపికయందును ముద్రితము లైనవి. రచనాధోరణి ప్రాచీనసంప్రదాయము ననుసరించి యుండుటచేఁ దదనుగుణముగా నర్థానుస్వార శకటరేఫాదులు, సంధులు తత్తదుచితస్థలములందు సాధ్యమైనంతవఱకుఁ బొందింపఁబడినవి. అన్వయము కుదురుచున్న పట్టులలో విరామచిహ్నములు నుంచఁబడినవి. ఛందోలక్షణము తప్పినచోటులు ప్రశ్నార్థక చిహ్నములతో సూచింపఁబడినవి. అర్థముకాని లేఖనప్రమాదములును, అంతరాని నిరంకుశ కవిప్రయోగములును, మాతృకయందున్నట్లే ముద్రితములైనవి.

ఎన్ని నియమములను బాటించినను, ఎంతజాగరూకత వహించినను ఈ ప్రబంధమున దోషములు లెక్కకు మిక్కిలిగానున్నందున సంస్కరణ సాధ్యములయ్యును గొన్నిదోషము లటనట ననివార్యముగా నుండి పోయినవి.

వందనసమర్పణము :

సాదరభావముతో నీ యామునవిజయవిలాస సంస్కరణకార్యము నప్పగించిన శ్రీ టి. చంద్రశేఖరన్ (మదరాసు ప్రభుత్వ ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారాధిపతులు) గారికిని, మాతృకా సంస్కరణము మొదలుకొని గ్రంథ ముద్రణము పరిసమాప్త మగువఱకును బహు భంగులు సాయమొనరించిన శ్రీ బులుసు వెంకటరమణయ్యగారికిని సహ స్రాధిక వందనములు.

గ్రంథ ముద్రణమున శ్రీ రత్నంప్రెస్సువారు చూపిన యోర్పు నేర్పులు మిక్కిలి మెచ్చఁదగినవి.

మదరాసు,
5-5-1958.

గన్నవరపు సుబ్బరామయ్య

విషయసూచిక

ప్రథమాశ్వాసము

కృత్యవతరణిక	1
షష్ఠ్యంతములు	7
కథాప్రారంభము	8
నైమిశారణ్య వర్ణనము	8
భాగీరథి వర్ణనము	12
శౌనకాదులు మహాభాగవత వైభవముఁ దెలుప సూతుని వేఁడుట	13
శౌనకాదులకు సూతుఁడు మహాభాగవత వైభవమును దెలుపుట	15
వైకుంఠ వర్ణనము	15
విష్ణువు ఆళ్వారుల వృత్తాంతమును లక్ష్మికిఁ జెప్పుట	18
వీరనారాయణపుర వర్ణనము	20
కావేరీనదీవర్ణనము	26
వీరనారాయణస్వామి వర్ణనము	27
వీరనారాయణమందిర వర్ణనము	28
శఠమర్షణ చరిత్రము	30
ఈశ్వరభట్టరు చరిత్రము	31
నాథముని చరిత్రము	33
ఈశ్వరుని వృత్తాంతము	35
యామున జననము	38
యామున శైశవవర్ణనము	41
యామును నుపనయన వృత్తాంతము	47
యామున విద్యాభ్యాసము	48

ద్వితీయాశ్వాసము

యామున వివాహ ప్రయత్నము	55
వరదార్యుని వృత్తాంతము	57
కాంచీపుర వర్ణనము	60

యామున వివాహ ప్రసంగము 62
యామున వృత్తాంతము 65
యామున వర్ణనము 68
వివాహ నిర్ణయము 71
కుముదవల్లీ వర్ణనము 73
వివాహ యత్నములు 78
వివాహ ప్రయాణము 79
వసంత ర్తు వర్ణనము 80

తృతీయాశ్వాసము

రాత్రి వర్ణనము 83
చంద్రోదయ వర్ణనము 88
యామున విరహవర్ణనము 90
మన్మథ దూషణము 90
చంద్రదూషణము 92
మలయమారుతాదిదూషణము 94
ప్రభాత వర్ణనము 96
కుముదవల్లి వివాహాలంకరణము 101
యామున వివాహాలంకరణము 105
యామున వైవాహిక కాశీయాత్ర 107
వివాహ వేదికకడకు యామునుని రాక 110
కుముదవల్లీ యామునుల వివాహము 113
యామున దంపతుల దేవతాదర్శన యాత్ర 117
యామున దంపతుల గృహప్రవేశ యాత్ర 119

చతుర్థాశ్వాసము

భాష్యగురునొద్ద యామునుని భాష్యాభ్యాసము 127
కోలాహలుని (ఆక్కి-యాళ్వాను) వృత్తాంతము 128
కోలాహలుఁడు భాష్యగురునకుఁ జీటి వ్రాయుట 130
భాష్యగురుఁడు కోలాహలుని యాగడములను యామునునకుఁ
జెప్పుట 134
యామునుఁడు కోలాహలుని దూతను దూషించుట 136
యామునేయుఁడు కోలాహలునకు బదులు చీటి పంపుట 137
యామునేయుని చీటిని గాంచిన కోలాహలుని వర్తనము 139
కోలాహలుఁడు యామునునకు మఱలఁ జీటి పంపుట 142
కోలాహలుఁడు తన పరిభవమును రాజునకుఁ దెలుపుట 148
రాజు యామునునికి లేఖ పంపుట 148
రాజు యామునునిఁ దోడ్కొని రమ్మని మంత్రులఁ బంపుట 150
యామునేయుఁడు రాజు నగరి కేఁగుట 151
పురజనులు యామునునిఁ బ్రశంసించుట 152
యామునేయుని రాజసభా ప్రవేశము 155
రాజపత్ని వర్ణనము 156
రాజపత్ని స్వప్న వృత్తాంతము 158
నాథముని దేవమానవగాన తారతమ్యమును దెలుపుట 159
రాజపత్ని రాజాస్థానమున కేఁగుట 164
రాజపత్ని యామునుని స్తుతించుట 165
పరకాలుని ప్రభావము 168
శఠారి విజయము 169
విష్ణుచిత్తుని మహిమాభివర్ణనము 172
పాండ్యరాజు వృత్తాంతము 176
రాజదంపతుల పంతములు 181

పంచమాశ్వాసము

కోలాహలుఁడు భాష్యగురు నధిక్షేపించుట 186
యామున కోలాహల సంవాదము 188
కోలాహలుని శపథము 198
సభాసదులు యామునేయునిఁ బ్రస్తుతించుట 209

పరాజితుఁడైన కోలాహలుని యాత్మవిచారము 203

యామునాచార్యుఁడు కోలాహలు నధిక్షేపించుట 207

యామునేయుఁడు రాజపురోహితునకుఁ గావించిన హితబోధ 212

విద్వత్సభ కోలాహలుని దూఱుట 214

విద్వత్సభ యామునేయుని సన్నుతించుట 215

రాజపత్ని యామునేయుని సన్నుతించుట 217

రాజు యామునేయుని సంస్తుతించుట 221

చక్రాంకనప్రక్రియ 224

తత్త్వత్రయ వివరణము 226

యామునేయునకు రాజ్యార్ధప్రాప్తి 230

యామునేయుని నిజగృహాభిగమనము 232

అనుబంధము

దివ్యసూరి చరితము 235

పరమయోగి విలాసము 238

ఆచార్యసూక్తి ముక్తావళి 242

యామునాచార్య చరితము (సింగరార్యకృతము) 245

ఆముక్తమాల్యద 249

గురుపరంపరా ప్రభావము (తమిళము) 252

పరమభాగవత విలాసము 264

యామున విజయ విలాసము

ప్రథమాశ్వాసము

కృత్యవతరణిక

శా. శ్రీలక్ష్మీ పరిరంభ సంభ్రమ రసక్రీడా సుఖామ్రేడితో
న్మీలన్నేత్ర ఘృణాకటాక్షరుచి భూనీళా మనోజ్ఞంబులన్
జాలిం బెట్ట సుబాహుమాలికలు విశ్వాసంబుచే వైచి పా
ర్శ్వాలంబద్యుతిఁ గాచి ప్రోచు త్రిజగత్స్వామిన్ బ్రశంసించెదన్. 1

శా. శ్రీమత్పూర్ణసుధార్ణవోద్భవముచే శ్రీవత్స సత్కౌస్తుభ
స్తోమామ్రేడిత వైజయంతియుత వక్షో పీఠముం ద్రొక్కి ని
త్యామోదాద్భుత భాగధేయరుచి నాత్మత్రాణపారీణ మై
క్షేమానందము లియ్య నియ్యకొను లక్ష్మీకాంత నన్ బ్రోవుతన్. 2

మ. గృహాశయ్యాసన పాదుకాంశుక హృషీకేశోపధానాది వి
గ్రహ భేదోచిత శేషవృత్తుల సుభోగాగ్ర స్ఫురచ్ఛ్రీశిరో
గృహరత్నాంతర గోచరాచ్యుతుని లోఁ గీలించి మేలెంచు నా
యహిరాజేంద్రునిఁ గాంతిచంద్రుని సువిద్యాసాంద్రునిన్ వేఁడెదన్. 3

మ. సతతోద్ధూత గరున్మరు ద్భ్రమణ చంచ చ్చంద్రశాలాగతా
గతసంధిన్ హరి దివ్యమందిరము వేడ్కన్ జూచి తత్కేతనో
న్నత చేలాంచల చంచలం బిఁక సమాన[1]స్కంధులున్ వేళ నే
గతిఁ జూపన్ ధ్వజమై రథంబగు ఖగక్ష్మాధీశు సేవించెదన్. 4

శా. ఆజ్ఞారూపకులాల చక్రజనితా జాండ ప్రభా భాండ కృ
త్ప్రజ్ఞాదండ మఖండ దాస్యవిభవా రంభానుకూలక్రియా
సౌజ్ఞాదండముఁ జేసి శౌరి బగి శేషత్వైక నిష్ఠాత్ముఁడై
స్వజ్ఞాన ప్రచురంబుగాఁ దిరుగు విష్వక్సేనుఁ బూజించెదన్. 5

---

1. స్కందులున్,

శా. జ్వాలాకేశ శిరో గృహస్ఫురణ వాగ్వాతాయ నోచ్ఛ్వాస వా
తూలోద్రేక మదా[1]సురస్ఫుటరజోద్ధూత ప్రతాప ప్రభా
భీలాపాంగ కటాక్ష [2]వీక్షణరుచుల్ పెంపొందు నిర్వక్ర కృ
ల్లీలాచక్రము చక్రిచక్ర మఘువల్లీచక్రమున్ మ్రొక్కెదన్. 6

చ. హరిముఖ నిర్గతోజ్జ్వల మహా[3]నిల ఘోరతర ధ్వనిన్ నిశా
చరజనసంఘు హృద్భయద శల్య మనంగ [4]రుచించి యాసుధా
కరశతకోటి కాంతి గని కట్టినరీతి వసించి వెల్గు సుం
దరదర మాదరంబున మనంబున సన్నుతిఁ జేతు నేతలన్. 7

మ. చిదచిద్భేద శుభోదయస్ఫురణ మక్షీణంబు జాంబూనద
చ్ఛద లత్యున్నతి మీఱు మేరు సమలక్ష్యంబైన గాత్రంబు సొం
పొదవన్ మూఢదితీ తనూభవ [5]ఘటాస్ఫోటస్ఫుటద్వృత్తి సౌ
ఖ్యద మా వామను వామ హస్తగతసత్కౌమోదకిన్ గొల్చెదన్. 8

మ. దనుజ వ్రాత మహోగ్ర కర్కశ బృహత్కం[6]ఠక్ష[7]రచ్ఛోణి తా
ర్పణ పూజావిధిఁ దృప్తి నొంది నిజ [8]శౌర్యార్ద్ర దీపస్ఫుట
ద్ఘన వాలాకృతి ధార గల్గి వరఖడ్గఖ్యాతి[9]మై శౌరి హృ
ద్వనజానందము నిచ్చునందకము మోదం బూని నే వేఁడెదన్. 9

చ. గుణ జనితధ్వనుల్ శ్రవణ కూపములం దవులన్ సురాదు లా
క్షణమున నిర్భయాత్ములయి సంతసిలన్ నిజబాణ వృష్టి దు
ర్గుణ దనుజాళిమీఁదఁ బిడుగు ల్పడు భాతి నటింప స్వామిచే
గుణము వహించు శార్ఙ్గమునుగొల్తుఁ జమత్కృతి దల్తు మత్కృతిన్.

శా. పారావార నిభాంగులై తగి సదా పశ్యంతి మంత్రత్రయో
దారోచ్చారణచే స్వలోకగత ముక్త త్రాణ పారీణ గం
భీరానంద రసప్రమగ్ను లగుచున్ బెంపొంది నిత్యాఖ్యలౌ
సూరివ్రాతము ముక్తజాతము మదిన్ స్తోత్రంబు గావించెదన్. 11

1. సుక. 2. తీక్షణ. 3. నల. 4. రుచించె. 5. ఘట.
6. ఠ. 7. రక్ష ణి. 8. శౌర్యత్వక్ర 9. మై.

మ. శఠమారంగ కురంగ పూర్ణుని కృపన్ జన్మించి నెమ్మిన్ ద్రయీ
జఠరంబౌ తిరువాయి [1]మొళి(శ్రీ) తిరువాశర్యంబు తిర్వృత్తమున్
[2]శఠవందాది మహాప్రబంధములు నాకల్పంబుగాఁ జేయు శ్రీ
శఠకోపార్యునిఁ గాంతి సూర్యుని మదిన్ జర్చించి యర్చించెదన్. 12

ఉ. నేమము మీఱ నా పురుష నిర్ణయము న్నయ యోగ నిర్ణయం
బా[3]మెయి న్యాయతత్త్వము మహామహిమన్ విరచించి దివ్యతే
జోమయ విగ్రహస్ఫురణ సొంపు వహించిన నాథమౌనులన్
నామదిలోపలన్ నిలిపి నమ్మికతోడ భజింతు నెప్పుడున్. 13

ఉ. ప్రాయమునందు యోగము నుపాయము గాదని యెంచి పంచమో
పాయమునన్ వసించి తన ప్రాయము మానము దేశికుండు దాఁ
బాయక నాయకంబగు ప్రపత్తిని హత్తిన పుండరీక ప
త్రాయతనేత్రు నే నభినుతంబు హితంబుగఁ జేతుఁ గావుతన్. 14

ఉ. అంబుజనేత్రు పుత్రి లసదంబుజనేత్రి పవిత్రగాత్రి నీ
రంబులఁ గ్రుంకి రాఁగ నెదురం గడుఁ బంకము నున్న మేని పీ
తంబున నిల్పి తెచ్చిన మఠంబున నార్యుఁడు మెచ్చ నిచ్చలో
సంబర మూను రాముని వెసం బరమాప్తము గాఁగ మ్రొక్కెదన్.

శా. దాసానంద కరంబుగాఁ [4]జెలఁగు గీతాసంగ్రహంబున్ ఘనం
బౌ సిద్ధిత్రయమున్ రచించు నిగమ ప్రామాణ్యముం జేసి వి
శ్వాసం బేర్పడఁ గేశవాత్మజున [5]కాళ్వందారు మున్ బంచి మేల్
వాసిం జూపెడు యామునార్యవరునిన్ వర్ణింతు నాయాత్మలోన్. 16

మ. వశుఁడై దేశికు నేమనంబు గొని యాళ్వందారు స్తోత్రంబు దా
యశుఁడై కంచికిఁ గొంచుఁబోయి ఫణి [6]రాజాఖ్యుం గటాక్షించి వా
గ్వశచేఁ దెచ్చి నిజార్యుఁ జూపుమని శౌఁద త్త్వజ్ఞునిన్ శ్రీపరాం
కుశదాసున్ వరదాస దాసునని నేఁ గొల్తున్ విదల్తున్ జడన్. 17

1. మౌ. 2. కఠినందాది. 3. మయి.
4. జలసుశితా. 5. కాళ్వంచారము. 6. రాజాస్యుల.

సీ. వేదాంత [1]వేదార్థ వేదాంత సారసం
        గ్రహదీప కృతుల నే ఘనుఁ డొనర్చె ;
శ్రీభాష్యసహిత గీతాభాష్య గద్య త్ర
        యంబు లే యాచార్యుఁ డానతిచ్చె ;
బోధాయనోపాయ బోధావిధేయ బో
        ధాయన సూత్ర మేదాత చేసె ;
నిత్యంబు నిత్యేశ కృత్యంబు నుడయవర్
        నిత్యంబు నే మానినేత నిలిపె ;

ప్రబల పరతత్త్వ దర్శనోపాయ దేశి
[2]కాంతిమస్మృతి మోక్షంబు[3]లడిగె ; నెవ్వఁ ?
డట్టి రామానుజాచార్యు నాశ్రయించి
పాదముల కేను మ్రొక్కెద భక్తిమతిని. 18

ఉ. మానవకోటులన్ సదభిమానవశాత్ములఁ జేసి నిర్మలా
మానవదృష్టికై దురభిమానములన్ వదలించి మోహముల్
మాన వరాభిమానముల మన్ననసేయుచు మేలు సూపుచున్
భూనుతులైన సర్వగురు పుంగవులన్ గవులన్ [4]నుతించెదన్. 19

మ. వరసంస్కారము లైదు దాల్చి కరుణావార్ధిన్ నన్[5]దేల్చి దు
స్తర తాపత్రయమున్ విదిల్చి యమబాధల్ డుల్చి యిష్టార్థముల్
సిరిమీఱన్ దయఁదల్చి తల్పఁదగు మా శ్రీకాంత కృష్ణార్యులన్
పరమాచార్యుల షట్పదప్రదుల సంభావించి సేవించెదన్. 20

ఉ. హృద్గతదోష సంఘము హరించి వరించి నిజాంఘ్రి దాస్య సం
పద్గతుఁ జేసి డాసి చరమార్థపదార్థము లిచ్చి మెచ్చి దా
సద్గతి నియ్య నియ్యకొని సర్వముఁ బర్వముఁజేసినట్టి యా
స్మద్గురు [6]పాదపాదజలజద్వయ మద్వయనిష్ఠ మ్రొక్కెదన్. 21

1. వేదాంత. 2. కాంతమస్మృతి. 3. లడికె.
4. ఘుతించెదన్. 5. ఉచ్చి. 6. మోధ.

సీ. భువనోద్భవస్థితుల్ [1]పాలయించు నెవ్వాఁడు
        నయనావలోకనానందమునను;
కల్పవైకల్పంబు కల్పించు నెవ్వాఁడు
        [2]సామోద రసఫల స్తోమమునను ;
కువలయత్రయముఁ దా సవరించు నెవ్వాఁడు
        దరహాస సుప్రసాదాదరమున ;
ఘనవిష్ణుపదకాంతి గల కాయుఁ డెవ్వాఁడు
        నిత్యజీవనయుక్తనియతిచేత ;
మీన కూర్మ వరాహాభిధాన చతుర
పరమ నరసింహ వామన పరశురామ
రామ బల బౌద్ధ [3]కల్క్యభిరాముఁ డెవ్వఁ ;
డతనిఁ గృతి నెంతు మతిమంతు నతిశయింతు. 22

చ. అని యిటు [4]లస్మదీయలసదార్య పరంపరకున్ బ్రణామముల్
[5]దనరిచి యిష్టదైవము ముదంబున సన్నుతి సేసి దివ్యమో
హన మహనీయభవ్య మయినట్టి యొకానొక కావ్య మేను బూ
నిన నది యేమొ దైవగతి నిద్దుర కన్నులఁ గప్పె నప్పుడున్. 23

సీ. ఆజానుబాహు నీలాభ్రసన్నిభదేహు
        నతుల ప్రభావు దేవాదిదేవుఁ
గమలావిహారుఁ గంకణహారకేయూరు
        మోక్షప్రదాయు సన్మునివిధేయు
సారంగరక్షు విశాలకౌస్తుభవక్షు
        శ్రీవత్సచిహ్ను సుశీలజహ్ను
సురరాజపోషు భాసుర [6]దివ్య దశవేషు
        బాలగోపాలుఁ గృపాలవాలు

1. పాలియించు. 2. యామోద. 3. కల్క్యభి
4. లస్మదీయులసదార్య. 5. ధనిరిచి 6. సేవ్య.

సరసగుణధుర్యుఁ గనకాద్రి చారుధైర్యు
నమిత భవరోగవైద్యు వేదాంతవేద్యు
నరుణ పదపద్ముఁ బర సద్ముఁడైన వీర
రాఘవునివంటి బలువింటి రాజుఁ గంటి. 24

చ. కని భయభక్తు లూరఁ [1]బదకంజములన్ శిరసావహింప నన్
గని యభయప్రదాన మిడి కౌఁగిటఁ గ్రుమ్మి శిరమ్ము దువ్వి నిన్
గని యొకవార్త దెల్పఁ గుతుకంబున వచ్చినవాఁడ మారుమా
టనకుము ; యామునేయ విజయంబు రచింపు రుచింపు నావుడున్.

ఉ. దిగ్గన మేలుకాంచి నలుదిక్కులు సూచి హసించి జాళువా
నిగ్గులు వారు[2]శాటి కటి నేటుకొనన్ వలెవాటు వైచి నన్
బిగ్గన కౌఁగిలించి కృతిఁ బేర్కొని తార్కొని చేయు మంచు బల్
జగ్గులు చూపి పో నొరుఁడు చాలునె యేలినవాఁడు దక్కఁగన్. 26

మ. కలలో వచ్చినవాఁడు రాఘవుఁడు ; తత్కావ్యంబు నవ్యంబు ; నా
పలుకుల్ సార్థకమయ్యె ; నేఁడు బహు సౌభాగ్యంబు చేకూఁడు ; హృ
త్ఫల మీడేఱుఁ ; గవిత్వకన్యక కృతార్థంబయ్యె నియ్యామునా
ర్యుల చారిత్రముఁ జెప్పఁ దా ననుచు నోరూరన్ నిశిం బుచ్చియున్.

ఉ. వేకువ లేచి స్వప్నమున విన్నది కన్నది పెద్దలొద్దికిన్
జేకొని యాలకించి వినఁ జెప్పిన నప్పుడె సమ్మతించి పం
డాకులుఁ బోఁక లిచ్చినఁ దదాజ్ఞ వహించి కవిత్వశుద్ధికై
యీకృతిఁ జెప్పి శ్రీహరికి నిచ్చెద వచ్చెద నాదు రెచ్చలన్. 28

చ. పరధన కాంక్షచే సుకృతిఁ బొల్పడి దుష్కృతి [3]కిచ్చు తుచ్ఛుఁ ; డా
కరకుకవిం దలంప నరకం బగుఁగాదె ; మహానుభావుఁడై
[4]పరధన కాంక్షచే సుకృతి భక్తిని శ్రీహరి కిచ్చు సద్గుణా
కరసుకవిం దలంపఁ గనకం బది యూరదె ; వాగు జారదే ! 29

1. పదకంజముల్. 2. పాటి. 3. కిచ్చి. 4. ఖర.

శా. భూమిన్ మిక్కిలి కల్పనల్ మృషలగున్ ; బూర్వోక్త కావ్యంబులన్
గామింపన్ బరికించి యొక్క కథఁ దాఁ గావ్యంబు నిర్మించినన్
శ్రీ మించున్ ; నెఱి నిత్తడిన్ దొడవులన్ జేయింప జాంబూనద
స్తోమంబౌ తొడవుల్ ధరించు నెర[1]వాదుల్ వాసిఁ గాంక్షింతురే! 30

ఉ. కావున నల్ప [2]కల్పనలు కావ్యములా ! జన దంభ జంభముల్
వావిడి కూర్చువారు కవులా ! మఱి యందలి యర్థ మర్థమా !
శ్రీవర సత్కృతుల్ కృతులు ; శ్రీశగుణోచిత సత్కవుల్ కవుల్ ;
శ్రీవిహితంబె పో హితము ; చెప్పెద నే హరికిన్ షడంతముల్. 31

షష్ఠ్యంతములు

క. ఏవంవిధ విబుధశ్రీ
భావజున కశేష దేవభవ ముని జన సం
[3]భావితున కాది దేవున
కా విధిజనకునకు జనకజాధీశునకున్. 32

క. ఉగ్ర జలగ్రహ మస్తక
నిగ్రహ చక్రాయుధునకు నిరుపమకుబ్జా
నుగ్రహునకు జలధరనిభ
విగ్రహునకు నుగ్రచాప విధ్వంసునకున్. 33

క. వత్సాంక వక్షునకు బీ
భత్ససహాయునకు కౌస్తుభాభరణునకున్
వత్సకుల రక్షణాంచిత
వత్సలునకుఁ బక్షిరాజ వరవాహునకున్. 34

క. గూఢాశ్మ వర్షఘర్షణ
గాఢాపత్సమయ రక్ష కర్కశ గోత్రా
రూఢకర నఖరధారా
రూఢునకు విచిత్ర విశ్వరూపాంగునకున్. 35

1. తాదుల్. 2. కల్పములు. 3. భావితను.

క. నంద [1]సునందనునకు ముచి
కుందార్చిత పాదునకు ముకుందునకును గో
విందునకు సుందరోదధి
మందిరునకు విష్ణులోక మందారునకున్. 36

క. పుష్కర కేశ సతీ హృ
త్పుష్కర సంస్థాన గతనభోమణికిఁ ద్రయీ
నిష్కర్షార్థ ప్రదునకుఁ
గిష్కింధ పురీంద్ర హాతికిఁ గిం గృహ పతికిన్. 37

క. అర్పణముగాని కృతులు స
మర్పణ మనఁబోరు పెద్ద లఘుమర్షణ సం
తర్పణ తర్పణముల నే
నర్పించు కథా[2]విధాన మది యెట్లన్నన్. 38

కథాప్రారంభము

క. శ్రీలాసీలాధిప! భృ
న్మాలా! శైలాభధైర్య! మధుమద మథనా!
మాలాకార పరిగ్రహ!
కీలాలజ ముఖవిలాస! [3]కింగృహవాసా! 39

నైమిశారణ్య వర్ణనము

క. అవధారు దేవ, భువి జా
హ్నవితటి నైమిశ వనం బనందగు ; వృద్ధ
శ్రవుఁడు భయ సంభ్రమంబులు
కవగొనఁ దను గాంచి నిలువు గన్నులు పడియెన్. 40

ఉ. పుణ్య జనాశ్ర మాగమ విభుత్వము సర్వపురాణ రత్న వి
తృణ్యము సద్ద్విజానిమిష భాషణ భూషణ... పంకకా
ర్పణ్య మహీన కూర్మవర పద్మశఫాకరమైన నైమిశా
రణ్య మగణ్య పుణ్య మశరణ్య శరణ్యము భావ రేణ్యమున్. 41

1. సునందునకు, 2. ప్రధాన. 3. సింగ్రహ,

మ. వరదశ్రీకమలా[1]కథాంశతతులన్ వైకుంఠమై, బాడబో
త్కరవేదద్విజరాజ సూక్తరసవిఖ్యాతిన్ మహాయాగమై,
శరసారంగసువర్ణపత్రగతులన్ సంగ్రామమై, దేవతా
తరుసారానిమిషామృతోజ్జ్వలత [2]స్వస్థానంబగున్ గానఁగన్. 42

చ. సురభియుదారమా, యనిమిషోత్కరమా, యమృతాలవాలమా,
పరమఘనాప్తమా, హరివిభాసితమా, దివ మాట యెట్లనన్
సురభియుదార మాయనిమిషోత్కర మాయమృతాలవాల మా
పరమఘనాప్త మాహరివిభాసి[3]తమై తగి స్వర్గ మయ్యెడిన్. 43

సీ. మాధవారాధనోన్మత్తశుకాలాప
భాగధేయామోద భాగవతము,
క్ష్మాభృద్ద్విరాజసామజధార్తరాష్ట్రపుం
భావపరంపరాభారతంబు,
సారార్కవంశభూజాతాప్రమేయార్థ
మహితప్రభావరామాయణంబు,
ఘనసారవృత్తలక్షణగణాలంకార
కవిసేవ్యకల్పితకల్పవల్లి,

ముఖ్యవకుళాభిముఖ్యాతిముక్తముక్త
వైజయంతీమణీంద్రమావాస మగుచు
వాసుదేవునివక్షమై వన్నె[4]కెక్కెఁ
బుణ్యజనగామి నైమిశారణ్యభూమి. 44

చ. కరుల భరించు సింహములు ; కాచు మృగంబుల బెబ్బులుల్ ; చుచుం
దరులను బ్రోచు నోతు ; లహితండము నోము నెమళ్ళు ; లావుకల్
దిరముగఁ బెంచు డేగ ; లెదఁ దీరుచుఁ గాకుల ఘూకముల్ ; పర
స్పరసరసంబులుం గలిగి భాసిలు జంతువు లవ్వనంబునన్. 45

1. కథాంగ. 2. న్వస్థానం. 3. తముందగి.
4. కెక్కి.

సీ. పొదలువారణబుసల్ పొదలువారణబుసల్
వనములయందు జీవనములందు ;
[1]మలయు సమీరణల్ [2]మలయుసమీరణల్
నగములయందుఁ బన్నగములందు ;
కదలుసారంగముల్ కదలుసారంగముల్
తమ్ములయందు నెత్తమ్ములందు ;
పలుకుజీమూతముల్ పలుకుజీమూతముల్
[3]తరువులయందు నుత్తరువులందు ;

ప్రబలి మదియించి చివురించి పరిమళించి
పేరెములువారి జుమ్మని బెదరి చూచి
దట్టమై కర్కశంబయి తలఁపరాని
రమ్యగుణ[4]పేటి, నైమిశారణ్యవాటి. 46

మ. ఘనసారంబులు వారిజంబు లతిముక్తంబుల్ ప్రియాళుల్ సమీ
రణముల్ కింశుకముల్ శుకాళి ఫలపూరంబుల్ రసాలంబులున్
పనసల్ మావులు బంధుజీవములు రంభల్ తాళముల్ గల్గి య
వ్వనవీథిన్ భువనైకమోహనములై వర్ధిల్లు నానాఁటికిన్. 47

సీ. ఒకకాన నవధానపికగాన మసమాన ;
మొకకోన శుకసేనరక మహీన ;
మొకకొండచరిదండ సకలాండజవితండ ;
మొకసానువున ధేనువులకదంబ ;
మొకదిక్కు రతిసొక్కులకు [5]జిక్కుజక్కవ ;
లొకచక్కి గిరు లెక్కి యొరలుకరులు ;
నొకమూల హిమజాలమకరాలయవిశాల ;
మొకచెంకి బహుపంకజోద్భవంబు ;

1. & 2. మలయ. 3. తరవు 4. వేటి.
5, జక్కవలు జిక్కునొక,

నొక్కతరి మించి గాంధర్వ ముర్వి నించి
వచ్చె ననఁ బర్వి సర్వ జీవవ్రజంబు
లచట ఘోషించుఁ దోషించు నతిశయించు
ననుసరించు వరించు హాయిని వసించు. 48

సీ. గురుచంద్రులేకాని గురుచంద్రులును గా[1]ర
సదృశమహామేధాప్రసాదవిధుల ;
బ్రహ్మర్షులేకాని బ్రహ్మ[2]ర్షులును గా[3]ర
తులవచశ్చాతుర్యధుర్యగతుల ;
బాడబేశులెకాని బాడబేశులు గారు
[4]పొలయుశుచిఖ్యాతిభూతిరతుల ;
మనుధర్మజులెకాని మనుధర్మజులు గారు
ప్రతినీతిధర్మధర్మాభిరుచుల ;

ననుచు భూజను లంతంత నభినుతింప
సకలబుధసేవ్య విభవాభిజాతశీల
చారుసుందర విద్యావిశారదాత్మ
లగుచు మునిజను లుందు రయ్యటవియందు. 49

సీ. సుమనోభిరామవిశ్రుతశిఖోన్నతిచేతఁ,
గస్తూరి[5]తిలకాలికములచేతఁ,
ఘనసారఫలపూరగండసీమలచేత,
బద్మరాగసుదంతపంక్తిచేత,
జిత్రోపకంఠ నక్షత్రమాలికచేతఁ,
నయగంధసారగంధములచేత,
మృదుమధ్యతపనీయమేఖలంబులచేతఁ,
బదమణివలయసంపదలచేత,

1. రుసదృశంబు. 2. రుషులును. 3. రుహూలవచోచా. 4. పొలతి.
5. తిలకసౌఖ్యముల.

ఘనతరాంబరభూషణాంగములచేత,
మధురగంభీర వివరసౌమ్యములచేత,
దృఢమతులచేత బహుధరాధిపచయంబు
ప్రబల నైమిశదుర్గ [1]మభ్రంబు ముట్టె. 50

భాగీరథి వర్ణనము

ఉ. నీరధిఁ బోలి నైమిశవనిన్ శుచినీగుణవంతి [2]యయ్యు భా
గీరథి [3]నీరజోదర భగీరథు లాడి ముకుందు పాదనీ
రేరుహముల్ గడంగిన సరిద్వరమై [4]త్రిపథానురోధమై
శౌరి పదాప్తమై [5]సగరసన్నుతమై ప్రవహించె మించుచున్. 51

చ. చిరతర జీవనంబు కవిసేవ్యము [6]ముక్తిధనప్రదంబు మేన్
సరసుల కాభిముఖ్యము గుణం బతిదీర్ఘము చిత్త మార్య సం
స్ఫురణ మురంబు చారుతరభూషణ మాత్మ ఘనానుకూలమై
నిరతకబంధ దింధిమిత నిస్వన మన్నది; యెన్న శక్యమే? 52

చ. జడ సొబగున్ సరోజముఖ సౌరభమున్ సుడి నాభి ముఖ్యముల్
నడు మతి [7]సైకమున్ దరుల నమ్రతయున్ గటి సైకత ద్యుతిన్
నడవడి నీటు శబ్దముల నాణెముఁ గూర్మపదంబు లొప్పుచున్
గడు భువనైకమోహనముగా నది విష్ణుపదంబు ముట్టెడిన్. 53

ఉ. నర్మద బోటియై పొగడ నమ్మిక [8]వేత్రవ తెచ్చరింప లోఁ
గూర్మిని బాహుదా శయముఁ గూర్ప సరస్వతి పల్కుఁదోడుగా
నర్మిలిఁ గృష్ణవేణి జడ లల్ల సరిత్సభలోనఁ బెద్దయై
కర్మము లూడ్చు గంగ మునుఁగంగ దిగం గడఁగంగ నెంతయున్. 54

సీ. కడలేని జడమెల్ల నడుగు పట్టఁగఁజేసి,
తఱచు భంగంబుల దరులఁ ద్రోసి,
వంకలు పచరించు పంకంబు సుడిఁ బెట్టి,
కల బుద్బుదంబులఁ గలఁచివైచి,

1. మభ్రమంబు. 2. యయు 3. నీరజోర. 4. త్రిపదాను.
5. నగర. 6. వృత్తితన. 7. సైకమున్. 8. వేత్రరతెచ్చరింప.

తనరు పైరుల నెల్లఁ దనదుతోయముఁ బూన్చి,
కళవళపరచు మార్గములు మాన్చి,
పులకించు విషగుణమ్ములను దిప్పలఁబెట్టి,
కుముదప్రచారమ్ముఁ గుదుటవేసి,

చల్లఁదనము గభీరమ్ము సరసగుణము
భువన మోహనమవు రూప పూర్ణకళలు
విశదమార్గంబు గలిగి యుర్విని సమస్త
జనుల రక్షించు [1]ననయ మాజహ్నుతనయ. 55

ఉ. ఆవన సీమ జహ్నుతనయావనసీమఁ గృతావగాహులై
పావనదేహులై హరి కృపావన దేహులఁ జేయు జీవసం
జీవన మైన జీవనమె జీవనమై ఘనులైన శౌనకుల్
వేవిన నిత్యకృత్యములు వే వినయమ్మునఁ దీర్తు రెంతయున్. 56

ఉ. కోమల భవ్యపూరిత ముకుంద పదార్థ కుబేరు, భారతీ
నేమపురాణ సన్మణివణిగ్ వ్యవహారు, శతావధాన బో
ధామయ సర్వలక్షణ కథావ [2]భృథాత్మవిచారు, నిర్మల
స్తోమగుణోపకారు, [3]వరసూతుఁ గుమారసమానుఁ గాంచుచున్. 57

శౌనకాదులు మహాభాగవత వైభవము దెలుప సూతుని వేఁడుట

క. పూతా, భూత భవిష్యద్
జ్ఞాతా, భూతానుభూతజాత[4]వ్రాతో
న్నేతా, నీతికథాధ్వర
హోతా, ధాతాభ, కు[5]పురుహూతా, సూతా! 58

ఉ. వింటిమి నీకృపన్ వివిధవిద్య; లవిద్య జయించి ముక్తి లోఁ
[6]గొంటిమి; యోగ మబ్బె; మదిఁ గోరిక లెల్లఁ దొలంగె; నిష్ఠమై
నుంటిమి; [7]స్వస్వరూపవిభవోన్నతిఁ గంటిమి; శాంతిదాంతులన్
మంటిమి రోమహర్షణకుమారక, మాసుకృతంబు లేమనన్. 59

1. వినయయాజాహ్నుతనయ. 2. భృతాత్మ. 3. వరసూతకుమారుసుమారు. 4. వ్రాతాశ్చేతా
5. పురూహుత. 6. గంటిమి 7. సస్వరూప

ఉ. భూతభవిష్యదర్థము లపూర్వకథల్ జగదుద్భవస్థితుల్
నీతులు ధర్మవర్తనలు నీరజగర్భభవేంద్ర దేవతా
జాతవినోదముల్ పుడమిసంజ్ఞ చతుర్విధవర్ణవర్ణనల్
ప్రీతి యుగప్రపంచములరీతులు సర్వ మెఱుంగఁ దెల్పితౌ. 60

ఉ. ఇంకొకప్రశ్న మి మ్మడుగ నిచ్చఁ దలంపగుః ; ముక్తిత్రోవ చ
క్రాంకనపూర్వకం బని మొరల్ గొను వేదములందు ; మందతర్క
సంకరులైనదుర్మతవిసర్జనఁ జేసి విమర్శదర్శనం
బంకిలి దీర్చి ప్రోచెడి మహాత్ములవైభవ మానతీయవే. 61

క. ఆయనమశ్శబ్దార్థర
సాయనబోధాయనప్రజాపాలననా
రాయణపరాయణులు నిల
పై నుదయింతు రని మున్ను పలికితివి గదే. 62

సీ. హరి 'కలే రాదా మహాయోగి శఠకోప
యతి' యను[1]నారదీయఘనసూక్తి,
యల 'కలా ఖలు భవిష్యంతీ' తి శుకసూక్తి,
వెస 'కలా కశ్చి ద్భవిష్యతీ' తి
యదుగిరిమాహాత్మ్యమందుఁ బల్కినసూక్తి
నారాయణపరాయణాత్మకంబు,
అపని 'తే వైష్ణవా భువన మాశు పవిత్ర
యంతీ' తి హరిపురాణార్థసూక్తి

నీవు వివరించి తామ్రపర్ణీమరుద్వృ
ధాతటంబుల జనియింపఁ దలఁచు కథలు
సూచనలు చేసియుంటి వాసూరివరుల
విభవములు మాకుఁ జెవులకు విందుచేయు. 63

1. ఘననారదీయ.

గీ. ఎవరిశ్రీపాదతీర్థంబు లెల్లజనులఁ
బావనులఁ జేయుఁ ; నెవ్వరిభజన పరమ
పదముఁ గృపసేయు వారివైభవము మాకుఁ
దెలియ నానతియీవె సందియము దీఱ. 64

శౌనకాదులకు సూతుఁడు మహాభాగవత వైభవమును దెలుపుట

వ. ఇట్లు పూర్వపురాణశ్రవణసూచితంబు లగు ప్రమాణంబు లుగ్గడించి యపూర్వంబైనమహాభాగవతవైభవంబు లానతిమ్మని యడిగినం గని తనమనంబునఁ బరమహర్షసమేతుండై సూతుండు శౌనకాదిమహామునులం గాంచి సాష్టాంగదండప్రణామంబు లాచరించి ముకుళితకరకమలుండై భక్తియుక్తంబుగాఁ గొంతతడ వంతర్ముఖుండై ధ్యానించి పాంచరాత్రగీతోపనిషచ్ఛాస్త్రప్రవృద్ధ[1]పారాశర్యవిష్వక్సేన[2]సంహితలం గల శ్రీవైష్ణవచరిత్రంబు లతి విచిత్రంబులుగా [3]నున్నయవి; భవదీయనేమనంబున నామనంబునం దోఁచినంత విన్నవించెద ; చిత్తగించి యేతత్కథాప్రవచనంబున కనుగ్రహంబు కృపసేయుం డని యిట్లనియె: 65

వైకుంఠ వర్ణనము

గీ. అవధరింపుఁడు కాలత్రయప్రమాణ
రహితదేదీప్యమాన నిరంజనాక్ష
రావ్యయాఖండ చంద్రసూర్యానలప్ర
భాశుభాస్పదమై మోక్షపదము దనరు. 66

శా. వాణీశేంద్ర సుపర్వ సర్వఋషిశర్వాణీశహృద్వాగ్వపుః
ప్రాణధ్యానసుదూరగమ్యము, సహస్రస్తంభభృన్మండప
త్రాణశ్రీశవిహారరమ్యము, సహస్రారాంత కూర్మాదిని
ర్వాణోత్కృష్టవిచార[4]సామ్యముఁ బరత్వావిర్భవత్ స్వామ్యముల్. 67

1. పాద్మశ్రీ. 2. సహితంబులం. 3. గలిగియున్న. 4. సౌఖ్యము

సీ. దీక్షఁ జేకొని 'జితం తే పుండరీకాక్ష:'
యని రథాంగాభివాదనము [1]లెసఁగ ;
నుపనిషణ్మయవృత్తి నొగి 'న దైవం కేశ
వా త్పరం' బని ముక్తవర్గ మెన్న ;
లాలిత్యముగ 'మంగళంభగవా న్విష్ణు'
వని త్రయీతనులవర్ణనలు చెలఁగ ;
నెనలేనిమతి 'విజయీభవ[2]దిగ్జయీ
భవ' యని యనిమిషకవులు పొగడ ;

నహహా ! విజయజయానుగ్రహైకభోగ
భోగసామ్రాజ్య విభవ సంపూర్ణ వర్ణ
వర్ణరాజార్ధ విగ్రహావాప్త కామ
కామ నిర్ముక్తమై మోక్షధామ మొప్పు. 68

క. ఆనగర మధ్యసీమ వి
మాన ప్రతిమానమై యమానవనవస
న్మానమునఁ దనరి మణిమయ
మానస్థూణాసహస్రమండప మమరున్. 69

ఉ. మామణిఁ జేరి శౌరి తిరుమామణి మండప మధ్యసీమ నీ
ళామహిళా మహీయుతవిలాసముచేత సహస్రశీర్ష తే
జోమయభోగి భోగమున సొంపున నున్న త్రిపాద్విభూతి శ్రీ
రామునిరాజ్యమో యనఁ బరామరిసింపుచు నేలు మేలుగన్. 70

చ. అతఁ డట నాదబిందుకళలై యమృతాబ్ధి వెలుంగఁజేయు నా
త్రితయముఁ గూడుచోఁ బ్రకృతి తీరు వహించి రహించి మించు సం
శ్రితగుణసంఘముల్ ప్రబలి చేకొని తొమ్మిదిరూపులై జగ
ద్ధితులగుబ్రహ్మరుద్రకమలేశు లగున్ బురుషానుకూలతన్. 71

1. లెనగ. 2. దిగ్విజయీ.

ఉ. ఆపురుషేచ్ఛచే మహదహంకృతు లుద్భవమయ్యె ; వానిచే
[1]రూపగు శబ్దపంచకము రూపగు ; దానఁ జతుర్విగుంశతి
వ్యాపకభూతపంచకము వర్ధిలు ; దానఁ జతుర్విధాంగముల్
చూపడు ; వీనికిన్ బ్రకృతి చోటగుఁ జిత్రగుణత్రయంబునన్. 72

ఉ. ఇట్టియవిద్యలోఁ బడి యథేచ్ఛఁ జరించి నరాదియోనులన్
బుట్టుచు గిట్టుచున్ రుజలఁ బొందుచుఁ గుందుచు మందబుద్ధులై
కట్టెఁడికాలకింకరులఘాతల భీతిలి పాతకంబులున్
దెట్టువ గట్టఁ దెట్ట తెక తేరఁ గృశించి నశించిపోవఁగన్. 73

ఉ. తల్లి సుతార్థ మౌషధముఁ ద్రావుగతిన్ గడు పల్లిపొల్లి శ్రీ
వల్లభ వల్లవీజనధవాస్యముఁ గాం చెద వంచి ప్రొక్కి యు
త్ఫుల్లసరోరుహాక్ష మణిభూషిత[2]వక్ష, విలక్షణాత్మ, హృ
ద్వల్లభ, మీకు నామనవి, తప్పన కొప్పుగ నాలకింపవే. 74

క. మాతాపితాది యని నయ
మై 'తేన వినా తృణాగ్ర మపి న చలతి' యన్
నీతులు [3]విశ్రుతగీతలు
ప్రోఁతలు గాన వినమె పంచభూతాతీతా. 75

శా. వైనంబై శ్రుతి పల్కుచుండఁ జతురవ్యాహార, 'నారాయణా
త్ప్రాణోజాయత' యంచు జీవులకుఁ బీతాభాస్వదర్థంబు వి
న్నాణం బొఁగద ; జన్మవార్ధిఁ[4]బడుటల్ న్యాయం[5]బకో ; మందుకై
నా నీ కక్కఱలేదు ; చూచెద విదేనా ; లాతివారా ; ధవా. 76

క. ఈజీవులు నీతనయులు
నీజాయాసములు జనులు నిజముగద 'యథా
రాజా తథాప్రజా' యని
నీజాడనె తిరుగువారు నేఁడు మహాత్మా. 77

1. రూపరి 2. రక్ష. 3. నిశ్రుత.
4. బడుటన్యా. 5. బుకో.

చ. ఎరకలు వెట్టి ముల్లిడిన నెవ్వరిచే నవి విడ్వడుఁ ? జరా
మరణవికారఘోరభవమగ్నము భగ్నముఁ జేయ నీవె యె
వ్వరిపని గాదు ; నీదుదయ, వారలభాగ్యము ; నాదువిన్నపం
బరసి తృణీకరింపక మహాజ్ఞులఁ బ్రాజ్ఞులఁ జేయవే హరీ. 78

విష్ణువు ఆళ్వారుల వృత్తాంతమును లక్ష్మికిఁ జెప్పుట.

చ. అని సిరి శౌరిఁ జేరి వినయంబునఁ బల్కిన నోరచూపులన్
గనుఁగొని పల్కె హాసకుచిఁ [1]గాయలఁదీఁగెకు వ్రేఁగు గల్గునే ?
యనువు లివేల నేల మనకైన ప్రయోజనమేకదా ; యిదే
పనిగొని నేను జేయనటె ; పల్కితి వక్కఱ పాలుగాఁ[2]దగన్. 79

ఉ. తల్లికిఁ గానివార లిల [3]దాదుల కౌదురె ; చేతనాళి నా
వల్ల నె తేజరిల్లెఁ దమవాసికి వన్నెలకైన నన్ను వే
రొల్లక తల్లడిల్లి చెడిపోవఁగ నీవగఁ దెల్పఁ దెల్ప నా
యుల్లము పల్లవిల్లి భవయుక్తుల ముక్తుల డాయఁ జేయఁగన్. 80

క. మున్నిది నీ వన్నదె ; నీ
విన్నప మాలించి నాదు వివిధాయుధముల్
పన్నగపతి ఖగపతి నీ
వు న్నే సేనేశు లవని యుదయించమటే. 81

చ. అని హరి పల్కినన్ విని శుభాననయై సిరి పల్కె దేవ, మీ
రన [4]నిటు వింటిఁగాని మును పారయలే దిది ; ఎవ్వరెవ్వ రే
యనువునఁ బుట్టి? రెవ్వరిఁ గృతార్థులఁ జేసిరి ? వారి వైభవం
బెనయ సమస్తమున్ దెలుపవే! యని మ్రొక్కిన నక్కఁ జేర్చుచున్.

ఉ. శంఖ [5]గదాసిచక్రమణి శార్ఙ్గధరావనమాల తార్క్ష్యవ
త్సాంకులు [6]పౌఘ భూత మహదాహ్వ దృగంఘ్రి కులేశ షట్కృతి
త్సాంకజ భక్త [7]పద్రజ రమాధవమానస యోగివాహులై
పొంకముగా జనించిరి యమోఘవిలక్షణ లక్షణంబులన్. 83

1. గాయకు... వేగు. 2. రగన్. 3. దాయి. 4. నెటు.
5. గదాని. 6. వైఘు, 7. భద్రజ.

సీ. గద శంఖ ఖడ్గముల్ ఘనభూతముని సరో
[1]మహదాహ్వయులు, చక్ర మక్షిపదుఁడు,
శార్ఙ్గమ్ము కలివైరి, సరసమౌ తార్క్ష్యుండు
భట్టనాథుడు, కౌస్తుభాంశమునను
కులశేఖరుఁడు, వత్సతిలకంబు మునివాహుఁ,
డలవనమాల భక్తాంఘ్రి రేణుఁ,
డా భూమి గోదయై, యవతరించను నీవు
పద్మవై మించి భూభార మణఁప

మహితమగు కంచి తిరుకడ ల్మల్ల మైల
ధరణి తిరుమళిశ కురయూ ర్ధన్వి కుకుక్క
టమ్ము నోరయూరు నిచుళ మండంగుడి యను
పట్టణంబులఁ బుట్టి రో పద్మనయన. 84

శా. సేనేశుండు [2]శఠారియై పొడమె ; నా శేషుండు రామానుజుం
డై నెమ్మిన్ జనియించె ; వీరిఁ గని మాయా మోహ మగ్నాత్మసం
తానుల్ మానవు లల్లిబిల్లిగ నవిద్యాగ్రంథి భేదించి స్వ
స్థానం బందిరి ; వీరి వైభవము లేతన్మాత్రమే చూడఁగన్. 85

ఉ. పంకజనేత్రి, యింక నొక భాగవ[3]త ప్రభవ ప్రభావ మేఁ
బొంకముగా వచింతు విను : భూమినిలింపులఁ దా[4]నలంపుచున్
శంకర సామ్యుఁడై బహువిచార విదూరుఁడు [5]పాఱుఁ డంపు ని
శ్శంకపుఁ జీటిఁ జించి పెలుచన్ గెలిచెన్ వడి మూఁడు మాటలన్. 86

చ. అన విని భార్గవీమణి మహాద్భుత మంది ముకుందుఁ గాంచి యో
యనఘ చరిత్ర, వార లెవ ? రన్వయ మెయ్యది ? మూఁడు పల్కులున్
గొని యని గెల్చె నెట్లు ? వినఁగోరితి దీని సవిస్తరంబుగాఁ
దనుఁగని తెల్పవే యనినఁ దత్కథఁ జెప్పఁ దొడంగె దేవితోన్. 87

1 రుహ. 2. శకారి. 3. తా. 4. నిలింపుచున్. 5. జారు.

క. ద్వీపనితంబా, సప్త
ద్వీపంబులలో[1]నమేయద్వీపము జంబూ
ద్వీప మగు; నందు మిక్కిలి
భూపాల [2]సుపాల పాండ్య భూమి దనర్చున్. 88

వీరనారాయణపుర వర్ణనము

క. ఆరస సారసమీరసు
సారరసా పారసారసాకర వరకా
సారసరసాగ రుచివి
స్తార సదాచార చారుతర [3]పురవరమా. 89

క. నారాయణుఁ డఖిలాగమ
పారాయణుఁ డైనరీతిఁ బాండ్యధరిత్రిన్
నారాయణ మఖిలాగమ
పారాయణమై రుచించెఁ బరభీకరమై. 90

సీ. వేదఘోషములకు విశ్వసృడ్భవనంబు ;
వాక్పటుత్వమునకు వాణిమనికి ;
ఘన గానవిద్యకు గంధర్వలోకంబు ;
నయ పురాణములకు నైమిశంబు ;
దానధారలకు నిధానసంతానంబు ;
నవరత్నములకు రత్నాకరంబు ;
దివ్యభోగములకు దేవేంద్రనగరంబు ;
విరివికోరికలకు వేల్పు[4]టావు ;

నాగమధురాలకావాసభోగరాజ
మదన సామ్రాజ్యములకు రంభాగృహంబు ;
పోలఁతి, బహువిధగృహబృహద్భూతిపోలతి
[5]మురహరుపురంబు దగె జగన్మోహనంబు. 91

1. నమియు. 2. సుపాల. 3. పురరమా.
4. దావు. 5. మురహరి.

మ. గురువై యప్పురి నొప్పు ముత్యపుసరుల్ కోరారుతా, జాతరూ
పరుచుల్ మేరువులా, పదార్థనిధులున్ పాథోధులా, వాసభా
సురముల్ గొండలు నా, మనోజ్ఞ రతులున్ జోద్యంబులా, లక్షణా
కరకాంతుల్ గగనంబులా, విభవముల్ కల్పంబులా నెన్నఁగన్. 92

సీ. తోరమౌ నవరత్న తోరణంబులకాంతి,
విమల కాంచన కవాటముల మేలు,
చంద్ర కాంత సమేత సౌధ [1]పంక్తుల చాయ,
ద్వాదశ ధాన్య సంతతుల సీతి,
ఘనపుష్ప పూరిత కాసారముల తావు,
లతిచైత్రవన సమూహములరీతి,
సర్వగంధ రసైక సైకతంబులయుబ్బు,
శుకపికాలాప విస్ఫురణ వెరవు, :

ధరణి గంపించుపంచవాద్యములకలిమి,
నిత్యవిధి శోభనారంభ నిపుణ[2]రవము,
సరస నటవిటగాయకోత్సవము, జవముఁ
గలిగి విలసిల్లు నవ్వీడు కనకవీడు. 93

సీ. చతురవాణీభూతిచతురాస్య లోకవంక,
నొకవంక బ్రాహ్మీశుభోత్సవంబు,
సర్వనాటకశాస్త్రసర్వజ్ఞ లోకవంక,
నొకవంక బుధగురుప్రకరమహిమ,
సరసభోగానందశతమన్యు లొకవంక
నొకవంకఁ బురుషోత్తమోత్కరంబు,
వరపద్మకుముదాధివాసంబు లొకవంక,
నొకవంక శుకభాషితోచితంబు

1. పంక్తుల చేయు. 2. రసము.

నమలకమలాభిరంజకాయత్త గేహ
పంక్తు లొకవంక, నొకవంకఁ బరమహంస
[1]లమరు చమరీవిలాసవిహారరమ్య
బాహ్యవనభూమి శ్రీస్వామిపట్టణంబు. 94

సీ. హాలాహలముగాదె హలహలో[2]ద్ధతశత్రు
వర్గనిర్గతజీవవరణఫణికి ;
మహదాషధముగాదె మహనీయపరుషారి
రోష[3]మర్దితసాలభేషజునకు ;
గురురసం బదిగాదె [4]కుటిలాహితసమూహ
మదశూన్యకృతవప్రమాంత్రికునకు ;
బహుతమం బదిగాదె పరిపంథి [5]పరచక్ర
దళిత[6]సత్ ప్రాకారదానవునకు ;

ధృతిగళముగాదె పరధరాధిపవిరోధి
విదిత[7]విస్ఫూర్తిఁ దగుకోట వేల్పుదొరకు ;
నిది యన గభీరరస మావ[8]హించ మించె
పట్టిసప్రాసపరివృతపరిఘ [9]పరిఖ. 95

చ. పరిఖ మడంగులై వనరుపావవి[10]సంబును వప్రవృత్త[11]నై
ఖరి శయనంబు దచ్ఛిఖలు కందరముల్ బురుజుల్ [12]తదంగనల్
తరళకవాటముల్ ముఖబిలంబులు విష్ణుపదంబు నిత్యమున్
శిరమున నుండఁ గాలియఫణీంద్రుఁడె కోట యనంగఁ బాటిలున్. 96

క. అంజనశైలాహంకృతి
భంజింపఁగఁజాలు ప్రబలబలసంపదలన్
[13]రంజిలి కాటుకకొటన
పుంజములై కరులు పొల్చుఁ బురిబాహ్యమునన్. 97

1. లమరి. 2. ద్ధతశత్రు 3. మర్జిత. 4. కటు. 5. నర.
6. సత్ప్రాకార. 7. స్ఫూర్తి. 8. వాంఛ. 9. పరిఘ. 10. విసంబు,
11. వైశిఖ, 12. తదాంగనల్, 13. రంజిల,

చ. [1]బలియురఁ గెల్చి, కర్మములఁ బొల్పడి, వేఁడినిదూర్పులన్ మహా
బిలమునఁ జొచ్చి, చాపలతఁ బెంచి, మరుద్గతి మీఱి, జాతి, య
వ్వల నొకరాజు రా నపరవారిధిఁ జేరెడుసప్తఘోటకం
బుల గణియింప వశ్వకులముల్ పురిఁ గచ్చకుఁ గాలుద్రవ్వుచున్. 98

మ. శర[2]సంతానము జీవనాశయము చాంచల్యాంగముల్ భంగముల్
కరపాండిత్యము సద్గుణప్రకటముల్ గాంభీర్యమున్ విహ్వలో
త్కరమందక్షితిభృత్ ప్రభల్ గలుగుసంగ్రామాబ్ధికిన్ బాదుకల్
పరమేశుండు రచించెనో యనఁ బురిం బట్టె రథంబుల్ దగున్. 99

చ. బలనిగమంబులున్ జనినఁ బ్రౌఢిమ దప్పనిస్రష్టలున్, పగల్
గలిగినఁ జిన్నవోవనికళానిధులున్, [3]కరపంక్తు లేగినన్
దెలతెలవాఱనట్టి గుణదీపఘనుల్, కవచంబు లూడఁ జం
చలములు లేనిభోగు లనిశంబుఁ [4]బొరిన్ బురి నుండ్రు కాల్వురున్. 100

సీ. స్రష్టమై నిగమముల్ చపల[5]సోమకునిచేఁ
బోనిచ్చి చింతించుబుద్ధి యెంత !
పరశుఁడై నిజరాజ్యభారంబు [6]విడి పాద
చారియై తిరిగెడిశౌర్య మెంత !
ధనదుఁడై తనమిత్రుఁ దగ భిక్షమెత్తించి
సిక్షేపములు దాఁచునియమ మెంత !
హలపాణియై భూమి నగలించి బహుధాన్య
రాశి పండఁగలేనివాసి యెంత ?

యనుచు విప్రాపనీప వైశ్యాంఘ్రి[7]జులును
నిగమ బల విత్త హలయుక్త నియతులందు
నజుని రాముని ధనదుని హలిని గలను
లెక్కపెట్టరు తముఁదామె లెక్కగొనుచు. 101

1. బలుపుర, 2. సంధానము, 3. శర. 4. బురిన్ బురినుండ్రు,
5. సోముఖుని, 6. వీడి. 7. జనులు,

ఉ. నృత్య విశాలశాలలఁ బరిస్ఫుటరాగ మృదంగ నాదపాం
డిత్య [1]విపంచి శబ్దరమణీయ లయార్భటులన్ నెలంతలుఱ్
నృత్యము సల్పుమున్నె మహనీయము[2]లై వరనీలకంఠముల్
నృత్యము సల్పుచుండె ఘననిస్వనమోయని దృష్టిపాత్ర[3]మై. 102

సీ. చులుకఁగా నీయవే పొలఁతి మా కీదండ
ధరియింప సొంపుగాఁ దనరుఁగాదె ;
వేగిర [4]మీయవే వెలఁది యీవగ చెండు
మనసు రాఁ బట్టఁగాఁ దనరుఁగాదె ;
తడవేల యీయవే తన్వి చేఁ దగుబొందు
తనమేన నూనఁగాఁ దనరుఁగాదె ;
కలువ నీ వీయవే కలికి బేరము సేసి
తలపూన మేలుగాఁ దనరుఁగాదె ;

యనుచు [5]సరసులు గుప్తోక్త [6]లాడి వారి
ననయ మిగురొత్తఁ జిత్తముల్ పెనఁగొనంగ
పుష్పలావి క [7]లావీటఁ బొలుపు మిగిలి
విరులు విల్తు [8]రు పురి వీథివీథులందు. 103

క. మేనక దైవిక, మిక రం
భానారి పరానుకూలమతి, యూర్వశియుఱ్
లోనయ్యె, నాతిలోత్తమ
గానుగ లాడుద మనంగఁ గల రచటిచెలుల్. 104

ఉ. అచ్చటి మచ్చెకంటుల యొయారము [9]లిచ్చల మెచ్చి మెచ్చి వా
[10]కృచ్చుటకై యజేశ గుహ[11]కేశవ శేషు లిలన్ ధరింప రే
యచ్చుగ నాలు గేను మరి యాఱు వెయిన్ వెయిమోము లంతకున్
[12]నచ్చక రెండువేల రసనల్ గొనె శేషుఁ డిఁకేమి చెప్పుదుఱ్. 105

1. విపంచ. 2. నై. 3. యై, 4. మియ్య వేయీవగ.
5. నీరస, 6. లాతి, 7. లావీక, 8. రప్పుర,
9. విచ్చల, 10. క్రు. అనిన యతితప్పును. 11. కేశవి, 12. నచ్చని,

క. ఐరావత పారావత
దూరీకృతగమన వాఙ్మధురయు త[1]సతు లా
ధారాధర గారీధర
గారవముల నెన్నుచుంద్రు కచకుచ రుచులన్. 106

సీ. అచలులఁ జలనత్వ మమరించు వంచన,
రాజుకు దోషంబు [2]వ్రాయు సేగి,
కలహంసలను వెల్లగాఁ జేయు దూషణ,
శుకుల వనుల నిల్వఁ జూచుసూడు,
హరికి మహాబిలం బిరవుచేసిన వ్రేఁగు,
పద్మరాగము [3]లొరఁబరచు పరచు
కూర్మంబు నవనిలోఁ [4]గ్రుంగింపఁ బడునింద,
మధుపాళిఁ గందించు మసకమెల్ల,

వేధ దొలఁగించుకొనియె నవ్వీటి చెలుల
తెలిచనులు నిగ్గుమోములు [5]కలికినడలు
తగునుడులు [6]లేఁతకొనులు తావిమోవు
లరుణ పదములు నిడుదపెన్నెఱు లమర్చి 107

మ. సరసామోదకరుల్ ప్రదానకరు లాశాపాశ నిర్ముక్తులున్
సరసుల్ చల్లనిరాజులున్ బరమహంసల్ రాజిలున్ వాజిలున్
పరమార్థజ్ఞులు ధర్మవేదులు కళాపారీణులున్ దేవతా
సురభుల్ భూసుర భూభుజోరుపదజస్ఫూర్తుల్ పురిన్ దొ్రటిలున్.

క. ధీమంతులు నాగర్భ
శ్రీమంతులు నంతరంగ సీమం[7]తినులున్
శ్రీమంత మమర నప్పురి
సామంతము లేక వెలసె సతతముఁ గలిమిన్ 109

1. నతు. 2. వ్రాయ నేగి. 3. లొర. 4. గుందింప.
5. కలిమి. 6. వేగొనులు. 7. తునులుఱ్,

మ. సురసంతానములై పురాంతర తరుస్ఫూర్తుల్ ప్రకాశింప భా
సుర సంతానములై పురాంతర గురుస్ఫూర్తుల్ ప్రకాశింప నా
సురలోకంబు భయంబుతో ఘనుల వెన్జొచ్చెన్ హరివ్యాప్తి నా
సురలోకంబు భయంబుతో ఘనుల వెన్జొచ్చెన్ సరిం బోలకన్. 110

క. ఈపగిది నిత్యరత్న
వ్యాపిత సౌధావరోధమై ముక్తార్చిన్
శ్రీపతి [1]పుర మన వీర
శ్రీపతి పుర మమరు నమరసేవిత మగుచున్. 111

కావేరీనదీ వర్ణనము

మ. వెలసెన్ దత్పురి దండ నిండుకొని కావేరీ ప్రవాహంబు శ్రీ
లలనాధీశుఁడు సర్వచేతనుల నేలం జూడ వాత్సల్యమున్
బలువై [2]చుట్టునిడం దయారసము [3]లోఁ బాదుబ్బి జాలెత్తి భూ
వలయంబం [4]దది మించి పాఱె ననఁగా [5]వాఃపూరమాధుర్యమై.

శా. తావుల్ గల్గిన జీవనంబులు సుధాధారల్ రుచుల్ స్వచ్ఛమా
త్రోవల్ దీర్ఘగుణంబు లున్నతగతుల్ దోధూయమానంబులౌ
సేవల్ పుష్కరసైక సైకతములున్ జెన్నొంది కావేర్గుచుఁగా
కావేరీధుని పోల్చి నిల్చెఁ ద్రిదశుల్ కాంక్షించి వీక్షింపఁగన్ 113

క. ఆవీటి పుష్పగంధులు
[6]కావేరిం దీర్ఘమాడి కడుగు పునుంగుల్
తావులు దావలమై చన
నావాసనఁ బునుఁగు రాజనాదులు పండుఁగా. 114

క. రాజనములు శ్రీజనములు
భూజనములు సకలవిభవ భోజనములు నీ
రాజనము లెత్త నెత్తగు
రాజీవాక్షుండు పురవిరాజితమగుచున్. 115

1. పర. 2. చుట్టలిడం. 3. లోపాడుబ్బి. 4. దలి.
5. వాక్పూరమాధుర్యమై. 6. కావేటం.

వీరనారాయణస్వామి వర్ణనము

క. ఆనగరమేలు వీర
శ్రీనారాయణవిభుండు చిరకీర్తుల నీ
ళా[1]నాయిక శ్రీనాయిక
భూనాయిక గొల్వ భోగిభోగాసనుఁడై. 116

సీ. తన ప్రభాకరమూర్తిఁ గని ప్రభాకరమూర్తి
[2]యఱ నుత్తరాయణుండై తొలంగ,
తన కళావిస్ఫూర్తిఁ గని కళావిస్ఫూర్తి
[3]యఱ దక్షిణాయనుండై కలంగ,
తన జీవనస్ఫూర్తిఁ గని జీవనస్ఫూర్తి
చెలియలి కట్టచేఁ జిక్కియుణఁగ,
తన విభూతి ప్రభల్ గని విభూతి ప్రభల్
నలిగి దుర్భిక్షులై యలమటింప,

నౌర, సరి యెవ్వ రన లోక మావరించి
మావరించి కామా కుసుమారు గాంచి
మన్ననారు మహాత్ములై మన్ననారు
లందు దయ గల్గి యుత్సవం బందు నంచు. 117

సీ. వక్షఃస్థల ప్రభాధ్యక్ష లక్ష్మీమనో
రంజనుం డాత్మ నిరంజనుండు,
ఖరదూషణాది ముష్కర దుష్ట[4]రాక్షస
భీషణుం డవని విభీషణుండు,
దారుణ దితిజ కాదంబినీ దంభ ప్ర
భంజనుం డంభోధి భంజనుండు,
ఘనరత్న రత్నస్థ కనకకుండల కర్ణ
భూషణుం డాదిత్య భూషణుండు,

1. నాయకి...యకి. 2. యర. 3. యర. 4. రాజన్య.

వనద నీలంపు గుంపుఁ ప్రో వనదఁ జేయు
మూర్తి గలవాఁడు, కలవాఁడు మ్రొక్కువాఁడు,
మారు సుకుమార మెల్ల వేమాఱు దూఱు
కొమరు గలవాఁడు, కనువాఁడు గొల్చువాఁడు. 118

వీరనారాయణమందిర వర్ణనము

క. అన్నారాయణమందిర
మెన్నన్ ఘనదేవశైల [1]మేదే దది మా
కెన్నఁడుఁ గనఁబడ దని య
త్యున్నతమై [2]మీఱు మేరు యుక్తం బగుచున్. 119

క. గర్భగృహంబున భువనా
విర్భాతి యొనర్చు వేదవేద్యుని [3]నాద్యున్
గర్భగృహ మ్మహరహముర్
గర్భంబున నిముడుకొనియెఁ గడుఁ జోద్యముగాన్. 120

క. అండాంతరాళ మచ్యుతుఁ
డుండిన గేహంబుపంచ నుండిన శుభముల్
నిండు నని యంతరాళ మ
ఖండమణిప్రభలు గాంచి కాంతి వహించెన్. 121

ఉ. తండ్రికి మ్రొక్కి తెత్తు నిదె తల్లికిఁగా నమృతం బటంచు లో
వేంద్రపు[4]టాకటన్ బిత్రుని వేదితమా గజకచ్ఛపంబులన్
గంద్రలు నేసి మేసి మును కంధి [5]గరుద్ధతిఁ ద్రోసి నాకమున్
గంద్రతఁ దాఁకి నిల్చె నన [6]గారుడమంటప మొప్పె సన్నిధిన్.

మ. చెలువై శ్రీహరి సర్వచేతనుల రక్షింపం గటాక్షింపఁ జూ
పులయొప్పుల్ కరముల్ గ్రహించి దివికిన్ బోశై సమూహాకృతిన్
బలిపీఠంబు హాఠంబునం బొదివి శుంభత్కాంతిచొదంతిపైఁ
బొలుపై సూత్రముఁ బూనినట్టు లెదుటం బొల్చెన్ ధ్వజస్తంభమున్.

1. మేదేది...మా. 2. మీఱ. 3. సాధ్యున్. 4. డోఁకటన్జిత. 5. గరధ్ధతి. 6. కాకుడ.

చ. ధరఁ గలరాజహంసలరథాళినిరోధమనోరథాళియై
తిరిగి ధరాధిపద్యుతి మడించి, భళా, యిది [1]బెట్టు ద్రిప్పఁ గ
ట్టురువడిఁ ద్రిప్పె వ్రాఁతఫలమో యని మూలలఁ బోవ మేరువ
త్తెఱఁగున నిల్చెనో యనఁ దదీయగృహావరణంబు భాసిలెన్. 124

గీ. అమర ఘనవృత్తి హత్తి మహాబిలంబు
మించు టది [2]యెంతగగనం [3]బటంచు మించు
లమర ఘనవృత్తి హత్తి దా నభ్రమయ్యె
వాసుదేవునిగోపురద్వారబిలము. 125

చ. వరలురథాంగదీధితి సువర్ణపదాయతి కంకణాప్తి పు
ష్కరసుమనోవిభూతి మణిసంగతి ధామవిభాతి ముక్తచా
మరరతి [4]భూసురస్తుతి సమస్తగుణోన్నతి గల్గి వెల్గు చం
దురునిమఱందియో యన మనోరథమై రథమొప్పు నప్పురిన్. 126

శా. ఆనారాయణుఁ డార్తరక్షణపరాయత్తైకచిత్తంబుతో
నానారాయణపట్టణాంతరమునం దానందసందోహియై
నానాచిత్రవిచిత్రమంటపములన్ నానామణీభూషలన్
నానాపుష్పవితానపూజనములన్ నల్వొందు నానాఁటికిన్. 127

చ. దర మొకచే లభించిన సుదర్శన మొక్కటియంబు పూనె; సుం
దరగద కొండుకేల్ చనెఁగదా, శరణాగతరక్షణార్థ మీ
కరము గ్రహించె; మంచి దని కౌస్తుభమున్ సిరి వైజయంతు లా
యురము వరించి; రాప్తమయి [5]యొప్పఁగదా నడుమంత్రమహాసిరుల్.

ఉ. కంబు కరంబునం గళముఁ గ్రమ్మి, నుసుంజనుదోయిఁ జక్రహ
స్తంబునఁ బ్రమ్మి, మించురుచిఁ దక్కినచక్కనిచేతులన్ ద్రిలో
కంబును గౌఁగిలించి కనకాంబరుఁ[6]డా పరుఁ [7]డుండె శేషత
ల్పంబునఁ బవ్వళించి దృగపారకృపారసధార లూరఁగన్. 129

1. చెట్టు. 2. యంత. 3. బడంచు. 4. భూసుక. 5. యొప్పె. 6. తొపరు. 7. డుండ.

సీ. ఘనమేచకాళి పంకజ నవ శ్రీ చంద్ర
చంద్రఖండోత్పల చంపకాళి
చాప ముక్తామృ[1]తాబ్జాంబ కాంబుజకాండ
కాండాశయోర్మి నక్షత్రపంక్తి
పల్లవ వ్యోమ రంభాస్తంభ వరగోత్ర
గోత్రాగ్ర శరపేటిఘుటిక కూర్మ
హంసస్వరూప కైశ్యాల కానన కర్ణ
ఫాల కపోలాక్షి భాసనాస
భ్రూ సుదంతోష్ఠ గళ దృగ్విలాస బాహు
నాభి వళి నఖ కర మధ్య నమ్రయూరు
జాను జంఘ సుగుల్ఫాంఘ్రియానపాద
పద్మముల నొప్పు సత్కృపాపరుఁ డపరుఁడు. 130

శఠమర్షణ చరిత్రము

ఉ. మన్నన మన్ననారు గరిమన్ననలూరు పురాంతరంబునన్
జెన్నగు నందు భాగవతసింధు వభంగతరంగఁ జేయుచున్
వున్నమచందురుం డితఁడెపో యనఁబొల్చెఁ ద్రయారుపేయుఁడై
సన్నుతశీలుఁడై శఠమర్షాహ్వయుఁడై నయుఁడై దయాత్ముఁడై. 131

శా. భారద్వాజ పరాశరాత్రి శుక విశ్వామిత్ర కౌండిన్య స
త్పారాశర్య వసిష్ఠ నారద భృగు ప్రాచేత సాగస్త్య వి
ద్యారణ్య ప్రహలాద [2]వైశ్రవస దత్తాత్రేయ మైత్రేయులున్
[3]లే రీమౌని సమాను లంచుఁ దమలో లెక్కింపఁ బెంపొందుచున్.

ఉ. శ్రీశఠమర్షణుం డనఁగ శ్రీహరి మానస పుత్త్రుఁడై ధరన్
గౌశలుఁ డొచు [4]వ్యాసబుషి కౌశికుఁ [5]డానిగమార్థభాష్యని
ర్దేశముచేయు [6]టెంత గుహ దేవ మునీంద్రుల కాప్తబంధువై
యాశలు దోలుచుండుఁ బరమార్థ వివేక శమాది సంపదన్. 133

1. తాబ్జంబ. 2. విశ్రవసు 3. లేకి.
4. హోశరుషి. 5. గా. 6. టింశ.

సీ. కులగోత్ర ధైర్యంబు కులగోత్ర ధైర్యంబు
[1]నతను సౌందర్యంబు నతని కలరు ;
నిగమాభిరామంబు నిగమాభిరామంబు
[2]నతిశయానందంబు నతని కెసఁగు ;
గుప్తార్థ వరణంబు గుప్తార్థ వరణంబు
నతులిత కౌతుకం బతని కబ్బు ;
సంతాన విభవంబు సంతాన విభవంబు
నతిశయ భోగంబు నతని కొనరు ;
ననమశఠమర్షణాహ్వయం బతని కమరు ;
ననమనేత్ర మహాభూతు లతని కుండు ;
నరుల రక్షించు, శిక్షించు నరుల నెపుడు ;
నతఁడు మానవ మాత్రుఁడే యరసిచూడ. 134

శా. మృష్టాన్నంబులఁ దద్గృహా[3]గతులు నామ్రేడీకృతప్రేమ సం
తుష్టిం బొంది యథేష్ట పాక[4]సరసాత్మోజ్జీవనం బిచ్చటన్
దృష్టం బంచు గతాగతానుమత పుంస్త్రీవర్గ మొప్పార ను
త్కృష్ట శ్రీమహిమోన్నతా కృతులఁ బత్నీయుక్తుఁడై భాసిలున్.

చ. అతని కనేకపుత్త్రు లుదయంబయి ; రంతట వారి [5]కట్టులే
సుతశతకంబు పుట్టెఁ బరిశుద్ధత ; వారల కాక్రియన్ శత
క్రతుసదృశుల్ జనించిరి త్రికాల విధిజ్ఞులు ; నందులోనఁ దా
శతధృతివంటి వాని కొక చక్కని సూనుఁడు గల్గె వానికిన్. 136

ఈశ్వరభట్టరు చరిత్రము

క. భవ కుంభసంభవులకును
భువన భవోద్భవున కదితి పుత్రునకును వాక్
స్తవ మొనరింపఁగఁ జాలని
నవరని వాఁడొకఁడు విష్ణు సదృశుఁడు పుట్టెన్. 137

1. నతని. 2. నతిశతానంబు. 3. గులు.
4. సరసాత్మో జవనం. 5. కల్ల నేఘుత.

చ. అతఁ డతి శాంతుఁడై తగి జయంతునిఁ గంతుని నావసంతునిన్ ;
గుతుకముతోడఁ జూడ నలకూబరునిన్ [1]నరునిన్ నిశాకరున్
సతతము గెల్వఁజాలు బలుచక్కఁదనంబున మించి కాంచనా
కృతిఁ గలిగించు మించుల వరించుచు నీశ్వరుపేరుఁ గాంచుచున్. 138

క. ఈశ్వరభట్టాఖ్యా రన
విశ్వంబున నెగడె సకల విబుధులు వొగడన్ ;
శాశ్వత భోగార్హాం బత
నైశ్వర్యము చూడ ; నీశుఁడైన సదృశుఁడే. 139

సీ. తన కర్మబలము చేతన కర్మములు డించుఁ ;
దనకరం బవన సాధన కరంబు ;
తన నీతి గరుడకేతన నీతి గరుణించుఁ ;
దన బలం బాత్మచింతన బలంబు ;
తన ధర్మములు పురాతన ధర్మములఁ జూపుఁ ;
దన హితం బహిత నూతన హితంబు ;
తన దేహరుచులు యాతన దేహరుచు లూడ్చుఁ ;
తన మతం బమల వర్తన మతంబు ;

ఏమి చెప్పుదు మహిత సాహిత్య మహిత
విహిత విజ్ఞానుఁ డజ్ఞాన విపిన దహనుఁ ;
డతని వర్ణింపఁ జతురాస్య శితిగళేంద్ర
చంద్రసురబృందములకైన శక్యమగునె. 140

గీ. అల్లుఁదామరకొలను చుట్టాలసురభి
బంధుమందార మాఁకటిపంట పేద
వారిపెన్నిధి యాచకపారిజాత
మాశ్రితులకల్పవృక్ష మాయనగృహంబు. 141

1. పరునిన్.

ఉ. వాదము లొక్కచోట ; హితవాక్యము లొక్కెడఁ; గావ్యనాటకా
హ్లాదము లొక్కదిక్కుఁ ; గవిలక్షణలక్ష్యము లొక్కచక్కి ; శా
[1]స్త్రాదర మొండు[2]చాయఁ ; బరతత్త్వము లొక్కట ; ద్రావిడప్రబం
ధోదిత మొక్కచెంకిఁ ; దగి యొప్పఁ దదార్యుని గేహ గేహళిన్.

సీ. ఆచారములకెల్ల నతనిల్లు పుట్టిల్లు ;
ఆభిజాత్యులకెల్ల నతఁడె యెల్ల ;
అన్నార్థులగువారి కతనిల్లె యొకతల్లి ;
దానధర్మముల కాతఁడె ఘనుండు ;
అమితోత్సవంబుల కతనిల్లు విడిదిల్లు ;
దాంతిశాంతులకు నాతఁడె వసిష్ఠుఁ ;
డలపాఁడిపంటల కతనిల్లు [3]వ్రేపల్లె ;
ఆడితప్పనిమాట కతఁడె ధర్మి;

అతులసామ్రాజ్యములకెల్ల నతనియిల్లె
పాశేప ...... మ్మాయ ఫణితి కతఁడె
బ్రహ్మదేవుఁడు ; తగుసర్వభారములకు
నతనియిల్లె వసుంధరాసతి నుతింప. 143

ఉ. శొట్టకుఁడీశుఁ డీసుగుణసూచకుఁ డీశ్వరభట్ట[4]సూరి చే
పట్టెను రంగమన్ సతిని భారతినిన్ క్షితినిన్ శచీసతిన్
చట్టునెలంతనున్ జనకజన్ నగజన్ రవిజన్ రమామణిన్
గుట్టున గెల్చి నిల్చుకులగోత్రపవిత్రము సత్కళత్రమున్. 144

నాథముని చరిత్రము

క. ఆ[5]నాతి నీతిమతియై
సేనాపతిమంత్రియంశచే సుతునిఁ గనెన్
నానాశుభముల మును ల
క్ష్మీనాథునిఁ గనిన దేవకీదేవివలెన్. 145

1. సాదర. 2. చేయ. 1. రేబల్లె.
4. నూ...... ... రతిని. 5. నాట్టి,

గీ. అతఁడు చతురాననుండో, పద్మాసనుండో,
సత్యసంధుండో, వాగనుశాసనుండో,
ఈశ్వరాత్మజుఁ డఖిలలోకేశుఁ డనుచు
పరులు పొగడఁగ నెగడె నన్నాథమౌని. 146

ఉ. ఈశ్వరునందుఁ దాఁ బొడమి యీశ్వరుఁ గాంచె నజుండు [1]నాఁడు; దా
నీశ్వరునందుఁ దాఁ బొడమి యీశ్వరుఁ గాంచె నితండు నేఁడు; మేల్
[2]శాశ్వతకీర్తు లిర్వురు; విచారము వేదము లుద్ధరించు టే
విశ్వము నబ్జ[3]నాభునివివేకము వేధకుఁ గల్గనేర్చునే! 147

మ. ప్రథమాచార్యుఁ డుపన్యసించు నిగమప్రా గల్భ్యముల్ [4]దుర్జనో
దధి ముగ్గం గని యోర్వలేక దయతోఁ దా వచ్చి శ్రీనాథుఁ డ
వ్విధి రక్షించి తదాగమంబు లిలపై వెల్గొందఁగాఁ జేసె; నీ
యధికారంబు వహింప నెవ్వరికి శక్యంబౌనె వీక్షింపఁగన్. 148

సీ. ఏపుణ్యుఁ డొనరించె నాపద్విమోగమా
మోగంబు గురునిసంమోగమునను;
ఏఘనుం డమరించె నెనలేని పురుషని
ర్ణయము వేదాంతనిర్ణయము [5]గాఁగ;
ఏధన్యుఁ డెసఁగించె నింపైన న్యాయత
త్త్వము మహాన్యాయతత్త్వంబు లణఁగ;
ఏమహాత్ముఁడు [6]నిల్పె నిలపైఁ బ్రబంధముల్
విప్రబంధములెల్ల విడిచి [7]పోవ;

ఏపవిత్రుఁడు ప్రార్థించె నిష్టసిద్ధి
గాన [8]నిరంకుశు నప్పరాంకుశుని యశుని,
ఏపితామహుఁ డాశించె నిట్టి యాము
నార్యుల ననంగ శ్రీనాథుఁ డలరుచుండె. 149

1. నాడ. 2. శాశ్వత. 3. నాథుని. 4. దుర్జనుల్. 5. గాను. 6. నిలిపె. 7. పోను. 8. నిరాంకుశు.

క. [1]నాదబ్రహ్మము తానై
వేదబ్రహ్మయువెల్ల విదలిచి తగఁ జి
త్సాధన [2]సహస్రగాథా
బోధారాధిత సమాధి మునున్నాతేండ్లన్. 150

సీ. శ్రీవైష్ణవ శ్రీవిశిష్ట[3]గోష్ఠి లభించి
యారావముద మెల్ల నాదరించె;
వీరనారాయణోర్వీతలంబున నిల్చి
శఠవైరికృపఁ గావ్యసంఖ్యఁ గనియె;
నాపరాంకుశదాసు నాశ్రయించి వసించి
శ్రీపరాంకుశమౌని సేవఁ గనియె;
మాధుర్యకవికావ్యమంత్ర మంది జపించి
వకుళభూషణురూపు వడసి మనియె;
ఘనుల జామాత [4]లిర్వురఁ గలసి దివ్య
కావ్య మది దేవగానంబుగా రచించె;
దేవమానవ గానముల్ దిద్ది వెలసె;
నతనిసరి లేరు; శ్రీనాథుఁ డౌనొ యేమొ. 151

ఉ. ఈగతి నాథయోగి వసియించి మహామహిమాభిరాముఁడై
నాగరికంబు గల్గు నెలనాఁగ నొకర్తు వివాహమయ్యె; నా
నాగసమానయాన పరనాగసమూహమ్ము గేశు నీశునిన్
దాఁగనె నాగమోక్తి వనితామణి దా జనితానురాగతన్. 152

ఈశ్వరుని వృత్తాంతము

శా. ఆకల్యాణ గుణాత్ముఁ డీశ్వర గురుం డందమ్ము డెందమ్ములన్
లోకుల్ మెచ్చ వివేక మెచ్చ కరుణాలోకంబు లోకంబులన్
[5]సాకన్ బ్రాకృత మాకృతిం [6]జెడ జడస్వాంతుల్ గతశ్రాంతులై
యేకోపాయ ముపాయమై [7]చెలఁగఁ జేయించెన్ జయించెన్ గలిన్.

1. నాథ. 2. సహాయస్త్ర. 3. గోష్టి. 4. విర్వుల. 5. సార్క-బ్రాకృత. 6, జడ. 7. జలగ.

సీ. శ్రీవామనుని వామసీమ నుద్భవ[1]మంది
తామసాకృతి లేక స్థాణు వగునె ?
భూరి పితామహ పుత్త్రుఁడై జనకుని
తల గోయక కపాలధారి యగునె ?
వైష్ణవుఁడై దండి విష్ణు[2]భక్తుని [3]దక్షు
హింసింపకను క్రతుధ్వంసి యగునె ?
ఘన జగన్మోహనాకారంబుఁ గని దాని
వెంటఁ బోవక నష్టవీర్యుఁ డగునె ?

యనుచు శివు నెంచి [4]సిరి మించి యతిశయించి
షడ్గుణైశ్వర్యమును గాంచి శఠనఁ ద్రుంచి
పుడమి లాలించి పాలించి పొలుపు మించి
యీశ్వరుం డేలె నిటుల సర్వేశుభటుల. 154

ఉ. ఆయననాతి నీతిమతియై యతిప్రీతి వహించి మించు పం
చాయుధు దేవి ఠీవిఁ దగి యప్పతి నప్రతిమైన పూజలుఁ
బాయక [5]సేయునాసుమతి పద్ధతి వర్ధిలి వారుణీమణి
చ్ఛాయ వహించి యెంచి నిజజాతిపతివ్రత లెన్న సన్నుతిన్. 155

సీ. పరుషోక్తు లెఱుఁగదు ; పరగృహం బరుగదు ;
[6]కుహకంబులకుఁ బోదు ; కొదువ లేదు
దయదప్పి నడువదు ; ధర్మంబు విడువదు ;
పతిమాటఁ గడవదు ; భక్తిఁ జెడదు ;
సత్యంబు దొలఁగదు ; శఠనతో [7]మెలఁగదు ;
కోప మెన్నఁడు రాదు ; గొణఁగుకొనదు ;
పాకంబు [8]జెఱపదు ; పనిప్రొద్దు జరుపదు ;
కఠిన [9]హృదయ గాదు ; కలఁక లేదు ;

1. మంచి. 2. భక్తిని. 3. దక్ష. 4. శిలి.
5. సేయకాను. 6. కుహకంబుల. 7. మెలుగదు. 8. జరుపదు.
9. హృదయము.

చారుగుణజాల [1]వరసదాచారశీల
పద్మకరపాళి పాంచాలి భాగ్యశాలి
సర్వలక్షణవతి యగ్రజాతిసుదతి
దీనజన కల్పలతిక స్వాధీనపతిక. 156

సీ. ఉదయంబునందు నభ్యుదయంబు నొంది మా
ధవునినామముఁ జీరి ధవునిఁ జేరి
చరణంబులకు ద్వయోచ్చరణంబులను మ్రొక్కి
తదనుగ్రహంబునఁ దనగృహంబు
శుద్ధిడి నీరాడి శుద్ధవస్త్రము చాది
పాక మొనర్చి తత్పాక మెఱిఁగి
యింపులుగా నారగింపులు గావించి
యారగించిన శేష మారగించి

కమ్మకస్తూరి విరిపరాగమ్ము గంధ
మలఁది కర్పూరవిడె మిచ్చి యలరువిరుల
[2]సెజ్జఁ బఱచి పదము లొత్తి సేయఁదగిన
పనుల లాలించుఁ బురుషుఁ డొప్పను లతాంగి. 157

క. ఈతరి నేతరి నేతరి
శాతోదరి వరునిసేవ సలుపం బొలుపై
ప్రీతి రమాపతి కృపఁ జేఁ
[3]జేతన్ నెల నిలిచెఁ జీర చిక్కెన్ జెలికిన్. 158

శా. శాసించెన్ మొనగప్పు చూచుకములన్ ; సంధించె [4]నుచ్ఛ్వాస ని
శ్శ్వాసంబుల్ ; ఘన పాండురద్యుతిఁ గొనెన్ వక్త్రంబు; మృద్భక్షణం
బాసించెం జవు ; లుమ్మ లొమ్ముగొనె; నిద్రాసక్తి గల్గెన్ ; నడల్
త్రాసంబై యలసేక్షణల్ చెలఁగెఁ దద్గర్భ ప్రవృద్ధంబునన్. 159

1. వరసదాచారు శీల. 2. శయ్య.
3. కాతన్నెలనిలిచెచీరజిక్కెచలిక్కిన్. 4. నుశ్వాస.

సీ. జైనరాజులకళల్ సన్నంబులై వచ్చెఁ;
గపిలదిగ్గజ పంక్తి కందఁ జొచ్చె;
బౌద్ధ చక్షుశ్శ్రవుల్ బడుగులై [1]పొదలేఁగె;
శాక్తేయసింహముల్ జడిసి డాఁగె;
చార్వాక గోత్రముల్ సంచారములు డించె;
కాణాద ఘూకముల్ కళవళించె;
కాపాలిక వికార కాకముల్ జల్లూసె;
భూరి మాయమృగాళి పూరిమేసె;
భాట్ట యాదవ శంకర భాస్కర ప్ర
భాకరాటోప పాప దుర్భావ పంక
జములు ముకుళించె; టంకాది జనము వంచె;
మించుఁబోఁడికి గర్భంబు మించుకొలఁది. 160

క. సత్సామగ్రులఁ బుంసవ
నోత్సవ సీమంతముల మనోహరముల వి
ద్వత్సభ గన దినదిన మ
త్యుత్సాహము పెరిగె; జరిగెఁ దొమ్మిది నెలలున్. 161

యామున జననము

ఉ. మాసము మైనలేమ నవమాసములైనపయిన్ మురారి సిం
హాసన భాసురాంశ నసమానకుమారుని జ్యేష్ఠ సౌమ్యస
ద్వాసర పూర్ణిమోత్తరలఁ దాఁ గనెఁ బూర్వ [2]మహీధ్ర మూర్ధ ము
ల్లాస విభావసుం గనినలాగున బంధుజనంబు మెచ్చఁగన్. 162

ఉ. ఆసమయంబునన్ జయజయధ్వను లంబర మందె; దుందుభుల్
మ్రోసె; ఘనంబు లార్చె; సుమముల్ గురియించిరి నిర్జరుల్; మహో
ల్లాసము మీఱ [3]దైవత కళావతు లాడిరి; నారదాదులున్;
జేసిరి గాన; మీశ్వరుని చేడియ పుత్త్రునిఁ గాంచి [4]నంతటన్. 163

1. పొదలిగ. 2. మహేంద్రమూర్ధ్నిను.
3. దేవత. 4. రంతటన్.

సీ. మగవానిఁ గనె నంచు మగువ [1]యొర్తు వచించె;
కలిచల్లు మని తెల్పెఁ గలికి యొకతె;
తెలి[2]జందెమును గత్తిఁ దెమ్మనె నొకబోటి;
బొడ్డు గోయఁగఁ దెల్పెఁ బొలఁతి యొకతె;
కాయంబుఁ గలిసీళ్లఁ గడిగించె నొకలేమ;
బొమ్మలు దుడిపించెఁ గొమ్మ యొకతె;
పొత్తులఁ దడియొత్తి [3]పొదివెఁ గాంత యొకర్తు;
చమరుకొమ్మునఁ గాఁచెఁ జాన యొకతె;
[4]ఆముదము మూర్ధ నిడుమనె నతివ యొకతె;
యుడుపులను కావలిడమనె నింతి యొకతె;
సరసిజేక్షణ లిట్లు తజ్జాతకర్మ
మంత రచియించి రటు తదనంతరంబ. 164

ఉ. నెచ్చెలు లెచ్చరింపఁ బటునింబపుటంబులతోఁ గరాంజలిన్
బిచ్చిలు వంకకత్తి యెదఁ బెంచిన కంబడి జాఱుకొప్పు [5]మైఁ
బచ్చనిపూఁత కప్పురపుబాగపు వీడ్యము పుక్కిటం దగన్
వచ్చి కొలంకుఁ జొచ్చె నటు [6]వామవిలోచన [7]స్నానసూచనన్. 165

శా. అవ్వామాక్షి [8]కుమారుఁ బూర్వమున నీరాడించి పాటించి దా
మవ్వారి న్నులివెచ్చఁ జేసి మయిఁ గుంభద్రోణధార ల్వడన్
జివ్వంజివ్వనఁ బోసి పైనిఁ జెయివాసిం దీర్చి రాళీజనుల్
మువ్వంటాల[9]తిలాక్త తండులములన్ బుండ్రేక్షుదండంబులన్. 166

సీ. పుత్త్రోత్సవము గొంత, భూతి పంచుట గొంత,
భూసుర స్తుతి గొంత, పూజ గొంత,
వైష్ణవార్చన గొంత, వారి దెచ్చుట గొంత,
నాట్యమాడుట గొంత, నవ్వు గొంత,

1. యొకర్తువచించు. 2. జంధ్యమును. 3. బొదికాంత.
4. యామిదెము మూర్ధ్ని. 5. పై. 6. నామ.
7. గాన, 8. కుమారపూర్వముగ. 9 తిలాప్త...పుష్పేక్షుదండంబులన్.

లలితోక్తు లవి కొంత, లాలిపాడుట గొంత,
బంధ్వాదరణ గొంత, ప్రణుతి గొంత,
పులకంపుఁబని గొంత, [1]భోజనంబులు గొంత,
గృహశుద్ధులును గొంత, కేళి గొంత,

నెలఁత నీరాడు టది గొంత, నీటు గొంత,
పాటపాడుట లవి గొంత, పనులు గొంత,
కట్నముల నిచ్చు టది గొంత, కాన్క గొంత,
చతురతలు గొంత, పురుడంత జరిపి రంత. 167

క. జాతకము వ్రాసి [2]బాంధవ
జాతము పితృమాతృ[3]భృత్య సఖ్యజనంబుల్
జాతకకర్మము లాయభి
జాతుని కలరించి [4]ప్రమదజాతహృదయులై. 168

ఉ. ఈయన కేమినామ మిడు టిష్టము శిష్టుల కన్నఁ గన్న వా
రాయమునావగాహమునకై చనునాఁ డట కృష్ణుఁ డుండు; నం
దాయనకొల్వనిల్వఁదగునా యని మన్నన మన్ననారు ర
మ్మాయన నాయ నీవె డెడమా యని మాయని ప్రేమఁ జేయుచున్.

శా. నామీఁదన్ దయగల్గి, కల్గినసుతున్ నా నామమే తాల్చి నన్
నేమార్పవల దావలన్ వదల నే నీమాట మో[5]మోటగా
జేమో యంచుఁ దలంచవ ల్దనియెఁ గల్దీమెల్ల మేమెల్ల వి
న్నా మానో నని సభ్యులెల్లఁ దెలుప న్నాథార్యనాథాదులున్. 170

చ. కటకకిరీటహార కరకంకణముక్త బిసప్రసూన వి
స్ఫుటమణి హాటకాంబర విభూషణ మాల్య సితాభ్రకుంకుమో
త్కటమృగనాభి చందనసుగంధ శుభాస్పదసంకులంబులన్
పటహమృదంగవాద్యముల బాంధవమిత్ర బుధాళి చూపడన్. 171

1. భూజనంబుల. 2. బంధు. 3. భత్య. 4. ప్రముద.
5. మాట.

లయగ్రాహి
స్వాములు పితామహుని[1]నేమమునఁ బ్రేమగొని
తామస మిదే మిఁక మహామహిమ మున్నె
నేమగుణసీమ యమునామలతటీమధుర
ధామ మిడుదాము మది యామును లటంచున్
మేమనట నేమియని సామరవ మామకోన
గోమునను సేమమని దాము వినుతింపన్
ఓమి దశయామినులఁ బోమయిని యేమొ యెటు
లోమి కరుణామయ మనోమని కుమారున్. 172

చ. ముదమున నీశ్వరుండు పదుమూఁడవనాఁడు విలక్షణాత్మసం
పదఁ గుదిరించి మించి నిజబంధులతో వసియింప నంతలో
బుదిబుది వచ్చి హేమమణిపుంజమునై తగు తొట్లఁ బెట్టి బె
ట్టిదముగ జోలపాడి పొగడించి గడించిరి చుట్టపక్కముల్. 173

చ. కలకల మివ్వ నవ్వియమగాండ్లు గుముల్ గొని సందుగొందువా
రల వడిఁ జీరి చేరి మనరంగమగారు కుమారుఁగాంచెఁ గ
న్నులకలి వెల్లఁ దీఱఁ గన నోఁచితి మం చని వచ్చి పాణిప
ద్మలయము లుంచి యూఁచిడిలఁ దల్చి రుయాలఁ గదల్చి యూచుచున్.

యామున శైశవ వర్ణనము

శా. జోజోజో వకుళాభిరామసదృశా, జోజో మహాశ్రీయశా,
జోజోజో శఠమర్షణాన్వయపరా, జోజో కలిఘ్నాకృతీ,
జోజోజో పరవాదివారణహరీ, జోజో కృపాశ్రీహరీ,
జోజోజో యమునాస్వరూపజననా, జోజో జగత్పావనా. 175

శా. జోజో యీశ్వరభట్టసూరికులజా, జో యీశ్వరార్యాత్మజా,
జోజో నాథమునిప్రసాదసుకరా, జో స్వామికార్యాకరా,
జోజో సంశ్రితపాపసంఘహరణా, జోజో జగత్కారణా,
జోజో దుష్టతరప్రపంచవిజయా, జో యామునేశాహ్వయా. 176

1. నేమనమున.

క. అని జోలపాడి బాలా
జనజననీజనకు లాత్మ సంతోషమునన్
వినుతింప నతఁడు వననిధిఁ
బనుపడి వటపత్రశాయిపగిదిఁ దనర్చెన్. 177

గీ. హాటకంబైన తొట్ల రత్నాకరంబు,
వసతిగల పచ్చపత్తిలి పటదళంబు,
భువనసంశ్రితమై యొప్పు [1]బొజ్జ యమృత,
మతఁడు [2]స్వామ్యవతారుఁడై యలరు టరుదె. 178

సీ. పుత్తడి వసనంపు టుత్తరీయపుజాణ
పొత్తులలో నుండి పొరలు టేమొ ;
యతిభక్తిమతి హావుహావ్రహా వనునేత
కావుకావన నేడ్చు కాంక్ష యేమొ ;
ఉపనిషన్మయవృత్తి నొగిఁ జరించెడుప్రోడ
యుయ్యాలలోపల నూఁగు టేమొ ;
పరగుణానుభవసంపద గల్గునెఱవాది
పిడికిళ్లుగుడుచుట ప్రియమదేమొ ;

యమృతపానంబు గావించునట్టి ఘనుఁడు
తల్లిచనుఁబాల జీవించుధర్మ మేమొ ;
పరమవిజ్ఞాన దివ్యప్రభావ జన్య
ధన్యు లెటులున్న నది వారి కన్యమగునె. 179

చ. పదములు నేల సోఁకఁ గలి పాదము లూనక దూరమై చనెన్ ;
వదనముఁ జూపినంత పరవాదులు మోములు చూప కెప్పుడో
[1]కదలిరి ; కన్నులన్ దెరువగాఁ గలుషాంధము దా వసుంధరన్
వదలి తొలంగె ; నౌర ; విభవంబు మహావిభవంబు లొప్పగున్. 180

1. బొబ్బ. 2. వ్యూమ్య. 3. కదలిధి,

ఉ. మోమునఁ బాలుగాఱు; నునుమోవిని దేనియ లూరుఁ; బల్కులన్
సామము మీఱుఁ ; జేతులను జాతురి దేఱుఁ ; గళావిలాసమున్
గాముని దూఱు; నవ్వు లలకౌముదిఁ గేరుఁ; గటాక్ష మూఱికన్
ప్రేమలు జాఱు ; గోము సరిబేసులు గోరు నొయార మూరయన్.

చ. పొరలుఁ, బరుండు, [1]నొత్తగిలు, బోరగిలంబడు, నెత్తి యెత్తు, మై
జరుగుఁ, గరంబు లానుకొను, సాగిలిదోఁగు, నడంచు, లేచు, బైల్
దిరుగు, మనోహరోక్తుల సుధీజనులన్ భ్రమయించు నందియల్
మురువులు మద్దికాయలును మువ్వలు గంటలు గల్లుగల్లనన్. 182

సీ. తన మూలతాతయై తగు రమాధవుఁబోలి
కల్యాణగుణగణాకారుఁ డయ్యె ;
తనవంశనిధి పయోదధి[2]శయానునిఁబోలి
భువనావనోత్సాహపూర్ణుఁ డయ్యె ;
తన ప్రథమార్యుఁడై [3]తగుశఠరిపుఁబోలి
[4]శ్రీవైష్ణవోన్మేషచిత్తుఁ డయ్యె ;
తన పితామహుఁడైన ఘననాథమునిఁబోలి
వేదవేదాంతార్థవిశదుఁ డయ్యె ;

శంఖహలమీన [5]చక్రాబ్జశార్ఙ్గకూర్మ
కల్పకాంకుశ[6]కేతనా కల్ప వజ్ర
భూరి[7]రేఖాంకచరణ విస్ఫూర్తిచేత
సర్వలక్షణ సంపన్న చతురుఁడయ్యె. 183

ఉ. ఆటలపాటలన్ మనుగతార్తులపూర్తుల ముద్దుబుద్దులన్
మాటలతేటలన్ నడల మన్నడలన్ మతినేర్పునేర్పులన్
నీటులమేటులన్ మనుచునీతులరీతులఁ జూపుచూపులన్
పూటరపూట మజ్జనము భోజనమున్ జనమున్ గణింపగన్. 184

1. నొత్తిగిలి. 2. శయానను. 3. తనరి. 4. శ్రీ వైష్ణవోన్మేష.
5. చక్రశార్ఙ్గాబ్జకూర్మ. 6. కతనా. 7. రేఖాంక.

సీ. [1]రాకాబ్జునొప్పు నిరాకరించెడినవ్వు
మోమువాఁ డిహలోక మోమువాఁడు ;
కనకాద్రికల్మి లెక్కనక మించినబల్మి
గల్గువాఁ డితరులఁ గల్గువాఁడు ;
[2]కువలయరూప మెక్కువలఁ [3]జేసెడిచూపు
మెఱుఁగువాఁ డిల సర్వ మెఱుఁగువాఁడు;
వలమురిమేలు కేవలము దూఱఁగఁబోలు
గళమువాఁ డఘుమ వెగ్గళమువాఁడు;

ఇంచు విలుకాని సంచు మాయించువాఁడు ;
మించుఁ గ్రొమ్మించు [4]చెలువుఁ జిమ్మించువాఁడు ;
చిలుకపలుకులఁ దేనెలు చిలుకువాఁడు ;
కన్ను లలరంగ రంగమ్మకన్నవాఁడు. 185

చ. గురులకుఁ గల్పశాఖి; బుధకోటికిఁ గొంగుపసిండి; [5]దుర్జరా
మరులకు జీవగఱ్ఱ; [6]భవమగ్నులపాలికిఁ దెప్ప; దీనులౌ
నరులకుఁ బారిజాతము; ధనార్థుల పెన్నిధి; బంధుమిత్రసో
దరులకు నోటిలోఁగడిగదా తదసంకుచిత ప్రభావముల్. 186

క. ఆ యీశ్వరభట్టారకుఁ
డీ యామునసూరివలన నింపగుకీర్తిన్
శ్రీయుతుఁడై విలసిల్లెఁ గ
దా యని తన్మాతృపితృపితామహు [7]లెన్నన్. 187

క. అమ్మహనీయకుమారుని
యమ్మగు రంగమ్మ చెలువ [8]యానందముమైఁ
గమ్మకొనఁ గమ్మఁబలుకుల
[9]నమ్మదిలోఁ దలఁపు నుపన [10]యనపున్ బెనుపున్. 188

---

1. రాకాబుకొప్పు. 2. కువలయా. 3. జేనేడి. 4. చవులు.
5. దుర్జర్యారులకును. 6. భమ. 7. లేనన్. 8. మానందమౌ.
9. నెమ్మది. 10. యనసమున్.

క. ఈయన కుపనయనం బా
టాయన బ్రహ్మోపదేశ మనువుగఁ జేయన్
[1]హాయిని గనుఁగొనవచ్చున్
మాయని ప్రేమమున ననుచు మదిఁ జింతించెన్. 189

సీ. [2]అపఘనంబులసొంపు, నంబరంబులపెంపు,
కడియాలమేలు, ముంగరలడాలు,
కంచుకంబుల[3]నిగ్గు, కమ్మతావులజగ్గు,
కొప్పులటెక్కు, లాకొప్పుసొక్కు,
భూషణంబులతీర్పు, పూమాలికలనేర్పు
తిలకంబులమెఱుంగు, త్రివళులంగు,
పసుపు లద్దిననీటు, పైఁటలపలెవాటు,
తిరునామములసౌరు, కురులతీరు,

గీరుగందాలతళుకు, వంకిణులబెళుకు,
మోములబెడంగు, దరహాసములతెఱంగు
గలుగు మగువలు నేతెంచి నలుఁగుపెట్ట
కంతుసుకుమారుఁ గనుఁగొనఁ గఱవుతీఱ. 190

సీ. సున్నము [4]లద్ది, జాజులు దిద్ది, కస[5]పూడ్చి,
యలికి ముగ్గులువెట్టి, తలిరుటాకు
తోరణంబులు గృహద్వారంబుల ఘటించి,
పంచలఁ బూర్ణకుంభముల డించి,
కనక రంభాస్తంభ గౌరవంబులు నిల్పి,
కుంకుమాగిరుధూప ముంకు విచ్చి,
పందిరిపెట్టి, శోభనపు వేదిక వేసి,
కుంభోదకము [6]గడె కుడుకఁ బెట్టి

---

1. హాయని. 2. అపభృతంబుల. 3. జిగ్గు.
4. కద్ది. 5. పూల్చి. 6. ఘడె.

కూర్మి కొడుకుఁ బెండ్లికొడుకును గావించి,
పాటపాడి పసుపుపటముఁ బరచి
పడఁతు లప్పడములు వడియము లిడుచుండఁ
గనుట [1]కనులకెల్ల ఘనతకాదె. 191

ఉ. మాధవ [2]మాసమందు సుకుమార కుమారు నలంకరించి యా
రాధన చేసి బంధువులరాకడ లేకడఁ గాంచి యైదువల్
గోధుమరాయిఁ బెట్టి పయి కొట్నము దంచి తలంటి బిందెలన్
బాధముఁ బోయఁగాఁ గనుట భాగ్యముగాదె కుమారమన్మథున్.192

ఉ. పాటల తోడతోడ వసుపాత్రల నార్తులు[3]పట్టిపట్టి కై
లాటము చేతచేత విరిలాజలు రాజిలఁ జల్లి, చెక్కులన్
గాటుక దీర్చితీర్చి, కరకంకణ మురువబూని హారముల్
నేటులవేసి వాసి సుతునిన్ నుతిసేసెడివారిఁ జూచెదన్. 193

ఉ. పీఁటలమీఁద మీఁదఁ దన పెన్మిటిఁ దా వసియించి మించి తోల్
మాటల నాంది [4]దీర్చి గురు[5]లా రవిరాహుసు కేతుతారకా
కూటము గల్గులగ్న మనుకూలముగా నిడి మంత్రసూక్తులన్
నేటుగఁ బంచకైశికలు నిల్పఁగఁ బొల్పుగఁ గాంతు నంతటన్. 194

ఉ. చాలను బ్రహ్మచారిజనసంగతి షడ్రసయుక్త భుక్తులన్
జౌలముచేసి మంత్ర[6]పఠనంబుల సంధ్యలు వార్వ [7]జందె మీ
బాలునియంస నుంచి యొఱపై జనకుండు [8]మనూపదేశమున్
దాలిమితోడఁ జేయ బగిఁ దా వసియించి హసించి కాంచెదన్. 195

క. లక్షణకరుఁడై 'భవతీ
భిక్షాందేహి' యనంగ బ్రియ[9]చషకమునన్
అక్షయమని హితజనములు
భిక్షముఁ బెట్టంగఁ గని [10]శుభేక్షణ నౌదున్. 196

1. కనుట. 2 మానమందు. 3. బెట్టిపెట్టి. 4. దేల్చి. 5. మారవి.
6. పఠనంబుల. 7. జంధ్య. 8. మనోప. 9. శేషకములం. 10. శుభిక్షణ కాగుదున్.

ఉ. వియ్యము లంగుళీయ్యములు వేడుకతోఁ జదివింప, నెయ్యులా
తోయ్యలు లంబరమ్ములు యథోచితకానుక [1]లోసంగ, ముంగరల్
పయ్యెద లూఁగ శోభనపుఁబాటలఁ బాటలగంధులెల్ల నీ
యయ్య నివాళు లియ్య ముదమందుచు నేఁ గనుచుందు నెయ్యెడన్.

శా. హోయిం గేశవనామముల్ నుడివి [2]ప్రత్యంగంబునన్ ముట్టి ప్రా
ణాయామం బమరించి యంగకరవిన్యాసంబు గావించి చే
దోయిం దోయము లర్ఘ్యమెత్తి కుదురై తోడన్ దశ[3]వ్యాహృతుల్
గాయత్రీజపమెన్ని [4]వేల్మిఁ బ్రవరల్ గావించి సేవింపుదున్ 198

మ. వసియైనట్టిపలాశయష్టి వలచేఁ బట్టించి పట్టంచుమేల్
వసనంబున్ సనుపూని మైనిడి బుధుల్ పాలాశ[5]హోమక్రమం
బసమానంబుగఁ దీర్చి యైదవదినం బైనన్ సభాసీనులై
వెస నాశీర్వచనంబుఁ జేయఁ దనయున్ వీక్షింతు నత్యున్నతిన్. 199

చ. ఉపనయనోత్సవంబు నయనోత్సవమంద నమందవై ఖరిన్
సపరికర[6]ప్రసాదమగు సాదము లార్యజనంబు భోజనం
బపరిమి[7]తోపమన్ జలుప నంతయనంతముమెచ్చ నిచ్చలోఁ
గృపవొడమన్ దనూజుపొడ వేఁ బొడగాంచెద నంచు నెంచుదున్.200

ఉ. మాత రమాకుమారసుకుమారకుమారమహోత్సవం బిటుల్
ప్రీతి మతించి తన్మతముఁ బెన్మిటికిన్ మతిగొల్పఁ దెల్ప న
త్తాత ప్రియాప్రియాశయముఁ దాఁజలుపన్ దలఁపన్ వసంతుఁడున్
వీతకళంకుఁడై [8]తదుపవీత కళంకునిఁ జూడవచ్చెఁ బో. 201

యామును నుపనయన వృత్తాంతము

క. చైత్రరథోత్సవమో యనఁ
జైత్రరథోత్సవము మించుచాడ్పునఁ జలువల్
పాత్ర మగుచుండ కాఁడవ
పాత్రలు నందందుఁ గన నపారముగాఁగన్. 202

1. లొసంగుముంగు. 2. ప్రత్యాంగబునన్. 3. వ్యాహుతుల్. 4. వ్రేల్మి ప్రబరల్.
5. హేమ. 6. ప్రసాదముబార్య. 7. తోపమున్. 8. తమపనీ

మ. విటపంబుల్ [1]చివురించి తోరణములై [2]వ్రేలన్ సుమామోదముల్
బటువై నావిదయాలిగారిగొన షట్పాదుల్ ప్రవర్తింపఁ ద
త్కటకశ్రీల నలంకరింప మహముల్ [3]గావించె నాంద్యాదికో
త్కటచౌలాదిపలాశహోమయుత [4]సత్కర్మాంగముల్ తాతయున్.

ఉ. అంతట షోడశాహము లహర్నిశమున్ మహదుత్సవంబు ది
గ్దంతులు పేర్కొనన్ నడచెఁ దత్త్వనిరూపకవిశ్వరూపవే
దాంత కలాప నాట్య నవతాళ మృదంగ తదంగ మాగధా
నంత నినాద నాదరచనాంత మనంతమునందమందగన్. 204

సీ. బ్రహ్మసూత్రము పరబ్రహ్మసూత్రముఁ బట్టి
తూలించి ధవళమై తొంగలింప ;
[5]వేల్మిభూకర్మము [6]వేల్మిఁబొందింపఁగ
నుదయాస్తమయముల నుజ్జ్వలింప ;
దండంబు దుర్మతోద్దండంబుఁ గావించి
పరివృతమౌంజియై పరిఢవిల్ల ;
[7]వైశిష్ట్య మది మహావైశిష్ట్యములు చూప
నంసోత్తరీయమై యతిశయింప ;
బ్రహ్మచర్యంబు గురుతరబ్రహ్మచర్య
మాగురుత్వ మహీనమేధాగురుత్వ
ముపనయనము విలోకింప నుపనయనము
లమరవలె నని వినుతింతు రమరవరులు. 205

యామున విద్యాభ్యాసము

క. సింహాయుత [8]పూర్ణిమను గురు
సింహుఁ డుపాకర్మమెల్లఁ జేసి [9]సవిత త
త్సింహాముఖాంశజుఁ బరగజ
సింహుని వేదంబు లభ్యసింపఁగఁ బనిచెన్. 206

1. చమరించి. 2. వ్రేలన్. 3. గాధించె 4. సత్కర్మాంతముల్.
5, & 6. వ్రేల్మి. 7. వైసిష్ట్య. 8. పౌర్ణమిని. 9. నవితతి.

చ. పనిచిన బ్రహ్మచారు లిరుపార్శ్వములం దనుఁ [1]గొల్వఁ జెల్వమున్
బెనఁగి కళానిధిద్యుతులు పెంపఁగఁ [2]జిద్రచితోర్ధ్వపుండ్ర మా
ననమున ముద్దులూర [3]యమునత్తురవున్ దొరలెన్న మన్ననల్
గొని వెన వచ్చి భూమిసురకూటములోపలఁ జొచ్చి యచ్చటన్.

సీ. సప్తకచ్ఛలు పోసి సన్నంపు [4]వలిప నీ
ర్కావిదోవతి [5]పింజె కాళ్ల జాఱఁ,
దొవరుఁ బచ్చడములో దోధూయమానమై
మెలఁగు [6]జందెము చాల మెఱుఁగులూరఁ,
గనకకుండలకాంతి గండభాగములపై
హెచ్చి పచ్చనిచాయ హెచ్చుసేయ,
నరుణాక్షతవ్యాప్తి నవిరళంబై ఫాల
మున గోపిగంధోర్ధ్వపుండ్ర మలర,
గేదఁగులు బిళ్ళసిగఁ గూడి క్రీడలాడ,
వక్కలాకులతిత్తి దోర్వల్లి మెఱయ
వజ్రకుంతలకెల్లఁ దర్వాయిఁ జెప్ప
వైదికునిఁ జూచి తలయూఁచి వపతిఁ జూచి, 208

మ. మును [7]సాందీసనియొద్దఁ గృష్ణుఁడు మదిన్ మోదించి వేదంబు లం
దినచందంబున యామునేయుఁ డవనీదేవోత్తమున్ జేరి లోఁ
గని తా వైష్ణవుఁడయ్యు వైష్ణవనమస్కారంబుఁ గావింపఁగాఁ
బని యేమంచు వసించి మించె నచటన్ బద్మాసనాసీనుఁడై. 209

సీ. తనమోముఁగని పాముతల గీముకొని [8]సోముఁ
డును రామువలె బాము లనుభవించె ;
తనచూపుఁ గని రూపుగన దాపుగొని తూపు
లును మోపులై వీఁపుదొన వసించె ;

1. గొల్వ. 2. ఛిద్ర. 3. యమునాత్తొరవున్. 4. వరిపె.
5. వింజ. 6. జంధ్యము. 7. సాందీపునివద్ద. 8. సాము.

తనసౌరుఁ గని జారులను జేరుకొని మారుఁ
డును పోరులను గోరుకొని వశించె;
తనమేధఁ గని బోధలు నిరోధమని వేధ
యును గ్రోధమును బాధలను ధరించె;

[1]నతనిశుచిమత్త యతని కటాక్షవత్త
యతని రసవత్త యతనిపదార్థవత్త
యతని కళ లతనికరుణ యతనిచెలువ
మతనినిత్యప్రవృత్తు లత్యద్భుతములు. 210

ఉ. ఆయన దెల్పునో తెలియ, దాయన కీయన దెల్పునో; యుపా
ధ్యాయు లధీతమర్మము లుదఙ్ముఖుఁడై తగి [2]విద్యఁ జెప్పు మో
హో యని పల్కఁగా హరిహి ఓ మని యాతఁ డుపక్రమించి బో
ధాయన [3]ధాటి నాఁటి కొకయట్టముఁ జెప్పెఁ గొఅంత [4]పెట్టుకన్. 211

మ. మరునాఁ డత్తఱి యాముసేయుఁ డరుగన్ మన్నించుపాధ్యాయ లోగిన్
[5]దరవాయిన్ మదిఁ గూర్చి తా హరిగురుధ్యానంబు గావించి వాగ్
ఝురి మీఱన్ దొలినాఁటిపన్న మొకవాక్యం బెత్తినన్ జూచి యో
గురువర్యా, యిది వచ్చు; నవ్వలిది మాకుం జెప్పవే యొప్పఁగన్.

చ. చదివినచే మఱింజదువ సాగునె [6]పాఠపదక్రమంబులున్
చదివి పరాయితం బుపనిషత్తులు మంత్రము [7]లారుణంబులున్
జదువుట లెన్నఁ[8]డయ్య; దివసం బొకయట్టముఁ [9]జెప్పుమయ్య; నీ
మదిఁ దల[10]పోయుమయ్య; యనుమానము మానఁగదయ్య భూసురా.

1. మతనిసుచివత్తమతని కటాక్షమంత మతనిరసవంతమతనిపదార్థవంతం, మతని
2. సుధ్య. 3. దాటి. 4. బెట్టుకన్.
5. తరువాయిన్దరి. 6. పాడి. 7. ఆరణంబులున్.
8. డయ్యే. 9, జెప్పవయ్య నామది. 10. పోయవయ్య.

ఉ. ఎంతపదంబుఁ జెప్పిన నదెంతయు నే వచియింతుఁ జూడు; నా
యంతటివాని కింతటిజడాత్ములకున్ దరవాయి సాగునే!
వంతుకు వచ్చి నిన్ను వలవంతలఁ బెట్టి మదించి యంతటన్
రంతులుచేయు[1]వాండ్రకు ధరన్ నయగాండ్రకు జోడుసాగునే! 214

ఉ. పొట్టకు బట్ట కెప్పటికిఁ బుట్టనిపుట్టుదరిద్రు లెట్టులన్
బట్టగు వేదశాస్త్రములు పట్టుదురయ్య; దురాశలన్ జలం
బుట్టిపడం గడంగి దిన మొక్కవిధంబునఁ దెల్పవచ్చు నా
చెట్టులకెల్లఁ దెల్పు టొకచేటగుఁగాక వసుంధరాసురా. 215

ఉ. ముందలఁ దెల్పు మన్నఁ గని ముందల వచ్చి విరించికైన నీ
చందపుఁడెంద మందదు; విచారము గాదిది; బాలుఁడొటచేఁ
[2]దొందర లాడుటింతె; యని తొల్పలుకుల్ ధరణీసురుండు దాఁ
గ్రందుకొనన్ 'బ్రజాపతి రకామ' యనన్ విని నవ్వి చివ్వనన్. 216

లయగ్రాహి
నిచ్చకును నిచ్చ మును వచ్చినదె వచ్చె; బలు
[3]కుచ్చితము హెచ్చె; నిది యొచ్చె; మని [4]యిచ్చన్
నొచ్చుకొని యిచ్చదువు నచ్చపువియచ్చరులు
మెచ్చరని తచ్చనలు విచ్చుకొని యచ్చో
టచ్చుపడ కిచ్చ నిలుఁ జొచ్చి కనుపచ్చవిలు
దిచ్చుచెలు విచ్చుసుతు గ్రుచ్చుకొని మెచ్చుల్
పుచ్చుకొనుముచ్చటలు గ్రుచ్చియడు గచ్చిరుత
మచ్చికల విచ్చవిడి చెచ్చెర వచించెన్. 217

క. నిన్నన్ వచ్చినపన్నము
లన్నిన్ నేఁ డతఁడు దెల్ప నవి చదువక మీ
సన్నిధి కన్నువనడలన్
దిన్నన నే నరుగుదెంచితిన్ ననలూరర్. 218

1, వాండ్లకు... గాండ్లకు. 2. తొందురు. 3. కుజితము. 4. యిచ్చెన్.

ఉ. రక్షక, మీదుపంపున ధరామరుగేహముఁ [1]జేరఁబోయినన్
గుక్షికిఁగాఁ బ్రయాసపడి కూలికి వేదము విక్రయించి దా
నక్షరచౌర్యలేదు గల దన్నముచౌర్యమె; యొమ్మఁజీఁకుచో
నక్షర మెందుఁ గల్గని నిరక్షర కుక్షులకెల్లఁ జెప్పుచున్. 219

చ. వదలక నిన్నఁ జెప్పుతరవాయి మొదల్గొని నేఁడు చెప్ప నే
నిది మదిఁబట్టె; దాని విడి, యింకొకయట్టముఁ బూను మన్న నా
బదరులు చేసి యున్న [2]నదిపాఠముఁ [3]జెప్ప వదేమి విప్ర, నీ
నదరుకుఁ జాలనా యనుచు నవ్వి [4]తృణీకృతిఁజేసి వచ్చితిన్. 220

క. అన విని మనమునఁ [5]బెనఁగొను
[6]నెనరునఁ దన తనయుఁ గాంచి నినుఁ జనవున నా
యన యనుగున ననువున విను
మని యనిచిన వినక[7]యతని ననిగొన ఘనమే! 221

మ. నికరజ్ఞానములెల్లఁ గల్ల ధరలో; [8]నిర్భేదిమై వేదపా
ఠకుఁ డైనంత నిరర్థకుం డనుట [9]స్పష్టంబౌఁ గదా; యాత్రయీ
నికరజ్ఞానము నీకుఁ గల్గుటలు ముందే తెల్పె [10]బ్రహ్మంబె; ధా
రక మే వేదము; విప్రమూల మిది; దూరన్ రాదు వేయేటికిన్. 222

ఉ. వాణికినైన వాణిఁగలవానికినైన ఫణీంద్రుకైన [11]నీ
వాణికిఁ గల్గుమేలు పరవాణికిఁ గల్గునె? నిన్నుఁబోల గీ
ర్వాణులకైన శక్యమె భవానిపతిస్తుత యంచు నెంచి ని
ర్వాణమనస్కుఁడై సుతునివాణివిలాసముఁ జూడ నిట్లనున్. 223

శా. వ్యాపారంబుగ వచ్చునంటి; విట నీవాక్చాతురిం జూతుఁ 'బూ
ర్ణాపశ్చా' దనుపన్న మేది చెపు మన్నన్ బన్నెఁ దత్పన్న మే
కోపాయజ్ఞుఁడు [12]కాలు విస్వరముఁ బోకుండన్ వచింపన్ మదిన్
బైపై ప్రేమ పెనంగ నీశ్వరుఁడు సంభావించి దీవించుచున్. 224

1. జారఁ. 2. వది. 3. జెప్పదేమి. 4. తృణీకృతు.
5. బెనగొని. 6. నెనరునతనయు. 7. నతనియ. 8. నిర్భేద.
9. స్ఫురిష్టం. 10. బ్రహంబె. 11. మా. 12. కాలువిశ్వరము.

క. శిర మొక్కించుక [1]మూర్కొని
కరముల సుతుఁ గౌఁగిలించి కనుఁగొనలే దీ
పరిపూర్ణప్రజ్ఞాబల
మరు దని యానందజనకుఁ డై జనకుఁడనెన్. 225

మ. తనధామం బది దివ్యధామమగు మిత్రశ్రేణి కున్మేషమై;
తనగోత్రం బది దివ్యగోత్రమగు నాత్మశ్రేణి కన్వేషమై;
తనభాగ్యం బది నవ్యభాగ్యమగు విద్వచ్ఛ్రేణి కద్వేషమై;
తన ధన్యత్వముఁ జెప్పఁ జూపఁ దలఁపన్ దానే ర్తనే యొర్తనే. 226

శా. సర్వజ్ఞత్వము వాగ్విభూతి ఘనమున్ సౌమ్యత్వమున్ దేజమున్
నిర్వాణత్వము సత్త్వమున్ గుణములున్ నేతృత్వమున్ సత్యమున్
గీర్వాణస్ఫురణంబు లింద్రభవవాగీశాదు లెన్నన్ ధరన్
[2]సర్వస్మాత్పరుఁ డీకుమారుఁడగు; నా జన్మంబు మే లెట్టిదో. 227

చ. అని తనుఁ దానె మెచ్చి సుతు నక్కునఁ గ్రుచ్చి త్రయీత్రయప్రదా
యునిఁ గొనివచ్చి యొక్క యిరువున్ దరువున్ దరవాయిచెప్ప, నే
మనఁ, దనుఁదానె వచ్చె నిగమంబులు [3]పాఠి పదక్రమాంత; నా
యనఘుని వాణి యెట్టిదొ; నయం బది యెట్టిదొ; బుద్ధి యెట్టిదో. 228

సీ. శ్రుతిగతద్యుతి లసన్మతిచమత్కృతి హిత
స్థితి బుధస్తుతి మహోన్నతి వహించె;
హారితతస్ఫురిత సచ్చరిత కృద్భరిత వా
గ్భరిత భిద్దురిత చాతురిత మించె;
స్ఫుటవియన్నటదసంకట వపుచ్ఛట సము
త్కట తటిద్ఘట విజృంభటముఁ గాంచె;
నయజన ప్రియమనుత్రయ ఘనక్రియ[4]సకృ
ద్వ్యయకృతాశయమనోజయముఁ బెంచె;

1. మూర్కొని. 2. సర్వాత్మాత్పరు.
3. పాఠి. 4. సకృద్వ్రియ.

నతనిమిత్రత్వ మతనిమే లతనిచతుర
మతని త్రైమూర్తి కీర్తి దా నతని విష్ణు
పద సమాశ్రయరుచి లోకబాంధవత్వ
మది యిఁకేమని వర్ణింతు నబ్జనయన. 229

చ. అని యనివారితప్రియత నయ్యమునత్తురవఁ సువంశసం
జనన కథారసంబు సరసం బసమంబుగఁ దెల్పె నారమా
మణికి ఫణీంద్రశాయి యని మానులకుం గథకుండు చెప్ప నో
యనఘ, మరేమిచెప్పె నది యానతి యిమ్మని రంబుజోదరా. 230

మ. హరి గోవింద ముకుంద మాధవ నృసింహస్వామి వైకుంఠ భూ
ధర దామోదర వాసుదేవ యనిరుద్ధ శ్రీశ పద్మాక్ష యీ
శ్వర నారాయణ దేవకీతనయ విష్వక్సేన దాశార్హ చి
త్పర పీతాంబర కృష్ణ వామన విధు ప్రద్యుమ్న సంకర్షణా. 231

క. కల్యాణబల త్రిజగ
త్కల్యాణ పురాణపురుష కమలేశ హరీ
కల్యాణగుణాత్మక ని
స్తుల్యామృతవార్ధిశయన తోయజనయనా. 232

మాలిని. నిగమ వినుతనామా నిత్యకల్యాణకామా
త్రిగుణవినుతధామా దివ్యభక్తాభిరామా
నగధరఘనగాత్రా నారదస్తోత్రపాత్రా
జగదవనచరిత్రా స్వర్ణవల్లీకళత్రా. 233

గద్య. ఇతి శ్రీమద్వేదమార్గప్రతిష్ఠాపనాచార్య శ్రీశైలదేశికమహాప్రసాద
లబ్ధకవితావిచిత్ర నిఖిలభాగవతమిత్ర శఠమర్షణసగోత్రాపస్తంబ
సూత్ర పరమపవిత్ర తిరుమల చిగుళిరేవులవంశాబ్ధిచంద్ర వృద్ధానంత
దేశికేంద్రపౌత్ర భరతమత్తేభకోలాహలకంఠీరవబిరుదాంక
శ్రీనివాసాచార్యపుత్ర శ్రీమద్వీరరాఘవపరివ్రాజకాచార్య చరణార
విందయుగళసమాశ్రయచరిత్ర శ్రీకాంతకృష్ణగురువరకృపాపాత్ర
సరసకవి వేంకటకృష్ణమాచార్య ప్రణీతంబైన శ్రీమద్యామున విజయ
విలాసంబను మహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

యామున విజయ విలాసము

ద్వితీయాశ్వాసము

శ్రీశ నయయశ యశోదా
శైశవవిధిజనక జనకజాధీశ హృషీ
కేశవశంకర శంకర
కేశవకుశలప్రభావ కింగృహ దేవా. 1

గీ. అవధరింపుము శౌనకాద్యఖిలమునులఁ
గాంచి కరములు మోడ్చి [1]యక్కథకుఁ డనియె
నా రమాదేవి యవలివృత్తాంత మంతఁ
దెలియ నడిగిన శౌరి [2]వైదేహిఁ జూచి. 2

ఉ. ఏమని దెల్పు దేను హృదయేశ్వరి, యీశ్వరమానిపుత్రుఁడా
యామునసూరి సూరనిభుఁడై విభుఁడై ధరఁ బ్రోచి యాగమ
స్తోమము నేమముం గలుగఁ జూచి శుభోభయపక్షముల్ దగన్
సేమముఁ బెంచి భూరికవిసేవితుఁడై మనె నీశ్వరార్యుఁడున్. 3

యామున వివాహ ప్రయత్నము

ఉ. కన్నియఁ దెచ్చి కూర్చుకొని కన్ని యమర్చి వివేక [3]వాక్కులన్
మన్ననఁ జీరి వారిఁ[4]గని మన్ననలూర భజించి యామునే
యోన్నతిఁ జేయునట్టిచెలి యున్నతిఁ గల్గినఁ దెల్పుఁ డన్న లో
నెన్నికఁ జూచి వృద్ధుఁడొకఁ డెన్నిక నేమనిపల్కె గొబ్బునన్. 4

1. యొక్కధిప. 2. వైదేవి.
3. వాకుల్లన్. 4. గరి.

క. ఓ యిాశ్వరార్య, నీకృప
నో యిాశ్వర [1]ఘటనవలననో యిామెడ నీ
కాయజునకు జోడై యల
కాయజుసతి వసతి నొకతి గల దిలమిాఁదన్. 5

క. నావిని యెవ్వరి కెత్తతి
నావిర్భవ మెుండెఁ దెలియ నానతియిావే;
నా వినయనయములను నా
నా విధములఁ దెలుపఁ దొడఁగె నాచెలిచెలువున్. 6

మ. సుమనోభవ్యతరుల్ ద్విజోత్తములు రాజుల్ నిత్యకల్యాణులున్
సమవర్తుల్ బలసూదనుల్ గురువరుల్ సత్యవ్రతుల్ [2]ధీయుతుల్
విమలప్రాణ సమాన మాన్యులు కళా[3]వేదుల్ విచిత్రుల్ గుణో
త్తమధర్మల్ తగి యొప్పఁ గాంచి పరమస్థానీయమై నెయ్యమై. 7

సీ. కటకవీథులు సముత్కట కరీంద్రులదాన
[4]ధారలకెల్ల నాధార మొదవ;
ఆగమజ్ఞులు తత్పరాగమజ్ఞులు సల్ప
కల్యాణమునకు వైకల్య మణఁప;
ద్విజనికాయములు [5]తద్ద్విజనికాయములందు
శ్లాఘ్యమై [6]శాఖోపశాఖ లిడఁగ;
కులగోత్రధైర్య లక్కులగోత్రధైర్యలై
విష్ణుపదంబు సేవింపుచుండ;

అచటిగురుమణు లెల్లఁ దా మగ్రహార
ములఁ బ్రకాశించి యామోదములు లభింప
వరదరాజుల కనువైనవాస మగుచుఁ
గాంచి నుతిఁగాంచి మించె లోకాంచితముగ. 8

1. ఘటక. 2. ధీమతుల్ 3. వేద్యుల్
4. దారల 5. తద్ద్విజకాయములందు. 6. శాఖోపశాఖావిడఁగ,

క. కరితురగ రథభటావళి
హరిముఖబాహూరుపదభవాదులు మద, స
త్వర, విశద, సాహసాగమ
శర, ధన, ధాన్యప్రవృద్ధి సలుపఁగ నచటన్. 9

వరదార్యుని వృత్తాంతము

చ. సిరి గలవాఁడు మేటినరసింహుఁడు చక్కనివేదమూర్తి మేల్
సరసుఁడు లక్షణజ్ఞుఁ డతిశాంతుఁ డహీనుఁ డనంతుఁడున్ బ్రభా
కరుఁడు దయాసముద్రుఁడు జగన్నుతుఁ డబ్జదళాక్షుఁ డాత్మసుం
దరుఁడు కిడాంబివంశ వరదార్యుఁడు భార్యనుగూడి యుండఁగన్. 10

క. ఆదేవికి దేవకి సరి
గా దనఁగాఁ దనరి పతికిఁ [1]గల సంపతికిన్
సోదరితరిఁ బ్రోదిది శా
తోదరి పేదటిక మెఱుఁగ దొకనాఁడైనన్. 11

చ. పలుకులు చిల్కపల్కులు; శుభాంకము[2]పొంకము; జగ్గునిగ్గు చూ
పులు మరుతూపు; [3]తార నెల[4]మొక్కలు చెక్కులు; మోవి [5]కావి; మం
గళము గళమ్ము; కౌను బడు[6]గాను; పిఱుందు బిరుందు; నారు చీ
మలగురిబారు; మాన మసమానము; లే దనుమాన మేమెడన్. 12

సీ. తనమోము జైవాతృకునిఁ జెంద [7]వెఱఁగంది
యబ్జసమూహంబు లడుగఁ బట్టె;
తనలేఁనగవుచంద్రికను బెంచ నల్లనై
వెన్కఁజొ చ్చిరులెల్ల వేణిఁ బట్టె;
తనచూపు విరితూపులను బెంచ భీతిమైఁ
గాముఁ డదృశ్యుఁడై కౌనుఁ బట్టె;
తనయానములు హంసలను దిద్దఁ గలఁతతోఁ
జెచ్చెర బిసములు [8]చెయ్యిఁబట్టె;

1. గుసంపలికిన్. 2. పొంకము. 3. కార. 4. మొక్కలు.
5. తావి. 6. గాను. 7. వేరు. 8. చెట్ట.

తన[1]దునాసంబు సంపంగితరి వరింప
మసలి [2]భసలము లయ్యారుమఱుఁగుఁ బట్టె ;
నాపెరుం దేవిఁ బోలె మేలైనబాల
జగతిఁ గన మయ్యె, యీశ్వరాచార్యవర్య. 13

ఉ. శ్రీవనితాలలామవలెఁ జెల్వగు కాంతి వహించు నా పెరుం
దేవికి దేవరాయనికి ధీరత మారుని బోరుమూఁకలన్
[3]బ్రోవిడి మించుఁ గ్రమ్మి చెలిరూపము గమ్మని నెమ్మిఁ బంచెనో
సావరిమైనధాత యన సంభవమయ్యె నమోఘవైఖరిన్. 14

ఉ. భూమి తిరుత్తుళాయి వనభూమి నపూర్వముగా జనించు గో
దామహిళాప్రకారమునఁ, దామరయం [4]దుదయించి మించు ప
ద్మామణిరీతి, భీష్మకుకుమార్తె తెఱంగునఁ, గల్వఁ బుట్టున
వ్వామవిలోచనా కుముదవల్లి[5]వహిన్ రుచియించు నీశ్వరా. 15

మ. చెలిమో మబ్జము నేలుఁ ; గన్నుఁగవ రాజీవంబులన్ బ్రోచుఁ ; జ
క్కులు జైవాతృకఖండముల్ గొనుఁ; గటుల్ గోత్రంబులం బెంచు; నం
ఘ్రులు పాలించుఁ బ్రవాళముల్ ; [6]విషధర శ్రీఁ గాంచు నవ్వేణి; బల్
చెలువై కాయము కాంచనం బగు ; నవశ్రీ [7]లోమముఁ గర్ణస్థితుల్. 16

గీ. సుదతి జనియించు సదనముఁ జొచ్చు సదన
మమితసామ్రాజ్యశుభకీర్తు లమరఁజేయు
నుదయ మగుతావు మథనమ్ము [8]నొందుతావుఁ
గలుషహరముగఁజేయు శ్రీకాంతఁ దెగడి. 17

సీ. అతివ [9]కువలనేత్రి, యితఁ డిందునిభవక్త్రుఁ
డిద్దఱి హృదయంబు [10]లెనసియుండు ;
సతి షట్పదాలక, యితఁ డంబురుహహస్తుఁ
డిటునటు నామోద మిమిడియుండు ;

1. మనాసంబు. 2. భనలము. 3. బ్రోవడి. 4. దుదయించువించు.
5. తరిన్. 6. విషధశ్రీ. 7. లోకముకర్ణ. 8. నొంపు.
9. కువలయ. 10. యెనసి.

ఇంతి నారీమణి, యితఁడు కాంచనవర్ణుఁ
డిరువుర కైక్యంబు [1]నెసఁగుచుండు ;
అతివ కంజాతాక్షి, యితఁ డిన [2]సమతేజుఁ
[3]డన్యోన్య బాంధవం బమరియుండు ;
నామె కలహంసయాన, యీయన సరసుఁడు ;
పడఁతి [4]సరసిజనేత్రి, తాఁ బద్మనయనుఁ ;
డామె యీయనసతి, యితఁ డామె మగఁడు;
సంశయము లేదు, పెండ్లి నిశ్చయము జయము. 18

మ. [5]అనఘామోఘ మనోహరాంగములతో నల్లారుముద్దైన యా
ఘననీలాలక నాతటిల్లతిక నాగాంగేయదివ్యాంగి నా
వనజాతాయతనేత్ర నాపొలఁతి నావామాక్షి నాశ్యామ నా
వనితారత్నము మీ కుమారునకు నుద్వాహంబు సేయందగున్. 19

క. [6]అను పలుకులు విని యీశ్వరుఁ
[7]డనురాగముతోడ సుతున కనుకూలముగా
ననువుపడు రాశికూటము
లను గ్రహమైత్రియును జూడుఁ డని యిట్లనియెన్. 20

క. [8]ఏకాదశేనుఁడై తగు
నేకాదశసూరి యామునేయుఁ డితనికిన్
ఏకాదశమున గురుఁ డతఁ
డేకాదశతగ్రహంబు లేకాదశతోన్. 21

క. గ్రహబల మన యుష్మదను
గ్రహబలమే కాక వేఱు గలదే పాణి
గ్రహణమునకుఁ దగుశుభసం
గ్రహబలమగు గ్రహబలంబు గల దిద్దఱికిన్. 22

1. తెసగు. 2. సమయు. 3. యన్యోన్య. 4. సరసిజ పద్మ.
5. అనఘామేఘు. 6. అన. 7. తనువాగము 8. ఏకాదశయినుడైదను.

చ. అరయరుఁ గాంచి యీ [1]పరిణయంబు నయంబుగఁ జేయ దాయవా
రరయరు [2]కాంచి కేఁగి వరదార్యుని మీ చతురోక్తులన్ మదిన్
గరఁగఁగఁ బల్కి నిశ్చయముగా సుముహూర్తముఁ దెల్పి వేగ రా
నరుగగ వెళ్లు నా నరయ రప్పుడె గప్పున నేఁగెఁ గాంచికిన్. 23

ఉ. పోవుచు మున్ను సర్వశుభముల్ గనుపింప మహాప్రవాహముల్
పావనదివ్యదేశములు పల్లెలు దుర్గములున్ బురంబులున్
దా వడి దాఁటి పద్మకుముద [3]ప్రమదంబగు పుణ్యకోటికిన్
జీవనమైన వేగవతి జీవనముం గనుఁగొంచు నిట్లనున్. 24

ఉ. ఉగ్ర శిరోగ్ర[4]జాగృతి మహోన్నతవృత్తి శుచిత్వ మబ్బి రా
హుగ్రహనిగ్రహాగ్రహణ మోపక రూపకళల్ గరంగి వ
క్రగ్రహముల్ పరిగ్రహము గావని వేగవతీసరిత్సతీ
విగ్రహమున్ గ్రహించి శశి వేగ హరిన్ గనవచ్చెఁ గావుతన్. 25

క. అని యారసి యారసికుం
డనివారిత వారి[5]దేలి యత్తటి ఘటితా
సనుఁడై ఘనుఁడై వరగురు
మణి తిరుమణిఁ దాల్చి గగనమణిగతిఁ గదలెన్. 26

ఉ. వారము లెన్మి డాట పరివారము నెంచ గ్రహించి, త్రోవ నో
[6]రార మురారిఁ దల్చి, తనివార ముహూర్తము నిల్చి తల్చి కై
వారముఁ జేసి దూరమగువారము గాము; సమీప మీపుర
ద్వారము; వేగ రం; డిది సువారము మాకని నవ్వి చివ్వనన్. 27

కాంచీపుర వర్ణనము

చ. చని కని రజ్జగర్భకృత సారతరాధ్వర జాతవేదభూ
జనితవపావిలాస వికచాధర పల్లవ వాసితాంచితా
నన సదపాంగసాంగ కరుణామృతపూత బుధానుకూల మో
హన వరదాధివాస మణిహర్మ్య విశాలము హస్తిశైలమున్. 28

1. పరియంబు. 2. గాకంచి. 3. ప్రముదం.
4. జాగ్రత. 5. గేరియంతటి. 6. వార.

క. చూచి తమ పుణ్యకోటికి
సూచిత మీపుణ్యకోటి చోద్యం బని కా
లాచక [1]సాగి నమస్కృతు
లాచతురులు చేసి వాసి నభిముఖు లగుచున్. 29

సీ. చనఁ జనఁ గనవచ్చె ఘనరసామితశాత
కుంభ[2]సంరంభభృత్కుంభయుగము;
నడవ నడవఁ దోఁచె నవమహోన్నతమణి
ద్వార[3]ధారణతోరణారుణంబు;
కదలఁ గదల మించెఁ గమనీయరాజకాం
తాలంబకుంభసౌధవ్రజంబు;
పోవఁ బోవఁగ నించెఁ బురుషరత్నప్రభా
కలితకవాటభాగద్వయంబు;

తరలఁ దరల ఫలించె బోధాకలాప
నిగమమార్గవిచార వాణీజనంబు;
నేఁగ నేఁగఁగఁ దేల్చె నహీనభజన
సరససంగీత కలకంఠశబ్దవితతి. 30

ఉ. కాంచి తదీయసౌధమణికాంతులకున్ బయి[4]మెచ్చు లిచ్చి య
క్రౌంచగిరీంద్రసాంద్రవివరంబు తృణంబని గేలిసేయు న
క్కాంచనదివ్యవప్రబలగౌరవ మారయఁ జేరి వీథులన్
చంచలముల్ జయించి కరసారసముల్ గొని మానసంబులన్. 31

సీ. ఒకవీథి [5]రత్నాకరోజ్జ్వలప్రచురంబు,
నొకవీథి చంద్రకాంతోన్నతంబు,
నొకవీథి [6]పద్మాసనోత్కృష్టసహితంబు,
నొకవీథి పరమహంసోత్కరంబు,

1. సాని. 2. సౌరంభ. 3. ధాకణ.
4. [illegible]చ్చులిచ్చిన. 5. రత్న. 6. పద్మాసనోత్కృష్ట.

నాకవీథి [1]విష్ణుపదోత్తుంగసౌధంబు,
నాకవీథి చైత్ర[2]రథోత్తమంబు,
నాకవీథి [3]ధాత్రీభృతోపమశిఖరంబు,
నాకవీథి శుకసూచనోదితంబు,

నాక[4]వీథి పతాకసంయుతకరాబ్జ
తాండవోల్లాస వసుకళామండలంబు,
ననుచుఁ దిలకించి పులకించి యతిశయించి
మెంచి ప్రణుతించి సేవించి మించి మించి. 32

ఉ. ముంగిట రంగులన్ వెలుఁగు ముగ్గులు నిగ్గులువార, వైష్ణవుల్
పొంగి ప్రసంగసంగతిఁ బ్రభుత్వ[5]విభుత్వము మీఱఁ గాంచనో
త్తుంగ [6]మహేంద్రమో యనఁ [7]బాదుల్ తలవాఁకిలిఁ జొచ్చి లోపలన్
రంగుపరంగు నా వరదరాజుఁ గనుంగొని సాఁగి మ్రొక్కినన్. 33

క. [8]నిడుదండవత్ ప్రణామము
నిడి దండ వరించి గాఁగి లిడి దండవనిం
[9]బొడఁగని ప్రియమున [10]వరదా
ర్యుఁడు గని గణుతించి యరయరుకు నిట్లనియెన్. 34

యామున వివాహ ప్రసంగము

ఉ. ఎక్కడనుండి యెక్కడికి నేఁగుచు నిక్కడి కక్కటం దగన్
దిక్కయి వచ్చు టచ్చెరువు ; దేవరవారిపదారవిందముల్
ద్రొక్కిన మా గృహం బహ్వృతలోక గభీరరసంబుఁ జెంది తొల్
దక్కె మదీయభాగ్య మిది ధాతృవిధాతృలకైనఁ గల్గునే. 35

ఉ. మీకృతకృత్య మేఁ గని సుమీ కృతకృత్యుఁడనైతి ; లాఁతిపూ
ర్వాకృతమెల్ల మెల్లనె నిరాకృతిఁగాంచె ; లభించె నేఁటి క
ప్రాకృతదివ్య తేజ ; మిఁకఁ బ్రాకృతముల్ పరికింప లేవు ; దే
వా, కృప[11]గ్రమ్మియున్నఁ [12]జెడవా కృపణత్వవిపత్ప్రతాపముల్. 36

1. విష్ణుతమో. 2. రమోత్తంబు. 3. దాత్రి. 4. వీథితాక.
5. విభుత్యము. 6. మహింద్ర. 7. బాదల్. 8. నిడిదండవత్ప్రమాణము.
9. చుడగని. 10. వరదార్యుడు. 11. గమ్మి. 12. చడనా.

చ. మమ[1]భవదీయ సత్పద నమస్కృతి మస్కృతి, చేయు నుత్తమాం
గము మహదుత్తమాంగ, ముప[2]కారరసజ్ఞ రసజ్ఞ, యిష్ట ది
ష్టము జగదిష్టదిష్టము, విచారగుణంబు గుణంబు, [3]వశ్యభా
వము జనవశ్యభావము నివాసము వాసము దాసకోటికిన్. 37

లయగ్రాహి
శంకర వశంకర విషంకర జనాంకుశ ని
రంకుశ... హంకుశ కృపాంక గురుపూజా
తంకము పరాంక బడుకింకర మసంకుచిత
పొంకమని దుంకి యకలంకమతియై లో
శంక విడి మంకు చెడి యుంకు విడి లంకె పడి
కొంకు కొస రింక సదలంకరణబుద్ధిన్
బొంకు లవి కింకలన పంకము వణంకి జడ
సంకలము యుంకి యని డెంకి గని మెప్పన్. 38

ఉ. దేవరదర్శనంబు వల దే పరదర్శనవేత్త లౌట ; మీ
భావము మాదృశావనశుభావహమై ఫలియించె నౌర మీ
రావలఁ బోవువారో [4]యిటకై యరుదెంచిన[5]వారో తెల్పరే
భూవిదితో[6]న్నతాతిశయ పూర్ణకళానిధులార, నావుడున్. 39

మ. అనువై వాగనుభూతి దోఁపఁ జతురాస్యాఘోష మొప్పారఁ గ్ర
న్నన దేవార్య సముద్రునిం గని సదానందంబునం బల్కె నా
ఘనుఁ డంతన్ భవదీయ జీవన[6]మహాగంభీరముల్ మమ్ముఁ జే
కొని ప్రోవన్ భవదీయదర్శనమె కోర్కుల్ గాక వేఱుండునే. 40

సీ. నీ తనూజాతకాంతికి నీడుజోడుగా
రుచిగొల్పు మిత్రుని రూపుఁ దెల్ప,
నీ యంగపుత్రిక కేమెడ సరివచ్చు
మదనుసౌందర్య సంపదలు దెల్ప,

1. చతదీయ సత్వద నమస్కృతి నమస్కృతి. 2. కారరసజ్ఞ యిష్టదీ.
3. వస్య...సస్వభావము. 4. యిటునైనరు. 5. వారు తెల్పవే. 6. రహా.

నీ [1]సుత విద్యావిలాసంబునకు దీటు
గను గుణానంతుని [2]ఘనతఁ దెల్ప,
నీ వీర్యసంభూత నీతి ధైర్యమునకు
సమమైన యచలుని చరితఁ దెల్ప,

నీదుహితరూపు కల్యాణనిపుణమైన
సరసమంగళసూత్రనిష్కర్షఁ దెల్ప
వచ్చినారముగాని మే మెచ్చటికిని
బోవువారము కామయా దేవరాయ. 41

ఉ. శ్రీపతిజీవపావన శచీపతిభోగకళావధాన వా
ణీపతివాగ్విలాస రజనీపతిపూర్ణమనోహరాస్య గౌ
రీపతిసంప[3]దాప్తి బదరీ[4]పతి మంత్రమణీఫలప్రదా
నీపతితావనత్వ మవనీపతిసంఘము లెన్న శక్యమే. 42

సీ. సంసారవిభవాతి సంతానభోగంబు
[5]చేతఁ గల్యాణంబు చేరు మీకు ;
నవవిధ[6]గోప్యార్థ నయనిర్ణయముచేత
శ్రీమంత మేప్రొద్దు చెలఁగు మీకు ;
గురుగోత్ర ధైర్యాత్మ గుణసౌమ్యములచేత
మంగళం బనిశంబు మలయు మీకు ;
బంధుజీవామోద ఫలరసోక్తులచేతఁ
గుశలంబు లేవేళఁ గొలుపు మీకు ;

[7]వరద, వరదాభిధాన ముర్వర ధరింప
మేము దర్శింప భవ్యముల్ మించు టరుదె ;
మిమ్ము సేవించినపుడె మా నెమ్మనములు
పరమకల్యాణభరితమై పరిఢవిల్లె. 43

1. సూత. 2. ఘనము. 3. దాప. 4. వత.
5. చాత. 6. గోహ్యార్థ. 7. వరవరదాభిన.

ఉ. మీదయ లేని దేది శుభ మీదయ మేదిని మీఁద ; మోదమా
మీదుహితాశయంబు ; గనుమీ దుహితాతిశయంబు లెన్న బ్ర
హ్మాదులకైన శక్యమె మహాత్మ, మదాగత వర్తమానముల్
మీదయ నాదరించి విను మీఁద [1]ననాదరణంబు సేయకన్. 44

యామున వృత్తాంతము

ఉ. మామయి ప్రేమఁ బూని కొనుమామయి యామునసూరికీర్తి లే
నేమని యెంతు ? దేవరకు నేమని[2]వింతు నుతింతు ; భూమిపై
నామనివంటివారి తిరునామనిరూపముఁ జేయ శక్యమా !
స్వామి, పరాకు లేక విను స్వామిగదా జగదాత్మకోటికిన్. 45

ఉ. మాయనియాదరాతిశయ మాయె నిదే ? మిఁకఁజూడు మాత్మ నా
రా యనిపింతు దేవగురురాయ, నినున్ వినుతింతు వీరనా
రాయణమందు [3]మందులఁ బరంబునఁ జేర్చి కరంబు చేర్చి నా
రాయణుఁ డార్తరక్షణపరాయణుఁడై వసియింప నప్పురిన్. 46

ఉ. [4]టక్కుడిగించి, సత్త్వము దృఢంబుగఁ బెంచి, యపూర్వమైనశో
ట్టక్కుడిఁ గాంచి, నెమ్మది శఠారి భజించి, మతాంతరస్థులన్
బెక్కులు[5]కుంచి శౌరిబగి డెందము నుంచి, ప్రపన్నకోటిలో
నెక్కుడు గాంచి, మక్కువల నీశ్వరభట్ట రనన్ వసించెడిన్. 47

చ. అతనివధూటి సూత్రవతియంచు ననుగ్రహమంచుఁ దాఁ బతి
వ్రత లతిసన్నుతింపఁ జెలువై నలువై గజవక్త్రునంశ న
ద్భుతుఁ డొకఁ డుద్భవించె ద్వయమూర్తులతో ; నటు తల్లిదండ్రులా
సుతునకు నాథమౌని యని సొంపగునామము దాల్చి రున్నతిన్. 48

సీ. అతనికిఁ బ్రతి శచీపతిగాని యితరుల
కతఁడె శ్రీనాథుఁడై యతిశయిల్లు ;
[6]అతనికి జత బృహస్పతిగాని చతురుల
కతనిపల్కులు [7]సరస్వతిని బెంచు ;

1. యనాదరణంబు. 2. పింతు. 3. ముందుల. 4. ఉక్క.
5. మంచి. 6. యతనిమతిజతబృ. 7. సరస్వము.

అతనిక గతి [1]పరాగతిగాని మనుజుల
కతనిసన్నిధి ముక్తిగతి లభించు ;
[2]అతనికి సరి ప్రజాపతిగాని విబుధుల
కతనిసంగతి కల్పమై ఫలించు ;

అతనిజ్ఞానము దేవతామతముగాని
యతనిగానము గాంధర్వ మాక్రమించు ;
అతని కతఁడె సమంబు నీ యవనియందు ;
అతని వినుతింప శేషాహి[3]పతి వశంబె. 49

చ. అతని కతిప్రసన్న[4]మతియై సుతుఁడై జనియించె నీశ్వర
ప్రతిముఁ డుపాయసాధకుఁడు పావనుఁ డాయన [5]జాయఁ బెండ్లియై
యతులితదివ్యదేశముల నారసి యారసికుల్ కుటుంబసం
శ్రితముగ నుత్తరాభిరుచిఁ జెంది నడంచి రయోధ్యదిక్కుగన్. 50

శా. శ్రీనాథార్యుఁడు నీశ్వరార్యుఁడు నుదీచీనేశ్వరావాసముల్
నానాతీర్థములున్ భజించి యమునాస్నానంబు గోవర్ధన
శ్రీనాథార్చనమున్ లభిం చిరువు రక్షీణప్రభావంబుకున్
లోనై నిల్చి నుతించి [6]రచ్యుతుని నల్లోనేరెడుంజాయలన్. 51

ఉ. ఈగతిఁ గొన్నినాళ్లు వసియింపఁగ నీశ్వరమాని దేవిచీ
రాఁగిన వేగ వీరహరి రమ్మని స్వప్నము చెప్ప శౌరికిన్
సాఁగిలిమ్రొక్కి [7]సమ్మతి యొసంగుఁడి పోయెద మన్న మన్ననన్
గాఁగిటఁ గ్రమ్మి [8]యామునసునామము పుత్రుని కిమ్ము పొమ్మనన్. 52

శా. మాభాగ్యం బని యాజ్ఞఁ దీసికొని సింహవ్యాఘ్రవేదండవిం
ధ్యాభీలాటవి దాఁటి దక్షిణపుఁజాయన్ వీరనారాయణ
శ్రీ భావింపుచు వచ్చి వీర[9]హరినిన్ సేవించి భావింపుచున్
శోభాత్మల్ వరరత్నమందిరము సిస్తుల్ మీఱఁ జేరన్ వడిన్. 53

1. పరాంగతి. 2. యతనినుడిసరి. 3. తతి. 4. మతుడై. 5. జేయ.
6, రచ్చుతుని, 7. నన్మనమొసంగుడి. 8, యమున. 9. హరికిన్,

క. మాసమురా లనఁగా నవ
మాసములున్ బోవ [1]మిథునమాసంబున ను
ల్లాసంబున నీశ్వరసతి
భాసమునన్ గనియె సుతుని భానుద్యుతునిన్. 54

క. ఆసుతుఁడు వాసుదేవ
వ్యాసవసిష్ఠాత్రిశత[2]మఖాదులఁ దోలఁగన్
బ్రోసి సరిచేసు లాడెడి
వాసిగనెన్ బొగడ వశమె వాసవుఁడైనన్. 55

క. నయమును బ్రియమును గుణని
ర్ణయమును గని యామునార్యనామం బిడ భూ
త్రయమును భయమును విడువ ని
రయమును రయమున జయించి రంజిలెఁ గీర్తిన్. 56

చ. ఘనగురుకీర్తికన్య సిరిఁ[3]గన్నసుధాంబుధిఁ జూచి మేలు మే
లని, యుడురాజశంకర కళంకగళాంకము లెన్ని, భారతీ
మణిశిఖ వంచి, శ్వేతపదమండలమైత్రి శరచ్ఛరంబులన్
మనిగొనె ; నండగోళము సమస్తము హస్తగతంబు దానికిన్. 57

సీ. చెలిచెక్కుపైఁ జెక్కుఁ జేర్పవే యని యని
మిషదంతిని మిష నామిషముఁ జూప ;
కలికిపాదును పాదుకలు మోపుమని పాల
బుట్ట బుట్టిన తెల్పు పొలుపుఁదెలుప ;
సతికౌనుపైఁ గౌను జతఁ బూనుమని ప్రలం
బారి కప్పేరి వాయారఁ బలుక ;
సకియచాయకుఁ జాయ నవరింపుమని దేవ
తరువు తరువున కుత్తరువు దెలుప ;

1. మిథున. 2. మతాదుల. 3. గన్య.

నహహా, బాహాసహాయ సాహసవిహార
మహిత సామ్రాజ్యలోకైక మాన్యమహిమ
గాంచి శుచి మించి రజతాద్రికరిన మెంచి
[1]గెలువ గలధన్య యామున కీర్తికన్య. 58

యామున వర్ణనము

మ. గురుశాపంబునఁ [2]దీవ్రదోషములు పైకొన్నన్ గళంకాత్ముఁడై
దరి లేకన్ బయ లెక్కి చంచలత మొత్తంబై కళల్ జార [3]దు
స్తర వార్ధిం బడి మేలు [4]గానక వడిం జంద్రుండు తచ్ఛాంతికై
గురుఁడౌటన్ సముఖంబుఁ జేరెననఁ గుల్కున్ యామునే[5]యాస్యమున్.

క. [6]బాలులు కేలుల దిద్దుట
[7]లేల లవంతైన మేలు లేదని నవలున్
శ్రీలు నలువొప్ప [8]నీశ్వర
బాలుని పీనుల రమించుపగిది రుచించున్. 60

ఉ. కాంచనభిక్షు మాధుకరకంటక మాగమబోధ వెల్ల న
క్కాంచన మాలవాలమయి కన్పడుఁగావున నైర మీఁగి లో
కాంచిత యాము[9]నార్యసుముఖాంబుజమున్ భజియించిరో యనన్
గొంచక మించు గంధవహ కుంతలముల్ బలు సోయగంబునన్. 61

చ. కొన మొద లేమి లేక తనకున్ రుచి మధ్యముఁ జేసి పంకమున్
బెనఁగొని [10]మోడువారి తరిపెంపున మిక్కిలి గంట్లు గట్టఁగాఁ
గని తలఁగోసి గానుగలు గట్టి యనంగునిచేతి కియ్యఁ ది
య్యని విలు యామునేయుముఖ మందె ననంగ రుచించె భ్రూలతల్.

1. గెలుపు. 2. త్రప.
3. దుష్కర. 4. గానవడిచంద్రుండు.
5. యాశ్వాశమున్. 6. బాలుల.
7. వేల. 8. నీశ్వరు.
9. యామునార్యముఖాంబుజమున్. 10. మోడిబారితరిపెంపన.

మ. ద్విజముల్ రాత్రి చరింపఁ గల్గెనని యుర్విన్ దిండి వర్జించి యా
ద్విజరాజుం గని తన్నిశాన్నమున భావింపంగ రాత్రించరుల్
నిజమై[1]రోసి చకోరముల్ నయననాళీకచ్ఛవిన్ యామున
ద్విజరాజాస్యమునన్ వసించి మెలఁగెన్ దేదీప్యమానంబులై. 63

క. రదనములు కుంద[2]సముదయ
కదనములు, ప్రవాళబింబ కమనీయసుధా
సదనంబు మోవి, దరకుల
మథనంబు గళంబు, నెలసమం బగుఁ జెక్కుల్. 64

క. [3]బిసములు నొసపరిససికై
రసమున వెస మసలి సువివరముపస లేఁగన్
మిస[4]మిసగు యామునేయుని
యసదృశభుజయుగ్మ మంది యలరుచునుండెన్. 65

చ. చివు రొక[5]చిల్వతోఁ బికముచేఁ దిననోఁచితి నన్నఁ, జిల్వ కే
కివెతలు[6]దెల్పి బుస్సురనఁ గేవలముం దలవంచి ప్రాపు లే
దవుగద మీఁద దాపు గలదా యన యామును లంచుఁ బల్క వే
గవిసి పెనంగి చేఁ జివురు గాంచినఁ జిల్వ లభించె [7]నారు దాన్. 66

ఉ. మానససారసాకరము మానసమెల్ల జడంబు; వృత్తి హం
సానుమతంబు; వాసము రసానుగతం బని యామునేయు [8]స
న్మానముఁ బూని వచ్చి యనుమానము మాని గభీరనాభికిన్
లోనయి నిల్చెఁ బోఁ గడుపులోఁ దలఁబెట్టినఁ గాచుచాడ్పునన్. 67

చ. ఉదధి నిరోధ భంగముల నూర్ములు గ్రమ్మి, జడంబు నొంది [9]బి
ట్టదరి యగాధమై పెరిగి యారనితిప్పలు గల్గి మంటనిన్
బొదివిన నేమి యంచు మణిపుంజముగావున యామునేయుకౌ
నదిమె నమోఘ [10]మేఖలమునై జఘనాద్రుల నాక్రమింపుచున్. 68

1. రోనిచేకూరముల్. 2. నముదయ. 3. వీసములు...నెసనెసికై.
4. మెసగు. 5. చిల్వతో. 6. దేర్చి. 7. నాకు.
8. సన్మానము. 9. చెట్టదరి. 10. మేబలము నైజఘనామ్రుల.

సీ. నిమిషకాంతియెకాని నిలిచి కుందములందు
విరియని తేజ[1]మేవేళఁ గలదె ?
నిశివిలాసమెకాని నిఖిల తారకలందు
నహరహంబులు గల్గుమహిమ గలదె ?
గుహల సీఁగుటెకాని కుంభీంద్రవైరికి
మహనీయ ధైర్యసంపదయుఁ గలదె ?
చూపి మోపుటెకాని సోగమించులయందు
నెడలేని కళలచెన్నెనయుఁ గలదె ?

యనుచు విరియించి డాయించి యతిశయించి
చాలు వట్రువ [2]సైకంబు చాయ పలుకు
లుంగరంబులు మొలనూలు [3]నుదిరిసొమ్ము
లలర రద నఖ మధ్య కాయములు చెలఁగె. 69

చ. అమృతము తోడుతన్ బెరిగి యాగతి నిర్గతి లేక పాంథ భో
గములకు మూలమై తనువు కాయలు గాయఁగఁ గూర్కు లేక చి
త్తమును గరంగి రంభ సిరి దార్కొన యామునసూరి యూరుభా
గమున వసించెఁ బూర్వభవకర్మ విమోచన మాచరింపఁగన్. 70

ఉ. వేధల మోసి గాసిగొని వెల్లనఁ జెంది గళంబు లూఁగఁగా
భూధర మీఁగి పాచిఁబడి పుల్గులతోఁ దిరుగాడి వాడి మ
మ్మోధరలోనఁ బ్రోవఁగల మేటిగదా యమునార్యుఁ డంచు లో
నేదలు [4]దీఱఁ దచ్చరణసేవ లొనర్చుచు నిల్చె హంసముల్. 71

మ. కనకగ్రావ సమానధైర్యము సదా కల్యాణరూపంబు [5]కాం
చన భవ్యాంచిత నాసయున్ వసుమతీ సామ్యానుకంపంబు కుం
దనపుం జాయలు యామునేయు[6]నిలువుం దానంత బంగార ; మా
యన చేపట్టినదెల్లఁ బైఁడిగదవయ్యా దేవరాజోత్తమా. 72

1. మేకెళ్లగొట్ట. 2. సైకంబుచేయు. 3. సుదుటు.
4. చీరతచ్చరణ. 5. కానన. 6. నిలువంతానంత.

మ. విమలోత్కృష్ట విశిష్ట సౌష్ఠవములన్ వెల్గొందు నాస్వామి నా
సుమనోభవ్యుని నామహోన్నతుని నాశుద్ధాత్ము విజ్ఞాని నా
ప్రమదాకాముని నామనోహరుని నాప్రాప్తానుకంపాత్ము నా
శమితార్తున్ యమునార్యవర్యుని భవజ్జామాతఁ గావింపవే. 73

ఉ. ఈశ్వరునేమనంబుఁ గొని యిచ్చటి కేఁ బనివింటి నిప్పుడున్ ;
శశ్వదమేయవైభవయశస్కరుఁ డంచదహస్కరప్రభా
శాశ్వతమూర్తికిన్ విసదృశాత్మజఁ బెండ్లియొనర్పు నేర్పునన్
విశ్వమునందు నీయశము విస్తరిలున్ వరదార్యచంద్రమా. 74

ఉ. అప్పులకుప్ప నుప్పతిలు నప్పొలఁ దిప్పుడ మిప్పు డప్పు మీ
యొప్పులకుప్ప నెప్పుగని యొప్పునిరప్పణ మిప్పణంతి మా
యప్పని కొప్పఁజెప్పఁ దగు నప్ప, తదప్పతి మెప్పు చిప్పిలన్
దప్పని బాంధవంబు వన[1]దాంగునితోడఁ [2]బొసంగుసంగతిన్. 75

చ. తరుణికి నీడు చూడవలదా, వలదావలదారఁబోయ [3]స
ద్వరుని మరల్పఁ దాళఁగలదా; కలదా కలదారి; చారుసుం
దరి సుకళావిశారదగదా తగదా జగదార్యుఁ గూర్ప ; స
త్వరగతిఁ బెండ్లిసేయు టరుదావరుదా వరదార్య, తెల్పవే. 76

వివాహ నిర్ణయము

ఉ. నా విని దేవిఁ గాంచి లలనా, వలనా యెలనాగ నీయఁగా ;
వావిరిఁ బెండ్లిసేయ సెలవా చెలువా, చెలువారఁ దెల్పవే
నా వచియించె నాయనువునా యవు నాథవునాజ్ఞచొప్పునన్
గావలె ; మీ యభీష్ట మదిగా ; యది గాదనఁగాఁ దలంతునే. 77

క. పాయములు చూచి యొసఁగ ను
పాయము లవి మీకుఁ దెలియఁబడనివి గలవా ?
నాయక ; నాయకమగు చెలి
నాయకలంకునకుఁ గూర్పనగు నేర్పు దగన్. 78

1. దాసుని. 2. బొసంగుసంగతిన్. 3. సత్వరుని.

చ. అని తన[1]నాతి రీతి గొని యాతను రంగశిరున్ గురించి వ
చ్చినపని చక్కనయ్యెఁ జని చివ్వనఁ బెండ్లికుమారు మీరు దో
డ్కొని యరుదేర మాఱనక కోమలి నిచ్చెద, గట్టి, పోయిర
మ్మని వరదార్యుఁ డంప శుభమస్తని లేచియు రంగమాళియున్. 79

సీ. తనవాసిఁ గనఁజేసి తలఁపులోఁ గొననేర్చు
బ్రహ్మంబునైన నీపద్మపాణి ;
తనమేన నెనయించి తనువర్ధ మొనరించు
నెంతసర్వజ్ఞుని నీమహార్య ;
తనపల్కు వినఁబల్కు తడబాటు గలిగించు
నాస్వయంభువుని నీహంసయాన ;
తనరుచిఁ బ్రచరించి తనువు నీరుగఁజేయు
నామనోహరుని నీయనుపమాంగి ;

యీమెసిరు లీమె నెయ్యము నీమె తెలివి
యీమెకళ లేర్పరించి [2]యాశ్యామలాంగు,
నామహార్యాప్తు నాచతురాననాబ్జు
నామనోజునిఁ దెచ్చెద ననుచుఁ జనియె. 80

చ. నడచి పురంబులుం గడచి నల్వగ వచ్చి మరుద్వృధానదిం
[3]దడిసి ముహూర్తముం దడసి తత్తటి దాఁటి బహుత్వరన్ బురిన్
బొడఁగని తద్గృహంబునకుఁ బోయి ప్రణామము సల్ప నీశ్వరుం
డుడుగనిభక్తి మ్రొక్కి కుశలోక్తులు పల్కి నుతించి యిట్లనెన్. 81

ఉ. ఆనఁగరాని మోదముల [4]నానగరంబున నంత లెస్సలా ;
మానములందు నిద్దఱు సమానములా ; [5]వరదుండు మిమ్ము స
న్మానముఁ జేసెనా ; వినక మాన ; మనంగను రంగమాళి త
న్మానము వర్తమాన మసమానముగా వినుమంచు నిట్లనున్. 82

1. రీతిసాతి...యాతన. 2 యామ. 3. దడసి.
4. నాకగరంబున. 5. వరమందు.

క. ఆత్రే[1]యునపత్యానను
డాత్రేయసగోత్ర [2]వర్యుఁ డాత్మజ నిచ్చెన్ ;
సూత్రవతి యాను, మంగళ
సూత్ర[3]వతిం జేయు, మీశ, [4]సూరిదినేశా. 83

ఉ. మీకులగోత్రధైర్యములు, మీకమనీయగుణప్రకాశముల్,
మీకమలాప్తతేజములు, మీకళ లెన్న నశక్య మేరికిన్ ;
వీకన మీ[5]కరం బొకటి వెండియు, నొక్కకరంబు మీకుఁ జా
మీకరమై వెలుంగు ; వినుమీ కనకాంగివిలాసవైఖరుల్. 84

కుముదవల్లీ వర్ణనము

సీ. అడుగులు తమతమ్ములని మెంచుఁ దమ్ములు ;
గోర్ కళయని [6]చేరఁ గోరుఁ జుక్క ;
పద మది తనప్రాణపద మనుకొనుఁ గూర్మి ;
పిక్క చక్కనిదని పెనఁగుఁ గలిక ;
ఊరు వూరనుచు నోరూర రంభ రుచించు ;
పిఱుఁదు నాబిరుదని పెరుగుఁ బృథివి ;
అవలగ్న మతిలగ్నమని మించు నభ్రంబు ;
గళము మంగళమని గ్రమ్ము[7]దరము

వదన మదనని పొదువు జైవాతృకుండు ;
[8]కైశికము మేఘమని హృషీకేశుఁ డెసఁగు ;
చెప్పఁ జూప వశంబె యచ్చెలువ [9]చెలువ
మెందఱికినైన [10]నిందిర కేమొకాని. 85

ఉ. అంబరమధ్యసీమ డిగి, యాకటిభూమి జడించి, రంభయూ
రుం బలికించి, తెల్లని విహాపముఁ దాల్చి, శిరంబు వంచి, పా
దంబుల వ్రాలి, తార లెటు దాఁట సమర్థము లేక కాళ్ళపై
నిం బడి వేఁడుజాడఁ గమనీయమగున్ నఖపంక్తు లింతికిన్. 86

1. యనకత్యానను. 2. వరుడుదు. 3. వర్తి. 4. మారి. 5. నరం.
6. జార. 7. దకము. 8. కైశికమేఘమని. 9. చ్ఛలువ. 10. నిందిక,

చ. శశిముఖ దర్శనంబు తమసౌరు గ్రహింపఁగ జీవనంబులున్
వశవడ కారుదూఱువడి వచ్చి ఘనాస్త్రరసాశయ ప్రభా
రసికత నాభిముఖ్యమున రంజిలు [1]కంజములంచుఁ గంజముల్
కిసలయపాణి పాదములఁ [2]గీల్కొనెనో యన నొప్పు నంఘ్రులున్. 87

చ. భువనమునందు గోత్రములు పూని గభీరము గల్గి [3]యూర్మిచేఁ
దవిలి చలింపుచున్ దమపదంబులు దాఁచి విజాతిసంగతిన్
జివుకుట లేమి మాకని వచించి రుచించి పదాగ్రవైఖరిన్
భవములు [4]వాసెనో ధులు లనం దగుఁ బైపదముల్ నెలంతకున్. 88

మ. బొమచూపుల్ విలుతూపులంది చిలుకల్ పోషించు వాణీహయం
బమరం జెప్పని బుగ్గడాలుఁ [5]గొని పుష్పాస్త్రున్ విడిం గెల్చి [6]త
త్సుమబాణాలయపంక్తి [7]పిక్కలవెరంజుల్ గట్టుచందంబునన్
[8]కొమరుంబిత్తరి హేమ[9]జంఘికలు లోకోత్కృష్టమై భాసిలున్. 89

చ. మృదురస చర్మసౌరభ సమృద్ధుల [10]వర్థిలి భద్రకుంభ సం
పదల రుచించి శస్త్రకృత బాధల కోర్వక చింతఁజేయ న
క్కడఖులు హస్తి[11]కాండములఁ గర్మవిమోచనఁ జేయఁ దల్చి పెం
పొదవు నిజప్రకాశమునఁ బ్రోచె ననన్ దగు నూరు లింతికిన్. 90

చ. తలపడి భూమిభూధర రథాంగమదేభ శిరోగ్రకుంభముల్
చలనము పక్షపాతము నిశాచరఘాతము నంకుశాహతం
బుల బలుగుంది భారదృఢపూర్ణనమోన్నతు [12]లబ్బి కాంచికో
జ్జ్వలమయి మించెనాఁగ సిరిఁ [13]బాటిలు బోటికటుల్ చొకాటమై. 91

చ. పడఁతి నితంబభూమి దివిఁ బట్టఁ గడంగినఁ బొంగి నింగి బల్
పొడవుకుఁ బోయి వాయిగని పోఁడిమి డాచి......కాశ మిం
పడరఁగఁ శూన్యరూపమునఁ బైకొని కాంచన పట్టబంధమై
నడుమనె నిల్చి గెల్చెనో యనం దగు నిందునిభాస్యమధ్యమున్. 92

1. తంజము 2. ల్కొనెనో. 3. యూర్మి. 4. బాపిరో...పందగు.
5. గని. 6. తత్సమ. 7. విక్కలపెనుందుల్. 8. కొమరగ్.
9. మింఘికలు. 10. వర్థిలి. 11. నాంత. 12. లబ్బె.
13 వాటులు.

ఉ. తెప్పలు వళ్లు నీరు నగు దీవులు మేల్పిఱుఁదుల్ దగం దరుల్
కప్పగపల్క లారు వడి కల్వలు కన్నులు నాచు కేశముల్
అప్పన మధ్యమెల్ల బయలై నెఱజవ్వని సోయగం బనే
కప్పురమేఱు పాఱ సుడిగట్టినరీతి వసించె నాభియున్. 93

ఉ. అంబురు[1]హోదరుండు మదనాంగబలంబులఁ గూర్చి యభ్ర[2]సా
రం బాకరాశిఁ జేసి నికరంబగు శంపముఁ జుట్టి మూఁతకున్
కంబు[3]గళంబు వెట్టి చెలిఁ గమ్మని వేఁడినఁ గప్పురంపు సా
రం బొగిఁబొంగి జారుగతి రంజిలు నారు నొయారి యొమ్మునన్. 94

క. వటపత్రశయనుఁ డిటు పటు
వటుఁడగు యామునుఁడుగాఁగ వటపత్రము భూ
[4]కటిమెదపై నుదయించిన
[5]యటువలె వక్షంబు లక్ష్యమై విలసిల్లెన్. 95

ఉ. చట్టలు చీల్చు టేమి; కడుసన్నగఁ గోయుట లేమి; పండి [6]పైఁ
బొట్టలఁ బెట్టు టేమి; పొలివోనియవస్థ లహర్నిశం[7]బులున్
పుట్టిననాఁటనుండి [8]వసపోదని బొందెలు పొందు చేసెనో
రెట్టలతో ననంగ నలరెన్ మహిళామణి దీర్ఘబాహువుల్. 96

ఉ. మాధవుఁ డేలఁ డెల్లపుడు మానుష మాట మయూఖకోటిచే
వేధలఁ గ్రాఁగి వ్రాలుటలు వెఱ్ఱిప్రయోజన మంచు మాధవా
రాధనఁ జేసి డాసి చివురాకులు నీకుఁ బరాకు చేతు మీ
బాధలు దీర్పు మంచుఁ జెయిఁ బట్టుగతిన్ సతిచేతు లొప్పగున్. 97

చ. అతివ [9]పయోధరంబులు శుభాస్పదమై మొనఁజూపఁ జక్ర సం
తతి జతఁబూనఁ బోవునని తా శుచినొంది [10]రుచించి దక్షిణా
వృత మనృతంబుఁ జేయక [11]వివేకముతో వివరించి తద్గళా
వృతమయి నిల్చె [12]శంఖమన వ్రీడకుఁ గంఠ మకుంఠమై తగున్. 98

1. హో. 2. సాకం. 3. గరంబు. 4. కటియదపై.
5. నటు. 6. పైపెట్టల. 7. బులన్. 8. వశబో.
9. పయోధకంబులు. 10. రచించి. 11. వివేకములో. 12. శంబమన.

ఉ. పాదరసంబు లోఁ దవిలి పైఁ బొడఁ జూపుచు [1]గాజుపాటి యా
మోదము లేక దారువుల ముట్టడిఁ జిక్కి ఘనాల్పరూపముల్
భేదముఁ బుచ్చి భిన్నతకు భీతిలి యద్దము లామెచెక్కులం
దాదరమై వసించె నన నందముగుఁ జెలికిఁ గపోలముల్. 99

ఉ. కెంజిగురాకు బింబ మలకెంపు ప్రవాళము బంధుజీవముం
రంజిలు [2]జుంటితేనె మధురంబు గ్రహింతము [3]రండటంచుఁ దా
మంజలిఁ జేసి ముద్దియసుధాధర మంది రుచించి మాధురీ
పుంజముఁ గాంచిరో యనఁగఁ బొల్పగు నెచ్చెలిసొష్ఠవోష్ఠముల్. 100

క. నాసము మదనునిసంపఁగి
కూసము సరసానుమోదకుసుమామృతవి
న్యాసము, తిలసుమసదృశవి
లాసము ధరనేత్రయుత్పలాసము నహహా? 101

మ. యమునాజాహ్నవు లత్యుదారరస రూపామోద సంచారసౌ
ఖ్యముల్ ద్రుళ్లుచు [4]నల్లతెల్ల గొనలేక మించి లో నెంచి వ
ర్ణముల్ నల్లనతెల్లనై నగతి జారఁ రూపు లన్యోన్యముం
సమమై దృష్టుల నిల్చిరో యనఁగ యోషానేత్రముల్ వర్తిలుఁ.102

చ. [5]వదనధరేశుఁ డింద్రధను వందు రదేదని భ్రూధనుర్ధరో
న్మదమున ధిక్కరింప నది మానక వల్దని మిన్నుముట్టఁ దా
నదరక మన్మథుండు గుణమైనశరాసన మిక్షు వంచుఁ జూ
పెదిరిన దానిఁ జూపుల గ్రహించుగతిఁ దగు నింతిభ్రూలతల్. 103

చ. భ్రమరకభవ్యరూపమునఁ బంకజముం వరతారకాభిరా
మమున సుధా[6]కరుం బొలిచి మాకళ లూని ప్రసన్నవృత్తిచే
నమృతకరంబు[7]చేమనుఁ డహర్నిశమంచు సనామ మిచ్చి దా
[8]సుముఖులఁ జేసెనో యనఁగ సొంపగు బోటిముఖాబ్జ మెయ్యెడన్.

1. గాచుబారి. 2. జుట్టు. 3. కమ్మటంచు, 4. వల్లతిల్ల.
5. వచన. 6. కరం. 7. శేమను. 8. మముఖుల.

చ. కువలయనేత్రి సంపదలకుఁ దలకట్టిన యామునేయుల్
గవగొను మంచు మువ్వురుసగా రసగాఢనిగూఢవర్ణముల్
గవిసి విధాత ఫాలఫలకఁ లిఖియింపుచు నివ్వలవ్వల్
శివము[1]గఁ దా సరస్వతులఁ జేర్చుగతిఁ దగు నింతికర్ణముల్. 105

ఉ. వారిజనేత్రివేణి[2]ఛవి వాసుకియో లసదంబుదంబొ క
స్తూరిబడారొ నీలమణి[3]సోయగమో వదనేందుభీతి వేఁ
దూరినమేచకంబొ మదనోత్పలకృష్ణసరంబొ సారకా
సారవిహార[4]శైవలమొ శ్యామలమూర్తియొ యెన్న శక్యమే. 106

మ. జలజాతాయతపాణివేణిరుచి కృష్ణత్వంబు నొందఁ హాళా
హళి నెమ్మోము విధుద్యుతిఁ దనరె, మధ్యంబుం హరిస్ఫూర్తి వ
ర్తిలె, నాభీవృతరోమ[5]వల్లి వర చక్రిత్వంబునుం గాంచె, రం
జిలి వేగఁ కటి యచ్యుతత్వము వహించెఁ [6]నిష్ప్రియాసక్రియన్.107

మ. పటుకల్యాణ[7]రసైకమున్ వసుమతీభారంబునుం గాంచన
స్ఫుటమా నాసికయుం మహారజత సంపూర్ణాద్రి భద్రప్రభా
కటులున్ బ్రాకటమైన కుందనముచేఁ గన్పట్టుసొమ్ముల్ పను
త్కటమొప్పన్ జెలిమేలిమంతయును బంగారంబు కుప్పైతగుం.

ఉ. కావున యామునేయజనకా, మన కాకనకాంగి నిచ్చుటల్
దైవకృతంబు; [8]లిట్టిసతులన్ సుతులన్ హితులన్ లభించుటల్
కేవలకృత్యమే యెవరికిన్! హరికిన్ సిరికిన్ సమానులున్
గావలె నిద్దఱున్ బొసఁగఁగాఁ దగఁగా వగగాదె చూడగన్. 109

చ. మిథున[9]వళక్షపక్షదశమిన్ సుముహూర్తము; మీరు దంపతీ
మిథునము మీకుమారుఁడు సమీపమునందుఁ బరస్థలంబు నేఁ
డధివసియించి [10]వేకువ మహాత్మ, చనన్‌వలె; జాగు మాని మీ
విధివదనూనయత్నముల [11]వేగ రచింపఁగఁజేయుఁ డింపుగన్. 110

1. గాతా. 2. చవి. 3. సాయగ.
4. శైవలియొ. 5. దల్లి. 6. నిష్ప్రియాన.
7. సిరికముఁ... గాంచెన... నాళికర్మ. 8. నిట్టి. 9. వలక్షదశమిఁ.
10. వేకున. 11. వేమరించిపగ.

వివాహయత్నములు

చ. అని తమ రేఁగు వేగు గలయం గలయంత సలక్షణంబుగాఁ
బెనిచి వచించి మాకొమరుఁ బెండ్లికుమారునిఁ జేయుఁ డొయ్యనన్
జనవలె వారముల్ [1]కొదువ సయ్యన లెమ్మన నీశ్వరుండు వే
విని నియమింప భావుకపు[2]వేడుకఁ బూన్పఁ జిరంటు లంతటన్. 111

సీ. బిరబిరఁ గొట్టంబుఁబెట్టి సుంకులు చెర్గి,
తలయంటి నలుఁగిడి జలకమార్చి,
తెలివైన మోమునఁ దిలకంబు ఘటియించి,
చలువలు [3]తొడవులు నలఁది, పాడి,
నీరాజనము లెత్తి, యారగింపులు చేసి
పరిణయసంభ్రమస్ఫురణఁ గాంచి
చెంబులు [4]చెరవముల్ కంబళ్లు [5]సంబెళ్లు
తట్లు రట్లును [6]మేలుకట్లు వట్లు
[7]పసుపు పూపలు వడియ మప్పడము గుడము
కోక లాకులు నెయ్యి కుంకుమ లమర్చి
గంట్లు కట్నాలు కావళ్లు గ్రాసగాండ్లు
నెడ్లు బోయీలు మోయ నాయితముచేసి. 112

ఉ. పాయని తల్లిదండ్రి గలబంధుజనంబులు వెళ్లి వీరనా
రాయణుమందిరంబు వినయంబునఁ జేరిన నంతలోనె దా
మామెడ యామునేయుఁడు రమాపతికిన్ బ్రణమిల్లి వీరనా
రాయణ, భక్తరక్షణపరాయణ, యంచు నుతించి యిట్లనున్. 113

సీ. భ్రమరకంబులు వక్త్రపద్మంబులను వ్రాలు;
వ్రాలు[8]రేకులు నేత్రవనధిఁ దేలు;
తేలుపరాగంబుడాలు చెక్కుల నిండు;
నిండుమరందంబు నించు మోవి;

1. కొదిమిసయ్యోన లెమువనీశ్వరుండ. 2. వేడకబూన్పచిరంబు. 3. తొడవలు.
4. చరువముల్. 5. నంబెళ్లు. 6. తోలు.
7. వసపు పూసలు వడియప్పదము. 8. రేకలు.

మోవి తేనియ బొడ్డుబావికి డిగి వచ్చు ;
వచ్చుధారలు పాదవసతిఁ జేరు ;
చేరు రసంబెల్ల శ్రీపాదరజ మూరు ;
రజ [1]మస్మదీయ మూర్ధమున నమరు ;
నమరులకునైనఁ దరమె నీయంద మెన్న
నంద[2] మెన్నఁ డఘంబు నీయాదరమున ;
నాదరముఁ జక్రమును దాల్చు నతిశయముల
నతిశయములను గంటి ; మాయయ్య వంటి. 114

క. వారణవైరినివారణ,
నారాయణ, భక్తరక్షణపరాయణ, శ్రీ
భూరమణ, పరిణయంబుల
వారణగిరిఁ గాంచి మరలి వచ్చెద [3]ననుచున్.. 115

వివాహ ప్రయాణము

చ. తనుఁ గొలువన్ ధ్రువంబని పదాంబుజముల్ దల నూని జీవనో
దన వనమాలికాంశుకవితానము లర్చకసంజ్ఞ నిచ్చి క
ల్గిన చతురంగయూథము లొగిం గొనిపొమ్మని తెల్లవార వే
వినఁ [4]బరివారమెల్లఁ దనవెంబడిఁ గొల్వఁగఁ బంచెఁ; బంచినన్. 116

క. ఛత్రములు నాల్గు నేక
చ్ఛత్రముగా నేలుమనెడి సంజ్ఞకు భాగ్య
ఛత్రము లివి యన నలుగడ
ఛత్రంబులు పట్ట శౌరిసదనము వెడలెన్. 117

మ. ద్విరదస్కంధము [5]నెక్కి వృంతముల [6]నర్థిన్ వీవఁ బుణ్యాంగనల్
విరి[7]సేసల్ గురియింప వాద్యములు రీవిన్ మ్రోయ నీరాజన
స్ఫురణల్ మించ సురల్ దొరల్ క్షితి[8]సురుల్ భూషింప బంధుల్ చెలుల్
పరితోషింపఁ బురంబు వెల్వడి శుభప్రాప్తానురాగంబునన్. 118

1. మస్మదీయమూర్ధ్నమున. 2. మిన్న. 3. ననుడున్.
4. పరిచార. 5. లెక్కి. 6. నార్థిన్
7. సాసల్. 8. సురల్ ... బంధుజనుల్.

వసంతర్తు వర్ణనము

క. దారం గన [1]యామును లరు
దారం జనుచుండ నపు డుదారస్ఫూర్తిన్
దారసిలె నవ్వసంతుఁడు
దారుణ[2]తపనాతప ప్రతాపము లణఁపన్. 119

శా. రాధారాధితుఁడైన మాధవుఁడు చైత్రస్ఫూర్తి వర్తించి నల్
వీథుల్ నిండి [3]మహాత్తరుల్ పొదలి సేవింపన్ రథాంగద్యుతుల్
బోధింపన్ [4]సుమనో మనోరథము లామోదింప సారంగముల్
బాధల్ దీరి భజింప మిత్రరుచి సంభావింప నవ్వేవినన్ 120

సీ. శాఖోపశాఖలా సంతానములు గల్గి,
దళములచే మించుతమ్ము లమరి,
గురుతరామోదంబుఁ గూర్చుకాంచన మబ్బి,
దేదీప్యమానమౌ తిలక మూని,
పుష్పొడి జవ్వాది పునుగులు ధరియించి,
[5]ప్రబలమౌ పీతాంబరంబుఁ దాల్చి,
బహుళచిత్ర[6]విచిత్రబహుభూషణము లుంచి,
పరమకల్యాణసంపద వహించి,
ద్విజులు గీర్తింప, సుకవు లర్థించి పొగడఁ,
బుష్పపత్రఫలాకీర్ణపూజఁ గొనుచు
యామునేయుల కెదురు [7]దానై వసించె
మాధవుండైన చైత్రక్షమాధవుండు. 121

చ. అతిరుచులూర [8]సౌరభములై సహకారము లొప్ప పల్లవా
న్వితపరిపాకదివ్య ఫలవేష్టితపత్రములం బ్రసాదముల్
చతురత నించి మించిన రసజ్ఞ రసజ్ఞత నొంద మాధవా
ర్పిత మొనరించి పల్కు వినిపించి రటన్ కలకంఠు లంతటన్. 122

1. యామము. 2. తపనాతపప్రతాపము. 3. మహత్తరుల్.
4. సుమనోరథము, 5, ప్రభల. 6 విచిత్రభూషణ,
7. దానే. 8. సైకభము.

చ. చతురతరుల్ సుపల్లవితసత్తముల్ నతము...ల్ లభించు సం
పతి కతిభీతినొంది గతి మాధవుఁడే యని దోర్లతల్ సము
త్థితమతిఁ గూర్చి పేర్చి విరిదేనియ లర్ఘ్యము లిచ్చి కాంచన
ప్రతతులు కానుకఁ జేసి పరిపక్వఫలంబులు గాంచి రయ్యెడన్. 123

సీ. కరులతో వరగుణాకరులతో గురుసుధా
కరులతో సరసకింకరులతోడ,
హరులతో బహుమనోహరులతోఁ గలుపాప
హరులతోఁ దగ నమోహరులతోడ,
భటులతోఁ గాహలార్భటులతో నుతసూక్త
భటులతోఁ బటువిజృంభటులతోడ,
హితులతో [1]యువతీసహితులతో నిజపురో
హితులతో విగతమోహితులతోడ,
కదలి, కదళీమదాళి సంకలిత లలిత
ఫలిత వనదుర్గ పురవర్గ పఙ్క్తిఁ గడచి
కాంచి రార్యసమూహమోక్షార్థమైన
పుణ్యకోటి నొసంగు నప్పుణ్యకోటి. 124

చ. కనుఁగొని [2]మ్రొక్క యామునముఖాంబుజఘర్మము దీఱ శౌరి పం
పును గని వేగ వేగవతి పొమ్మనెనో యన వచ్చెఁ జెచ్చెరన్
ఘనఘనసార నీరభవకైరవసార మదప్రసారజీ
వనతనుగంధపూతము ప్రవాహసుజాతము [3]శీతవాతమున్. 125

ఆ. పెండ్లి[4]కొడుకుఁ జూడఁ బెండ్లినడకతోడ
వచ్చె నేమి చెప్పవచ్చు నహహా!
ప్రాణులకు [5]సతంబుఁ బ్రాణమై వర్తించు
[6]మలయపవనుఁ డచట మలయుచుండె. 126

క. గంధవహగంధములు నిజ
గంధవహంబున గ్రహించి గంధగిరీంద్ర
స్కంధమున మిన్నుముట్టెడి
గంధగజేంద్రంబు డిగ్గి ఘనుఁ డత్తటినిన్. 127

1. యువడి. 2. మ్రొక్కి. 3. నీత.
4. కొడుకునుజూడ పెండ్లినడుపులచేత. 5. సతంతు. 6. మలయుఘదను,

చ. పొడఁ బడనీని నీడగల పొన్నలుఁ బోఁకలు గల్గి పువ్వులన్
జడిగొను మల్లెబోదియలసైకము గైకొని సైకతంబునన్
విడిసిన యామునేయపృథివీపతికిం దగుకాన్కఁ జూపెనో
పడుమటికొండి కొండయగు పండన వారుణిఁ బొల్చె మిత్రుఁడున్. 128

చ. అని సిరిఁ జూచి శౌరి యిటు లానతి యిచ్చె ననన్ మునీశ్వరుల్
పెనఁగొను భక్తి సూతుఁ గని పేర్కొని సన్నుతిసేసి రోమహా
ర్షణ [1]తనుజాత, యేమి కథ సాగె; మహామృతసారపూర మీ
ఘనచరితంబు వీనులకుఁ గమ్మనయై తగెఁ; దెల్పు నావుడున్. 129

మ. మధురాధీశ రమేశ యోగిజనహృన్న్మాయానిరోధప్రభా
మధురాలాపకలాప నిత్యవిభవామ్నాయార్థసంవేద్యదా
మధురానంద సనందనందనుత బ్రహ్మశ్రీ [2]గజేంద్రావనా
మధురక్షోవిజయప్రతాప యుగనిర్మాణప్రహారీ హరీ. 130

మాలిని

లలితవకుళభూషాలాపసంయుక్తవేషా
కలితచతురభాషా కామభీభక్తశోషా
బలివిదళితరోషా [4]భాసపర్యంకశేషా
బలరిపుసుతపోషా భర్మవల్లీస్వయోషా. 131

గద. ఇతి శ్రీమద్వేదమార్గప్రతిష్ఠాపనాచార్య శ్రీశైలదేశికమహాప్రసాద లబ్ధకవితావిచిత్ర నిఖిలభాగవతమిత్ర శఠమర్షణ సగోత్రాపస్తంబ సూత్ర పరమపవిత్ర తిరుమల చిగుళ్ళిరేవులవంశాబ్ధిచంద్ర వృద్ధానంత దేశికేంద్రపౌత్ర భరతమత్తేభకోలాహలకంఠీరవబిరుదాంక శ్రీనివాసాచార్యపుత్ర శ్రీమద్వీరరాఘవపరివ్రాజకాచార్య చరణావిందయుగళ సమాశ్రయచరిత్ర శ్రీకాంతకృష్ణగురువరకృపాపాత్ర సరసకవి వేంకట కృష్ణమాచార్య ప్రణీతంబైన శ్రీమద్యామునవిజయవిలాసంబను మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

---

1. తరువాతనేమి, 2. గజేంద్రా. 3. ప్రహారీ. 4. భాష,

యామున విజయ విలాసము

తృతీయాశ్వాసము

క. శ్రీశంఖచక్రధర స
ర్వేశ దశాననవిరామ విధిశివసనకా
భ్యాశవినుతప్రమేయా
కేశి[1]విషీకరణహరణ కింగృహాభరణా. 1

గీ. అవధరింపుము శౌనకాద్యఖిలమునులఁ
గాంచి కరములు మోడ్చి యక్కథకుఁ డనియె:
నారమాదేవి యవలివృత్తాంత మంతఁ
దెలియ నడిగిన శౌరి వైదేహిఁ జూచి. 2

క. వాహినితో వేగవతీ
వాహినికడ [2]విడిసి గురుఁడవారితప్రీతిన్
దాహముఁ గొని యుద్వాహవి
దాహముఁ గొనియుండె, రమ, యథామతి వినుమా. 3

రాత్రి వర్ణనము

చ. ఇనుఁడు మహోన్నతస్థితి వహించి ప్రదోషముఁ బొందు నేఁడు వీఁ
డినుఁడు మహోన్నతస్థితి వహించి ప్రదోషముపొందు వాసి ప
ద్మినులఁ బవల్ రమించి తమి దీఱక వారుణిఁ జేరె; నౌర మే
లని కినుకన్ త్వరన్ మరలినట్టులు తూరుపువారె ఛాయలున్. 4

---

1. విష. 2. విడిచిగురుడువారిత.

చ. వ్రతమతి యామునేయునివివాహము చేయుట చూచి యాదసాం
పతి ధృతి కుంకుమాంకకలపంబులు హేమఘటంబు నించి దా
శతధృతి యండమెల్ల నొకచాయపడన్ వడిఁ జల్లెనో యనన్
వితతహిమావృతద్యుతుల విశ్రుతికెక్కె జరాతపంబులున్. 5

గీ. ప్రత్యగవనీవిహారంబు ప్రాప్తమైనఁ
జరమదశ దోఁచి [1]హరిహృదబ్జమునఁ జూచి
గురునిసంబంధుఁ డగుటకుఁ గొంతతడవు
[2]వరుణుదెస నిల్చెనన విభావసుఁడు దనరె. 6

క. అంధోపాధికిఁ గా రవి
కంధిం బడు వెల్లి దివసగతుఁ డగతుఁడు కా
సింధు వసువైద్యుఁ డొసఁగిన
సిందూరపు ముద్ద యనఁగఁ జెలువం బడరెన్. 7

చ. తనరుచి యాశలం బెనుపఁ దా వెలుఁగం గలమేలు పోవఁ బై
కొనఁ బరరాజు రాఁ గనుచు గొబ్బునఁ బశ్చిమ [3]శైలసానువం
దనువుగ జారువాఁడయి [4]యహర్పతి యప్పతిసమ్మతంబు గై
కొన నిమిషంబు నిల్చె గురుకుంజరుఁ డర్ఘ్యము లెత్త నత్తఱిన్. 8

సీ. అప్పులపాలుగా కమరియుండెడుతమ్ము
లప్పులపాలైతిమని కృశింప;
పక్షపాతము లేక ప్రస్తుతించెడికవుల్
పక్షపాతము [5]గల్గి పల్కుచుండ;
పుట్టుగ్రుడ్డులఁ గూడఁబోనిమహాత్తరుల్
పుట్టుగ్రుడ్డులఁ గూడి పొలుపుదప్ప;
పశువర్తనముల నేర్పడనిసన్మార్గముల్
పశువర్తనములు నేర్పడి [6]కలంగ;

1. హృదాబ్జమున. 2 వరుణ. 3. శ్వైసాను.
4. యుఃపతి. 5. గల్లి. 6. కలంగె.

కువలయారాతి లోకబాంధవవిభూతి
చాలదని ప్రీతి నీశ్వరాచార్యసూతి
పరిణయఖ్యాతి వివరింపఁ బనుపునీతి
హస్తకునిభాతిఁ జరమాద్రి నస్తమించె. 9

ఉ. ప్రాచి సువర్ణపాత్ర, మణిపాత్ర మవాచి, [1]ప్రతీచి సత్ప్రవా
ళోచితపాత్ర హేమకమలోపమపాత్ర ముదీచి చేసి సం
ధ్యాచకితాక్షులెల్ల యమునార్యునకున్ కదళార్తు లిచ్చి ది
క్సూచిత మొందఁ జల్లిరనఁ జూపడి కెంపువహించె సంజయున్. 10

మ. [2]చెలువాతియ్యనిపల్కు లొప్పఁగ ద్విజశ్రేణుల్ ప్రసన్నాత్ములై
[3]చలువల్ మించు వనప్రదేశమునకున్ సాయంసమీపంబునన్
గలయం జేరి వివాద మూరి నిజపక్షంబుల్ ప్రతిష్ఠించి ని
శ్చలవృత్తిన్ జప మాచరించిరి యథేచ్ఛన్ మోడ్పుఁగన్నుల్ దగన్.

శా. సంధ్యాదేవి సరస్వతీయువతి యాసావిత్రి గాయత్రియున్
[4]వింధ్యగ్రావసమానధైర్యనకు శీవిన్ [5]జామరల్ పూని సా
గంధ్యశ్రీ దగ వీచిరో యనఁగ లోకాలోక [6]సంభావ్యులై
సంధ్యాకాల [7]సమీరముల్ వెడలి రా సాఁగెన్ జగత్ప్రాణులై. 12

సీ. తమ్ములఁ గొండనెత్తమ్ముల [8]వసియించి,
తావు లిచ్చెడివారితావు లరసి,
కలువరేకులఁ గేళికలు హళాహళిఁ జేసి,
సరసులతోఁ గూడి సరసమాడి,
జాతిపొం దెడసి కుజాతిపొం దొనరించి,
సుమనసామోదంబుఁ జూఱపుచ్చి,
భోగులతో నెల్ల భోగంబు లొనరించి,
ప్రాణులకెల్లఁ దాఁ బ్రాణమగుచు,

1. ప్రిదీచి. 2, 3. చెలువుల్. 4. వింధ్యా. 5. జూపరల్బూని.
6. సంధ్యావ్యర్త. 7. సమీకముల్. 8. వరియించి.

పురుషదాక్షిణ్యవిహరణస్ఫురణ మెఱసి,
కాముకులు దన్నుఁగని సదాగతిఁగఁ దల్ప.
వృద్ధిఁ బొడఁగన నేతెంచె [1]వృద్ధవిటప
భంజనంబగు సాయంప్రభంజనంబు 13

ఉ. కాలము [2]మేలుగాదు ; సిరి గల్గినవారగు మాగృహం[3]బుకున్
మేలుబలంబు రాదు ; దృఢ మిచ్చెడి మిత్రుఁడు లేఁడు, [4]ఎట్టిచం
డాలురు చొత్తురో యనుభయంబునఁ బొంది ప్రదోషమందుఁ గం
సాలురు [5]గట్టుసంచులన సంచులుగా ముకుళిం[6]చెఁ బద్మముల్. 14

చ. పవ లినుఁ గూడి వాడి చెడి పంకమునం బడి దుష్టదోషముల్
దవిలి మహోల్పజీవనములన్ ఫలమందక చౌకపొంది బల్
తెవులు [7]గడించి తమ్మి ముకుళించినఁ జీఁకటి వెక్కిరింతలై
కువలయముల్ మొనల్ విరిసె గోమున యామునసూరిఁ జూడఁగన్.

సీ. రమ గాంచువారివాసములు చొర్వలు చేయ
చండాలు [8]రిడుమంచుపిండి యనఁగ,
పగలు దోఁచనిరాజుపదము లపేక్షించి
కుముదాత్మ లొనరించుకుటిల మనఁగ,
కల జగత్ప్రాణులఁ గలిసి జీవన మందఁ
పాఁపజాతి ఘటించుబదని కనఁగ,
ఒగి భవ్యతరులతావులు చూఱపుచ్చఁగా
గాలిమూక లొనర్చుజాల మనఁగ,

మొనసి యమునాస్రవంతి యామునజయంతి
కనులఁ గనుభ్రాంతి వెడలెనో యనఁగఁ గాంతిఁ
బెనఁగి తూబంతియని దాఁచుకొనినదంతి
పంక్తికయన దొంతితిమిరంపుబంతి విరిసె. 16

1. వృద్ధపిదప. 2. లేలు. 3. బునకున్ 4. యట్టి.
5. గజ్జచంచులన. 6. చపద్మ. 7. గడించి. 8. లిడు.

సీ. [1]ఇందీవరశ్యామ మిది కృష్ణవర్ణంబు
కాఁబోలు నని భూమి గౌఁగిలింప,
ఇంద్రనీలచ్ఛాయ [2]మిది విష్ణుపదకాంతి
గా నెంచి ఘనలక్ష్మి గారవింప,
ఇందిందిరామోద మిది రమాసదనంబు
సమకూర్చి పరమహంసలు రుచింప,
ఇందిరావరజాంక మిది విషప్రాయంబు
గాఁగ సర్వజ్ఞులు కాంక్షఁ జేయ,

మృగమదశ్లాఘ్య మిది వెన్ను మొగము మేలు
గలుగ నీక్షించి లక్షణజ్ఞులు భజింపఁ
చివురు పుట్టె దళం బంటె చెట్టుగట్టె
తమము ముల్లోకముల గాఢతమముఁ గాంచె. 17

గీ. యామినీకామినీమణి యామునార్య
సోముమైఁ జల్లుకాంచనసుమము లనఁగఁ
గలిగెఁ జుక్కలు ; మిణుఁగుర్లు కానుపట్టె
మబ్బుచెలి దాల్చుతొడవులమణులకరణి. 18

ఆ. పరగఁ గృష్ణభూమిఁ బాండుభూమిగఁ జేయు
పక్షపాతి రాజు ఫలముఁ గనునె ?
రాత్రిచరుల కేడ లక్షణం బని తూర్పు
తెల్లవాఱుకరణిఁ దెల్లవాఱె. 19

ఉ. పట్టపగల్ గనంగలిగె బాగరి యామునసూరిమోము శే
పట్టునఁ గానరాదు శశిఁ బట్టిటు తెమ్మని నిర్జరుల్ మొఱల్
వెట్టఁ దదాస్త్ర లేఁగి తమి పెంపునఁ బైఁడి[3]కడానిచేరులన్
గట్టి తెమల్చి చేఁదిరనఁ గన్పడెఁ బ్రాచిఁ గళాప్రసారముల్. 20

1. యెంచీవకస్యాను. 2. యిది. 3. కరాణి.

చంద్రోదయ వర్ణనము

సీ. ప్రతిపత్తు పోవఁ [1]బ్రకృతి తమోలతలెల్లఁ
గోసినబంగారుకొడవ లనఁగ,
ఇంద్ర[2]భోగమ్మున నింద్రాణిముందల
[3]నంకింపఁబడుచంద్రవంక యనఁగ,
పొడుపుఁగొండ నిలింపముఖసభాస్థలికి సొం
పిడు బిడౌజుని [4]లోడుబిల్ల యనఁగ,
కువలయంబులు వేఁడుకొనిన నిశాదేవి
కరుణఁ దెచ్చినసుధాకలశ మనఁగ,

యామునాచార్యసందర్శనాభిలాషఁ
దివిరి ప్రాగ్దేవి పట్టించుదివటి యనఁగ,
పొడిచి కనుపట్టి సగముబ్బి పూర్ణమగుచు
మండలస్ఫూర్తిఁ దగెఁ గళామండలుండు. 21

చ. బహుళశుచిప్రసాదము సుపర్వవినోదముఁ గృష్ణమోదముర్
మహితకళావధానము హిమావరణంబుఁ బ్రదోషభంగముర్
విహితమహోన్నతం బమృతవిస్ఫురణంబుఁ బయోధి నెంచుచో
సహజగుణమ్ముగాదె తనుజన్మలు తండ్రులఁబోలి పుట్టుటల్. 22

ఉ. వారిజవైరి యామునవివాహమహోత్సవమందు భూమినిం
డారు [5]బిడారుకుర్ వెలిగుడారు ఘటించినదారిఁ జంద్రికా
సారము మిన్నుముట్టి నెఱిఁ జల్లనితావులు చల్లి యెల్లకాం
తారగిరిప్రదేశములఁ దన్మయమై వెలుఁగొందె నయ్యెడన్. 23

సీ. కలిగినపాలు లోకముపాలు [6]గావించె
దుగ్ధసాగరుఁ డెంతదుండగీఁడు;
ఉండినవెండి బ్రహ్మాండంబు నిండించె
భూతేశుఁ డెటువంటిబొండకొయ్య;

1. బ్రాకృతి. 2. భోగమున నే. 3. కింప.
4. లోడుబల. 5. బిడారుశుర్. 6. గావించి.

ఇంపైనఘనసార మెల్లదిక్కులఁ జల్లె
వెస నసంతుం డెంతవేరువిత్తు!
మధురామృతంబు సీమలకెల్ల నొప్పించె
[1]వృద్ధశ్రవుం డెంతవెఱ్ఱివాఁడు!

కాని మనకేల లోకులకలిమి [2]గొడవ
మించి కుడుచుచు వాసంబు లెంచుకొనుట
తగవు గాదని వెన్నెలల్ ద్రావి మోవి
[3]చప్పరించి చకోరముల్ సంచరించె. 24

వ. వెండియుఁ [4]బండువెన్నెలగండుమీఱి మెండగుచు దండెత్తి [5]యాఖండల దండాయమానంబై బ్రహ్మాండభాండంబు వెండికొండ [6]వరవుడంబులఁ బడవైచి యండజోద్దండంబులను దండించి తరుషండంబులంగుండు పరచి [7]వేదండమండలంబు నాఖండలవేదండబునుం బోలించి చండ ప్రచండం బగుచు మేలెంచి లాలించి మృగమదంబు [8]సదమదంబు గావించి కుముదంబులకు ముదంబు లెసఁగించి యవక్రవిక్రమంబునం బరచక్రంబు నాక్రమించి విరాజద్రాజదోర్దండమండితసామ్రాజ్య పూజ్యంబు నొందించి పచ్చవిల్తు నెచ్చరించి యచ్చపుమ్రుచ్చుల నెచ్చనీయక నిచ్చకొలఁది పెచ్చు రేఁగి [9]మచ్చికంటులం గచ్చుకొనివచ్చి చలువ లిచ్చుచు విచ్చలవిడి వచ్చి మచ్చరించి తెచ్చికోలువిరహంబులం బుట్టించునట్టియెడ. 25

క. కుముదాంబకరణిఁ గౌముది
కుముదాంబర మగుచు వెలుఁగఁ గుముదాత్మకుఁడై
కుముదాంబకుఁ డగుయామున
కుముదాంబకుఁ డతివఁ దలఁచి కూరుకు రాకర్. 26

1. వృద్ధాశ్రవుం. 2. గొడుదవ.
3. చప్పరించెకో. 4. గుండు.
5. అబండల. 6. వడవు.
7. వేదండాఖండలంబున. 8. పదమదంబు,
9. మచ్చకంటులం.

యామున విరహవర్ణనము

ఉ. మల్లియ లల్లి సైకతపుమంచముఁ గ్రమ్మిన తమ్మిలేపుపై
మొల్లలదిండు[1]పైని గరమూని వగం బవళింప నెచ్చెలుల్
మొల్లమిఁ గేతకీవ్యజనముల్ దగ వీవఁగఁ బండువెన్నెలన్
దల్లడమంది మోహాసరితాపమునన్ బరితప్తచిత్తుఁడై. 27

ఉ. చక్కఁదనంబు మక్కువలు శాంతము [2]దాంతముఁ గల్గు నీడుజో
డెక్కడఁ జూడనంచుఁ జెలి నెంచి వచిం[3]చెను రంగమాళి ; నేఁ
డక్కలకంఠిఁ జూచి విరహాంబుధి [4]దాఁటక యొంటి నుంటి; నే
నెక్కడ తెల్లవాఱు టదియెక్కడ దాని గ్రహించుటెక్కడన్. 28

చ. అని తమి మీఱియున్న యమునార్యుని [5]మన్మథుఁడున్ మదంబునన్
గనుఁగొని కేకవేసి వడిఁ గన్పడి, పైఁబడి, పై[6]నదల్చి చ
య్యన వదనాబ్జసారముఁ గరాబ్జములన్ [7]బొదివించి మూఁకలన్
మునుకొని నిల్పెఁ జేతిగుణముల్ దనచేతిగుణంబుఁ జూపుచున్. 29

మన్మథ దూషణము

ఉ. శంపపు [8]టల్లైత్రాడు మెయిచాయకు వైచి [9]తెమల్చి మిక్కిలిన్
సంపఁగిమొగ్గ బాఁకు ముకుచక్కి[10]కి నచ్చివురాకుడాలు బల్
సొంపగుచెక్కు నంట నిడి సూనశరంబు లపాంగభాగముల్
నింపఁగ యామునేయుఁ డదలించి మనోభవుఁ గాంచి యిట్లనెన్. 30

క. పదనునఁ బదనిచ్చిన సం
పద లూనినతూపు లదనుపదను తెలియకన్
[11]పదిఁబదిగఁ దొడుగఁ దొడఁగితి
వదె మనలో మనకుఁ [12]గదనమా యోమదనా! 31

1. పైవకమూని 2. కాంతము. 3. చెన. 4. దారుక.
5. మన్మమడన్. 6. వడల్చిన. 7. భావించి. 8. వల్లైతాడు.
9. తెరల్చి. 10. కిచ్చి. 11. తుదిపదిగ. 12. కదనామదనామదనా,

క. మారా, మారమణీశకు
మారా, మారామఁ జూపుమా రారాపుల్
మారా మారాడవు ది
మ్మారా యనమార తనువుమార సుమారా. 32

చ. కువలయకాముఁడై పగలు గొల్పనిరాజు ప్రసన్నమూర్తి, మా
ధవభజన ద్విజుల్ సహజధర్ములు, మాధుకరవ్రజంబు సం
స్తవ మొనరించి మించు, శుకసంతతిపుణ్యఫలజ్ఞు, లౌర, నీ
కవగుణ [1]మెట్లుఁ బోదు విషమాంబక, పాముకుఁబోయుపాలగున్. 33

గీ. [2]పరగ విరివిల్లు గలిగియుఁ బాంథజనముఁ
బ్రోవఁగానక పైకంబుఁ బ్రోవుచేసి
భవున కెదిరింప నిలువెల్ల భస్మమయ్యె;
నరయుమ దనధనమ్ము దాయ [3]యగు మదన. 34

సీ. ప్రాణమువంటి నీ [4]రథవేగ మెటువంటి
ఘనసారతరులనిల్కడలు చెఱచు;
తిలకమై మెఱయునీ రదెత్తఱి మించు
గుణశాలిమొగ మంటి కుఱుచపఱచు;
అతిముక్తమైన నీయలరుట మ్మేచాయఁ
బురుణించు సుమనసస్ఫురణఁ గలఁచు;
ఉన్నతంబైన నీయుత్తమాళులు మేటి
బంధుజీవములసంపద హరించు;

మేలుపొందని నీమామ మిత్రభేది;
కళలఁ జెన్నొందు నీకాంత కామరూప;
సీతనువు చూడ శివపాడు; నీమహత్త్వ
మార మనసిజ, యొకనాఁటి కటమటమగు. 35

1. మేల్ల. 2. పరిఎరి. 3. యను.
4. కథ.

మ. అకలంకాత్ముఁడ వీవు వాఁ డతికలంకాత్ముండు ; గుర్వాత్మకా
తుకముం గాంచితి వీవు వాఁడు స్వగురుద్రోహుండు ; ధర్మప్రవ
ర్తకముం బెంచితి వీవు వాఁడు స్వకళాధర్మంబుఁ గ్రుంగించె ; నో
మకరాంకా, హరిణాంకుతోఁ జెలిమి ధర్మంబౌనె నీకోఁటికిన్. 36

మ. సతతం బల్గుల నీదు కేతనములున్ [1]జారన్, భవద్వాజి దాఁ
బ్రతిపక్షంబులఁ బుట్టు[2]గ్రుడ్డయి చరింపన్, బల్లవా మోదమై
యతిముక్తంబగు నీశరంబు నటు చండాలుల్ గ్రహింపన్, మహా
ర్తత నీధర్మముఁ గాన్గలాడ నినుఁ [3]బోరం గెల్చుటే మంగజా. 37

క. నీమామ చందమామఁట ;
నీమాత త్రిలోకమాత నిజమఁట ; జనకుం
డామోదజనకుఁడఁట ; నీ
క్షేమంకర మేల చెడెనో శివుఁడే యెఱుఁగున్. 38

చంద్ర దూషణము

చ. అని మరు దూఱి యబ్జునిముఖాబ్జముఁ గాంచి సుధాకరత్వమున్
జనియెఁ గృపీటజన్ముఁడవు, సత్యము ; తండ్రికిఁ బుండువుట్టెనో
యన జనియించి పాల కెనయైనకులం బది నీతరంబునన్
గనుఁగొన మిక్కిలిన్ బదటఁగల్పితి వౌర నిశాటవృత్తులన్. 39

సీ. పరచక్రముల గెల్చి పగలు దీఱఁగ నిల్చి
సుప్రసన్నత నించి శుచి [4]గడించి
కువలయంబులఁ బ్రోచి ఘోరతామస మాఁచి
సహజ[5]లక్ష్మ గలంగి చవులు మ్రింగి
పూర్వవృత్తిఁ జరించి పూర్ణ భాగముఁ బెంచి
కడుఁ బ్రదోషముఁ దోలి కాంతిఁ దేలి
చల్లనిగుణ మూని సరితమ్ములను మాని
కల[6]నాతితోఁ బుట్టి ఘనులఁ బట్టి

1. జార్వ. 2. గడ్డయి. 3. సోరంబుగాఱ్చు. 4. గణించి. 5. లక్ష్మిగలంగి 6. నావి.

మహితసర్వజ్ఞులకు శిరోమణి యనంగ
భూమిసుర [1]సత్తములకెల్లఁ బోలువుఁ జల్లి
[2]రాజవై యుండి నన్నింత [3]రాయిడింప
మేలు నీకేది చలపాది, మిత్రభేది. 40

ఉ. కాంచిన నర్జునప్రభలు గల్గినరాజవు జీవకోటిపై
సంచితశీతలత్వము ప్రసన్నము చేసెడి నీకుఁ లేదయో
మించినకృష్ణపక్షరుచి మేలిమిగల్గు గురూపకారమున్
వంచనచేసి తౌర, నినువంటికళంకుల కేటిదోషముల్. 41

చ. సహజగృహంబులుం బగ లెసంగ శశాంక, విషంబుఁ బూని దు
స్సహ[4]తమమున్ గ్రహించి గురుజాయను గూడిన దోషచిత్తు ని
న్నహహ హరుండు నమ్మి తలయందు ధరించుట దొడ్డు ; సంశ్రితా
వహఘనదోషముల్ దెలియవచ్చునె మిక్కిలి [5]కల్మి గల్గినన్. 42

ఉ. మానససారసంబు లసమానముదంబులు గావు ; రక్తులున్
గానము లీన విభ్రమత గల్గెడు మందరతారకమ్ములన్
మానవు ; శంకరాభరణ మౌ టది చోద్యము నొక్కకాలముం
బూనవు గాన శూన్యమవుఁబో [6]కుముదప్రియ, నీపదం బిఁకన్. 43

చ. అగములు ప్రాకి మిన్నుఁగని యాదరణప్రబలంబునన్ మహా
మృగమదమున్ భజించి తనమే నొకచిహ్న వహింపఁ బాంథులన్
పగ లెగయించి యేఁచెదవు ; పచ్చనివింటికరాళిబోయకున్
[7]దగవయి తోడుపోయినమదాంధుఁడ ; వేమనవచ్చుఁ జంద్రమా. 44

క. [8]ఋక్షాధిప, కృష్ణార్జున
పక్షంబులు గలిగి విష్ణుపదసంశ్రయతన్
లక్షణవంతుఁడ వగు నీ
కక్షీణకృపీటజన్మ మది యెట్లబ్బెన్ ? 45

1. వర్తముల 2. రాజులై. 3. రాయడింప. 4. తమర్ని.
5. కల్మిబల్మిగన్. 6. కుముదశ్రియనీవదాంచికన్. 7. దగివయిజోడు. 8. రిక్షాధిప.

మలయమారుతాది దూషణము

చ. అని శశి నెంచి ప్రాణనిలయా, మలయానిల, యేల [1]యేఁతు నీ
మనసు గరంగదేమి? ఫలమా, చలమా, బల మానఁ జెల్లునా!
చనవు లవంత గాన ములుచా ములుచా నిలు చాలుఁజూలు; నీ
తను వది శీతలం బవుఁగదా, యిఁగఁ దాళఁగదా సదాగతీ. 46

క. హితమా, నీమతి నతికు
చ్చితమా, వెతఁ బెట్టు టే యుచితమా, వ్రతమా,
సతమా మలయాచల మా
ర్జితమా శీతము తమస్ఫురితమారుతమా. 47

సీ. విషమ [2]భాగములఁ బర్విన గర్వవర్తికి
జాతవేదునిఁగూడ నీత[3]మగునె!
ధరపరాగం బెత్తి దళసమూహము లూడ్చు
నీకు దాక్షిణ్యంబు లోకువగునె!
సుడిఁబెట్టి ఘనులు సంక్షోభింపఁబడు నీకు
భువనాసు వను పేరు పొసఁగఁబడునె!
పేరెముల్ వారి రంపెలు గోసి బయ లెక్కు
నిను సదాగతి యని యనగఁదగునె!

మాన మరయక తమకు సమాన మనుచు
మునిజనంబులు నిన్ను లోఁగొనఁగఁ దగునె!
మూలవేసిన మాకల్ల మూలమయితి
వహహా, పవమాన, పగ మాన వాత్మలోన. 48

ఉ. పుణ్యతరుల గలంగఁ, గల భూరి భుజంగ కులంబు పొంగ, దా
క్షిణ్యము నీమదిన్ మఱచి [4]గెంటుదు వేర సమీర, నీదు దా
ర్గుణ్యము నిన్నొగిన్ నరకకూపములం బడవైచె; నింక నా
రణ్యములందుఁ దున్కలుగ రాల్చిన నీజవ మింక నేర్చునే. 49

1. యేచెదీ. 2. భోగములఁ. 3. మగునె. 4. గొంకుదు.

ఉ. మారునివంటి తోడు హనుమంతునివంటి కుమారుఁ డంజనీ
వారిజగంధివంటి చెలి పావకువంటి సఖుండు తావిబం
గారమువంటి మేను సహకారమువంటి గృహంబు గల్గి నీ
పౌరుష మేల [1]మానవు ప్రభంజన, పాంథజన ప్రభంజనా. 50

ఉ. త్యాగము భోగమున్ గలసదాగతివై [2]దగి ప్రాణమైన నీ
బాగులు కాలు చక్కఁగొను పాప మిదేమిర గంధవాహ, నీ
భోగము చెట్లపాలు జవపూర్ణత లెప్పుడు గట్లపాలు నీ
లాగులు నేలపాలు గల లావులు [3]లంకలపాలు సేతువే. 51

ఉ. మాముఖ వశ్యుఁడౌ సరిసమానుఁడ వీవు మనంబుఁ గన్న వాఁ
[4]డామరుఁ డేకకంఠులు పికాళులు చిల్కలు పల్కుఁదోడు వే
త్రై మనుతమ్ములుం బలములై తగుతుమ్మెదలెల్ల మల్లియల్
గోమగుపైరు హంసగతిఁ గూడుఁగదా విరసంబు పాడియే! 52

ఉ. నన్నలయింపఁ దాళఁగలనా కలనా చలనాత్మ, తావులున్
గ్రన్నన వీచె [5]దింత కఱకా తఱకా చుఱుకామె నింక నీ
వన్నెలు మానవేమి పలువా, చెలువా, నిలు వారఁజేయ; నీ
బన్నము లేమిగోరి పొలుపా, బలుపా, నిలు పంచు, నంచలన్. 53

చ. సరసుల పొందుచేఁ [6]దనివిచాలని మానస మూని మిక్కిలిన్
[7]వరటలు గల్గి మెల్గి తలవంచి బిసల్ గొని వెల్లనై వియ
ద్గిరుల జయించి మందగతిఁ గీల్కొని చుల్కనిపక్షముల్ దగన్
బరగిన మిమ్ము హంసలనఁ బాప మరాళముగా మరాళమా. 54

ఉ. కొమ్మకు పక్షముల్ నెఱపి కూయుట కూర్చిన గుండెకాయలో
నమ్మగరాదు మి మ్మిగురు నల్చుచు నెత్తురు ద్రావుటేమి నేఁ
డమ్మకచెల్ల, నీపలుకులన్ని యరణ్యముపాలుగాక లో
కమ్మున నేరికైనఁ గొఱగావుసుమీ పలుగాకికోకిలా. 55

1. మానవుభంజన పాంథజప్ర. 2. దరి. 3. అంకలు... సేతురే. 4. డామరు.
వింత. 3. తనిదిజాలనీ, 7. వరటులు.

చ. ఫలముల నన్నిటిం జెఱిచి పల్కులు నేరిచి చెట్లఁ జిక్కులై
కలకలమంచు బింబరుచి ఖండనచేయుచు ముక్కు లెఱ్ఱనై
చలనపుఁబక్షముల్ గలిగి చక్కనివాని భజించి కానలన్
నెలకొన నేల మీఁఫలము నేలఁబడన్ శుకమా, వివేకమా! 56

ఉ. మేలు లవంత లే; దడుగు [1]మీటిన లేచుఁ బరాగ; మంగముం
గాలిన మొద్దు; ఛిద్రములు గాంచుట, లాఱుపదంబు, లెప్పుడున్
మూలుగుటల్, సురాప్తి, సుమనోపహతంబులు గల్గి మెల్గు చం
డాలురుగాక పాంథవికటంబులు మీముఖముల్ శిలీముఖా! 57

ఉ. లాలన గాన మిన్నిమసలా భసలా [2]బిస లాహరించి చం
డాలురఁ గూడ నేల వరటా వరటా, కరటానుకూలవై
మాలిమి చేయ వింతరకమా పికమా, మొక[3]మోట లేల? జం
బా లిఁక మాను మారు[4]మొకమా శుకమా యిఁక మాటలేటికిన్. 58

ఉ. నూఱుపుటంబు లంది బదినూఱు పుటంబులు పొంది పంకమున్
దీరక వేరుపాఱి వెలిదెచ్చినమిత్రునిఁ బాయలేని యీ
మారుశరంబు లన్నియును మాఁకొన[5]వెంద్రుకఁ జిక్కెఁ గాలియున్
బోరున మాసమానమయి పొల్చె భయం బిఁకనేల నెన్నిటన్. 59

ప్రభాత వర్ణనము

చ. అనుచు వివాహమోహమున నత్తటినీతట సైకతంబునన్
బనుపడు పూలశయ్య [6]యమునత్తురవర్యుఁడు పవ్వళించినన్
దినకరుఁ డేఁగుదెంచుటలు దెల్పఁగ వచ్చిన యొక్క దివ్య మో
హినియన వేగుఁజుక్క జనియించె మణి[7]ప్రవిభాసమానమై. 60

---

1. మేటిన. 2. భిస.
3. మాట. 4. మెకమా శకమా.
5. వెంట్రుక. 6. యమునత్తొరవశ్యుడు.
7. ప్రతి.

సీ. రంగ[1]నాయికరూపు [2]ప్రాగ్దిశాంబరదర్ప
ణాంతర ప్రతిబింబ మయ్యె ననఁగ,
ప్రాగ్వధూమణి గురుప్రభుఁ గాంచి కేలోన్మొడ్పఁ
గదలెడి ముద్దుటుంగర మనంగ,
కర్మసాక్షి వివాహకర్మంబునకు సాక్షి
పొసఁగఁ బంచిన [3]యుషర్బుధుఁ డనంగ,
లగ్నవేళఁ గృశావలగ్నకు [4]గళలగ్న
[5]ముగఁ గట్ట నిశి పట్టు బొట్టనంగ,
మోహతాపంబు దీఱ సముద్రుఁ డార్య
మండనున [6]కన్ను నమృతంపు ఖండ మనఁగ,
ఎదురుచుక్కలగమి కొక్క యెదురుచుక్క
పగిది నవ్వేగుఁజుక్క చూపట్టె నపుడు. 61

మ. గురుచక్రంబులు సంతసింప ద్విజసూక్తుల్ సొంపు వాటింప శ్రీ
హరినామస్మరణంబు నింప వరహంసామోదమున్ బెంపఁ ద
స్కర జారప్రభలున్ గృశింపఁ దమమున్ గంపింప నవ్వేళ వా
విరిఁ గాలజ్ఞవచోధ్వనుల్ మొరసె వేవేగన్ ద్రిభంగిక్రియన్. 62

క. చటులమదభృత్తమఃకరి
ఘటపటుకర కంపి[7]తాష్టకాష్ఠావిటప
స్ఫుటదభ్రతరుక్షరదు
త్కటసుమవర్గంబు పోల్కిఁ దారలు [8]రాలెన్. 63

ఉ. రోదసి కంధకార మద[9]రోచులు జాఱె; ఘనోదయాంభక్కై
శ్యాదర తారకాకుసుమసంతతి రాలె; మధు[10]వ్రతాంజనా
మోదిత [11]కైరవాక్షులును మూఁతవడెన్; స్తనచక్రవాక సం
పాదిత [12]హైమఘర్మకణపంక్తులు నింకె [13]నిశావియోగతన్. 64

---

1. నాయక. 2. ప్రాగ్విశాంబర. 3. పుష ర్బుడుఁడనంగ. 4. దరగళ.
5. ముగట్ట. 6. రన్నునన్నృతంబు. 7. తాష్టికాష్ఠా. 8. వ్రాలెన్.
9. యోచులు. 10. వ్రతం. 11. కైరవాక్షములు. 12, హేమ.
13. నిశినియోగర్త.

ఉ. వారుణితోఁ బ్రదోషమున వర్తిలఁ జూచి కలంగి పద్మినుల్
కూరిమి పత్రనేత్రములు గూర్చి వగన్ నిదురింప మెల్లనే
కైరవశాత్రవుం డుదయకాలమునందు సహస్రహస్తముల్
దూర్చి మేలుకొల్పుగతిఁ దోయజముల్ వికసించె నయ్యెడన్. 65

గీ. పవ్వళింపుచుఁ బుక్కటఁ బట్టి తమ్మి
కొమ్మ లెల్లెడఁ గస్తూరిగుళిక లుమిసి
రనఁగ నిందిందిరములెల్ల నబ్జగృహము
లుచ్చి వెడలె నినాదంబు పిచ్చలింప. 66

మ. అపరాద్రిం బడి పోవువేళ భవదీయాంఘ్ర్యబ్జముల్ చూడలే;
దపరాధం బది; ప్రోవుమా; యని సహస్రాంశుండు నయ్యామునా
ర్యపదాంభోరుహ వందనార్హ్యకర విన్యాసంబు గావించెనో
యిపు డంచున్ జను లెంచఁ దోఁచె నపు డయ్యింద్రాశ నుష్ణాంశువుల్.

సీ. వాస[1]వాశాగృహ ద్వారతోరణపంక్తి
మధ్యకీలితమైన మణి యనంగ,
ముని దేవతలు యజ్ఞమున నగ్ని [2]వేల్చిన
మున్సవనంబుల ముద్ద యనఁగ,
[3]బ్రహ్మాండ మనుశక్తిఁ పై దాఁచి తొలిచట్టు
తలమున [4]నిక్కించుతల యనంగ,
భూదేవి మెచ్చి యామునదేవిముంగర
మునకు [5]నూడిద దెచ్చుముత్య మనఁగ,

వాణి శర్వాణి హరిరాణి వాస[6]వాని
పూని యామునగురుని కల్యాణమునకు
నార్తి చేఁ బట్టినట్టి కుంభార్తి యనఁగ,
వసువు లర్థింప నల[7]విభావసుఁడు పొడిచె. 68

1. వాణా. 2 దేల్చిన. 3. బహాండ. 4. నింగించు.
5, నూడిది, 6, వాణి. 7, విభావనుఢు,

సీ. ఆర్తి నమోనమో యామునాయ సుయాము
నాయ నమోనమో యనుచు శుకము,
లలరి నమోనమో యామునాయ సుయాము
నాయ నమోనమో యనుచు నళులు,
ప్రతి నమో యామున పాదాబ్జ రేణుభిః
పావకాత్మనె యని బర్హికులము,
వెస విదితాఖిలవేద్యాయ గురవే [1]సు
విదితాత్మనే యని విహగ[2]తతులు,

[3]కదిసి కలహంసలెల్ల కేకారవముల
సు[4]ప్రభాతము వినిపింప సూరివిభుఁడు
[5]హరిరో హరి యని మేల్కాంచి యాత్మగురునిఁ
గాంచి సేవించియున్న నక్కాంచియందు. 69

వ. వరదగురుచంద్రుఁడు ప్రసన్నవదనారవిందుండై యానంద కందళిత హృదయంబున మందహాసచంద్రికాసందోహాలకేందిందిరవిలాసవదనారవింద యగు నయ్యిందీవరాక్షి నకందర్పసుందరవిగ్రహున కందంబు పొందుపడ నమూల్యంబైన కల్యాణంబు సాకల్యంబుగాఁ జేయం దలంచి జాయమానకటాక్షం బించుకంత ప్రసరింపఁ బరిచారక చకోరాక్షులం గాంచి కాంచీపురం బంచితంబుగ నలంకరింపం జేసిన నది యాబద్ధతోరణమణిగణంబై రత్నాకరంబును, అభిరచితరంగవల్లీ మతల్లికంబై కల్పవృక్షంబును, అధిష్ఠితశాతకుంభమయ పూర్ణకుంభ విజృంభమాణంబై వైకుంఠద్వారంబును, అలంకృతవీథీసౌధావరోధంబై ద్వారకాపురంబును, అఖండతరపటహకాహళభేరీమృదంగవాద్య నినాదంబై స్వర్గలోకంబును, అధీతమంత్రపన్నసంపన్నంబై బదరీనారాయణంబును, అమోఘకళాచిత్రితకుడ్యంబై రతీదేవిసదనంబును, అమూల్యకల్యాణసాకల్యంబై కల్యాణగోత్రంబును అకలంకశుక

1. తి. 2. పతులు 3. కదసి.
4. ప్రభాతముగ. 5. హరిరోహరి.

కూజితవిరాజితంబై భాగవతపురాణంబును, అనేకపుణ్య[1]కథానిధానంబై నైమిశారణ్యంబును, అనంతగరుడవిష్వక్సేనాది నిత్యముక్తసంయుక్తంబై పరమపదంబును బురుణించె నట్టియెడ. 70

సీ. సకలసంభ్రమములు సమకూర్చి జామాత
యేల రాఁడని వరదుఁ డెదురుచూడఁ
జారులు వచ్చి యీశ్వరసూతి యిదె [2]వచ్చి
వేగవతీతటి విడిసె ననిన
వినినయంతనె సర్వ[3]జనములతోఁ దర్లి
యెదురేఁగి సత్కార మిచ్చి వారిఁ
దోడ్కొని పురిఁ జొచ్చి తులలేని విడిదిల్లు
గుదిరించి సుతఁ బెండ్లికూఁతుఁ జేయ

జాయ నియమించి [4]యధినాందిఁ జేయఁ బంచి
వరదుఁ డన్నంత విన్నంత వరునిపనుపు
దా నొనర్ప నొనర్ప [5]హితాళులెల్లఁ
జలుపఁ బూనిరి పరిణయోత్సవపుఁబనులు. 71

సీ. వజ్రాంగి సున్నంపు వన్నె[6]పట్టెలు పెట్ట,
శతమఖమణివేణి [7]చాఁదుఁజాఁద,
అమలప్రవాళదివ్యాధర జాజల్ల,
చంద్రకాంతకపోల చాన్పి చల్ల,
పచ్చలకడియాలపడఁతి గేహము లల్క,
ముక్తసన్నిభదంత ముగ్గుఁబెట్ట,
కెంపు ముంగరబోటి [8]కెందీపముల నుంచ,
రాజీవనయన తోరణముఁగట్ట,

1. కథావధానంబై. 2. వచ్చె. 3. జనములతోఁదర్లి. 4. అదినాంది 5. వింతాళు. 6. పెట్టెలు. 7. చారు. 8. కెలిదీపములు.

తనరి మలయజగంధి గంధంబుఁ దీయ,
నరుణహస్త శుభాక్షత లాచరింప,
పొదలి [1]కప్పురబోఁడి తాంబూల మీయ,
కోకనద[2]పద నుదుటఁ గుంకుమముఁ బెట్టె. 72

క. ఇటువలెఁ జిటిపొటిచేఁతలఁ
గుటిలాలకలెల్లఁ బెండ్లి[3]కూఁతుం జేయన్,
తటుకునఁ బీఁటలపైఁ జెలి
ఘటియింపం జేసి [4]తోడుగాఁ దమరుండన్ఁ 73

ఉ. శోధన చేసి జాజులిడి సున్నము పెట్టి పసిండికుందెనన్
గోధుమరాయిఁ బెట్టి కవకొట్నముఁ బెట్టి నివాళు లిచ్చి ము
త్తైదువ లిట్లు పల్క రరయన్ దలయంటుఁడి నల్గుపెట్టుఁడీ
[5]పాథము పోయుఁడీ శుభముపాటలు పాడుఁడనంగ నంగనల్. 74

క. రేపైన లగ్న ; మిటు రా
రే పైనము లగుచుఁ ; బెట్టరే పైనలుఁగుల్ ;
రేపైన మగనిఁ గను ; నీ
రేపైన [6]నివాళు లీయరే పైదలికిన్. 75

కుముదవల్లి వివాహాలంకరణము

మ. అని కల్యాణనివేది వేదికడ రత్నాలంకృత స్వర్ణనూ
తన పీఠంబున నిల్పి నెమ్మొగమునన్ దామ్రాక్షతల్ [7]పూని చ
య్యన నీరాజనమెత్తి కప్పురపువీడ్యం బిచ్చి మించైన మే
నున మేల్నల్గులు వెట్టి రాయమకుఁ జెన్నుల్ మీఱ నారీమణుల్. 76

సీ. ఘనచంపకాంగిచేకటకగోమేధిక
కాంతి నూనియ తేట గరిమఁ దోఁప,
[8]కాంతకడాణిముక్తాహారరుచి పైఁడి
బిందెల నీరార్పుపొందుఁ జూప,

1. కప్పుకబోటి. 2. వదన. 3. కూతురు. 4. తోడగాతమరుండున్. 5. పాదము 6. నీరాళు. 7. పూలిసైయ్యన. 8. కారతకడాణి... బిందెలనకార్పు.

వలఁతి మేలైనయుచ్ఛ్వాస నిశ్శ్వాసముల్
సురఁటుల[1]గాలియై సొంపు నింప,
బాలపాణి సరోజ పంచ[2]శాఖలతీరు
కల్వరేకులచాయ గలిగి మించ,
మంగళ స్నానయోగ్య సామగ్రి మున్నె
పొందికై యున్న దిపు డేల పొమ్మనంగ
దువ్వి జవ్వాజి మవ్వంబు నివ్వటిల్లఁ
జివ్వచివ్వన శిరసంటెఁ జెలియ యొకతె. 77

ఉ. అంబుగృహోదరంబున నిశాకరకాంతవిలాసభర్మ[3]పీ
ఠంబునఁ బుష్పగంధనికటాంచిత గంధపటీర [4]చర్చితా
డంబర కేశపాశ మకుట[5]స్ఫురణన్ గుముదాక్షి యొప్పె దు
గ్ధాంబుధి దివ్యఫేనగతయై యుదయించినలక్ష్మియో యనన్. 78

ఉ. రీతిగఁ జెక్కుడోయి చెమరింప వినూతన శాతకుంభకుం
భాతివిశుద్ధతోయముల మజ్జనమార్ప నెలంత మోము జీ
మూతమగున్ శిరోజజలమున్ విభవంబు విదిల్చి చూడ శీ
తాతపరేఖఁ బోలుఁ దడియార్ప సరోజవిభాతిఁ జొప్పడున్. 79

ఉ. పైదలు లంగనామణికిఁ బైఁదడియొత్తిన చంద్రకావి సొం
పైదగు మాళి కెక్కె, కచపాశము లాని, సరోజవైరికిం
పైదగుమోము నంటె, కుముదాదరనేత్రము లూని చెక్కులన్
ప్రోదిడి యంటఁ బోదు [6]రసపూరిత మా నని యెట్టకేలకున్. 80

చ. కనకపుటంచు మించు మణికాంచికయై నడు మానఁజాలు క్రిం
దౌనరిన యంచుమించులు [7]పదోచితభూషణ మియ్యఁజాలు కొం
గునఁ దగుముత్యముల్ సరసకుట్మలహారము లూఁగఁజాలు వా
సన తనులేపనం బొసఁగఁజాలు దుకూలముఁ దాల్చి రింతికిన్. 81

1. గారియై. 2. శాటల. 3. పీఠంబున.
4. చేర్చితా. 5. స్ఫురర్ణ. 6. కసపూర్వకమా.
7. పదోచిన.

సీ. సేవింపఁ జెలివేణి శైవాలలత నొంపఁ
బదనెత్తి షోడివెఁబో ముదిత యొకతె;
కొమ్మధమ్మిల్లంబు తుమ్మెదగమిఁ జిమ్మఁ
గమ్మసంపఁగిచేరుఁ బ్రమ్మె నొకతె;
శంపాంగిముంగురుల్ గుంపు చీఁకటిఁ ద్రుంప
నర్కేందుబింబంబు లలఁదె నొకతె;
ముదిత[1]పాపట మిన్నుముట్ట వాటవుఁజుక్క
చేరు ఘటించె నెచ్చెలి యొకర్తె;

బాలకై శిక శతమఖనీలరుచులు
కలకలన నవ్వ [2]మరకతఖండయుక్త
మహితదూర్వాంకురములు నేమమునఁ దుఱిమె
రంగ[3]నాయిక ప్రాణసైరంధ్రి యొకతె. 82

ఉ. జంకెనవాఁడిచూపు లనుసాయకముల్ బొమవిల్లు [4]మోమనే
పంకజమున్ ధరించి యరిబారి జయించి పవల్ రుచించి లో
[5]లంకెలు వేసి చంద్రునికళంకు గ్రహించుగతిన్ దలోదరుల్
బింకము మీఱ ఫాలమునఁ బెట్టిరి కస్తురిబొట్టు బోటికిన్. 83

శా. శ్రీమద్యామున దేశికేంద్రు పదరాజీవాప్త కైంకర్య భ
వ్యామోదాంచిత సౌఖ్యయుక్తవరసామ్రాజ్యంబు పూజ్యంబుగా
నేమంబై ఫలియింప దీవనిడి యా శ్రీపుత్రుఁ డంపించు కా
వో మచ్చో యన [6]నోర్తు దానలఁదె నా యోషాత్ములన్ గాటుకల్. 84

చ. కవగొని రాజహంస లెదఁ గల్గువివాదము మాని నిత్యవై
భవరుచి సుప్రసన్నగుణ బంధురభావములన్ సమప్రభన్
బ్రవిమలమూర్తులై గగనమధ్య నవశ్రుతులందు నిల్చుకై
తవమునఁ గన్య లల్దిరి ముదంబునఁ గుండలముల్ విలాసికిన్. 85

1. పాపేట. 2. దుకరత. 3. నాయకి. 4. మోము.
5. బంకెలు. 6. నెంతున్నలదే.

క. సంగతిఁ బంచామృతములు
పొంగుచు రసవితతిఁ గూర్చి పుటమిడి యజుఁడా
బంగరుసిగ్గుల [1]గుళికఁ బ
రంగించె ననంగ ముంగరము నిడి రతివల్. 86

ఉ. కస్తురి దానిపై సురభి క్రమ్మఁజే కుంకుమ మీఁద గంధ మ
మ్మస్తకమందు [2]నత్తరువు మైని జవాది కదంబ మంతలన్
సిస్తుగఁ గూర్చి ముక్తరజ[3]సిక్తముఃఁ జేసి సుగంధగంధముల్
నిస్తులచంపకాంగు లలనెమ్మె నెలంత కలంది రందఱున్. 87

సీ. తా ఘనంబని నెమ్మిఁ దగి యోర్తు మెరయించి
ఘనపుష్పములఁ బెంచెఁ గాంతకొప్పు;
తాఁ గొండయని యోర్తు దనరి[4]యభ్రవికీర్ణ
తారముక్తాహారతతులు వైచె;
తా నభ్రమని యోర్తు దగి నీలమణిమయ
హేమకాంచిక మధ్యసీమఁ దాల్చె;
తానె మించని యోర్తు [5]దవిలించి చంద్రిక
వన్నె కంచుక మొక్కవసతిఁ దొడిగె;

తానె పెన్నిధి నని యోర్తు దలఁపరాని
పదవి కోటికెఁ బడగెత్తుపతక మలఁదె;
తానె పుష్పమ నని యోర్తు తావి నెరపి
పొలఁతి [6]చెవులను బల్లెరుఁబూలు చేర్చె. 88

శా. శ్యామారత్నము లంఘ్రిభూష లిడి గజ్జల్ మంజు మంజీరముల్
ప్రేమన్ సందిటఁ [7]బొందుఁబెట్టి చెలువల్ చేకట్లు ముంజేతులన్
సేమం బేర్పడఁ గట్టి యట్టిచెలినిస్ సేవింపఁ దోఁచెన్ జగ
ద్రామున్ రామునిఁ బెండ్లియాడ సిరిమీఱన్ నిల్చు సీతాకృతిన్. 89

1. గుళిగెబరంగిచిర. 2. నరువు. 3. శిస్తము. 4. విభ్రవికీర్ణదార.
5. దవిరించి. 6. చవులనుపల్లెరబూలు. 7. బొందె.

సీ. ఈ యంచయానకు నా యీశ్వరుఁడె మామ
యెందఱు చింతింప నిముడఁబోదు;
ఈసారవాణికి నాసిరంగమె యత్త
యెందఱు వాదింప నెనయఁబోదు;
ఈయందకత్తెకు నాయాత్మజుఁడె భర్త
యెందఱు పైకొన్న నెసఁగఁబోదు;
ఈబలాహకవేణి కాబాంధవమె హెచ్చు
ఎందఱు ఘనులైన నెలమిఁ గొనదు;

అనుచుఁ జెలులెల్ల బాలిక నభినుతించి
వాళివాళని [1]పాడి నివాళు లొసఁగి
యిట్లు గైసేసి సుముహూర్త మెదురుచూడ
నచట సౌకర్యములు సేసి రాప్తజనులు. 90

యామున వివాహాలంకరణము

ఉ. [2]ఊహాలు పెంచి తత్పరిణయోత్సవవై భవనాంది నాందిపు
ణ్యాహము దేవతావహము లాగమసూక్తముగా రచించి సం
దేహముఁ దీర్పఁ గాంత లరుదెంచి [3]నమజ్జనుఁ గాంచి యెంచి దా
[4]సోహము, మజ్జనంబు గొనఁ జూడుఁ డనన్ వడి వచ్చినంతటన్. 91

మ. నెఱి బంగారపుఁ [5]బీటఁ బెట్టి తెఱవల్ [6]నీరాజనం బిచ్చి పె
న్నెఱులన్ బేర్చి [7]జవాజిఁ జేర్చి విరినూనెల్ మార్చి యూరార్చి ముం
గురులన్ [8]దీర్చి కరంబు దార్చి నలుదిక్కుల్ గూర్చి తట్టట్టటన్
శిరసంటెం దరలాక్షి యోర్తు [9]చెయివాసిన్ నెచ్చెలుల్ మెచ్చఁగన్.

సీ. ఈ పుండరీకాక్షు నెనసి దాస్యముచేయఁ
దగిన మంగళ [10]దేవతవుగదమ్మ;
ఈ దేశికేంద్రుని యిష్టకైంకర్యముల్
నవరింప [11]శచిబోటియవు గదమ్మ;

1. పాది 2. యూహాలు. 3. నమంజను. 4. నోహము.
5. జేట. 6 నీరాంజనం. 7. టువాజి. 8. దీత
9 చైవాశిన్. 10. దేవతయు. 11. యీబోటి.

ఈ నవ్యసర్వజ్ఞు మే నంటి సుఖవృద్ధిఁ
గలిగించు సర్వమంగళ గదమ్మ ;
ఈ దివ్య చతురాస్యు నెదిరించి మాటల
నేటించు పలుకులనిధి గదమ్మ ;
ఇట్టి ద్విజరాజు తెలివిలోఁ బట్టియున్న
సుప్రసన్నాత్మగదవమ్మ, చోద్య మమ్మ ;
యనుచు రసగుంభనోక్తుల నతివ లతని
నలుఁగుపెట్టిరి తలయంటి నాతిఁ బొగడి. 93

ఉ. ముజ్జగముల్ నుతించెడి యమోఘమణిప్రభఁ దొల్కు పాదుకల్
[1]గొజ్జఁగపూవులం దుడిచి కోమలి మున్నిడి ప్రొద్దువోయె నో
[2]సజ్జనవంద్య, లెమ్మనినఁ జాన యొకర్తు కరంబుఁ బట్టి తా
[3]మజ్జనశాతకుంభ మణి[4]మండప మున్నతిఁ జేర్చెఁ జేర్చినన్. 94

చ. నిడుదకురుల్ కరాబ్జముల నేర్పున దువ్వుచుఁ జిక్కుఁ బాపి పు
ప్పొడి మృగనాభి కప్పురముఁ బోసిన గంధపుఁ బంకిలంబు లోఁ
దొడరిన ప్రేమచేతఁ దలఁ దోమి విదిల్చి [5]తెమల్చి జాళువా
[6]కడవల [7]నీరమార్చి జలకం బిటు దీర్చి రహీనసుందరుల్. 95

చ. [8]ఉవిద యొకర్తు మేని తడి యొత్తి దుకూలము నీ ననంతవై
భవరుచి నల్ది యీశ్వరునిపట్టి ప్రసన్నముఖంబుతో సుధా
ర్ణవకరుణాత్ముఁడై వెడలె స్నానగృహంబు మహార్ణవోదరో
ద్భవుఁ డగుచంద్రుమాడ్కి ముఖపట్టికఁ గస్తురిబొట్టు మించఁగన్. 96

ఉ. వచ్చినయామునేయునకు వామవిలోచన లార్తి యార్తిచే
నిచ్చిరి సప్తసంయము లహీనకృపాతిశయాంతరంగులై
మెచ్చి ప్రదీపరూపముల మేలు మహాభిమతంబులెల్ల మా
మచ్చికచే లభించు శుభమస్తని దీవనచేయు కైవడిన్. 97

1. గొజ్జన. 2. సజ్జనంద్య. 3. మజ్జక్షత.
4. మంటశ. 5. జమల్మి. 6. కడువ.
7. నీరు. 8. యువిద.

మ. అలకట్టాణి సుపాణి యొంట్లు శ్రుతులం దానెచ్చెలుల్ [1]దాల్చినన్
చెలువై [2]యొప్పె సిరంగమాంబరుచి లక్ష్మీ భూమినీళాదికాం
తలకున్ లేదు పరిగ్రహింపు మని యాద్యంతంబులున్ యామునే
యులకుం దెల్పఁగ వీనులందు గురుకావ్యల్ చేరు చందంబునన్. 98

చ. ఖచరశిలోచ్చయంబు మదిఁ గల్గిన కర్కశమెల్లఁ దీఱఁ దా
నచలమతిన్ దపించి మృదువై తనయంత ననంతవైభవ
ప్రచురతర ద్వయోదర నిబంధనమౌ మణిమేఖలాకృతిన్
రుచిగొనెనో యనంగ మొలనూలు ధరించి రసూనకామినుల్. 99

ఉ. హార [3]మురస్సరోవర విహారము మారవికారభారసం
హారము హారసారతరహారము సద్ఘనసారపూరనీ
హారము క్రూరదోషపరిహారము సారసతారకాత్మనీ
హారము వైచె నొక్కతె వయారము లూర నయారె యయ్యెడన్.

క. 'అక్షీణవిలక్షణగణ
రక్షణరక్షో' యనంగ రాజీవాక్షుల్
లక్షణకర[4]రక్షణకర
[5]దక్షిణకరకంకణంబు దాల్చి రతసిక్తిన్. 101

ఉ. బంగరుముంగరల్ గదలఁ బాటలపాటలగంధు లందమై
ముంగలఁ దొంగలింప నభమున్ శుభమున్ వినరాని వాద్యముల్
కంగున నింగినిం బెనఁగఁగా వగఁగా నగ వంకురింప శ్రీ
రంగనిసంగతిన్ జని తిరంబయి వేల్చెఁ ద్రయీవ్రతంబులన్. 102

యామున వైవాహిక కాశీయాత్ర

క. వేదవ్రతములు వేలిచి
[6]వేదిక నాందీ ప్రవేశ విబుధుల మహిమల్
వేదోక్త[7]యుక్తిఁ బరిణయ
వేదులు ప్రేరేపఁ గాశి వెడలెన్ గురుఁడున్. 103

1. వాల్చినన్. 2. యొప్పు. 3. పురస్సరోదర. 4. రక్షణ.
5. దక్షిణ 6. వేదక. 7. యుక్త.

ఉ. చెక్కులఁ గజ్జలంబు, వలచే విశిరిన్ గుడికేలఁ గోల పే
రక్కున నొక్కబన్నసర మాదలఁ బైఁడికుళాయి యంతపై
బొక్కసమైనమూట యిరుపొంతలఁ గాంతలు హెచ్చరింప సొం
పెక్కుచుఁ గాశియాత్రకని యేఁగె విరక్తియు రక్తియుం దగన్. 104

ఉ. ఈవగఁ బోవఁగాఁ జలువ లీపఁగ వీవఁగఁ దావి నెచ్చెలుల్
చేవగ వావి గంద[1]వాడి చిల్కఁగ మెల్కువ మొల్కగానముల్
వావిరిఁ బాడ [2]బాడబుల వధ్రువశబ్దము [3]లబ్దమంద సం
భావన సల్పి నిల్పఁగల బావమఱందు లరుందురో యనన్. 105

సీ. తామసవేంద్రంబు ధవళోర్ధ్వపుండ్రంబు,
పుల్లలోఁగొనుచట్టు పిల్లజుట్టు,
తాకట్లుపెట్టు ముత్తపుఁ గుట్లు చౌకట్లు,
వన్నెపుత్తడివాటు వల్లెవాటు,
ప్రజ్ఞానమేతంబు యజ్ఞోపవీతంబు,
ప్రభనాభిసరసి కారంజి ముంజి,
కనకప్రకృష్టంబు గాథవై శిష్ట్యంబు,
సత్తుగాఁ గేల నక్షత్రమాల,

దివ్యదక్షిణకరపాత్ర తీర్థపాత్ర
[4]మెఱయ బిరబిర వామనస్ఫురణఁ దనర
నరుణ చరణాంబుజములు చిందాడుచుండ
నొక్కవటువైన శ్రీవైష్ణవుండు వచ్చి. 106

ఉ. హెచ్చుగఁ బీఁటఁ బెట్టి వసియింపని వేఁడుకొనం గళాసముల్
బుచ్చుక [5]కాశిపట్టునకుఁ బోవుట నిక్కము సేసి నీకు మే
మిచ్చెడి మచ్చెకంటిని గ్రహింపనివానివలెన్ బళారె యా
త్రేచ్ఛఁ జనన్ బనేమి, ఫల మేమి? కనంబడె నీ ప్రభావముల్. 107

1. విడి. 2. బాడబబువధ్రుర. 3. లబ్దతుంద
4. నొరయ. 5. గాడి.

చ. అని చిఱునవ్వు నవ్వి సహజాత్మల కిట్టి విరక్తిపుట్టె [1]నా
తన మని యామునేయుని పదాబ్జములన్ స్వకరాబ్జయుగ్మముం
జొనిపి విశుద్ధతోయముల శుద్ధియొనర్చినఁ జూడ నొప్పెఁ దా
మును వనజాసనుండు హరిముద్దుపదంబులు వెల్చుతీరునన్. 108

ఉ. అబ్జనిభాస్య [2]మాఁగురు శుభాంఘ్రులఁ జేర్చి నమస్కరించి మా
యబ్జకళాంగి నిత్తుము యథార్థము రమ్మని చెయ్యిఁ బట్ట న
య్యబ్జకరంబులన్ మఱఁది నక్కునఁ గ్రుచ్చి గృహంబుఁ జొచ్చె; న
య్యబ్జజుఁ డేమిచేసెఁ [3]బురుపాబ్జులకుం దెగరాని కూరుముల్. 109

క. అబ్దములు శతము సత మను
శబ్దము లబ్దంబు ముట్ట జయపెట్టు నెడన్
శాబ్దికులు మెచ్చ నీశ్వరుఁ
డాబ్దిక మొనరించి యున్నయవసరమందున్. 110

ఉ. ఊరడిలంగనేల; సుముహూర్తము డగ్గఱె; యామునేయ మం
దారముఁ దెత్తు మంచు సుమనంబుల బంగరుపళ్లెరంబు ల
వ్వారిగఁ బట్టి యందు శుభవస్తువు లుంకువఁ బెట్టి మైదువల్
సారసవైరిఁ గూడఁజను చంద్రికలో యన ముందుఁ [4]బోవఁగన్. 111

ఉ. రోహిణితోడఁ జంద్రుఁ డవరోధసమూహము గొల్వ వచ్చె సం
దేహము లేదనన్ వరదదేశికుఁ డంగనఁ గూడి నెచ్చెలుల్
బాహువు లియ్య నియ్యకొని భద్రకరీంద్రము నెక్కి వచ్చె వై
వాహిక గోష్ఠితోడఁ దను వందిజనంబు గణింప నింపునన్. 112

క. వచ్చి కరి డిగ్గి యచ్చటి
ముచ్చటలన్ దీర్చి లగ్నముం [5]జేరువయై
వచ్చెఁ దడ వేల, చనవలె
నచ్చటి కని వరదుఁ డరిది నానతి యిచ్చెన్. 113

1. నోతన. 2. ముంకుర. 3. బురుపాబ్జులకున్.
4. లోవగన్. 5. జేరువలై.

వివాహ వేదికకడకు యామునుని రాక

చ. ఒకచెలి పాదుకల్ దుడిచి యుంచిన వేఱొకబాల కేలు కే
లికిఁ దగ నీయ నీయకొని లేచి గురుం డమదప్రకాశకై
శికమునఁ గేలుఁ జేర్చి చిఱుచీఁకటులో యని నవ్వ [1]నవ్వు చం
ద్రిక వెలిఁ గప్పి దర్పణమురీతిఁ గనంబడె నాతికైశ్యముల్. 114

సీ. గగనమధ్య యొకర్తు కైవార మొనరించెఁ
గమలమిత్రామోద కరము లెత్తి,
భర్మ[2]దేహ యొకర్తు పాదుకల్ దొడిగించెఁ
బద్మరాగవిలాసపదము లొత్తి,
ఉత్పలాక్షి యొకర్త యునుడాయి సవరించె
ఘనసుప్రసన్నాస్యమును జెమర్చి,
ఘనసారగంధి యొక్కతె ఛత్ర మర్పించెఁ
జిఱునీరు గల[3]నెల చెక్కు లంటి

హంసగతు లిట్లు మానసాభ్యంతరములఁ
[4]బ్రమద మివురొత్తఁ గైంకర్యపదవి హత్తి
నెయ్య మొనరింప నయ్యామునేయుఁ డపుడు
పరగ వేంచేసె వేదికాభవనమునకు. 115

శా. అంభోజోద్భవుమోములో యనఁగఁ జెల్వై యొప్పెఁ జాతుర్ముఖో
జ్జృంభోద్దీపితమై త్రయీమయమునై శృంగారమై దివ్యసం
రంభాడంబరమై [5]రసజ్ఞచతురప్రాబల్యమై భావుకా
రంభాలంకృతమైన వేదికకుఁ జేరన్ వచ్చినంతన్ జెలుల్. 116

చ. మదనునివంటి యల్లుఁ డసమాన కళానిధివంటి మామ య
మ్ముదిత రతీసతీసదృశ ముద్దియ కుద్ది యతండు గావునన్
వదనము [6]మామరూపు చెలువం బత నల్లునిరూపు చూచుఁ బో
మదవతి యంచుఁ బోయి గరిమన్ గని రమ్మహిళావరోధముల్. 117

1, నవ్విచంద్రిక తెలిదప్పి. 2. దేవి. 3. నేల...లంటి 4. ప్రముద. 5. సజ్ఞ.
6. మారు...వంచిత.

క. కని యభ్యంతరములు గడ
చని యభ్యంతరము లేదు సన్నిహితంబై
చనుదెంచె లగ్న మిపు డీ
వనితను బ్రార్థింప నెవరివశమని తమలోన్. 118

సీ. హంసయాన మనస్సు కగుగతిఁ దెల్పవే,
బిసకాండభుజ నాదుదెసకు రాదు;
చిల్కలకొల్కి తోఁచినయంత పల్కవే,
నన్ను బింబాధరి నమ్మఁబోదు;
యలికులవేణి సొంపులు పుట్ట నాడవే,
చంపకగంధి నాసైఁగఁ గొనదు;
చంద్రమానన సుప్రసన్నంబుఁ జేయవే,
యబ్జాక్షి, నాముఖంబైనఁ గనదు;

మెఱుఁగుఁబోఁడి [1]కుచింప నీమేలుఁ జూపు,
మేచకాలక నామేలు మెచ్చ దిచ్చ;
ననుచు నన్యోన్యవార్తల నతివలెల్ల
రంగనాయిక బగికిఁ జేరంగ నరిగి. 119

చ. చని కొనగోర ముంగురులు చక్కఁగ దువ్వి, కపోల పత్రికల్
వెనుకకు నొత్తి, గేదఁగులు వేనలి [2]దూరిచి, చుక్కచేరు సొం
పునఁ గుదిరించి, హారములు పొంకముగా నిడి, పైఁటఁ జెక్కి, మో
మునఁ దిలకంబు దిద్ది, విడెముల్ మడిచిచ్చి, వచించి రచ్చెలుల్. 120

సీ. రూపసంపదకు మారుఁడు మానసాంభోజ
విజ్ఞానగతుఁడు దైవజ్ఞమూర్తి
పగలులేని ప్రసన్నభావుండు కవిసంఘ
వినుత తేజుఁడు త్రయీవిగ్రహుండు

1. రచింప, 2 దూరి.

[1]హస్త్రాబ్జపూర్ణ రేఖాంకుఁడు కరుణావి
భూతి సర్వజ్ఞుండు పుణ్యజనుఁడు
కలిమి[2]పొల్తికి దాన కర్ణావనుఁ డనంత
విద్యాసహోధ్యాయి విభుఁడు నీకుఁ

గొమ్మ కొనసాఁగి చిగురొత్తి కోర్కెలతలు
కలిత యామున కల్పవృక్షమునఁ గూడె ;
ఇపుడు ముగ్ధవుగాన నీ కింతసిగ్గు ;
ముందరను మీరు మీరెపో మురియువారు. 121

క. తలఁపునఁ గలిగిన ఘనుఁ డా
తలఁపునఁ గలిగిన ఘనుండు [3]దగ్గరె నిపు డీ
వలరంగ విభునిఁ గనుఁగొను
మల రంగవిభుండు నిక్కమగు నీ విభుఁడుర్. 122

క. కమలధర వేణి వీవుర్
కమలాకరనాభుఁ డతఁడు కమలవు నీవుర్
కమలాక్షుఁ డతఁడు సుహృదయ
కమలము లవి దంపతుల[4]కుఁ గలపలు కేలా. 123

క. శ్రీకరములు నీ రేజవ
శీకరములు తాపశమన శీకరములు కా
ర్యాకరములు సత్కృతచా
మీకరములు మీకరములు మీ కఱ లేలా. 124

క. మీవదనము లబ్జములగు ;
మీవపువులు కాంచనములు ; మీయంఘ్రులు నా
తావిప్రవాళము లగు ; మీ
భావములు దయాప్రసాదభావము లబలా. 125

1, హస్తాన్న. 2. పొలతికి. 3. దగ్గర. 3, కో.

చ. అని చెలులెల్ల బల్మిఁ గొని యక్కునఁ గ్రుచ్చి కరంబు లిచ్చి చి
వ్వన ఘనవేదికాభవనవాటికిఁ దోకొని వచ్చినంత గో
బ్బునఁ బువుఁబోండ్లు కొంద ఱటఁ బొంకముగాఁ బసపూనియున్న శో
భనవసనంబు నిండు తెరఁ బట్టఁ దగెర్ మొగుఁ లొడ్డుకై వడిర్. 126

క. మాబాలామణి సదృశం
బొబాలామణి యటంచు సరసి ముదముతో
[1]నాబాలవృద్ధ మందఱు
నాబాల నుతించి కాంచు నవసరమందుర్. 127

కుముదవల్లీ యామునుల వివాహము

క. మధు[2]లిప్తైకశిక లెన్నఁగ
మధురాధర పాత్ర మనుప ; మధుజిన్ని భుఁడై
మధువును పాద్యం బొనరిచి
మధు[3]పర్క మొసంగె వరదమణి గురుమణికిర్. 128

ఆ. పాద్య మిచ్చి మెట్టుఁ[4]బ్రాల పుటిక దెచ్చి
మెట్టి చాల పుటికె మెట్టి చాల
బలకరంబు లనుచు జిలకర బెల్లంబు
దార గూర్పఁ గన్య ధారపోసె. 129

క. వరదుఁడు కన్యాదానం
బరయంగాఁ జేయ యామునార్యుఁడు [5]దనరెన్
జిఱునగవు మొగము నొందఁగ
గురుజనములు హితులు నై జగురుజన మలరర్. 130

ఉ. లగ్నమునన్ నభోంచితవలగ్నమునర్ దగు నింతికిర్ దయా
లగ్నమునర్ గురుం డతివిలక్షణు లౌననఁ గట్టె మోహని
ర్మగ్నమునన్ గళంబునను మంగళమంగళసూత్ర [6]మార్యు లు
ద్విగ్నరవంబులర్ మెడకు వేసిన మారుని [7]యల్లె త్రాడనర్. 131

1. నాబాలావృద్ధులం. 2. విత్తైకశిక. 3. పర్గ. 4. పాలపుటికెలు.
5. దనరర్. 6. మార్యవి. 7. వల్లెతా.

క. అత్తఱి [1]బిత్తరు లెత్తిరి
ముత్తెపుఁబళ్లెముల ముత్తెములు మొత్తముగా
నెత్తి కనుసైఁగఁ జేసినఁ
దత్తరమునఁ బోసికొనిరి తమిఁ దలఁబ్రాలుల్. 132

క. తెఱవలు గలతెరఁ దీసినఁ
దెర[2]దీసిన బిసరుహంబు తెఱఁగున [3]నోఱపై
తెఱవమొగ [4]మమరఁ గని యా
గురుమణి [5]యానందవార్ధిఁ గొని తేలాడెన్. 133

క. కమలేక్షణములు చెలిపద
కమలములు స్పృశించి యూరుగమి నూఁదుక మ
ధ్యముఁ బట్టి యూరుఁ బ్రాఁకుచుఁ
గమలానన మనుసరించి కడఁ దల కెక్కెన్. 134

క. తలకెక్కి తలఁగ నేరక
తలఁపునఁ గలమేలు దీర్పఁ దలఁపడి చూపుల్
తలఁపు లోకటవుచు మెల్లనె
తల దిగి మోమున వసింపఁ దాఁ జెలితోడన్. 135

క. మణిసింహాసనమున గురు
మణి దా[6]వసియింప గగనమణిరుచు లలరన్
మణిభూషణముల భార్యా
మణి మేఘముచెంత మెఱుపు మనుగతి నుండెన్. 136

శా. బ్రహ్మోపాసనఁ జేయుమార్గమున లో భావించి వైశ్వానర
బ్రహ్మోపాసనఁ జేసి నిల్పి జగదుత్పత్తిస్థితుల్ చెందు [7]జీ
వాంహోవ్రాతము వేల్చురీతి నలస్వాహానాద [8]మంత్రాహుతుల్
బ్రహ్మంబై వెలుఁగొంద వేల్చెను పరబ్రహ్మంబు తానే యనన్.

1. చిత్తరిలెత్తరి. 2. దీసి. 3. నోరపై.
4. మమరె. 5. యాదవార్ధి. 6. వసింప.
7. జీవాంహోమ్మను. 8. మంత్రాహుతుల్.

మ బుధు లాశీర్వచనంబుఁ జేయ, బహుకర్పూరార్తు [1]లర్పింప, మా
గధు లంతంత నుతింప, మాతృపితృవర్గం బాత్మ మోదింపఁ, దో
యధిగంభీరము నింప, బంధువుల కాహ్లాదంబు రెట్టింప నా
ర్యధరాదేవవిభుండు సొంపలరె; నయ్యాళీజనం బంతటన్. 138

ఉ. ఆశయమెల్లఁ దా నమృతమై తగు వృత్తి రసప్రదంబు మై
వాసన చల్వలీను గుణవర్గ మమేయ [2]మనంత సంపదా
వాసుఖంబు గల్గు ఘనవైభవ మందిన [3]రాజుకేలు కేల్
మోసినలేమ మించదె సమున్నతిఁ గాంచదె యంచు నెంచుచున్.

ఉ. చందనమంది నల్గిడవె [4]చల్వజవాజి తపంబు కప్పూరం
బందవె తెల్పు సౌరభము నల్పను పుష్పరసంబు చాలు నా
నందము మాకుఁ దేకు సుమనంబు లనంగ వినోదలీలతో
నిందుముఖుల్ నలుంగిడుదు రిష్టముగా [5]నుదయప్రదోషముల్. 140

సీ. కాంచనాంగి యొకర్తు చంచరీకశిరోజఁ
గని నీవు నెఱిగొప్పుఁ బెనుపవమ్మ,
ఘనవేణియోర్తు దా ఘనసారసుకపోలఁ
బ్రార్థించి ఛత్రంబుఁ బట్టవమ్మ,
[6]తనుబిసభుజ యోర్తు ధార్తరాష్ట్రవిహారిఁ
గని నీవు పాదుక లునుపవమ్మ,
శుభ్రాంశుముఖ యోర్తు శుచికంజనేత్రితో
నీ వీఁకఁ జామరల్ వీవవమ్మ,

అనుచు నేర్పరులైన వా రన్నిపనుల
కందఱి నమర్చి శేషహోమాంతమైన
మహముఁ గావించి యమ్మహామహు నుతించి
మించుఁబోణులు పాన్పు గావించి రంత. 141

1. లర్పింపు. 2. దునంత. 3. రాజ.
4. దల్వ. 5. నుదయా. 6. తనభిస.

ఉ. పచ్చలకోళ్లు కెంపలరు పట్టెపుమంచము [1]వంచి జాళువా
పచ్చడ మందుపైఁ బరిచి పద్మదళంబులు చల్లి యొత్తు కే
లిచ్చి మహానుభావ, తడ వే మన, కుప్పడపంచుదోవతుల్
కుచ్చులు [2]జీర వచ్చి యటఁ గోమలితో వసియింప నయ్యెడన్. 142

చ. పరమదనాగకేసరి, శుభాస్పద [3]పాణికి లక్షణప్రభా
కరమద నాగకేసరసుగంధఫలంబు లొసంగి పొంగి శ్రీ
కరసహకారచారుపరి[4]కల్పము లౌ నమృతప్రసాద సుం
దరఫలదాన మిమ్మ యవధానముగా నని పల్కి వెండియున్. 143

చ. ద్వయమనురాజరాజఫలదా, ఫలదానము సేయఁ జయ్యనన్
ద్వయమనురాజరాజ[5]సుఖదమ్ము శుభమ్ము నిజమ్ము సుమ్ము నా
నయవచనమ్ము నమ్ము గురునాయక, నాయక మన్న దంపతీ
ద్వయముల కిచ్చ నిచ్చె ఫలదానము [6]లంత హిరణ్యదానముల్. 144

చ. సరసత నాగవల్లిరససంయుతకాంతి వహించు కొమ్మ మేల్
తరమగు నాగవల్లికదళంబులు సౌఖ్యవిలాసపత్యశీ
లరుచుల నాగవల్లిగనులక్షణవంతుని కేలి కిచ్చి బి
త్తరముగ రంభ చెక్కిలిని దాఁకు సుమీ యని నవ్వెఁ జివ్వనన్. 145

చ. ఒకఘనసారవల్లి సరసోన్నతిపూగము లొత్తి సౌరభ
ప్రకటశుచిప్రసాదకరపద్మతలంబునఁ జేర్చి చూడుమీ
సకలరసప్రసన్నమనఁ జక్కన వచ్చి విలాసి యొత్తు దాఁ
బకపక నవ్వె [7]శుభ్రరదపంక్తికి రక్తిమ దోఁచు నేఁడనన్. 146

మ. పులినశ్రోణి యొకర్తె ప్రీతి సుగుణాంభోరాశి సేవించి శై
వలినీవేణు లొసంగు సర్వరస భవ్యంబైన తాంబూల మ
ర్మిలిఁ గైకొమ్మని [8]వేఁడుకొన్న నొక తర్పింపంగ నంగీకృతో
జ్జ్వలుఁడై చెక్కుచెమర్పఁజేసె సురసజ్జప్రజ్ఞ వాటింపుచున్. 147

1. పంచి. 2. జేర. 3. పాణికే.
4. కల్పముతా. 5. సుఖదమ్ము. 6. లంతి.
7. శుభ్రశ. 8. వేఁడుకొన్న.

ఉ. దర్శివలెన్ గపోలలలితం బతిదీధితు లొప్ప రూపసం
దర్శనకాంక్ష నెమ్మదుల దట్టముగాఁగ సువాసినుల్ తను
స్పర్శలఁ బైపయిం బడుచుఁ [1]శాడుచు నారతు లీయ దేవతా
దర్శన మాచరింప వసుధామరుఁ డేఁగె మనోనురాగతన్. 148

యామున దంపతుల దేవతాదర్శనయాత్ర

సీ. నాగారిపై నొప్పు నాగశయను రీతి
నాగేంద్రమును నెక్కి నయము దనరి
వైష్ణవీవైష్ణవవైభవం బరుదెంచి
తనదుదాసీదాస దాస్య మరసి
[2]బ్రాహ్మణీబ్రాహ్మణ ప్రాభవంబు రుచించి
[3]మాగధీమాగధమహిమఁ గాంచి
[4]గాయనీగాయనగానంబు లాలించి
[5]నర్తకీనర్తకనటనఁ గాంచి
చటులభేరీమృదంగ నిస్సాణతూర్య
నినదములు బోరుకొన యాము నేయుఁ డపుడు
గాంచెఁ గాంచనశైల శిఖాగ్రమునకు
నూపురంబగు దేవేశుగోపురంబు. 149

క. అక్కరణి నక్కరీంద్రం
బక్కరిగిరిచక్కి డిగ్గి యక్కఅచేఁ దా
నక్కరిరాడ్ధామనికర
మక్కరమునఁ బట్టె విబుధు లభినుతిచేయన్. 150

క. దొడ్డకులంబున కొడ్డగు
బిడ్డని కడు జిడ్డుకడలి [6]బిడ్డ నుతింపన్
బొడ్డున మణి కలిగినదొర
బిడ్డని గేహంబుఁ జొచ్చి పెంపు దలిర్పన్. 151

1. ఖాడుచా, 2. బ్రాహ్మణి. 3. మాగధి. 4 గాయన 5. నర్తనర్తన. 6. బడ్డ.

సీ. మెఱుఁగుజీమూతంబు మెఱపుఁదీగె వహించు
 [1]కరణి పెరుందేవి గలుగువాని,
సత్యవ్రత[2]క్షేత్ర జలజభాస్కర పుణ్య
 కోటివిమానంబుఁ గొన్నవాని,
ఘనమైనయాగంబు గావింపఁగా నావి
 రించికి సాక్షాత్కరించువాని,
[3]ఒప్పైనసుపరిమళోల్లాసవాసితా
 [4]ధరపల్లవంబుచేఁ దనరువాని.
సరస సౌందర్య సౌశీల్య సౌకుమార్య
కలితగాంభీర్యధైర్యముల్ గలుగువాని,
అఖిలదైవములకు దైవమైనవాని,
దేవరాజును గాంచె భూదేవరాజు. 152

వ. కని పునఃపునఃప్రణామంబు లాచరించి పుణ్యకోటివిమానంబగు పుణ్యకోటివిమానం బసమానంబని సేవించి, యనంతరం బనంత గరుడ విష్వక్సేనాది నిత్యముక్తుల కనంతంబుగా వందనం బాచరించి, భగవత్ప్రసాదలబ్ధుండై వేదికాభవనం బతిజవంబునం బ్రవేశించి, [5]యత్తమామల నుత్తమాంగ సాష్టాంగనమస్కారంబుల సత్కరించి, సకలవస్తు సంపత్పరిపూర్ణంబైనభోజనంబు లొనరించి, భూజనంబులచే నీరాజనంబు లంగీకరించి, నూత్నవస్త్రాభరణంబులు నరణంబులుం గొని సవధరించి, యమూల్యకల్యాణ కల్యంబైన గృహప్రవేశనిమిత్తంబునం దరలి వైవాహికగేహోపకంఠంబునం గంబుకంఠు లకుంఠితకుడ్యప్రదేశంబుల నుండి [6]ధగద్ధగితముక్తాకుసుమంబుల [7]సేసలు చల్లఁ జల్లని వట్టివేళ్లపందిళ్ల నీడల నల్లన నల్లన నడతెంచి కాంచిపురంబు డించి యంచితంబగుసంతోషం బినుమడింప సమస్తబంధుమిత్ర దాసదాసీజన పరివృతుండై యామునార్యుండు ప్రయాణంబునకు సహాయంబయినదని చతురంతయానం బారోహించి, హిత పురోహిత సహితంబుగా

1. కరుణ. 2. క్షేత్ర. 3. యొప్పైనవాపరిమ. 4. ధవ.
5. యత్తమామలకు.ఉత్త. 6. ధగధ్యగితము క్తకుశుమంబుల. 7. శాసట్లు.

యామున దంపతుల గృహప్రవేశ యాత్ర

వేగవతీప్రవాహం బాఁగ వేగంబుగా దాఁటి వట కుటజ [1]జంబూ జంబీర నింబ నికురంబ కదంబ వంగ లుంగ లవంగ మాతులుంగ తాల హింతాల నారికేళ దేవతాళ తక్కోల పలాశ బిల్వ బదరీ [2]కపిత్థాశ్వత్థ కోవిదార నారద ఖర్జూర శారద కురువింద చంపక క్రముక [3]మల్లికావల్లికా మతల్లికా ప్రముఖ విటప సంకులంబును, సింహ [4]శార్దూల గండభేరుండ గజ గవయ ఖడ్గ శరభ భల్లూక వ్యాఘ్ర [5]జంబుక లులాయ మార్జాల [6]మూషికాది మృగఘోషంబును, సార కాసార కల్హార కర్పూర రసైక సైకత ప్రదేశ సంచార మదమరాళ శుక పిక చక్రవాక నీలకంఠ కుక్కుట కారండవ కాక గృధ్ర [7]ఘూకానేక విహగకూజితంబును నై యొప్పు వనదుర్గ పురవర్గంబు లనర్గళంబుగా వేగంబు గడచి కతిపయ ప్రయాణం [8]బులం జనుదెంచి వీరనారాయణస్వామి కరుణారసంబువలన వీరనారాయణ పట్టణ సమీపంబునందుఁ గావేరీ మహాప్రవాహ తటంబునం గుతూహలుండై విడిసిన. 153

చ. వనరుహకేతకీకుసుమ వాసన గప్పున నప్పళింప న
వ్వనరుహసూతి చేతి యనివారిత చాతురి మెచ్చి నెచ్చెలుల్
వనరుహగంధిఁ దోకొనుచు వచ్చి నడంచిన [9]సేద దీఱ న
వ్వనరుహ వైభవంబు నెఱవాదితనంబునఁ జూపి రయ్యెడన్. 154

సీ. ఇది కరసహకార మిది సారఘనసార
 మిది హారకాసార మేణనయన,
ఇది శీతతక్కోల మిది సాలతరుమూల
 మిది మాలతీజాల మివురుఁబోఁడి,

1. జంజా జంభీర. 2. కపిద్ధాశ్వద్ధ. 3. మల్లికదల్లికమతల్లి.
4. శార్ధూల... బేరుండ. 5. జంబూక. 6. మూషకాది.
7. ఘూకానేక, 8. బునం. 9. శాధ.

ఇది మందమకరంద మిది కుందతతిబృంద
మిది చందనపుటంద మిందువదన,
ఇది నారదక్షోర మిది భారఫలపూర
మిది తీరమందార మించుఁబోణి,
ముదిత యిది నింబనికురంబ [1]మిది కదంబ
మిది కళాపాళి కలపాళి యిది ప్రియాళి
యిది మహాశ్లాఘ్య మిది మాఘ్య మిది యనర్ఘ్య
మగుచు వర్ధిల్లు వీక్షింపవమ్మ కొమ్మ. 155

చ. కనుగొనవమ్మ హైమవతిగౌరన మర్ధశశాంకమైత్రి జీ
వన వృషభప్రకాశ మహివర్గవికాసము భూపదీరుచుల్
ఘనతర సింహకాంతి గనికాదివిహారము నిక్షుగంధ చం
దన ఘనసార భద్ర సుహానంబుల సేదలు దీఱ నెచ్చెలీ. 156

క. ఇవి గిరు లివి తరు లివి విరు
లివి లత లివి కొలఁకు[2]లనుచు నేర్పరుపఁగఁ దా
నవి విని [3]వినక పథశ్రమ
కవగొన నొకచోట [3]నిలువఁ గాంతలు తమలోన్.　157

చ. సరసిజగంధి, నేఁడు ఘనసార మసార మనన్ ఘనంబు దాఁ
గురియదె; మీననేత్రి, యిఁకఁ గోరకము [5]న్నరఁ జేయఁ గోకముల్
గఱవదె; సత్పలాధ, రిదె కైరవముల్ గని, [6]వా గదల్చినన్
గొఱుకదె కైరముల్; ముగుద, గొబ్బున వైర మదేల వీనితోఁ. 158

సీ. కేతకి యనిన నీకృష్ణపన్నగవేణి
విదలించి తా నల్చి[7]వైచునమ్మ ;
మకరంద మనిన నీమత్తేభసిభయాన
వాదించి [8]దముఁ దీసివైచు నమ్మ ;

2. విది.　2. లనుతు.　3. విచకపథ.
4. నిలుప.　5. ందర.　6. వాకల్చినన్.
7. వేసునమ్మ.　8. తము.

సారసంబనిన నీచాంపేయసుమగంధి
సానుకూలముగాను సైఁప దమ్మ ;
మాలతియనిన నీమహనీయకులజాత
తీదీపు గావింపఁ [1]దివురునమ్మ ;

[2]కెరలి మామాట వినకున్నఁ గేకి మకర
రసకులాంతము నీకెట్లు పొసఁగు నమ్మ ;
బేలగదవమ్మ యని నవ్వి బాల దువ్వి
వనవిహారంబురుచి జారి వసతిఁ జేరి. 159

చ. జనపరిపాకకర్మము రసజ్ఞులు మెచ్చ నెలంత లంత భో
జనపరిపాకకర్మము రసజ్ఞులు మెచ్చ రచించి యారగిం
పను దడవాయె లెమ్మని సమస్తపదార్థము లాత్మలో రుచిం
పని తడబాటు లేక పరిమారిన [3]సాపడి లేచి రందఱున్. 160

ఉ. ఆమెడ యామునేయు[4]పణిహారు లతిత్వర నేఁగి వీరనా
రాయణపాదసారసపరాయణమానసు లౌచు వీరనా
రాయణవాసులెల్ల విన నానతియిచ్చివ మెచ్చి వారు శ్రీ
నాయకుచేఁ బ్రసాదసుమనంబు మనంబుల నంబు లందియున్. 161

చ. పులిననితంబ శైవలనిభోజ్జ్వలకైశిక ఫేనలీనమం
జులరసకీర్తి పద్మముఖ సూర్మివళి [5]ప్రముదామృతాశయం
బుల ధవళస్వరూపమునఁ బొల్చిన పాలసముద్రమో యనన్
విలసిలి వైష్ణ[6]వాళి వెయివేల కెదుర్కొన యామునేయుఁడున్. 162

క. ఎదు రేఁగిన మాల్యాంబువు
లెదు రేఁగి ప్రసాద మనుచు నియ్యకొని మదిన్
[7]యదు రేనికరుణ మన కిఁక
నెదు రేరని [8]చెలఁగి మెనవి యిభమున కెక్కెన్. 163

1. తిమురునమ్మ　2. కెదలి.　3. సాచిడి.　4. ఫణిహారు.
5. ప్రమదా.　6. హాళివేయినెల.　7. యెదురేని.　8. చలగి.

శా. ఆర్యామోదకళాభిరామ మహిమాద్యైశ్వర్యుఁడై యాశ్వరా
చార్యుండున్ మును శ్రీకరాంకశుభ వక్షాలంకృతిన్ దేవరా
జార్యుండున్ ఘన సర్వమంగళ [1]విభూత్యాప్తిన్ సిరిన్ మించి యా
యార్యుల్ పోవ సతీపతుల్ ...ప్రభిన్నారూఢులై యేఁగుచోన్. 164

సీ. ఆర్యమిత్రులు కొంద ఱాతపత్రము లూన
[2]వరచంద్రకళలు చామరలువీవ,
మధుకరుల్ కొంద ఱిమ్మలర వృంతము లేయ
చంపకాంగులు [3]తావి పెంపుచేయ,
ఘనరసవంతు లేపున బరాబరిచేయ
మలయజగంధు లిమ్ములను విసర,
గురుకవిలక్షణాంగులు మును బొగడొంద
సౌమ్యయాసలు వెంట సన్నుతింప,

ఇటుల నఘటితఘటన సంస్ఫుటము మెఱయ,
నికటకైంకర్యసామ్రాజ్యనియతు లగుచు,
మిగుల మగవారు మగువలుఁ దగిలి కొలువ
పొంకమున యామునార్యుఁ డప్పురముఁ జొచ్చె. 165

ఉ. చొచ్చిన [4]మచ్చెకంటు లతిశుభ్రసితాభ్రశుభార్తు లార్తిచే
నిచ్చుచుఁ గ్రమ్మఱన్ దిరుగ నింపెసఁగన్ గురుకావ్య లాత్మలో
మచ్చికతోడ యామునహిమాంశుని దీవనచేసి వెంటనే
వచ్చినమాడ్కి మున్ను బుధవర్యులు గన్గొని మేలుమే లనన్. 166

సీ. ఒకకొమ్మ వికసించి [5]యుదరి పూవులుచల్ల,
నొకకొమ్మ పూఁదేనె నుచితమీయ,
నొకగంధలతిక కౌశికధూప మొసఁగంగ,
నొకగంధలతిక పుప్పొడి విదుల్ప, (?)
నొకహేమవల్లి చంపకదామ మర్పింప
... ...
... ...
నొకవిరిరెమ్మ భాషికము లంప

1. విభూత్యవ్యాప్తిన్. 2. సతిచంద్రకళ లెల్లచామరరీతి. 3. తాయి
4. మచ్చకంటు. 5. యుదుటు.

నొకమహాశాఖ ఫలజాల ముంకువీయ
నొకమహాశాఖ మకరంద మొలుకుచుండ
గంధఫల వల్లికల నూరు కల్ప మగుటఁ
గాంచి మెంచుచుఁ బురవీథిఁ గడచి నడచె. 167

మ. పురరత్నాకరుఁ డార్తిచేత యమునాంభోజాక్షు నీక్షించి దాఁ
[1]గరతోయంబులఁ బాద్య మిచ్చుతఱి విఖ్యాతమ్ము [2]గాఁ గొమ్మలున్
విరి తేనెల్ గురియించి రంఘ్రియుగళిన్ విన్యస్త[3]హస్తాబ్జలై
గురువర్యుం డెద సంతసించి పురి దిక్కున్ దిక్కులన్ జూడఁగన్. 168

సీ. ఏవీథిఁ బొడఁగన్న హేమధామకవాట
కుడ్యాగ్రములఁ బూర్ణకుంభములును ;
ఏచాయ వీక్షింప నినసమారుణములై
తోరమౌ మాణిక్య తోరణములు ;
ఏదిక్కు పొడచూడ నెనలేని సురభి[4]క
స్తురి కుంకుమాగరు ధూపములును ;
ఏచక్కి దర్శింప హిమమారుతామోద
సంచారముల నొప్పు చప్పరములు ;

ఎటు [5]కటాక్షింపఁ బటురీతిఁ జటుల [6]రటన
పటహభేరీ మృదంగ సంస్ఫుటనఘటన
మగుచు వైకుంఠధామమో యనఁగ నొప్పు
నప్పురంబెల్ల వీక్షించి యభినుతించి. 169

చ. తనమది మోదమంది నిజధామముఁ బ్రేమను డాసి సామజం
బనువుగ డిగ్గి జగ్గున శుభాస్పద శుద్ధి పదాబ్జుఁడై [7]చెలుల్
గని కదలార్తు లెత్తఁ గొని కానుక లుంకువగాంచి మున్ను ద
క్షిణ చరణంబుఁ బూన మణిగేహముఁ జేరె సతీయుతంబుగన్. 170

1. శర. 2. దా. 3. హస్తాభ్యులై. 4. కస్తూరి.
5. కటాక్షింపు. 6. నటన. 7. చెలుల్.

ఉ. ఆరవశౌరిఁ బోలి పదియాఱవనాఁటి మహంబుఁ దీర్చి కై
వారము చేసి బంధుపరివారము భూరివిభూషణాంబరో
దారధనంబు లిచ్చి చెలి దారసిలన్ బ్రణమిల్లి వారియా
శీరుదితంబు లొంది వెలసెన్ సిరి యామునసూరి ధారుణిన్. 171

చ. అని రమతో రమేశుఁ డిటు లానతి [1]యిచ్చె నసన్ మహామునుల్
విని [2]కథకుల్ నుతించి మది విస్మయమంది మ రేమి తెల్పె నా
వనజదళాక్షుఁ డాకమలవాసికి యామునసత్ప్రభావ మో
యనఘచరిత్ర, మిక్కిలి ప్రియంబునఁ దెల్పవె మాకు నీవనన్. 172

శా. అంభోజాక్ష, కృపాకటాక్ష, నరహర్యక్షా, జగద్రక్షకా,
శుంభద్రాక్షసగర్వశిక్ష, లలితక్షోణీరమాధ్యక్ష, హృ
ద్గంభీరార్ణవ దక్ష, పాండుసుతపక్షా, భక్తసంరక్షణా,
జంభారిద్రుహిణాఘమోక్ష, హితరక్షా, పక్షిరాజధ్వజా. 173

మాలిని. జలజసదృశతేజా, సాధుహృత్కల్పభూజా,
కలశజలధిభోజా, కల్పనిర్మాణబీజా,
బలసహజవిరాజా, భవ్యనాభీసరోజా,
బలయుతరఘురాజా, భర్మవల్లీమనోజా. 174

గద్య. ఇది శ్రీమద్వేదమార్గప్రతిష్ఠాపనాచార్య శ్రీశైలదేశికమహాప్రసాద లబ్ధకవితావిచిత్ర నిఖిలభాగవతమిత్ర శఠమర్షణసగోత్ర ఆపస్తంబ సూత్ర పరమపవిత్ర తిరుమల చిగుళ్లిరేవులవంశాబ్ధిచంద్ర వృద్ధానంత దేశికేంద్రపౌత్ర భరతమత్తేభకోలాహలకంఠీరవబిరుదాంక శ్రీనివాసా చార్యపుత్ర శ్రీమద్వీరరాఘవపరివ్రాజకాచార్య చరణారవిందయుగళ సమాశ్రయచరిత్ర శ్రీకాంతకృష్ణగురువరకృపాపాత్ర సరసకవి వేంకట కృష్ణమాచార్య ప్రణీతంబైన శ్రీమద్యామునవిజయవిలాసంబను మహా ప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

---

1. నిచ్చినన్మహా. 2. కథికుల్.

యామున విజయ విలాసము

చతుర్థాశ్వాసము

క. [1]శ్రీమద్ధైమవతీహృ
త్సీమామోదాభిరామ, సీతారామా,
దామోదర, బలసోదర,
క్షేమంకర మోక్షధామ, కింగృహధామా. 1

గీ. అవధరింపుము శౌనకాద్యఖిలమునులఁ
గాంచి కరములు మోడ్చి [2]యక్కథకుఁ డనియె
నారమాదేవి యవలివృత్తాంత మంతఁ
దెలియ నడిగిన శౌరి వైదేహిఁ జూచి. 2

క. వినుమా యామునచరితం
బనవరతము శుభము లొసఁగు నంగన, విద్వ
జ్జనకోలాహలు గెలిచిన
ఘనకథ వినుపింతు మధురకౌశలఫణితిన్. 3

చ. గురుకులసింహుఁడై [3]కుమతకుంజరభంజనుఁడై వసించి తాఁ
దఱచుగ శాస్త్రముల్ చదివి ద్రావిడవేదము లభ్యసించి యీ
శ్వరగురుపుత్రుఁ డిట్లు నిజవైభవముల్ శుభ మొంద మంత్రసం
స్ఫురణ వహించి మించి సుర[4]భూసురకోటి నుతింపఁ బెంపునన్. 4

---

1. శ్రీమద్వైమవతీ. 2. యొక్కధికు. 4. కుమత. 4. భాసుర.

సీ. హరి [1]మహాబిలసీమ నలమి డాఁగకయున్న,
ఘనులు బొబ్బలువెట్టఁ [2]గడఁగకున్న,
పరమహంసలు వెల్లవాఱి [3]తిరుగకున్న,
[4]అచలముల్ చలియింప కమరియున్న,
వెస నీలకంఠాళి విసముఁ ద్రావకయున్న,
అబ్జంబు [5]లప్పుల నణఁగకున్న,
వాణి చింతలఁ దలవాకిటఁ బడకున్న,
అహిరాజు పాతాళ మానకున్న,

లలితయామున భోగావలగ్నదాన
కైశ్య రుచి గతి కటి ధైర్య ఘనవిభూతి
గాన శుచి వక్త్ర కీర్తి[6]సువాణులకును
చదువు[7]నూఁగారులకును [8]దీటొదవునొక్కొ 5

క. అతనికి నతఁడే ప్రతియగు
నితరులు జత యనఁగఁ దగునె యీశ్వర లోకే
శ తురాషాట్కమలేశుల
జతలో నొకఁడైన నతనిసరి రా రహహా. 6

సీ. పరవాదిమదభిత్ప్రభావంబు భావంబు,
గురుతరశీలసంకులము కులము,
కమనీయశంపానికాయంబు కాయంబు,
ద్రవిడవేదార్థ [9]ప్రదాత తాత,
చరణాశ్రితానందజనకుండు జనకుండు,
తరుణాంగయువతీమతల్లి తల్లి,
తతబుధస్తుతపరంధామంబు ధామంబు,
దారిద్ర్యజిత[10]మహోదార దార,

1. మహాబల. 2. గడక. 3. తిరుగకయున్న. 4. చలముల్.
5. లుప్పుల 6. సుదాణు. 7. నోగారు. 8. దీపొదవు.
9. ప్రధాత, 10. మహోధారధార.

భూరిలక్ష్మీప్రసాదనూపురము పురము,
వాదవిద్యావిభేదగీర్వాణి వాణి,
సకలసంపత్సమేత విశ్రాంతి శాంతి,
గలిగి విలసిల్లి లోకవిఖ్యాతిఁ గాంచె. 7

భాష్యగురు నొద్ద యామునుని భాషాభ్యాసము

క. అంత ననంతామ్నాయా
ద్యంతర్ముఖ యోగలక్షణాంత సువిద్యా
స్వాంతుఁ డన నొప్పె బాహ్యా
భ్యంతర విజ్ఞానపూర్ణుఁడై యొకనాఁడున్. 8

ఉ. భాష్యముఁ జూడఁ దల్చి నిజపట్టణమం దొకచో నసంఖ్యమా
శిష్యులు గొల్వ నల్వలరి చెల్వనుగూడి సదానుకూలతన్
భాష్యముఁ జెప్పుచున్ బరమ భాగవతుల్ నుతిచేయ నొప్పునా
భాష్యుని గేహసీమకు శుభంబున నేఁగి మహానురాగుఁడై. 9

సీ. ఊర్ధ్వపుండ్ర [1]ప్రసన్నౌషధీశాసన్న
ముఖమునఁ దిలకంబు ముద్దులూర ;
సరసిజపత్ర విస్తారాంచితప్రలో
చనముల మేల్ సులోచనము లమర ;
శంపాలతాహ్లాద చారువక్షస్థలా
శ్రయములై బ్రహ్మసూత్రములు మెఱయ,
అతులప్రవాళ హస్తాంజలి పుటసీమ
సరసమై భాష్యకోశంబు దనర,
కటిని గన్నేరు [2]పూఁజాయకావి [3]వెలయ
నుత్తరీయంబు ధరియించి యుదుటు మించి
శిష్యులను గాంచి భాష్యంబు చెప్పుచున్న
భాష్యగురుఁ జేరి యామున బాలకుండు. 10

1. ప్రసన్మోషధీశా. 2. జాచాయ. 3. వెలయు.

ఉ. వందన మాచరించి [1]నిలువంబడి సన్నుతిసేసి ముందఱన్
బొందుగఁ గూరుచుండి వడిఁ బుస్తకముల్ గొని యొక్కసంచికన్
కెందలిరాకుఁ గేలిగొను కేల [2]సమర్చి పురావలోకనం
బందుటఁబోలి దాఁ జదువ నాయన దెల్పెడి[3]వేళ నప్పురిన్. 11

కోలాహలుని (ఆక్కియాళ్వాను) వృత్తాంతము

మ. చతురాస్యుండు త్రయీతనుండు ఘనుఁడున్ సర్వజ్ఞుఁడున్ ధన్యుఁడున్
శతమన్యుండు గుణాకరుండు కవియున్ సౌమ్యుండు సాముద్రికుం
డతిశాంతుండు గురుండు పండితుఁడు ఛాయాపుత్రుఁ డం చెంచ న
ద్భుతుఁడై భూసురుఁ [4]డొక్కఁ డుండు సిరులన్ భోగానురాగంబులన్.

సీ. అతనికి శతమన్యుఁ డాహి[5]తాగ్నులఁ బ్రోవ,
చతురాస్యుఁ డాగమప్రతతిఁ గావ,
[6]సర్వజ్ఞుఁడు విభూతి సంరక్షణము సేయ,
కర్మంబు మిత్రుండు గాచి తిరుగ,
గురుఁడు మేధాశక్తి కొనసాఁగఁ బోషింప,
ఘనుఁడు దానగుణంబుఁ బెనుపుచుండ,
శ్రీశుండు గుప్తార్థజీవనంబులు నింప,
సౌమ్యుండు గ్రిహమైత్రి [7]సవదరింప,
రాజు తనపక్షమునఁ బర్వరాజి నడప,
సకలవిబుధ ప్రసాదానుసారగతుల
నఖిలకర్మంబు బంగారమై ఫలింప
నలరుఁ గోలాహలుండు కోలాహలమున. 13

చ. అతఁడు సమస్తదేశములయందుఁ జరించి విరించినైన వా
క్చతురతచే జయింప బహుశాస్త్రబలంబున మించి [8]యెచ్చటన్
వెతకిన నీడు లేక యవివేకమునన్ ధరణీసురాళిచేఁ
గొతుకక పన్ను లందు నిది [9]గూడును గూడ దటంచు నెంచకన్. 14

1. చెలువంబది. 2. సమర్చి. 3. వెళ్ల. 4. డొక్కరుండు. 5. తాజ్ఞలు. 6. సర్వజ్ఞ విభూతి. 7. సావరింప. 8. యచ్చటన్. 9. గూడదు.

ఉ. ఇంటికి రూక [1]వేదవిదునింటికి [2]నడ్డుగ ; వైద్యుఁ [3]జౌలమున్
గంటముఁ బట్ట మాడ ; కవిఁ గాంచిన నిష్కము, శాస్త్రవేత్తచే
[4]మొంటెలకొద్ది మాళ్లుఁ గొని మూటలు మూటలు గట్టి యర్థముల్
వెంటలుగాఁగ వేసి పృథివీశపురోహితుఁడై రహించుచున్. 15

సీ. గంటముఁ బట్టి [5]లేకరుల వ్రాయగనీఁడు ;
కావ్యశిక్షలు చేయఁ గానలేఁడు ;
అమరంబు [6]లలిఁ జూచు టమరంగనీయఁడు ;
సాముద్రికం బెన్న సాఁగనీఁడు ;
కవులను గ్రంథంబుఁ గల్పింపనీయఁడు ;
శాస్త్రంబు లేభూమిఁ జదువనీఁడు ;
భాష్యప్రవచనంబుఁ బరగంగనీయఁడు ;
మీమాంస [7]గోష్ఠులు మృగ్య మహహ !
సకలవిద్యలు ధరణిపై సమయఁజేసి
విద్యలన్నియుఁ దా నేర్చి విఱ్ఱవీఁగి,
నవరసంబులఁ గలఁచి మానవుల [8]గెలిచి
యతఁడు దక్షిణనాయకుం డనఁగఁ దనరె. 16

చ. ఒకఁడు శుకుండు సారణుఁడు [9]నొక్కఁడు నొక్కఁడు కాలకౌశికుం
డొకఁడు యముండు కాలయముఁ డొక్కఁడు నొక్కఁడు తక్షకుండు కీ
చకుఁ డొకఁ డొక్కకాలకవచాదులు కొంద అనంగ నొప్పు హ
స్తకులను బెంచి వర్తనలు దాఁగొను వర్తన మాలి విప్రులన్. 17

సీ. కుంతలరాజ్యంబు కుటిలవృత్తి వహింపఁ,
గాశ్మీరదేశంబు గప్పువడగ,
మంజులలాటసీమయుఁ గళంకము పర్వ,
బాహ్లీకరుచి భిన్నభావ మంద,

1. లేద. 2. నడ్డుక. 3. చవలము. 4. మొంటెల.
5. వేఖరులు. 6. లవి. 7. గోష్టులు. 8. గెలచి.
9. యొక్కఁడు.

అంగభూమి నయం బనంగమై కృశియింప,
        వత్సమండలి మాఱువన్నెఁ జెంద,
మధ్యరాష్ట్రము నొందుమహిమ సన్నంబుగా,
        కాంచి[1]మించు నడుమఁ గ్రాఁగి పొగుల,
కలుషగతి కష్టదిక్కరుల్ కలవరింప
నఖిల[2]భూభాగములఁ దానయై మదించి
యతులనవఘుంటసురతాని యనెడి బిరుదు
యానమై యొప్ప నాక్కయాళ్వాను [3]చెలఁగె. 18

చ. అతఁ డిటు సర్వదేశములయందు ధరాసురకోటి కెప్పుడున్
వెత లొనరించి కట్నములు విత్తము లందుటఁ జూచి బ్రాహ్మణుల్
మతి చెడి మున్నుగల్గిన సమస్తపదార్థము లిచ్చి నొచ్చి త్రై
స్మృతు లితిహాసశాస్త్రములు మృగ్యము చేసి విరాళి నొందుచున్. 19

ఉ. మాళ్లు [4]వరాలు గట్నములు మంచివి [5]దెమ్మని ముమ్మరంబునన్
[6]ద్రుళ్లుచుఁ జీటిఁ బంచుఁ బతితుం డనువారు, పరార్థచింతనం
గ్రుళ్లుచు వీని కాయు వది కొంచెము గాదనువారు ; వీనితో
[7]నోళ్లు మెదల్పలేము మననో మిఁక నే మనువారు కొందఱున్. 20

క. కట్నంబు లెందుఁగల వే
పట్నంబుల [8]మెచ్చి యిచ్చు ప్రభువులు తే రీ
రాట్నముల మనకు నేగతిఁ
పుట్నంబులకైన దుడ్డు పుట్టద యహహా. 21

ఉ. ముంచెను విద్యలెల్ల హఠమో శఠమో ; కఠినాత్ముఁడై చలం
బుంచి చరించు టేమి ? శతమో వ్రతమో ; వెతఁబెట్టి మమ్ములన్
బొంచి [9]నలంచు రాజుబలమో చలమో యలదైవ మింతలో
ముంచునో లేదొ ; బంధుజనమున్ గనమున్ ధన[11]మియ్య వీనికిన్. 22

1. మించుటనడును. 2. భూములయై. 3. జలగె. 4 పరాలు.
5. దమ్మని 6. దృళ్లుచు. 7. నోళ్ల. 8. దొచ్చి.
9. నళించు. 10. మయ్యె.

క. ఇత్తఱి దిగ్విజయముఁ గొని
[1]యెత్తఱి సరిలేక చదువు లెత్తరియై దా
[2]రిత్త వసియింప మన కిఁకఁ
జిత్తరుబొమ్మలనుబోలి చిత్తము లదరెన్. 23

ఉ. గంటము లంటి గెంటి భటకంటక మంటెఁ దిసంగ నోటితో
వంటక మింట నొంట దెటువంటితఱిన్ కటు లొంటినొంటి దాఁ
గంటికిఁ గూరుకంట దడుగంటెఁ గుటుంబము తొంటివృత్తులున్
గుంటువడెన్ మనంబు దరికొంటలు గొంటరి గొంటువోవలెన్. 24

చ. పనివడి వాఁడు చోళజనపాలుబలంబున విప్రకోటి జీ
వనముల నెల్లఁ గొల్లగొనె ; వైదికరాక్షసుఁ డేమిచెప్ప ; నీ
యనద జయింపలేక మనకందఱకున్ వలపోఁత లయ్యె హా ;
యని యవనీసురుల్ వివశులై మొఱవెట్టఁగ దైవికంబుగన్. 25

మ. ఒకనాఁ డాప్తజనంబు బంధువులు భృత్యుల్ గొల్వఁ గొల్వుండి కీ
చకనక్షత్రకులైనహస్తకుల నోజం బిల్చి వీక్షించి త
క్కక కోలాహలుఁ డెల్లవర్తనలు జోకన్ దెస్తిరా యన్న సే
వకు లాత్మన్ బరికించి కేల్ మొగిచి శేవన్ బల్కి [3]రయ్యాక్కితోన్.

సీ. కోసల పాంచాల కొంకణ కాశ్మీర
        కాంభోజ నేపాళ గౌళ చోళ
[4]భోట వరాట కర్ణాట కాంగ కళింగ
        మలయాళ బాహ్లిక మత్స్య వత్స
మాగధ సౌరాష్ట్ర మధ్యరాష్ట్ర మరాట
        బంగాళ కుంతల పాండ్య లాట
గాంధార కేకయ కాశి కురుక్షేత్ర
        కోనసీమ యవంతి కొండవీడు

1. యత్తరి. 2. రిత్తగవసింప. 3. రయ్యల్కతోన్. 4. నాడవనాట.

మధుర పెనుగొండ మఱి తొండమండములఁ
బరఁగు వర్తనలెల్ల నేర్పడఁగ వచ్చె
నేఁడు మనయూర నేఁప్రొద్దు నిలిచియున్న
భాష్యగురుఁ డివ్వలే దని పలుక నులికి. 27

మ. అదిరా, యెన్నఁడు లేనిమాట యతఁడై యంపించెఁడా మీరు పో
యదలిం చిమ్మనరా భయంబు విడి లేదంచున్ మిమ్మున్ బం[1]చెనా
యిది నాపత్రము గాం[2]చెనా కనక సాహిత్యంబునన్ మిం[3]చెనా
తుది నేమంచు వచించెఁ దెల్పుమని రంతుల్ సేసి రోషాత్ముఁడై. 28

కోలాహలుఁడు భాష్యగురునకుఁ జీటి వ్రాయుట

క. వర్తన మివ్వనివాఁ డిల
వర్తించుట లరుదు ; బిరుదు వక్కాణింపన్,
వర్తన మా నిటు దిరుగదు
వర్తనమిదె యనుచు బిరుదు వ్రాసెన్ జీటిన్. 29

ఉ. శ్రీయజనాది కర్మపరిశీలనుఁడన్ వరశాంభవీ [4]వర
శ్రీయుతుఁడన్ వృషాళివవిరించిసమానుఁడ వేదశాస్త్ర వాక్
ప్రాయతుఁడన్ మహాద్వయిత పాలకుఁడన్ పరవాదిభేదనో
పాయుఁడ రాజపూజితుఁడఁ బత్రవదాన్యుఁడ లోకమాన్యుఁడన్. 30

ఉ. శాసనమంచు నెంచి బలశాసనసన్నిభుఁ డిట్లు వ్రాసి మ
చ్ఛాసన మబ్జగర్భకరశాసనమంచు విధించి యోగదీ
క్షాసననాము నొక్కనిఁ బ్రసన్నతఁ జీరి వచించి నీవు నీ
శాసన మిచ్చి భాష్యగురుసన్నిధిఁ గట్నముఁ దెమ్ము పొమ్మనన్. 31

ఉ. క్రుళ్లిన [5]కచ్చడంబు తలగుడ్డ పటచ్చరమైనకూసమున్
తెల్లనిరల్లకంబు మసిదీడినచల్లడ మూఁడుకాళ్లు మై
నల్లినజంద్రెమున్ మొగమునందుఁ ద్రిపుండ్రము మిట్టపండ్లు బైల్
వెల్లినగుడ్లు దోఁపఁ గుడివేత్రము పత్రముఁ బూని వాఁడటన్. 32

1, 2, 3. చిరా. 4. వక. 5. కచ్చురంబు.

చ. [1]బుడిబుడి నిల్లువెళ్లి బలుబొబ్బలు పెట్టుచు భీకరాకృతిన్
కడలి గడంచు బాడబునికై వడి దక్షుకుజాడ గాలుఁడై
[2]యడరెడి మాడ్కి రే దొడరినట్టిపిశాచముభంగి యొప్పఁగా
విడివడి తన్ జడుల్ పొగడ వేడుక నప్పుర వీథి నేఁగుచున్. 33

క. అక్కడనక్కడ నతని
ల్లెక్కడ మాలెక్కరొక్క మే నొక్కింతన్
గ్రక్కింతు ననుచు మిక్కిలి
వెక్కసములు పుక్కిలించి వెదకుచు నొకచోన్. 34

ఉ. జాజు ప్రవాళవల్లికలచాడ్పునఁ దీడినపంచతీనెలన్
రాజతహార[3]హారిరుచి రాగిలుసున్నపుఁబట్టెలన్ మణి
భ్రాజితచూతపల్లవశుభారుణతోరణకాంతి ముక్తవ
త్తేజితరంగ[4]వల్లికల దీధితు లిచ్చెడి ముగ్గు లొప్పఁగన్. 35

ఉ. వైఖరిమీఱుభాష్యగురు వాసములోపలి కేఁగి యార్యమా
శేఖరు లిష్ట[5]గోష్ఠిఁ దగుసీమకుఁ బోయి నమస్కరించి త
ల్లేఖ యొసంగి శీఘ్రము మీఁకతె మ్మిఁకఁగట్నముఁ దెమ్ము నేఁడు ; మా
రోఖది నీవెఱుంగ వని రోసపుమాటలు పల్కి నిల్చినన్. 36

ఉ. [6]పత్రముఁ గాంచి భాష్యగురు[7]భావజుఁ డాత్మఁ గలంగి క్రుంగి ని
ష్కత్రయమైనకట్న మగుఁ గావున నెత్తఁగఁ గల్గు దానికే
మాత్రము చేతలే దతఁడు మత్తుఁడు వీఁడు దురాత్ముఁ డివ్వరన్
ధాత్రి వసింపఁ గూడదు గదా యని ఖిన్నతఁ బొంది యుండఁగన్.

సీ. నాగాంతకుఁడు ఘోరనాగంబుఁ గొనుభాతి,
మృగముఁ దాఁ గైకొన్న మెకముభాతి,
[8]మూషికంబును నాఖుభుకు లభించిన జాడ,
లావుకఁ గని డేగ లాగుకరణి,

1. జడిజడి. 2. యొదరెడి. 3. హార. 4. వలికెల.
5. గోష్ఠితకుశిమకు. 6. వ్రతము. 7. భారజు. 8. మూషకంబును.

కరిఁ గటాక్షించి కేసరి దూఁకుచందాన,
    అనలంబు తృణముఁ [1]గొన్నట్టితీరు,
గరళంబు శంభుఁడు కబళించువిధమున,
    రాజుఁ జూచి గ్రహించురాహుగతిని,

మీన మతివేగ [2]లకుముకిపూనుచాయ,
బింబఫల మల్క [3]రాచిల్క పెరుకు సంజ్ఞ,
చతురగతి దోఁప యామునాచార్యవరుఁడు
భాష్యగురుచేతిపత్రిక బలిమిఁ దిగిచె. 38

చ. తివిచి వచించి కాంచి తలద్రిప్పి హసించి తృణీకరించి గ
ర్గవఁ [4]దొవరొప్ప భాష్యగురునాయక వీఁడెవఁ? డెవ్వఁ డంపెఁ దా
జవమునఁ బత్రమిచ్చి? గడుసై [5]పలుకూఁతలుగూసి గోసముం
గవగొని కట్న మి మ్మనెడికారణ మేమి? యెఱుంగఁబల్కవే. 39

భాష్యగురుఁడు కోలాహలుని యాగడములను యామునునకుఁ జెప్పుట

ఉ. నా విని భాష్యదేశికుఁడు నమ్రముఖాంబురుహంబుతోడ స
ర్వా[6]వయవంబులందుఁ బులకాంకురముల్ గనుపింప వేఁడినె
త్తావినిడూర్పు [7]పుచ్చుచు వితాకుఁడునై వరయామునాఖ్యభూ
దేవముఖారవింద [8]మతిదీనతఁ గన్గొని గద్గదధ్వనిన్. 40

ఉ. ఏమని తెల్పఁ జోళవిపులేశు పురోహితుఁ డల్పవిద్యచేఁ
దామసుఁడై వసించి వసుధామరకోటి జయించి వర్తనల్
నేమముచేసి పుచ్చుకొను నేతను వాద మొనర్చి గెల్చునో
యామునదేశికేంద్ర, కుపితాత్ముండు వానివివేక మెన్నఁగన్. 41

సీ. సిరిగల్లువారి మేల్ చెఱిచి యప్పుల ముంచు,
    బహురత్ననిధులను భంగపఱచు,
ఇలఁ[9]జేవగలయత్తరుల జీడపట్టించు,
    దినము[10]గడచువారి దెసలఁ బెట్టు,

1. గొన్నటులతీరు. 2. లకముక. 3. రాజిల్క బెరుగుసౌజ్ఞ.
4. తొర. 5. సదుకూతలుగూసె. 6. వయంబులందు.
7. విచ్చుచు. 8. తిమదీనత. 9. చావ.
10. గడిచెటి.

మును సదాగతిగల్గు ఘనుల మూలకు వైచు,
    గురు మాధుకరులను దిరుగఁజేయు,
చాలజీవన మబ్బు సరసుల సుడిఁబెట్టు,
    రుచి శుక్లవృత్తులరూప మణఁచు,

ఉన్నసమవర్తులకుఁ దానె యుగ్రుఁ డగుచు
సౌమ్యగురుమిత్ర కవిరాజసంఖ్యఁ గలఁచు
వర్తనము లంది యాక్కి యాళ్వా ననంగ
నీపురంబునఁ జేయుఁ దాఁ గాపురంబు. 42

క. [1]గంటములపన్న గొనుటది
ఘంటాపథ మనుచు నీలకంఠాశ్రితుఁడై
ఘంటా[2]ఘోషముగా భువి
గంటము లవి [3]విలిచి మాళ్లు కట్నము లందున్. 43

చ. స్థితులకు వేరువిత్తు కలసేవ్యులకున్ విసపాలవిత్తు సం
శ్రితులకుఁ గంటిలో[4]నెరసు శిష్టులకున్ దలమోపరంబు సు
వ్రతులకుఁ గాలిముల్లు కవివర్యులకున్ గడిలోనియీఁగ పం
డితులకుఁ గాలకూటము వినీతుల కాతతినుప్పలంబగున్. 44

ఉ. రాజకరావలంబన[5]విరాజిబుధవ్రజపూజ్యమిత్రవి
భ్రాజితతేజముం గలిగి రాజసమున్ బహుతామసంబు సా
మాజికమై ప్రదోషముల మాఱొకను [6]నూరకె మిన్నుముట్టు ని
ర్వ్యాజముగా ధనార్జనపరాయణుఁడై పరచక్రముల్ గొనున్. 45

చ. బెదరిన వెంటనంటి భయపెట్టినరీతి మనున్ జయించి సం
పదల [7]నపాహరిం చిపుడు పంచె ధనాతురుఁ డౌచు దుష్టుఁ డా
చదు వదియేల వానిసరసత్వములేల వివేక మేల దు
ర్మద మదియేల లేనిగరిమంబు లిఁకేల పొకాలిపోవుతన్. 46

1. ఘంటము. 2. మోషము. 3. విలచి. 4. నెరుసు.
5. విరాజితబుధప్రజపూజమిత్ర. 6. యూ. 7. నపాహ్నరించి.

చ. అన విని భాష్యదేశికుని యాననముం గని యామునేయుఁ డి
ట్లనియె మహామహుండ వయి యాయథమాధముఁడైన వానికిన్
మన మిటు కట్న మంపు టభిమానము హీనముసుమ్ము మేదినిన్
[1]ఘనముగ వేదశాస్త్రములు గల్గినవారికి దైన్య మేటికిన్. 47

ఉ. మాయికి లోఁగరాదు కనుమా వినుమా యనుమాన మేల యా
మ్నాయవిహీనుఁ డేమి సమమా శమమా దమమా యిదేమి ప
ద్మాయతనేత్ర, శాస్త్రబలమా చలమా ఫలమా గ్రహింప మీ
మాయెడ వానిదేమి భయమా నయమా జయ మాత్మఁదల్పుమా.

యామునుఁడు కోలాహలునిదూతను దూషించుట

చ. అని గురువర్యుఁ డూఱడిల నాడి వడిం జెడనాడు దూతనుం
గని [2]కనలూని పల్కె మొనగానివలెన్ గొనగాలి నూని తె
మ్మని పద రేవు దాఁచనిడుమానిసికిన్ బిగిలేదు కాదు నీ
కనులకుఁ గ్రొవ్వుదట్టె మముఁ గానవుగా నవుగా లులాయమా. 49

సీ. కాలకూటవిషాగ్నిఁ గాలకూటవిషాగ్నిఁ
బొసఁగించి పుటమిడు విసపువిత్తు,
భానుకృశానుకృశానురేత సమేత
ధూమయోనిస్ఫూర్తిఁ దొడరుదుంప,
రుద్రరసావేశ దుద్రరసావేశ
భూతసంఘము కేలఁ బూనుగుదియ,
లయకాలకరనటల్లయకాలకరవాల
హతి రేచుధూళిచే నమరుబొమ్మ,

కాలిచిక్కిన మొద్దు నీకష్టతనువు ;
చూడ నాశ్చర్య మార నీజాడ లరయ ;
నిన్నుఁ బంపినవాఁ డెంత నీ వికెంత ;
కట్న మదియేడ మేమేడ కలుగు టేడ ? 50

1. ఘనమున. 2. కనలూని.

మ. తనుమాలిన్యముఁ జంచలత్వమును రంధ్రాన్వేషమున్ దీర్ఘదు
ర్గుణముల్ భూమిసురాశనంబు సుమనోద్రోహంబుఁ బైఁగాలు పె
ట్టిన దో రేఁచుపరాగమున్ గలిగి పీడింపంగఁ జండాలుఁడం
చనవచ్చున్ నిను విప్రు లేయెడల డాయన్ రాదురా దుర్మతీ ! 51

ఉ. చీటికిమాటికిన్ బుధులచీటికిపాటికి దాడిపెట్టి దాఁ
జీటి లిఖింపఁగా నుదుటిచీటి యజుం డట చించెనో యనన్
నేఁటికిఁ జెల్లివచ్చె నిఁక నేటికిఁ బొమ్మని యామునేయుఁ డా
చీటిఁ దటాలనఁ జించి యొక చీటి లిఖించె నిజప్రభావమున్. 52

యామునేయుఁడు కోలాహలునకు బదులుచీటి పంపుట

సీ. మహిత శ్రీమద్వేదమార్గ ప్రతిష్ఠాప
నాచార్యబిరుదుచే నలరువాఁడ ;
శ్రీవైష్ణవ శ్రీవిశిష్టసిద్ధాంతోభ
యాగమాంతప్రజ్ఞ నమరువాఁడ ;
సారసోదరహంస శఠమర్షణసగోత్ర
సురుచిరాపస్తంబ సూత్రకులుఁడ ;
ఈశ్వరభట్టేశ హితపౌత్రనాథార్య
పుత్రేశ్వరతనూజ పుంగవుండ ;

చండపాషండషండ వేదండతండ
ఖండనోద్దండ సింహాంశమండనుండ ;
సర్వతంత్ర స్వతంత్ర సంస్థానవిజయ
యామునేయాభిధాన దివ్యాత్మయశుఁడ. 53

క. అని బిరుదులేఖ లేఖా
భినుతస్థితిఁ దా లిఖించి భీకర దీక్షా
సనుఁ బిల్చి నిన్నుఁ బనిచిన
యనఘున కీలిఖిత మొసఁగుమని చే నిడినన్. 54

1. సారథోదర.

ఉ. మాగురుమేటిచీటి యిటు మ్రగ్గుట లే; దిది యేమొ; నేఁటికిన్
మాగురుఁ డంబుజోదరుఁడు మాగురునిన్ దయలేక చూచిరో;
యేగతిఁ గొంచుఁబోదు నిది; యేగతి వర్తన లబ్బు; విప్రులున్
లోఁగుదు రెట్లు మీఁద మదిలోఁ గుదురొంద నటంచుఁ జింతతోన్.

ఉ. పూని మహానుతాపమునఁ బోయి నమోయని మ్రొక్కి [1]యాక్కియా
ళ్వాను పరాకు దీరి తనవంకఁ గనన్ లిఖితం బొసంగె నీ
రానినకన్గవన్ దిరుగ; నాతఁడు కట్నముఁ దేనిదేమి? నే
నీసని నిగ్రహించెనో? గ్రహించకపోయెనో? తెల్పు నావుడున్. 56

క. ఆలింపుము విద్వజ్జన
కోలాహల, భేదవాద కోలాహల, మీ
శ్రీలేఖ భాష్యగురువరు
కేలికి నే నియ్య నతఁడు ఖిన్నత నొందెన్. 57

ఉ. ఎక్కడివాఁడో యింద్రుఁ డలకేంద్రుఁడు చంద్రుఁడు జోడుగానివాఁ
డొక్కఁడు వైష్ణవుండు చెలువొప్పెడిబాలుఁడు వచ్చి మెచ్చఁగన్
గ్రక్కున భాష్యదేశికునికైఁ దగుపత్రికఁ దీసి రోసి దాఁ
బక్కనఁ జించివేసె మనభాగ్యఫలం బిది యేమి తెల్పుదున్? 58

క. ఎక్కడిబిరుదులు మన; కిఁక
నెక్కడికట్నములు కాన్క? లెక్కడిసౌఖ్యం;
బెక్కడిసామ్రాజ్యం; బిపు
డొక్కఁడు వైష్ణవుఁడు వసుధ నుదయించె నహో. 59

ఉ. తంత్రుఁడు గాఁడు విష్ణుపరతంత్రుఁడు చారు విచార మంత్రరా
ట్తంత్రుఁడు తంత్రకోటికి స్వతంత్రుఁడు యామునసూరి మీఱి నీ
[2]యంత్రణఁ జించి దా నుపరి [3]యంత్రణఁ బంపుట సాక్షి శౌరి నా
మంత్రణచేసి గెల్చు నసమర్థుఁడు గాఁడు సమర్థుఁ [4]డన్నిటన్. 60

1. యెక్కియా. 2. 3. యంత్రము. 4. డెన్నిటన్.

సీ. అజుని [1]పుట్టింటికి నసమిచ్చు పదములు,
రంభకు రుచిగొల్పి ప్రబలుతొడలు,
ధరణీభరమునకుఁ దరమిచ్చుపిఱుఁదులు,
సరసుల కమృతం బొసంగు నాభి,
శంబకువలయంబు సవదరించు కరంబు,
తూఁడు వివరుఁజేయు దోర్యుగంబు,
చంద్రునకు శుచిప్రసన్నంబు లిడుమోము,
కుముదంబులకుఁ దావి గూర్చుకనులు;
ఏమి దెల్పుదు నతనిరూ; పే నుతింప
మనసు చాలదు; మన్మథమన్మథుండు;
నీదుపంపున సకలావనీతలంబుఁ
జూచితిని; తాదృశుల నెందుఁ జూడ నహహా! 61

యామునేయునిచీటిని గాంచిన కోలాహలుని వర్తనము

చ. అన విని దండతాడితము నైనభుజంగముభంగిఁ బొంగి హా
యని యనలప్రభాసదృశార్భటి మో మది [2]జేగుఱింపఁ దా
మ్రనయనుఁడై తనూరుహసమాజము పుల్కలెసంగ లేఖయుం
గని మదియించి సభ్యులను గాంచి యిదెక్కడివింత వింటిరే? 62

క. ఎవ్వఁడో [3]యట వైష్ణవుఁడట
చివ్వకుఁ గాల్ [4]ద్రవ్వి చీటిఁ జించి తనభటున్
గవ్వకు సరిగావని తన
క్రొవ్వున నొకచీటి గోకు[5]కొన్నాఁడహహా! 63

మ. త్వరపాకంబున బర్హినిన్ సురభి సంతానప్రభన్ శక్రు ధ
ర్మరుచిన్ గాలునిఁ గామరూపవిధులన్ గ్రవ్యాదు నామోదవి
స్ఫురణన్ గంధ[6]వహున్ మహాభువనసంప్రాజ్యంబుచే [7]నప్పతిన్,
ధరఁ గల్యాణయుతద్యుతిన్ ధనపతిన్ దర్పించి నే గెల్చితిన్. 64

1. పుట్నింటికి. 2. చేగురింప. 3. నట. 4. ద్రొవ్వి.
5. కున్నా. 6. వహులన్. 7. నందితిన్.

శా. భూతేశున్ జితదర్పకస్ఫురణ వాగ్భూతిన్ [1]విధాతన్ [2]గురు
ఖ్యాతిన్ గీష్పతినిన్ దనుద్యుతిగతిన్ ఖద్యోతనున్ సత్కళా
వ్రాతశ్రీని హిమాంశు ధీరతిని నాప్రాచేతసున్ గెల్చి సం
ప్రీతిన్ బొందితిఁ గాని నన్నొకఁ డిలన్ భేదింపలే దెన్నఁడున్. 65

చ. కుటిలత నొందఁజేసి తలకుంతలరాజ్యము ; నంగభూమి సం
స్ఫుటము గృశింపఁజేసితి ; శుభోజ్జ్వలమంజులలాటదేశమున్
ఘటితకళంకమై దనరఁ గప్పము లందితి ; సర్వభూము లే
నిటువలె సంచరించి తిదియేమొ మహాద్భుతమందె నేఁటికిన్. 66

గీ. ఇంతవాఁడ నైతి నిలలోన నేఁబుట్టి
యింతవానిఁ గాన నీశుఁడైన
లెక్కఁ బూనలేనిలేఖఁ జించె [3]నిదేమొ
వింత ? దీన నేమి వింతయగునొ ? 67

చ. అని సిగ వీడ మేను శివమాడ [4]నుదుల్ తడబాటుగూడఁ గ
ట్టినపట మూడఁ గన్గవ నటించుచు దిక్కులు చూడ; దంతముల్
తునుకలుగాఁగ గీటుచును దుంకులు చాల్పులు వీడ జందెముల్
పెనఁచియుఁ ద్రెంచఁ బోవ విడిపించి వచించిరి సభ్యు లందఱున్. 68

ఉ. దేవరవారి [5]మీఱుటరు దీవఱకున్ బరవాదు లెందు; నీ
దైవము బంధుమిత్రగురు[6]దైవములున్ నెఱవేర్చు జీవసం
జీవనదివ్యభవ్య గుణజీవన మంత్రమణి ప్రసిద్ధ వి
ద్యావినయంబు లబ్బుటకుఁ దాల్మి నయంబు భయం బిఁకేటికిన్. 69

ఉ. కోపముఁ బెంచఁబోకు మదిఁ గోపము తాపముఁ దెచ్చుఁ దాపమున్
బాపము నిచ్చుఁ[7] బాపమును బ్రాహ్మణహాని ఘటించుఁ ; గోపమున్
సైపుము ; రూపసంపద విచారము సేయుము ; బాలుఁడంచు నీ
లోపలఁ దల్ప కాయనబలోన్నతు లెట్టివొ చూడు భూసురా. 70

1, విధాత్ర. 2. గురున్. 3. టిదేమొ. 4. నుదల్......మాడగ.
5. మీకు......దేవరకున్. 6. దైవములన్నెర. 7. బాపమున.

క. పరబలము మించినను దొర
పరబల మెదిరింప రాని పగిది మహాత్ముల్
పరబలము మించి వచ్చిన
పరబల మెదిరింపరాదు పండితవర్యా. 71

ఉ. ఎట్టి ధరాసురోత్తములు నెట్టి మహత్తరు లెట్టి సత్కవుల్
ఎట్టి కళావిశారదులు నెట్టి త్రయీతను లెట్టి సౌమ్యులున్
ఎట్టి ఘనుల్ ధరం గలరొ ; ఎట్టులు గానఁగవచ్చు ; లోకు లే
పుట్టల నెంతపాములనఁ బొల్పగుఁ గాదె [1]సుధీసుధానిధీ. 72

ఉ. ముందఱఁ గాంచి కార్యము సమున్నతిఁ జేయును ; వైష్ణవుం డనే
తందర వల్దు ; దీనికి [2]నిదానము పత్రికఁ జించుటే సుమీ ;
యందఱిరీతిగా దతనియాశయ మెట్టిదొ చూడుమన్నఁ దా
నందఱిమాట దాఁటక యథార్థమటంచు విచారచిత్తుఁడై 73

ఉ. మాపతి భారతీపతి యుమాపతి గీష్పతులన్ గణింప కే
నాపతిఁ బెట్టఁ జూచి వెఱియా పతితుండని యోర్వలేక నా
యే పణఁగింప దైవ మిదియే పనిగా [3]జనియింపఁ జేసి యా
పాపనిచేత నాబిరుదుఁ బాప నిజేచ్ఛ నొకింత దల్చెనో. 74

ఉ. లేక కిశోరభావమున లేఖ భజించి తృణీకరించి వే
రాకుసఁ దా లిఖించిటు పరాకునఁ బంచెనొ ; కించిదంశమున్
గైకొని యల్పవిద్య నొరుఁ గైకొనుటేమని తామసించెనో ;
కాక తదర్థ మంతు గనికాక మదిన్ దమకింపరా దొగిన్. 75

క. అనుచు విచారము మనమున
జనియించి లఘుత్వ ముడిగి శాంతము దనలోఁ
గనుపడఁగ నతని వాగ్ఝరి
తనభటుఁ బిలిపించి తెలియఁ దగునని పెలుచన్. 76

1. బుధాసుధానిధీ. 2. నిధానము. 3. నిజనింప.

కోలాహలుఁడు యామునునకు మఱలఁ జీటి పంపుట

మ. కవివో కేవలతంత్రపారగుఁడవో కాకున్న మాచీటి నీ
వవివేకంబునఁ జించివేయుటలు హాస్యంబో నిజంబో మహా
కవి విద్వజ్జనసంఘముల్ దెలుపఁగాఁ గైచేసితిన్ నేను ని
న్నవమానింపక నీకుఁ గల్గు బలవిద్యాటోపముం దెల్పుమా. 77

చ. అని యొకలేఖ వ్రాసి భటు నారసి యారసికుండు దీనికే
మనునొ తటాన రమ్మనిన నయ్యెడ వాఁడది పూని యేఁగి యా
ఘనులగృహంబుఁ జొచ్చి కని గట్టిగ సాగిలిమ్రొక్కి యామునే
యుని కరసారసంబునకు నొప్పుగఁ బత్రము నిచ్చి నిల్చినన్. 78

చ. తరిమి మహీధ్రముల్ దగరు దాఁకినయట్లు సముద్రమంతయున్
దఱచుగఁ గట్టినట్లు గజదంతపరీక్ష యొనర్చినట్లు మే
ల్వారనిధి [1]మెంచినట్లు రఘువంశజుబాణము లాఁచినట్లు మీఁ
దరయక తంత్రపారగుఁడ నౌట మహాకవి నౌట యెన్నుటల్. 79

గీ. అరసి [2]యులవలెత్తు మనినఁ బూర్వములెత్తు
చెలువు నిగుడ మగుడఁ జీటిఁ బనిచె;
నౌర యాపరీక్ష లడుగు టేమని ప్రతి
చీటి వ్రాసె గురుఁడు చెలు వమరుచు. 80

శ్లో. న వయం కవయస్తు కేవలం న వయం కేవల తంత్రపారగాః।
అపి తు ప్రతివాది వారణ ప్రకటాటోప విపాటనక్షమాః॥

మ. వికృత ప్రాకృత సంస్కృతోభయకళా విఖ్యాతితోఁ గేవల
ప్రకరశ్రీకవిఁ గాను; తర్కగురు శబ్దాడంబర ప్రాభవో
త్సుకమా కేవలతంత్ర పారగుఁ[3]డఁగాన్; దుర్వాదిమత్తేభరా
ట్ప్రకటాటోప విపాటనక్షముఁడ నా పాండిత్యముం జూడుమీ. 81

1. యంచి. 2. వులువ. 3 గా.

క. శ్లోకాత్మఁ డిటులు శ్లోకం
బాకున లిఖియించి వాని కది యొసఁగిన నా
శ్లోకింపుచుఁ జని వాఁడట
నా కోలాహలున కియ్య నతి[1]విస్మితుఁడై. 82

చ. కనుఁగొని వెఱ్ఱిపట్టు శునకంబువలెన్ సురఁ ద్రావినట్టి మ్లే
చ్ఛునిగతి నిప్పుఁద్రొక్కు కపిసొంపున నున్మదురీతి మున్ను వె
న్ననలము గాలుచోఁ గొరవి నంటినచీమనుబోలి బాష్పముల్
కనుఁగవ రాల విప్రుఁడు దికామొకమై యిలువెల్లి పారుచున్. 83

చ. [2]కనుచెడ మిట్టపల్లములు గానక కానగతిం దలంచి కేల్
పునుకుచు వీథివీథిఁ బడి పొర్లుచుఁ [3]దర్లుచు శాంభవీ శివా
యనుచుఁ బురస్కరింపుచు సహాయము గానక తప్పుద్రోవలన్
జనుచు దిశల్ దృశించి నడ సాగక బెగ్గిలి తగ్గి మొగ్గుచున్. 84

లయగ్రాహి:

వెంగలిబెడంగునఁ బరంగి మది బెంగటిలి
  దొంగవలె నంగము లెఱుంగక పరంగెన్
ముంగతరి గ్రుంగి హితులం గని ప్రసంగము దొ
  లంగి చనుభంగి జనముం గని గరంగెన్
అంగబల మింగిత మడంగఁగ [4]రథాంగసుతు
  రంగగజ సాంగ చతురంగ బలముల్ పా
రంగ వనసంగతిఁ జెలంగు జడులం గడఁగి
  రంగుగను ముంగలఁ జనంగఁ దనరంగెన్. 85

ఉ. రాహువుభాతిఁ గైతవజరాసుతురీతిఁ [5]గఠోరవాగల
గ్రాహముభంగి వచ్చునెడ రాజులు కంజదళాక్షు లాగమో
త్సాహగుణైక దిక్కరులు చారుతరద్యుతి సంతసించి మా
ద్రోహము లెల్ల నేఁటికిఁ బురోహితుఁ డాఁకిటులయ్యెఁ బో యనన్. 86

1. విస్మృతుడై. 2. కనుబడ. 3. పర్లుచు.
4. దవాంగముతురంగబిగజసాంగ. 5. కదోర.

సీ. సురభి సంతాన సంస్ఫురణ భోగేంద్రులు,
ప్రబలేష్ట పరిపాక బాడబాళి,
ధర్మసదాచార తత్త్వాత్మ[1]శమనులు,
పురుష [2]పశ్వధ్వర్య పుణ్యాజనులు,
[3]వాగ్ఘరీతీవ్రప్రవాహప్రచేతసు,
లామోద [4]విదిత సదా[5]గతులును,
ప్రకటగోప్యార్థసంపద్రాజరాజులు,
ప్రజ్ఞావిభూతి సర్వజ్ఞజనులు,
ధైర్యకోలాహలాత్ములై తనరి శాస్త్ర
ధైర్యకోలాహలునిఁ గాంచి తడవుకైన
[6]నలువు మించిన మాదీవనలు ఫలించె
ననుచుఁ దమలోన నానంద మందుచుండ. 87

చ. లిఖితముఁ జేత నూనియుఁ బరేతపురీముఖుఁ డాచుఁ బోవుటల్
నిఖిలజనుల్ దలంచి [7]యితర్నిఙ లయదేవత సంగ్రహించి తా
సుఖ[8]మునఁ గొంచుఁ బోవుగతిఁ జొప్పడు[9]చున్న దిదేమిచిత్రమో ?
ముఖమునఁ గత్తివా టిడిన మొల్వదు రోహిత మంచు నెంచుచున్.

ఉ. ఎక్కడి వింత పుట్టె ; నిఁక నెక్కడియద్భుతముల్ జనించునో;
దిక్కుమొకాన బాడబుఁ డధీరతఁ బోవుట లెంచి వీటిలో
పెక్కురులైన భూవిభుఁడు బెగ్గిలి సౌధశిఖాగ్రసీమపై
నెక్కి పురాగ్రవీథిఁ బరువెత్తు పురోహితుఁ గాంచి ఖిన్నుఁడై. 89

చ. [10]కవులు భజించి భూమిసురకల్ప మనంగ గురుప్రసన్నవై
భవరుచి దక్షిణోత్తరవిభాగము లేలుచుఁ బూర్వపశ్చిమా
ర్ణవుల జయధ్వజంబు లిడి నవ్యనిరామయసౌఖ్య మబ్బ నీ
కువలయమైత్రి మించిన [11]చకోరకటాక్షున కేమివచ్చెనో. 90

1. శమనంబు. 2. పశ్వాధ్వర్య. 3. వాగ్ఘరీ...ప్రాచేతను.
4. దిదిత. 5. గతలును. 6. నలుపు,
7. యితనీ. 8. మును. 9. చున్న దేమి.
10. కవుల. 11. చెకోరి.

క. ఎన్నఁడు వగ లెఱుఁగఁడు పడఁ
డెన్నఁడు పరపక్షవితతి నిందాఁకను మా
మన్ననచే వెలసెను గరి
మన్ ననలూరంగ విబుధమండనుఁ డగుచున్. 91

సీ. [1]స్వస్థాన సంతాన సౌరభ విగతుఁడై
పరభీతిఁ జను దేవపతివిభాతి,
విక్రమావక్ర పరాక్రమ [2]చక్రాగ్ని
వక్రియై తిరుగు దుర్వాసు[3]వాసి,
హరిభాగినేయ [4]శాతాస్త్ర నిర్భిన్నాస్త్ర
[5]ధన్వుఁడై చెడుద్రోణతనయుభంగి,
స్వర్భానుని[6]కబంధ గర్భనిర్భాగ్యుఁడై
దుర్భీతి నడచు నిందుని [7]విధమున,

దిక్కు[8]లేకయ రాజవీథిని విబుధుఁడు
వచ్చు టిదియేమి యని మనోవ్యాకులమున
హితులఁ బుత్తేరఁ గని పురోహితుఁడు వారి
నడుమఁ గడువడి వచ్చె నానగరికడకు. 92

ఉ. అత్తఱి నెత్తు భిత్తికల హత్తి మహత్తరు లొత్తి యుత్తరాల్
తత్తరమెత్తి మెత్తగిలి దత్తకరేక్షణ [9]సంజ్ఞఁ జిత్తముల్
మత్తిలి యుత్తమోత్తముఁడు మత్తత నెత్తఱి విత్తమెత్తి దా
రిత్తవడన్ జెడెన్ గుడువ రేకడ నేకడ నీయపహ్నవుల్. 93

ఉ. ఈసున రోసి భాసురమహీసురకోటి విలాసహాసవి
న్యాసములన్ భజించి జననాథుని [10]మంత్రిని జుట్టుముట్టి వి
శ్వాసముతోడఁ దోడనడవన్ నవ[11]వప్రమణి [12]ప్రకోష్ఠకా
వాసముఁ జొచ్చి రాజసభవంకఁ గనుంగొని విప్రుఁ డయ్యెడన్. 94

1. సంస్థాన. 2. చక్రవక్రియై. 3. వాని. 4. ధాతాస్త్ర.
5. ధన్యుడై 6. నిబంధ. 7. విధము. 8. వేకరంజ.
9. సౌజ్ఞ. 10. మంత్రుని. 11. రప్ర. 12. ప్రకోష్టికా.

క. రాజాస్థానంబున ద్విజ
రాజసమాజములు గొలువ రాజసమున [1]నీ
రాజనము లవధరింపుచు
రాజు మహాతేజ మొప్పి రాజిలుచుండెన్. 95

చ. చని వెత దెల్ప [2]నోట నుడి సాఁగక యాదల యూఁచి భీతిచేఁ
[3]తనురుహముల్ గగుర్పొడిచి తందర లేచి విచార మూఁచి లోఁ
గనికర మీసఁ గాచి శునకంబులపాలికిఁ ద్రోచి నద్దెసల్
గని చెయిఁ [3]జాచి యూర్పులవి గాసిలు [5]విప్రునిఁ జూచి రాజనెన్.

ఉ. వర్తన లివ్వలేదొ ; పరవాదులు గల్గిరొ ; పత్ర మొప్పరో ;
కీర్తి సహించరో ; బుధులు కేరడమాడిరొ ; మచ్చరించిరో ;
యార్తులు వేఁడిరో హరిహ[6]రాదులు వీడిరొ శాంభవీకృపా
స్ఫూర్తి[7]తొలంగెనో భయముఁ బొందఁగఁ గారణమేమి నావుడున్.

కోలాహలుఁడు తన పరిభవమును రాజునకుఁ దెలుపుట

క. ఓష్ఠముఁ దడుపుచుఁ గన్నుల
నిష్ఠురబాష్పములు రాల నిండినవగతో
నిష్ఠూర మినుమడింపఁగ
[8]కాష్ఠాంతర్వహ్ని పగిదిఁ గ్రాలుచుఁ బలికెన్. 98

ఉ. నేటుగ నీపురోహితుఁ [9]డనేటి ప్రసిద్ధి వహించి మించి క
ర్ణాట వరాట కొంకణ మరాట కళింగ పుళింద బాహ్లికా
ఘోట విరాట కుంతల శకుంతల ఘూర్జర మధ్యదేశముల్
దాఁటి జయించి దిగ్విజయదర్పము నొందితిఁగాదె భూవరా. 99

1. ధీరాజనము. 2. దోచ. 3. పనురుహాసముల్ గుగుర్పొదచి.
4. జూచి. 5. విపుల. 6. రాదుల.
7. మెలంగెనో. 8. కష్టాంతర్వహ్ని. 9. డనెడు.

ఉ. ఆహితజాతవేదుఁడ షడంగ[1]విధిజ్ఞుఁడ వేదశాస్త్ర ని
ర్వాహక చిత్రయుక్త కవివర్యుఁడ సంతత భేదవాద సం
దేహవిభేదుఁడన్ సరస [2]ధీయుతుఁడన్ సరిరా నొకళ్లకున్ ;
కూహక [3]మొండు గల్గె నొకకుజ్జునిచేత నదేమి చెప్పుదున్. 100

ఉ. లేఖలు పంపువారు భువి లేరు ; లిఖించిన నిల్వఁ బోరు ; నా
లేఖ భవత్కటాక్షమున [4]లేఖులు మెచ్చ ఫలించె బ్రహ్మచే
లేఖయనన్ ప్రభావమున లేఖ దిగంతములెల్లఁ జెల్లె న
ల్లేఖఁ గుమారుఁ డొక్కఁ డవలీలను జించె నిఁకేమి నేఁటికిన్. 101

చ. లిఖితముఁ జించి మించి విపులేశ్వర, తా నొక ప్రజ్ఞవాఁ డనే
లిఖితము వ్రాసినాఁడు ; మరలింపగలే దిది చూడు[5]మీవు ; నా
లిఖితముఁ దా వచించి యిటు లెంచుట లెన్నఁడు లేదు మున్ను ; నా
లిఖితమునందు నుండుట ఫలింపకపోవుట కేమిసేయుదున్. 102

చ. ద్విజునకుఁ బ్రాపు దాపుఁ గలవీట [6]వసింప సుఖంబు ; లేనిచో
విజనమునందు నిల్చుట వివేకము ; లోకములో జనంబుచే
భజనము లేక నీతనువు ప్రాణము లోముట నిచ్చఁ జచ్చుటల్
నిజ మిది ; నేను గల్గి యవనీసురకోటికిఁ గీడు దెచ్చితిన్. 103

క. పరిభవ [7]మొందితి నీగతి,
నరుతలవానరుఁడుఁ గాఁడె నాథ యనాథన్
వరమిచ్చి మనుపవచ్చునె
దొరలపనుల్ నీరువంకతుంగలుగావే. 104

చ. ఉదకములేనియేఱు, ఫలమొందనిపైరు, విజాతిసౌరు చే
పదిలములేనితీరు గుకుబాయుసుమారుచవినిబారు శ్రీ (?)
సదనుఁడు లేనితేరు నుడి సాగనినోరు దురాత్ముపేరు పెం
పొదవనియూరు సంశ్రితులఁ బ్రోవనివారు వృథా ధరాధిపా. 105

1. నిధిజ్ఞత. 2. ధీమతు. 3. మెండు. 4. లేఖలు. 5. మను.
6. వహింప. 7. మునొందితిరీగతి.

క. [1]మూఁపురము లేనివృషభము,
గోపురమును లేనిగుడియుఁ గులహీనసతుల్
దాఁపురము లేనివిత్తము
కాఁపురమును గాఁపులేనికాఁపుర మధిపా. 106

క. నీయంతరాజుమంతన
మేమెడ నాయెడను గల్గి యీయగ[2]చాల్లె
పోమె ; నిఁక నేమి యవనీ
నాయక, యెటకైనఁ బోదు నన నృపుఁ డనియెన్. 107

క. అతఁ డెవ్వఁ డెవరిపుత్రుఁడు
అతఁ డెక్కడ పత్ర మెక్క డది యెటు చించెన్
అతనిపుర మేది యాతని
కత తెలుపు మనంగ రాజుఁ గని బుధుఁ డనియెన్. 108

ఉ. ఈశ్వర కృత్య మేమి వచియింపుదు! నీపురమందె కాఁపురం
బీశ్వరమానిపుత్రుఁ డతఁ డిచ్చట భాష్యగురుండు చెప్ప భూ
మీశ్వర, భాష్యమున్ [3]జదువు నిప్పుడు యామునసూరి యాడకే
శాశ్వతపత్ర మంపఁ [4]గనఁజాలక చిం చిది పంచె నావుడున్. 109

ఉ. దిగ్జయకీర్తి మించు [5]వసుధేశుఁడు విప్రునిఁ జూచి పల్కె నా
వాగ్జలజాక్షి మిక్కిలి భవద్వశవర్తి ; విషాద మేల? నీ
వాగ్జవఁ జూపి గెల్చి కలవర్తన లందుము ; యామునేయు స
మ్యగ్జనమంచు నీడకు సమంచితవైఖరిఁ బిల్వఁ బంచెదన్. 110

రాజు యామునునికి లేఖ పంపుట

మత్తకోకిల. వేదశాస్త్రములందు నీసరి వేద[6]పూరుషుఁ డైనవాఁ
డేది [7]చూడఁగ ; గోదరిల్లఁ బనేమి నీమది ; నంచుఁ దా
నేద దీటిచి రాజుపేరిటఁ జీటి వ్రాసి భటాళిచే
మేదినీశుఁడు పంప భృత్యులు మెల్లమెల్లనె పోవుచున్. 111

1. మాఁపురము. 2. చాల్లో. 3. బుధుపు. 4. గనే.
5. వసుధీశుఁడు. 6. పౌరుషు. 7. జూదక.

మ. గుదియల్ చేకొని గల్లుగల్లురని దిక్కుల్ పెల్లగిల్లన్ ధరన్
గదియన్ మోఁదుచు నూఁదుచున్ మిగుల నుద్ఘాటించి పాటించి త
త్సదనం బేది తదార్యుఁ డేఁడి [1]నృపునాజ్ఞన్ వచ్చినా మంచు బల్
రొదలన్ దత్పురవీథిఁ జూచుభటులున్ రోషాత్ములై ధీరతన్. 112

సీ. బెదరించి కదిరించి విదిరించి యెదిరించి
సుదతుల వారిల్లుఁ జూపుఁ డనుచు,
పోలించి గేలించి లాలించి తేలించి
చిఱుతల నతనాఖ్యఁ జెప్పుఁ డనుచు,
బోధించి సాధించి క్రోధించి బాధించి
పెద్దలఁ గని రాజు పిలిచె ననుచు,
భూషించి భాషించి రోషించి ఘోషించి
యిరుగు[2]పొరుగువారి నుఱుముకొనుచు,

భటులు చటులార్భటులు చేసి కుటిలమతులు
భాష్యగురురీతి రుచి[3]మించు భాష్యగురుని
యిల్లు చొరఁబాఱి యామునవల్లభునకుఁ
బత్రమిచ్చినఁ గాంచి కోపమునఁ జించె. 113

ఉ. చించి హసించి మించులు వచించి మదించినరాజభృత్యులన్
గాంచి నిరాకరించి కొఱగానిప్రయోజన మంచు నెంచి మ
ల్లించిన యామునేయువగ లించుక సేపు నుతించి మ్రొక్కి దీ
వించి పురోహితున్ బరిభవించి నడంచి మహీశుఁ గాంచియున్. 114

ఉ. ఏ మని తెల్పువార మవనీశ్వర, భాష్యునిగేహసీమ కీ
నేమన మేము పూని చని నిల్చి భవల్లిఖితం బొసంగ న
య్యామునసూరి చూచి తగదంచు జవంబునఁ జించి రాజుకున్
దామసమేల పొమ్మని యదల్చి మమున్ మరలించె గొబ్బునన్. 115

1. దంపన్. 2. పొరుగులవారి. 3. మించి.

సీ. మొగసిరుల్ దొగరేనివగలెల్లఁ దొలఁగించు,
తారకల్ తొవలమృతమునఁ దేల్చు,
పలుకులు [1]నుడిబోటిచలనంబు శిక్షించు,
కరములు చివురులకందు దీర్చు,
బొడ్డు కాండాశయంబులపాచి విదలించు,
నడు [2]మానతంబు శూన్యంబు నడుచు
కటి గోత్రముల భారకంపముల్ [3]గలిగించు
నూరు లంటులచవు లూరడించు,

జంఘ లమ్ముల[4]పొదులంత చక్కఁబెట్టు
నడలు రాయంచలకును మానసము లిచ్చు
నహహ, యామునవిభవ మేమనఁగ వచ్చు
నజహరానంతశక్రాహు లతని కెదురె? 116

క. అని భృత్యు లతనిచెలువముఁ
దనివిచనన్ బొగడి తెలుప ధరణీరమణుం
డును మన[5]మునం గృపామృత
మును [6]జాల్వారన్ బ్రమోదమునఁ దనలోనన్. 117

రాజు యామునుని దోడ్కొని రమ్మని మంత్రులఁ బంపుట

ఉ. కేవలుఁడైన సీభటులు క్రిందయి తా మిటురారు ; విన్నవి
న్కే వలరాజుసోయగముఁ గేలిడు నింతటివానిఁ గ్రూరతన్
గేవల మన్ తలంచి తమకిం చిటు రమ్మనఁ గూడ దంచు నల్
క్రేవల ఛత్రచామరలు గీల్కొనుపల్లకివెంట మంత్రులన్. 118

చ. నలుగురి జంటగూర్చి పతి నమ్రతఁ బంచిన వారు వారియా
నలు గురిచూచి రాదనగనునమ్మిది యామునసూరి కోరి వా (?)
నలు గురియించుసూక్తులు వినంగలిగెన్ మనకంచుఁ దత్ప్రభా
నలు గురిచేసి డాసి సదనంబున కేఁగి రనూనసంపదన్ 119

1. నుడిబోడి. 2. మాతంబు. 3. గలగించు.
4. బొదలంత. 5. మునసత్కృపా. 6. జాలూరన్.

ఉ. పోయి నమస్కరించి గురుపుంగవులార పరాకు, మంత్రరాట్
శ్రేయవిధేయధర్మపరిశీలనులార పరాకు, వైష్ణవ
శ్రీయుతకారిమారకవి [1]జిన్నిభులార పరాకు, బ్రహ్మబో
ధాయనసూత్ర దేశిక సుధానిధులార పరాకు మీకిఁకన్. 120

ఉ. చేయఁగరానికర్మములు సేసినవారలఁ గావ మీరు వేం
చేయఁ గదా తరించుటలు, శీఘ్రము [2]రండని తెల్ప రాజు నా
శ్రేయుఁడు దివ్యకాయుఁడు విశిష్టవిధేయుఁడు యామునేయుఁడున్
హాయిగ [3]భాష్యదేశికసహాయిగ నేఁగె నమోఘవైఖరిన్. 121

యామునేయుఁడు రాజునగరి కేఁగుట

సీ. ఆగమాంతామోదనాగంబు లలరంగ,
షట్ఛాస్త్రలక్షణాశ్వములు పొదలఁ,
పౌరాణరత్న[4]సంపద్రథావళు లొప్పఁ,
గావ్యభవ్యాటోప[5]కాల్బ్వ గొనర,
నుదితచతురుపాయ యుక్తమిత్రులు గొల్వ,
భరతవిజ్ఞానోష్ట్రపంక్తి దొరయ,
ద్రవిడ ప్రబంధావధాన [6]తూర్యము లూఁద,
భారత స్మృత్యాతపములు మెఱయ,

జ్యోతిషచ్ఛంద కరదీపశుభము వెలుఁగ,
నవరసామల మణిభూషణములు చెలఁగ,
నిగమచతురంతయానంబు నిగుడుచుండ,
నడచె యామునగురురాజు నగరికడకు. 122

చ. సరసకళాంగ నాట్యములు శబ్దనినాద నిదానతానముల్
పరమత వంది మాగధులు భాసమనూత్తమ నీతులే బరా
బరులు వివాదవాద్యము లపారములై తగ సంతసించి తా
నురవడి వచ్చు యామునగురూత్తముఁ గన్గొని మెప్పుచిప్పిలన్. 123

1. కవిన్నిభు 2. రమ్మని. 3. భాగ్య.
4. సంపదరథాంగము. 5. కాల్బలొనర, 6. తూరమునిముల్లూద.

చ. పురజనమెల్లఁ బెల్లగిలి పూజ లొనర్చి మహోన్నతాత్ములై
చరణసరోరుహద్వయము సమ్మతులన్ శిరసా వహింపుచున్
గెరలి పురోహితస్ఫురణ గ్రుంగె; నహో మనసేద దీఱె; నా
గురుమణి ముచ్చటల్ దెలియఁగూడునె వాని కనేకభంగులన్. 124

సీ. వాఁడేమి వాదింపవలె నొక్కమాటతో
వల మీనువలె మిట్టిపడకయున్నె;
వాఁ డేమి రచియింపవలె నొక్కరచనతోఁ
జిక్కంపుఁబిట్టయై చిక్కకున్నె;
వాఁ డేమి యుపమింపవలె నొక్క యుపమతోఁ
బిశికాయ పురువునై ప్రేలకున్నె;
వాఁ డేమి లిఖియింపవలె [2]నొక్కలేఖతోఁ
జిచ్చులో మిడుతయై చిట్లకున్నె;
వాఁడు వర్ణించు లేమొక్కవర్ణనమునఁ
గంపఁ బడ్డట్టికాకియై కలఁగకున్నె;
యనుచు రుచియించి వచియించి యనుభవించి
యనుచరించి తరించి రయ్యవసరమున. 125

పురజనులు యామునుని ప్రశంసించుట

శా. శ్రీపుత్రుం డితఁ డుగ్రుఁ డాతఁడు, బుధశ్రేష్ఠుం డితం[3]డాసుర
వ్యాపారుం డతఁడున్, గురుం డితఁడు మాయావాది యాతండు, భే
దోపాయుం డితఁ డాయభేది యతఁ, డాయుష్మంతుఁ డీతండు ని
త్యాపాయుం డతఁ; డెట్లు వాదమగునో యంచున్ బుధుల్ గొందఱున్.

సీ. ఈధర్మమూర్తి దా నెట్లు సందర్శించు
నాభీమవిగ్రహు ననెడివారు;
ఈవామనస్వామి యేమార్గమునఁ బోవు
నామహాబలిఁ గూడ ననెడివారు;

1. యుపయింప, 2. వలెలేఖతో, 3. డాసుర.

ఈచిన్నిద్విజరాజ దేరీతి వాదించు
నాతమోద్రేకుతో ననెడివారు;
ఈపుండరీకాక్షుఁ డేభంగి సరితూఁగు
నాపుణ్యజనునితో ననెడివారు;

[1]కాదు కా; దార్యసింహుండు గదిసెనేని
[2]వానిమదమెల్ల నేఁటితో వదలిపోవు
ననుచుఁ గొందఱు దీవించుకొనుచు మనుచుఁ
గనుచుఁ వినుచును వెనువెంటఁ జనెడివారు. 127

సీ. అరుణపల్లవరోచు లాపదంబులు దోఁచు
నాపదంబులుజాత మలకజాత
మలకజాతవిలోల మానిత్యముఖలీల
నితముఖలీల మన్నించునడుము
నించు నడమసితంబునియతదంతావళి
దంతావళినిబోలు దాంతనడుపు
[3]నడుపుసరసులెల్ల నాభిముఖ్యమువల్ల
నాభిముఖ్యము[4]జను లాశ్రయించు

నాశ్రయించినవారల కంబుజాక్షుఁ
డంబుజాక్షులపాలికి నాత్మభూతుఁ
డాత్మభూతంబులను బ్రోవ నబ్జగర్భుఁ
డబ్జగర్భునివశమె యాయనఘుఁ బొగడ. 128

ఉ. చక్కనివారికెల్ల బలుచక్కనివాఁడు ముఖాబ్జకాంతితోఁ
జుక్కలరాజునైనను నుచుక్కనువాఁడు శ్రుతీపుటస్థితిన్
లెక్కను దొమ్మిదింటిని నుళెక్కనువాఁడు మనోహరాకృతిన్
దిక్కులవారికెల్ల పెనుదిక్కగువాఁడు బళారె సొంపునన్. 129

1. కాదు ఆయార్య 2. దాని. 3. నడుపునరసులనెల్ల. 4. జనులనాశ్రయించు

సీ. అదిగాదు సర్వజ్ఞుఁ డని మ్రొక్కె నొకయార్య,
చతురాస్యుఁడనె నొక్కసారవాణి,
పుండరీకాక్షుఁడే[1]పో యనె నొకపద్మ,
శ్రీపుత్రుఁడనె నొక్కజిగికళాంగి,
[2]భోగేంద్రుఁడని లెస్స పురుణించె నొకరంభ,
నరవాహుఁ డనియె నప్సరస యొకతె,
మిత్రగాత్రుఁడె యంచు మేలెంచె నొకయబ్జ,
వల[3]రాజె యనె చుక్కవంటి దొకతె,
సరస[4]యతిగణవృత్త లక్షణుఁడె యనుచు
నొక్కసారసయాన దా నిక్కిచూచె,
నల కళానిధి యనెఁ జకోరాక్షి యొకతె,
పొగడి ఘనుఁడని యొకమించుఁబోఁడి మెఱసె. 130

సీ. కూర్మి [5]పదమ్ములఁ గుదిరించి సిరిగల్లు
వా రెల్లగతుల [6]జోహారు సేయ,
[7]నెమ్మి గుణమ్ముపై నెగడించి [8]పొదులతోఁ
[9]బిక్కలదరి వారు ప్రియముసేయ,
మతి [10]గురూత్తమునిపై మను సరసుల నాభి
ముఖ్యవృత్తి రసంబు మురువుసేయ,
సుప్రసన్నత నవ్వ చొప్పడి[11]శుచిమంతు
లోన [12]నామోద [13]మిమ్మూనఁ జేయ,
పురమున లభించు సర్వజ్ఞు లురువిభూతి
సన్నుతింపఁగఁ జతురాస్యసమితి [14]వాణి
నభినుతింపఁగ ధన్యు లాయనపదార్థ
మాసచేయంగ మరికొంద ఱార్యజనులు. 131

1. పొయెనే. 2. భోగీంద్రుడనెనొక్క లెస్సపురు. 3. రాజు.
4. యెతి. 5. పదములమీద. 6. బాహారుజే.
7. నెమ్మిఘనగుణములై. 8. బొదలుతో. 9. చిక్కటదరిని.
10. గురో త్తముని. 11. శుచివంతు. 12. నా మెద.
13. మిమ్మూనజేయు. 14. రాణి.

మాలిని. జయతు జయతు ధైర్యస్థైర్య గాంభీర్యధుర్యా,
జయతు జయతు కార్యాచార్య చాతుర్యవర్యా ;
జయతు జయతు [1]వీర్యస్థైర్య సౌకర్యచర్యా
జయతు జయతు [2]సూర్యాచార్య[3] శ్రీయామునార్యా. 132

యామునేయుని రాజసభా ప్రవేశము

చ. అని బహుభంగులం బొగడ నాత్మబలం బలరంగ నేఁగి త
జ్జనపతి[4]గేహసీమఁ గని చక్కఁగఁ [5]బోవఁగఁ జారు లంతలోఁ
జని యిదె వచ్చి రంచని వెసం దెలుపన్ నృపుఁడున్ బురోహితుం
డనువుగ నుండి నిండి బలువై కొలువై చెలువై [6]రహింపఁగన్. 133

చ. బహుజననాథ సంఘములు భాసిలి యుండుకటాహమో యనన్
రహిఁగొని మూఢగాఢ తిమిరప్రబలం బిల యొప్పి చూడ దు
స్సహ మగుచుండు భూవిభుని సద్మమునన్ ద్విజరాజ[7]కాంతి ను
త్సహిత దరస్మితాస్యత నుదారతఁ జేరి వసించె న[8]గ్రతన్. 134

గీ. భాష్యగురుతోడ యమునార్యపట్టభద్రుఁ
డతులమణిమయ పీఠమం దధివసింప,
జ్యోత్స్న[9]యిగురొత్తు శుచిహస్తసోముఁ డనఁగఁ
బరఁగె విద్వాంసనక్షత్రపంక్తినడుమ. 135

చ. వికసితమైనమోము తెలి పీనెడికన్నులు దీర్ఘబాహువుల్
సుకృతకపోలభాగములు చొక్కపువక్షము చారుహస్తముల్
నికట [10]తనుద్యుతుల్ మెఱయ నేర్పున నుండి నిజప్రభావమున్
బ్రకటమొనర్పఁ బత్ర మవలంబము చేసె సభాస్థలంబునన్. 136

1. వీర్యా. 2. సూర్యాస్థాఘర్యా.
3. శ్రీయామునాచార్యా. 4 గేహశీమ.
5. బోవచారు. 6. వహింపఁగన్.
7. కాంతిమాప్సహితధర. 8. నుగ్రతన్
9. మిగురొత్తిశుచిహస్త. 10. తనుజ్యుతుల్.

శ్లో. ఆశైలా దద్రికన్యా చరణకిసలయన్యాసధన్యోపకంఠా
దారక్షోనీత సీతాముఖకమల సముల్లాసహేతోశ్చ సేతోః,
ఆచ ప్రాచ్య[1]ప్రతీచ్య క్షితిధరయుగళా దర్కసోమావతంసా
న్మీమాంసాశాస్త్రయుగ్మశ్రమవిమలమనా మృగ్యతాంమాదృశోన్యః.

శా. ఆర్యాంఘ్ర్యబ్జ విహారసమ్యగుపకంఠాశైలపర్యంత మా
చార్య[2]క్ష్మాత నయానమాబ్జ కుశలేష్టాసేతుపర్యంత మా
సూర్యాబ్జార్యవతంసపూర్వచరమ[3]క్షోణీధ్ర పర్యంతముం
మర్యాదాపరుఁజూడు పూర్వయుత మీమాంసశ్రమం మాదృశుం.

మ. అని శత్రుక్షయమంత్రమో యన సముద్యల్లేఖ పత్రావలం
బనఁ గావించి మహీశుఁ గాంచి పలికెన్ మధ్యస్థులన్ బిల్వఁ బం
చిన [4]మావాదములో జయాపజయముల్ క్షేమంబులున్ గానవ
చ్చును; లేకున్నను నెట్లు తేటపడు [5]వాక్శుద్ధుల్ భవచ్ఛేముషీన్. 139

క. అన నా యనఘుని [6]పనుపును
విని మనుజవిభుండు సకల విద్వత్కవులన్
జని [7]పిలువుఁ డనుచుఁ జారులఁ
బనిచి మహాస్థాన మంటపంబున నపుడున్. 140

మ. మఱి రాజుల్ దొరలున్ ప్రధానులును సామంతుల్ హితుల్ నాయకుల్
పరివేష్టించి వసించి తన్ బొగడ భూపాలుండు కొల్వుండి యు
త్తరవిద్వాంసులు వచ్చినంత నుచితస్థానంబులం జూపి భా
సురవిద్యాపరిశీలనంబు గలదంచున్ దేవి రాఁబంచినన్. 141

రాజపత్ని వర్ణనము

సీ. చుక్కచేరు వహిం[8]చుచో భ్రమరము లున్న
ముదితక్రొమ్ముడి మొగుళ్ మట్టకున్నె,
మృదుపయోధరముల మీఱి తారక లున్న
[9]నలినాక్షి కౌను మిన్నంటకున్నె,

1. ప్రతీచ్య. 2. క్షాంతనయా. 3. క్షోణీంద్ర. 4. మావంద జయాపజయములు నా. 5. వాగ్వ్యద్ధుల్ భవత్సేముషన్. 6. పనుపున. 7. పిలువుమనుచు. 8. చిచ్చోటభ్రమనకలున్న. 9. నలినాకౌను

కలయూరులెల్ల [1]నక్కటి భూమిఁ దలకొన్న
చెలిపదంబులు కూర్మిఁ జెందకున్నె,
యరుణప్రవాళంబు లడుగుఁదమ్ములఁగొన్న
మెలఁత మేన్ మించుల మించకున్నె,
కొప్పు గొప్పౌట గని రుచుల్ గొప్పలయ్యె,
గొప్పలకుగొప్ప పిఱుఁదులై కొమరు మించె,
కాన ఘనలక్ష్మి ధనలక్ష్మి ధాన్యలక్ష్మి
ధైర్యలక్ష్ములు గలుగు సంతానలక్ష్మి. 142

శా. [2]చంద్రగ్రావ ఘనావలంబిమణి [3]చంచద్ధేమ నిర్మాణ ని
స్తంద్రప్రస్ఫుట హంసతూలికపయిన్ సౌఖ్యావహాసీనయై
సాంద్రశ్రీ దగ నైదువల్ గొలువ నిష్కర్షార్థసంవాదియై
చంద్రాస్యల్ సురఁటీలు వీవఁ గొలువై సౌజన్యయై యున్నెడన్. 143

సీ. చనుగుబ్బకాయ లంటినగుబ్బకాయలు
జాళువాతళుకులు [4]సందడింప,
[5]మేళవింపున విభ్రమించు నంగుళరేఖ
సారెసారెకు రాగ [6]సమితిఁ దెలుప,
కంకణఝుణఝుణత్కారంబు లనుకూల
కాలసంగతి రుచుల్ గ్రమ్ముకొనఁగ,
వివిధదశప్రాణ విభ్రమ[7]స్వరపాళి
చక్రతానముల [8]మూర్ఛన ఘటింప,
మెలఁత లిరుదెస వీణెలు మీటి పాడ
మెత్త నించుక నిదురించి మేలుకాంచి
మంచికలగంటి నని యెంచి [9]మచ్చికంటి
పలుకఁ జెలికత్తె [10]లడిగి రప్పట్టమహిషి. 144

1. యెక్కటి. 2. చంద్రశ్రామ. 3. చందద్ధేమ. 4. గందలింప. 5. మేళవింపభ్రమిపు. 6. సమితే. 7. స్వరూపాళి. 8. మూర్ఛలు. 9. మచ్చకంటి. 10. లడిగె.

రాజపత్ని స్వప్న వృత్తాంతము

మ. కలకంఠీ, కలగంటి నంటి వది యుత్కంఠన్ వినం బల్కె ని
క్కల గావింపు మనన్ వినుం డిదె మహాగర్వాంధుఁడై యుండి నేఁ
డలకోలాహలుఁ డెప్పుడున్ నడచు భాష్యాచార్యకట్నంబుకై
బలవత్పత్రముఁ బంచినంతఁ గని యాభాష్యుండు చింతింపఁగన్. 145

గీ. యామునాచార్యుఁ డది గాంచి యలిగి చించి
తనబిరుదు లెంచి పంచినంతటను మించి
రాజు కెఱిఁగించి రప్పించి [1]రాయిడించి
వాద మొనరించి యోడె మువ్వచనములను. 146

క. [2]అన విని తన యొక ప్రియసఖి
మన మలరఁగఁ బలికె రాజమహిషిని గని యో
వనితా, జనితామోదము
ఘనతాంతనితాంతశుభము [3]గనుకల గలిగెన్. 147

క. ఈకల నిక్కలకలకవి
మీకలకలబోదు పులకమీకలకలరేన్
వాకలకలహంబగునను
వాకలకలనంటి వింటివా, కలకంఠీ. 148

శా. శీవిం [4]బల్కె నుపశ్రుతుల్ పయిఁడికం పెల్ [5]రొప్పి నల్దిక్కులున్
గావుల్ వీచె సదాగతుల్ విసరె నిక్కం బాక్కెయాళ్వాను దా
నావాదంబున నోడిపోవు; విజయం బందున్ గురుం [6]డింపుతో
దేవీ, యేమనవచ్చు వారు పర[7]వాదిం గెల్చుటల్ క్రొత్తలే. 149

ఉ. ఈయనతాత నాథముని యీపురి నీపతితాతకొల్వులో
గాయకవారకామిను లకారణవైరముఁ [8]బూన దేవమ
ర్త్యాయతగాన మానముల నారసి యారసికుండు గెల్వలే
దా [9]మెలనాఁగ నేఁడు మొదలా జయ మన్వయకర్త వారికిన్. 150

1. రాయడించి. 2. అది. 3. గన.
4. బల్కెరుప. 5. వీచె. 6. లింపుడో.
7. వారిం. 8. దాన. 9. యల.

నాథముని దేవమానవగాన తారతమ్యముఁ దెలుపుట

క. నా విని [1]యావినుగానుల
కే[2]వినియతి సీసుపాడమె నేవినిమెద నా
నావిరిబోఁడి వచించెను
దేవేరికి నాథమౌని దీర్చిన తెఱఁగున్. 151

ఉ. నీపతితాత చోళుఁ డవనీపతిసంఘము గొల్వఁ గొల్వునన్
భూపతియున్న వేళ [3]వెలపొల్తుక లంద మెలర్ప వచ్చి తా
రాపతి దీపితాస్యముల రాపతిఁ జూచి నుతించి వల్పులన్
దాపలఁ జేరి గాసెనలదాపల వీణెలు దీసి పాడుచున్. 152

సీ. భూపాలరాగంబు భూపాలరాగంబు
నాట వాయించెఁ దా నాటవెలఁది,
ఘంటారవంబు మేల్ ఘంటారవంబుతో
మించుఁ బుట్టించె నామించుఁబోఁడి,
కల్యాణి పరిశుద్ధకల్యాణిరుచిమీఱ
నాదమ్ము గావించె [4]నాదరసిక,
శంకరాభరణమ్ము శంకరాభరణాస్య
గల్పించె రాజశేఖరులు మెచ్చ,

గౌళకాంభోజి కేదారగౌళ కాఫి
కనడ రేగుప్తి మోహన కనడగౌళ
శ్రీ వరాళి ముఖారి పూరి వికురంజి
దేవగాంధారి సౌరాష్ట్రదీపకములు. 153

క. కళ లంటి జారు మూర్ఛలు
గలుగు దశ ప్రాణతాన గతులన్ రతులన్
మెలనాఁగ దేవగానముఁ
దెలియఁగ వినిపింప రాజు దెలియక జడుఁడై. 154

1. విని. 2. వినియెతినీశను. 3. సుందరు. 4. నాదరమున

ఉ. మానవగాన మానవతి మన్నన సేసి యనూనదేవతా
గానముఁ జేయుదాని కొఱగా వన రోసి [1]యిలేశుఁ బాసి యా
గానము దేవతాప్రియము గావున మూఢు లెఱుంగ రంచు న
మ్మానిని దివ్యదేశ బహుమానము లందుచు వచ్చె మెచ్చఁగన్.

సీ. నెల [2]నేలుమోము వెన్నెలఁబోలు నవ్వు వి
        న్నెలఁదోలు వేణి వన్నెలఁ జెలంగ,
కళ లెంచు కనులు కాయలఁ బెంచు చనులు చా
        యల మించు తనువు రాయల భ్రమింప,
దరమానుగళము మందరమూనుకటి జలో
        దర మీను నాభి సుందరము మెఱయ,
రతివంటి సొబగు భారతివంటి చదువు నా
        రతి[3]వంటి కాంతి ధీరత వహింప,

చిలువచెలు వారు [4]నయ్యారుచెలు వయారె,
కరిణి కరణి [5]హసించు నిల్కడలు నడలు,
[6]ఊట లూరించు రంభ[7]ల నోరు లూరు,
లలరుఁ దమ్ముల చవులెల్ల నడుగు లడుగు. 156

చ. ఘన శశి చక్ర [8]నక్రములు [9]కైశ్యముఖస్తన గండభాగముల్
గనుఁగొని [10]మోడి శైల నభ కాననవార్ధుల శూన్య సంపని
స్వన కఠినంబులన్ విరియ జారఁ జరింప మునుంగ నల్ల వె
ల్లన గొని [11]చేతి నొంది బొరలంబడె నింతి విలాససంపదల్. 157

క. ఈరీతి మెఱసి తనలో
నారసి యారసికురాలు యాచకవృత్తుల్
తేరుగడఁ జేసి కనుఁగొనె
నారాయణుకరుణ వీరనారాయణమున్. 158

1. యావేశు. 2. నెల, 3. గంటి. 4. వ...రి చలు...యారి.
5. కరణికరణిమాసించు 6. వూదు. 7. లునూరు. 8. శక్రములు.
9. కైస్య. 10. యూడి. 11. చేతినొందఁభోవలబడె.

మ. కని భక్తిన్ గరకంజముల్ మొగిచి వేగన్ వీరనారాయణా
యనమో యంచు వచించి నెమ్మనమునం దానంద సందోహముల్
బెనఁగం దత్పురవీథిఁ జొచ్చి యచటన్ బింబోష్ఠి శ్రీనాథు నె
మ్మనమున్ బూని రమేశుసన్నిధికిఁ బ్రేమం బోయి సేవింపుచున్.159

చ. మధుకరవేణి వీణెఁ గొని మందర మధ్యమ తారకంబులన్
మధురము లూర గానము సమంచిత వైఖరిఁ బాడ నాథుఁ డా
మధురసవాణి మెచ్చి బహుమానముసేయ నమస్కరించి నేఁ
డధిగత సైతి నంచుఁ జని యప్పుడె చోళునిఁ గాంచి సొంపునన్.160

ఉ. ఓ నరనాథ నాథముని యుత్తముఁ డాఘనులీలఁ బోల నే
ధీనిధిఁగాన గానగుణదీపితుఁ డాయన దేవగాన స
న్మానముఁ దానెఱుంగు ననుమానము లేదని చాన దెల్ప స్వే
చ్ఛానుమత ప్రచార సువిచారులఁ జారుల రాజు పంచినన్. 161

క. ఆరాజభటులు వేగమె
యారాజ సమానభోగు నారాజముఖిన్
దా రరిగి పిలువ గురుఁ [1]డరు
దారన్ వేంచేసె నతియుదారస్ఫూర్తిన్. 162

క. శరణాగతుఁడగు నాథుని
శరణాగత [2]భరణు లసదశరణశరణ్యున్
శరణాగతుఁడై నరపతి
చరణములకు మ్రొక్కి పూజ సలి పిట్లనియెన్. 163

క. ఓ దేవ, దేవగాన సు
నాద మనాదరము చేసినారము, సారం
బేది యసారం బేదియొ
వేదనిధీ, మాకుఁ దెలుపవే తనివి చనన్. 164

1. డరుగారన్, 2. భర్తుర,

ఉ. నా విని నాథమౌని నరనాథునిఁ గాంచి వచించె దీని నా
నావిధ తాళమేళనములన్ వినిపింప రుచించుఁ [1]గాని యీ
త్మ్రావలయంబులన్ మనుజగానము [2]చొప్పన నూరకే రుచిం
చే వగలేమ [3]రెంటను విశేషము కష్టము దేవగానమున్. 165

క. దీని వినుపింతు వినుమీ
నే నని నాథుండు భాగినేయులఁ గొని యీ
మానవగానామానవ
గానంబులు రాజుమదికి గానంజేయన్. 166

శా. నన్నూటన్నలుబై క్రియల్ తనదు మేనన్నూట లేఖర్షభుం
డెన్నన్ ద్రావిడవేద మాళుగతులం దేర్పాటుగాఁ బాడి నాఁ
డన్నింటన్ దగు దేవగానమని విఖ్యాతంబు గావింప నా
వన్నెల్ వాసులు చూచి రాజు గురునిన్ వర్ణించి మేళ్మేలనన్. 167

మ. నవలందాకలు భ్రాంతమైన బహుమానం బియ్యగాఁ జేసి స
త్కృవులుం దారు పురాచ్యుతుండనుచు మ్రొక్కన్ నాథమౌనీంద్రునిన్
నవమాణిక్య సువర్ణపీఠిఁ గనకస్నానంబు గావించి య
ర్ణవగంభీరుని సన్నుతించి యవనీనాథుండు వర్ధిల్లఁడే. 168

క. మానాథుఁ డుమానాథుఁడు
శ్రీనాథుని దీటు రారు జితదర్పకుఁ డా
శ్రీనాథుపౌత్రుఁ డీఘనుఁ
డానాథుని కన్న మేటి యహితుల గెల్వన్. 169

క. ఫాలాక్షుఁడైన యీయన
ఫాలమునన్ నిలువఁ డరివిఫాలుఁడు బాలుం
డీలీల నెవ్వఁ డెదిరిన
నీలీలం గెలుచు నీతఁ డిందు నిభాస్యా. 170

1. గాన. 2. చొప్పన. 3. రెంటిలో.

క. నావుడు రాజకులాంగన
[1]యావుడు రాజాస్యపలుకు లన్నియు నిజమై
భావమునఁ గుదిరి యామున
భావజుఁ డల రంగపతినిభాత్ముం డనుచున్. 171

సీ. చారు షోడశకళా సదనంబు వదనంబు,
వదనంబు వాడని వనజగంధి,
పదియాఱువన్నె చొప్పడుగిండ్లు పాలిండ్లు,
పాలిండ్లు [2]వెలికిఁ జూపనిలలామ,
స్మరశూన్య పుత్రికాసాధ్యంబు మధ్యంబు,
మధ్యంబు వంపని మందయాన,
విఱ్ఱవీఁగెడు మహోర్వీఘనంబు జఘనంబు,
జఘనంబు మాయని సారవాణి,

పద్మసమ్మోద ఖగము లప్పాదయుగము,
పాదయుగ మెందు మెట్టని భాగ్యశాలి,
యామునాచార్య విజయంబు నాత్మఁ దలఁచి
యాత్మఁ దలఁచునో లేదో న న్నధిపుఁ డనుచు. 172

మ. చెలియల్ గొందఱు ముందువచ్చి వరలక్ష్మిన్ లక్ష్మిమై ప్రోచు న
చ్చెలియం గాంచి నుతించి మ్రొక్కి వినుమా శ్రీరంగమాంబా, సభన్
గొలువై భూపతి నిన్నుఁ బిల్వుమని మాకుం దెల్ప మే మిప్పుడున్
బిలువన్ వచ్చినవార మన్న నగియెన్ బింబోష్ఠి వీక్షింపుచున్. 173

ఉ. ఏమి ప్రయోజనం బౌదవె ; నేటికి రమ్మని పిల్చెఁ ; గొల్వులో
నేమి ప్రసంగముల్ దొడరె ; నేమికథల్ వినుచున్నవాఁడొకో ;
మే ; మని వారిఁ దా నడుగ, నేమన నేర్చెద మమ్మ, కొమ్మ, శ్రీ
యామునసూరికిన్ నృపుని యాప్తపురోహితుకున్ వివాదముల్.

1. యావుడ. 2. వెలిజూపనీ.

చ. అన విని నెమ్మదిం బ్రమద మద్భుతమున్ బెనఁగంగ శయ్య నొ
య్యనఁ గలగన్నచంద మిపు డబ్బె బళా యని రంగమాంబ చ
య్యన నిరుదిక్కు నైదువలు నచ్చుపడన్ వడి వచ్చి నెచ్చెలుల్
మును వెను తాళవృంతము[1]లు మోదముతోఁ గొని తన్ను వీవఁగన్.

రాజపత్ని రాజాస్థానమున కేఁగుట

సీ. మానసాంభోజాభిమానసంసక్తమై
భుజమృణాళములు సొంపున రుచింప,
సరసకువలయ [2]ప్రసన్న పూర్ణాస్యమై
నేత్రచకోరముల్ నెమ్మిఁ బొదల,
భాస్వదనంతసంపత్సభామధ్యమై
సిరులు చొక్కపుచుక్కచేరు మెఱయ,
బ్రాహ్మీవిలాససంభ్రమ సారవాణిమై
కవితామృతోదరకంప మడర,

ఘనరసామోద సరసాభిగమ్య రమ్య
నాభిముఖ్య సువివర సన్నాహ [3]మగుచు
బొరుకొను సర్వమంగళాచారములను
నడచె నవరోధ బోధబృందంబు చెలఁగ. 176

ఉ. కొందఱు సేస[4]చల్ల మఱికొందఱు నారతు లీయ, ముందఱన్
కొందఱు హెచ్చరింపఁ గని కొందఱు దీవన లీయఁ గొందఱున్
విందులకుప్పయో, విబుధవిద్రుమమో ఘనహేమవల్లియో
చందురురాణియో మరునిసాయకమో యనఁ జొచ్చెఁ గొల్వునన్.

ఉ. చొచ్చిన మెచ్చి నెచ్చెలులు చొప్పడఁగం దెరఁ బూన నచ్చటన్
మెచ్చుల రత్నకాంచన సమృద్ధిని వర్ధిలు భద్ర[5]పీఠమం
దెచ్చుగఁ గూరుచుండి [6]చదురెల్లఁ గనుంగొని యామునేయు లో
నచ్చుపడం దలంచి కనులారఁ గనుంగొని మ్రొక్కి యిట్లనున్. 178

1. గరుమ్మదమునువీనగదన్ను. 2. సుప్రసన్న. 3. మదుచు.
4. జల్లి. 5. ముంచెచ్చుగ. 6. చదరెల్ల.

రాజపత్ని యామునుని స్తుతించుట

సీ. శ్రీవత్సలక్ష్మ విశిష్టవక్షస్థలా
ధ్యక్షుఁడో పుండరీకాక్షుఁ డితఁడో;
భువనావన[1]స్వయంభూభవోద్భవభవ్య
నవ్యదివ్యసరోజనాభుఁ డితఁడో;
ధర్మసంస్థాపనార్తత్రాణపారీణ
విభవావతారుఁడో విభుఁ డితండో;
స్థూలసూక్ష్మాంతరజ్యోతిఃప్రకాశ స్వ
రూపకాంతర్యామిరూపుఁ డితఁడో;

గురుతరార్చావతారుఁడో? గురువరుండో;
షట్ప్రకారము లితఁడె యై సంభవించె;
నేల సంశయ మిపుడు నన్నేలఁ దలఁచి;
నిలిచె; నీరీతిఁ జూచి పునీత నైతి. 179

సీ. ఈ ముఖంబే కదా యెనలేనిశీతాంశుఁ
బదియాఱువ్రక్కలై బడలఁజేసె;
ఈ కన్ను లేకదా యింపైన కమలముల్
వెయ్యాఱుదళములై విరియఁజేసె;
ఈ బాహువులె కదా యెసఁగు బిసములెల్ల
ఛిద్రాత్మలుగఁ జాలఁ జివుకఁజేసె;
ఈ కరంబులె కదా యిలఁ బ్రవాళంబుల
వాడి కందుచుఁ దలల్ వంపఁ జేసె;

ఈ నడుమె సింహముల గుహ లీఁగఁ జేసె;
ఈ పిఱుందులె భూభార మీఁగఁ జేసె;
ఈ తనువె [2]కంతు నట్టేట నీల్గఁ జేసె;
ఈ పదంబులె ననుఁ దరియింపఁ జేసె. 180

1. స్వయంభువభ. 2. కాంతనటేట.

శా. వేదోద్ధారకుఁడై ధరాభరణుఁడై విజ్ఞానకల్యాణుఁడై
యాదిబ్రహ్మమునై బలిప్రహరుఁడై యాశత్రుసంహారుఁడై
యాదివ్యాస్త్రుఁడునై బలాహ్వయుడునై యాబుద్ధమూర్తై కలిన్
భేదింపంగలవాఁడునై వసుధ నిర్భీతిన్ జనించెన్ జుమీ. 181

చ. సిరిగలనేత వార్ధి రుచిఁజెందు గభీరుఁడు ధర్మమూర్తి మే
లరసినజ్ఞాని సర్వసముఁడైన మహాత్ముఁడు పూజనీయుఁడున్
వరగుణశాలి వేదనిధి వాదవిభేది గురుప్రభాకరుం
డరిసమవర్తి కీర్తిమహదాహ్వయుఁడై మనెనీ మహామహున్. 182

శా. ప్రద్యుమ్నుండు స్వరూపరూపములరన్ బ్రద్యుమ్నుఁ డౌరూపునన్
ఖద్యోతద్యుతి నిచ్చుమేను గురుఁడే ఖద్యోతక ప్రజ్ఞ సం
పద్యుక్తుం డిపు డీగుణాఢ్యుఁ డహహా, పద్యావలంబంబుచే
నుద్యోగంబు లభించె వాదమునకై యుద్యోగశాలిక్రియన్. 183

క. నాయాశాపాశంబు ల
నాయాసముచేఁ దొలంగె, నాయాశయమున్
నాయాశాంతశమంబుల
నాయాశాశ్రాంత[1]మయ్యె నాయాశయమున్. 184

క. ఈ గురువరుసంబంధం
బేగురువరు లున్న దాని కేగుణి నమరున్
కాఁగానిజనులఁ బ్రోతురు
కాఁగా నిజగురుఁడు దొరికెఁ గాఁగల నింకన్. 185

మ. మనుజుల్ గొందఱు కర్మ[2]ధర్మముల బ్రహ్మజ్ఞాన భక్తి ప్రప
త్త్యనుకూలంబుగ సంచరించి తుద నీయార్యాభిమానంబునన్
మననోపాయముఁ గాంచి విష్ణుపదసన్మార్గంబుఁ బ్రాపింతు రా
యనిమేషత్వము నాకుఁ గల్గె సులభంబై యార్యలక్ష్యంబునన్. 186

1. మయ్యెనాయాశ్రయ. 2. ధర్మములజ్ఞాన.

ఉ. ఏ నిఁక ధన్యనైతి నది[1]యెంతపతివ్రత నైతి [2]యెంతలే
కే[3]ను పు[4]నీత నైతి నది యేమికృతార్థత నైతి మిక్కిలిన్
ఏను శుభాత్మనైతి నదియెంత మహాగుణి నైతి, మీఁదటన్
ఏ నొకదాసురా లయితి నెంతద్వయార్థిని నైతి నంచొగిన్. 187

చ. కలకల నవ్వి రాజకలకంఠి బళా కలఁగంటి మీఁద రాఁ
గలకలహంబుఁ గంటి నట గాంచిన రూపవిలాస మిచ్చటన్
గలకల నిక్కమంచుఁ గరకంజము లంజలి సేసి వారిపో
కల కలరించుమానసము గల్గి గురూత్తముఁ దల్చి మ్రొక్కుచున్. 188

క. ఈయన దన ఘనసూక్తుల
నీయనద నదల్చి విజయ మీయన దనతో
నాయెడ వినుచుండెద భూ
నాయెడ వినుతించి నమ్మి నాయెడ ననఁగాన్. 189

శా. ఆలోకించిదసూయతో నరవరుం డాయామునేయాననం
బాలోకించి మదీయశాసనము దా నట్లయ్యె మేల్గీడు మీ
రాలోకింపక మాపురోహితుని విద్యాలేఖ లెక్కింప లే
కాలోచింపుట చూడుఁ డిప్పు డనుప ల్కాలించి గేలించుచున్. 190

క. రంగము వచించె సిరు లూ
రం గమనీయముగ నో సిరంగమహిప, సా
రంగమద తిలకుఁడగు శ్రీ
రంగనిజాంశజుఁడు జగమెఱుంగఁగ గెల్చెన్, 191

మ. యమునన్ డాయగఁ బోయి హాయిమెయి నాథార్యుండు శౌరిన్ విధే
యమునన్ గొల్వఁ దదంశ మీశ్వరునిపత్న్యావేశమై వీరితో
యమునన్ దా నవతారమెత్తి రని [5]తెల్యన్ వింటి నే నేయుపా
యమునన్ యామునసూరిదే జయ మవశ్యంబాయవశ్యంబుగన్. 192

1. 2. యం. 3. దే. 4. నీతి. 5. తెల్విన్.

చ. కకవిక లేక మున్ను పరకాలుఁడు చూపరకాలుఁడైన యా
త్రికవిని గెల్వలేదె వసుధేశ్వర, ఈశ్వరుదుష్కవీశ్వర
ప్రకరముఁగూర్చి పేర్చి మధురాపురి కాఁపరి [1]సంబనాదుఁడుర్
గుకవి [2]శఠారిసూక్తులకుఁ గుందెను నీతఁడె నీతఁ డెంతగుర్. 193

క. అన విని దేవిని గనుఁగొని
యను మనుజవిభుండు త్రికవియనఁ బరకాలుం
డన మధుర[3]సంబనాదుం
డన, [4]శఠజితుఁ డనఁగ నెవ్వ రది యెట్లనినన్. 194

పరకాలుని ప్రభావము

ఉ. ఏడుగడైన తేఁడడుగ నిల్లను నీకులకర్త కీర్తితో
నాడు భరించునాఁడు సుజనస్తుతుఁడౌ పరకాలుఁ డాలితోఁ
బోఁడిమి నొప్పి భాగవతపూజ భరించి సహస్రసంఖ్యకన్
వేడుకతోడ నిత్య మొకవిం దొనరించుఁ జరించుఁ జోరుఁడై. 195

ఉ. వారిధికన్యయౌ కుముదవల్లి చెలంగఁగ రంగమందిరా
గారము లుద్ధరించి కనకంబగు జైనగురున్ గ్రహించి రా
వారరు దేర సొమ్ము బలవంతులచేఁ బడె మల్లి పోయిరా
[5]గోరెడగాక యుండ కొనఁగూర్తు ననన్ జని వారు వచ్చినన్. 196

మ. కొనవే లిచ్చినఁ బుచ్చుకోక నలుకన్ గ్రోధించి బాధించి తె
మ్మని వేధించి మదించి రాజు కెఱిగింపన్ వేగ రప్పింప నా
జనులన్ బత్రములం జయించి విజయచ్ఛత్రాన్వితుండై వెసన్
జనఁ ద్రోవన్ ద్రికవీంద్రుఁ డడ్డపడి రోషాయత్తచిత్తంబునన్. 197

చ. కవిజనసంఘముల్ పదటఁ గల్పి చతుష్కవి నంటి; [6]వంట నే
మవు; నది సూప కెట్లుచను; దన్న నటన్ ఒకరింటికూడటన్
తవుడిడుకుండలో నిడినదైవముఁ దెమ్మన భృత్యు లేఁగి మా
ధవుఁ గొనివచ్చినన్ దనకుఁ దానె కవిత్వము దోఁచి చెప్పుచున్. 198

1. సంబ. 2. శఠారి. 3. సంబ. 4. శఠ. 5. గూరెడ...నొన. 6. వెంట.

ఉ. దుష్కవి గెల్వుమా యను చతుష్కవి విన్నప మాచరించి దా
నిష్కపటాత్ముఁడై హరి గణించుట చిత్రకవిత్వమైన నా
ముష్కరుఁ డంతఁ గన్గొన సముద్రములం గలనాల్గుశంఖముల్
పుష్కరమందె వచ్చి పరిపూర్ణములై ప్రణమిల్లి పోయినన్. 199

ఉ. చూచి నమస్కరించి బహుచోద్య మటంచు నుతించి మించి మైఁ
[1]జాచి నమస్కరించి కరసారసముల్ ముకుళించి యెంచి లోఁ
బాఁచి వదల్చి నిల్చి పరిపక్వుఁడ నైతి, సహించి కావుమీ,
తోఁచినవెల్లఁ దప్పులె చతుష్కవి వర్యుఁడ వీవె[2]యన్నిటన్. 200

క. [3]అనుచుఁ గవీంద్రుఁ డుపేంద్రుని
ఘనకోదండాంశజన్ముఁ గని వినతుండై
ధనవస్త్రాభరణంబులు
దనర సమర్పించి ధన్యతను బొందె ననన్. 201

శఠారి విజయము

ఉ. కంబఁడనంగ మున్ను గలుగంబడు నంటి వదేమి భూమిపై
కంబడు గంగ శంగ పలుకంబడు పత్రిక కోడి; వాఁడు లోఁ
గంబడు టెట్లు? దీని వినగం[4]బడ నిల్వక తెల్పుమన్న నా
యంబురుహాక్షి పల్కె విపులాధిపుతోడ సవిస్తరంబుగన్. 202

ఉ. రాపు రవంత లేని మధురాపురమందలి కంబనాథుఁడున్
కాఁపురమందు మందుఁడన కాపురుషప్రబలంబుతోడ వి
ద్యాపరిశీలనోన్మదము దాఁపక దిగ్విజయం బొనర్చి యా
క్షేపమహాసనంబున [5]వచింపఁడె సప్తసహస్రగాథయున్. 203

క. అప్పలుక కప్పు డొకశం
గప్పల కనుపేరు పెట్టి కప్పన లందున్
అప్పలువ నుప్పలంబని
యప్పన లిడి బుధులు దిట్టునవసరమందున్. 204

1. జూచి. 2. యెన్నిటన్. 3. అనిన. 4. బడు. 5. వచించడే.

ఉ. కారి పరోపకారి హితకారి మతారి జయాధికారి స
త్కారి జడాపహారి యవికారి మురారిబలానుకారి శ్రీ
కారి యుదారి పుణ్యసహకారి దగుఙ్ గురుకాపురాన; న
క్కారికిఁ గారిమారుఁ డనఁ గల్గె కుమారుఁడు శ్రీకుమారుఁడై. 205

ఉ. కన్నులు మూసి చన్ను విడి కావున నేడ్చుట లుగ్గు ద్రావుటల్
పిన్నతనంబు లేమి గనుపింపక యుండగఁ దల్లిదండ్రు లా
యున్నతిఁ జూచి చింతకడ నుంచి [1]చనఙ్ గమలాసనస్థుఁడై!
వెన్నునివైభవం బనుభవించి ప్రబంధము[2]లన్ రచింపుచున్. 206

ఉ. చింత లవంత లేక హరిచింత నిరంతర మబ్బినంత న
క్కాంతి దిగంతరాళములఁ [3]గన్పడ నుత్తరభూమినుండి యే
కాంతమునందు శ్రీమధురకావ్యుఁడు గాంచి నమస్కరించి య
త్యంతజవంబునం [4]దరలి దక్షిణదేశముఁ జొచ్చి వచ్చుచున్. 207

క. మోదమున వచ్చి శఠరిపు
పాదముల నమస్కరించి పదియాఱేండ్లుఙ్
భేదములు మఱచి ద్రావిడ
వేదముల లభించి చరమవేద మొనర్చెఙ్. 208

చ. మధురకవి ప్ర[5]ణీతమగు మంచిప్రబంధ...మూఢ్వత
న్మధురముఁ గ్రోలి వైష్ణవసమాజము తేజము నొంద నంతలోఁ
బ్రథమగురుండు కాలపరిపక్వముఁ బొంది త్రిపాద్విభూతికిన్
[6]బుధ నుతిఁ జేరె నర్చకము పూజ లమర్చి తదుత్సవంబుఙ్. 209

క. నిమ్నోన్నతు లరయుటకై
యామ్నాయములెల్ల ద్రావిడామ్నాయము లా
యామ్నాయవేద్యుఁ డొనరుచు
టామ్నాయగరిష్ఠు లలర నరిబిరు[7]దూఢఙ్. 210

1. చర్ణ. 2. లఁ ద్రచింపుచుఙ్. 3, గన్పడు. 4. దరవి,
5. ప్రవీణమగు. 6. బుధు. 7. మూఢఙ్.

చ. బిరుదురవంబులఙ్ విని తపించి గుములగొని కంబనాథుకిం
కరజనులెల్లఁ బెల్లగిలి గ్రమ్మక వారల నడ్డగించి భీ
కరముగఁ బల్కె [1]పల్కుపని గా దిది; కంబని గెల్చునంత మీ
బిరుదులు చెల్లు; నూరకె జపించిన మే మిటఁ జెల్లనిత్తుమే. 211

ఉ. కంబని గెల్చి శంగ[2]పలకన్ గృతి పైకొని చేయుదాఁక మీ
కంబుదవర్ణు నాన; బిరుదావళి చెల్లదు; బల్మి వల్దు ని
క్కం బన నొప్పి యామధురకావ్యుఁడు పల్కె వినుండు [3]మాకు దూ
రం బట రాఁ బొసంగదు పరామరిసింపుఁడు ఒండు చెప్పెదఙ్. 212

ఉ. శ్రీకురుకాధినాథుఁడు రచించిన ద్రావిడవేదమందు నే
మీ [4]కొకపత్ర మిత్తు; నది మీ[5]రట కంబని [6]కీయ నాతఁడుఙ్
* గైకొననేని నీ బిరుదు గల్దిక కానిది గల్ల దిట్టు లాఁ
గాక వృథాప్రసంగములఁ గాదనఁ బత్రికఁ బూని వారలుఙ్. 213

మ. చని యప్పత్రిక [7]కంబనాథుని కరాబ్జాతంబునం బెట్టిరఙ్
గని శంగప్పలకఙ్ గడం గిడినఁ [8]జక్కఙ్ [9]మూర్ధఁ బైకొన్న నా
ఘనతేజోన్నతిఁ గాంచి దానయభయాక్రాంతాత్ముఁడై భక్తిచేఁ
దనివారఙ్ వినుతించి సోడి యొకగాథా[10]కావ్య మర్పింపఁడే. 214

ఉ. కంబనికన్న నీతఁ డధికం బగునే; బహువేదశాస్త్ర పా
ఠంబుల నేర్చి పత్రిక కొడంబడఁడే; ధరఁ గారిమారసా
మ్యంబు వహించు యామునహిమాంశుఁడు గెల్వకపోవునే; వృథా
లంబనమేల; విప్రునిబలం బది [11]యెంత తృణోపమాన[12]మా. 215

సీ. కాళియాహి జయింపఁగాఁ గృష్ణుఁ డుదయించు
కరణి వైదికు గెల్వఁ గలిగె నితఁడు;
బలిగర్వ మణఁప సంభవమైన వామను
వసతి విప్రుని గెల్వ నెసఁగె నితఁడు;

1. పల్కు. 2. శంగపలక్కు. 3. మాక.
4. కొన. 5. పట. 6. కిండు.
7. బంపినాడు. 8. జక్కు. 9. మూర్ధ్నిపై.
10. కార్య. 11. యంత. 12. ముఙ్.

* గైకొననే నిబిరుదు గలందిక నిది,

జమదగ్నిసుతు నొంప జనియించురాముని
పగిది బ్రాహ్మణు గెల్వఁ బఱఁగె నితఁడు;
గాధేయు క్రోధంబుఁ గలఁచు [1]వసిష్ఠుని
[2]వలెఁ బురోహితు గెల్వ వచ్చె నితఁడు;
మధుర [3]విద్వత్కవుల నెంచి మహిపుశుల్క-
మవనిపైఁ బడ వాదించినట్టి విష్ణు
[4]చిత్తురీతిని నతని నువ్వెత్తుగాఁగ
గెలువ వేంచేసె నితఁడు భూవలయమునను. 216

చ. అన విని భూవిభుండు వనితా, హరిమానసుఁ డంటి [5]వాయనే
[6]యనువున సభ్యులెల్లఁ గన నంచితశుల్కము [7]రాలఁ జేసె నే
వినిమెద దీనిఁ దెల్పుమ [8]సవిస్తరతన్ దెలియంగ నావుడున్
మనసునఁ బొంగి యంగన క్రమంబునం జెప్పఁ దొణంగె నాథుతోన్.

విష్ణుచిత్తుని మహిమాభివర్ణనము

మ. కలుగున్ బాండ్యధరాతలంబున మహాగంభీరమై సారమై
లలితంబై శుచియై సువర్ణమయమై లావణ్యమై పుణ్యమై
చెలువై ప్రాభవమై మణి[9]ప్రబలమై శృంగారమై శ్లాఘ్యమై
[10]విలిపుత్తూ రనుపేరి పట్టణము శ్రీవిన్ స్వర్గతుల్యంబుగన్. 218

సీ. కొమరైన కొమ్మలు కోటకొమ్మలు చూచి
రంభాదు లానందరసముఁ గ్రమ్మ;
[11]కటినొందు కమ్మలు కందకమ్మలు గాంచి
భోగీంద్రలోకంబు భోగమంద;
క్రమపదార్పులు పరాక్రమ పదార్పులు నెంచి
ఘనజగత్ప్రాణు లక్కడఁ జరింప;
గురుకుంభినికరాళి... కుంజరపాళిఁ
గని విష్ణుపదము లోఁగొని వసింప;

1. వశిష్టుని. 2. వకి. 3. విద్యత్కోల. 4. జిత్తు. 5. వాయె. 6. యెనవున.
7. వ్రాల. 8. నవిస్తరతన్. 9. ప్రభలమై. 10. విలిభూత్తూగనురిపే. 11. కడినాందు.

నూరుభవభూతి పదజుల [1]నుత్తరాప
మునలు లభినుతి గావించి మురిపె మమర;
సకల గురుజనలోచనోత్సవము దనర
విల్లిపుత్తూరు సురలు భావింప నొప్పె. 219

సీ. పట్టెలా వజ్రాలపట్టెలౌ, జాదుల
బోదెలా నీలాలబోదె లగును,
జాజులా పవడాలజాజులౌ, పస నల్కు
పచ్చలా పచ్చల పచ్చలగును,
కలపముల్ నెలరాల కలపంబులై మించు,
ముగ్గులా ముత్యాల ముగ్గులగును,
తెరలు వైడూర్యంపుఁ దెరలై ప్రకాశించు,
జ్యోతులా కెంపులజ్యోతు లగును,

అమితజాంబూనద ప్రభాయతవితాన
సమితియై యొప్పు పుష్యరాగములకలిమి,
యొఱపు గఱపుచుఁ జేయక యొనరుపనుల
విల్లిపుత్తూరు సిరులతో వెల్లివిరియు. 220

చ. వదనభుజోరు పాదజులు వాగ్బలపణ్యహల ప్రసన్నులై
చదువులు సాములున్ వెలలు సస్యము లబ్బ త్రయీప్రతాపసం
పదధనధాన్య వృద్ధులఁ గ్రమంబున నబ్జజు రాము శ్రీదు నిం
పొదవుహలిన్ విదల్చి విలిపుత్తురిలో విహరింతు రెమ్మెడన్. 221

చ. ద్విరద తురంగ సైన్యరథ బృందములున్ బలవేగసారసో
త్కరవిశదస్ఫుర న్మద పదస్ఫుట పూర్ణమహోన్నతంబులై
గిరి హరిణాబ్జ మేఘముల గేలిడి యంబర మంటి పాదముల్
జరచి రవించి దట్టమెయి సారెఁ [2]జెలం గలవిల్లిపుత్తురన్. 222

1. నుత్తరంపు. 2. జలం.

సీ. అడుగులు హృదయశల్యంబులౌ విటులకు,
జంఘ లమ్ములబోన్లు జారులకును,
కట్టుకంబము లూరుగమి పాంథకోటికి,
కటు లతిభారముల్ కాముకులకు,
[1]కౌనులు శూన్యముల్ గలపల్లవులకెల్ల,
వలిచన్నుఁగవ రొమ్ము వసు[2]రహితుల,
కాళయంబులు [3]కంఠ పాశముల్ వరులకు,
నిండారు [4]షిద్గుల గుండెదిగులు,

వేణు లెప్పుడు విరహుల వెన్ను [5]తఱటు,
లంగము[6]లెయుర్లు భుజగుల కనుదినంబు
ననఁగ [7]వలపించి వలపించి యపనయించు
[8]తరుణ వారాంగనల నొప్పు ధన్విపురము. 223

సీ. గోరంట వలెఁ జుమీ కొమరు మర్వముజోడు
మనుచు ముమ్మాటికి మాట వలదు ;
కలువ గావలెఁ జుమీ కలికిజాతులుగూర్చి
వట్టివేరులు పూని వలపవలదు ;
దండ గావలెఁ జుమీ తన్వి[9]బొందునమర్చి
బాగడఁ జేపట్టి చూ పునుపఁ గొనదు ;
నీ వియ్యవలెఁజుమీ నేవడమ్ములపేరు
కోరకమ్ములమీఁదఁ గొసరు లరుదు ;

అనుచు నర్మోక్తు లలరంగ నాడువారి
కలిమి వెలసేసి విటులెల్లఁ గ్రమ్ముకొనఁగ
పుష్పలావిక లాధన్విపురమునందు
విటుల కెక్కుడునై పూలు విల్తు రధిప. 224

1. కానులు. 2. లహితుల. 3. కండ.
4. విషదుల. 5. తరటి. 6. లవేయులుర్
7. రలపించి. 8. తురుణ. 9. జొందుమర్చి.

మ. స్తనముల్ బంతుల లేదుబంతి యనుచుర్ జై గూడియాడున్ విలో
కనముల్ మీనములన్ బుటంబు లిడుచున్ గాఁడన్ వలల్ వైచు నా
ననముల్ రాజును ద్రోసిరాజని కళల్ నానాఁట లెక్కించు నొ
య్యన నింతుల్ కొనగోళ్ళఁ జుక్కల నుచుక్కం ఛెంచు నవ్వీడునర్.

క. మాధవచరణారాధన
బోధాయను లలర విల్లిపుత్తూ[1]రమునన్
మాధవుఁ డట వటదళమున
మాధవుఁడన నొప్పియుం డుమాధవుఁడెన్నన్. 226

మ. సిరి మీఱన్ వటపత్రశాయి దగ నా శ్రీవిల్లిపుత్తూరిలోఁ
బెరియాళ్వారను పేరి సూరివరుఁడున్ బెంపొంది జన్మాదిగా
హరిదాస్యవ్రతుఁడై నిరంతరతదీయారాధనుండై మహో
త్కరుఁడై సత్కరుఁడై వనావనచమత్కారంబునన్ వర్తిలున్. 227

చ. మరువక మాలతీతిలక మాసహకార రసాల మల్లికా
కురవకపారిజాత తిల కోకనదోత్పల మాధవీలతా
తరుతులసీతలామ్రక వితాన ముమానవ సేవ్యమై తగన్
మరువక [2]బోదె పాదు మడి మానోగి మన్ నవరించి పెంచుచోన్. 228

సీ. సరసులు కవిసేవ్యసరసులై వర్ధిల్లు ;
చిగురులు వనమరీచిగురు లగును ;
మల్లులు మదరాజమల్లులై రంజిల్లు ;
పొగడలు తెరువరుల్ పొగడ నెగడు ;
తమ్ములు నమి[4]తవాతమ్ములై వర్ధిల్లు ;
వల్లులు రుచి నాగవల్లు లగును ;
కుముదంబు లలరి [5]సంకుముదంబులై యొప్పు;
తరువు లాకసము కు త్తరువు [6]లిచ్చు ;

1. రవరుర్. 2. బోలె...మానోగి...రెంచుచోర్. 3. లగెచు.
4. లూతమ్మ. 5. నంకుముదంబ. 6. లియ్యు.

దళము లానందబృందకందళము[1]లగును ;
పొదలు నానాఁట శోభిల్లి పొదలుచుండు ;
[2]మలయవాతంబు లేవేళ మలయు నచట ;
చిలుకపలుకులు కలకలఁ జిలుకు నహహా. 229

క. [3]త్రోఁటన్ బెంచెడివాఁ డొక
నాఁటన్ వర్ధిల్లఁజేసి నవకుసుమములన్,
పేటిక నించి సరమ్ములు
నేటించి యొసంగు హరికి నిచ్చకు నిచ్చన్. 230

చ. సరములు విష్ణుచిత్తమునిసత్తముఁ డుత్తమవృత్తిఁ బెక్కువా
సరములు విష్ణుచిత్తము ప్రసన్నముగా నొసఁగంగఁ జెంగటన్
సిరి దొలఁకంగ భోగములచే మధురాపుర మొప్పు ; దానికిన్
దొరయగు పాండ్యరాజు వరదుం డన సంపదయుక్తుఁడై తగున్. 231

పాండ్యరాజు వృత్తాంతము

సీ. మేలైనమిత్రుల మేనికాంతులఁ బ్రోచు ;
ఘనుల దానస్ఫూర్తి మనిచి పెనుచు ;
తమ్ములఁ బోషించి తనపదమ్మున నిల్పు ;
అమరరంభల కూరు [4]లరణ మొసఁగు ;
నాభీలసరసుల నాభిముఖ్యతఁ గ్రమ్మ ;
కుముదసంతతిఁ గటాక్షమున నేలు ;
శుచిమీఁజురాజుల సుముఖుఁడై పాలించు ;
ఆగమజ్ఞుల మాట లాదరించు ;

గురుమణుల కగ్రహారమ్ము లిరవుచేయు ;
బుధసమారాధనంబులు పొసఁగ నడపు ;
పాండ్యమండలమెల్ల మేల్పడ వరించు
మధుర రక్షించు నినుఁడు దా మధుర ఘనుడు. 232

1. లగుచు, 2. మలము, 3. ఆటక్షభెంచెటి, 4. లరుణ,

మ. నడురేయిన్ బుడమీశుఁ డప్పురి జనానందంబు ఖేదంబుఁ దాఁ
గడతేర్పం గన నంచు డెందమున సత్కారుణ్య ముప్పొంగి న
ల్లడ లందందుఁ జరింపఁ గంబడి నొడల్ గాఢంబుగాఁ గప్పి సం
దడి లేకన్ గడు నొక్కఁడై వెడలె సద్మం బంఘ్రిసద్మం డటన్. 233

ఉ. జారులు గాంచి జారుఁడన జారుచుఁ జోరులు చోరుఁడే యనన్
దూరుచుఁ గల్మిలేమి సుఖదుఃఖము లల్కలు కోపతాపముల్
కూరుము లీరసంబు లభుకుల్...నుడు లాలకింపుచున్
ఆరసి చూచి [1]యూఱడిలి యారసికాగ్రణి వీథి నొక్కచోన్. 234

క. పంచశరుఁ డనఁగ ముంగిటి
పంచన్ శయనించి యొప్పుబ్రాహ్మణుఁ గని రా
జంచితమతి వాకిట నిదు
రించు టదేమనుచుఁ బలుకరించిన నతఁడున్. 235

సీ. పూర్వాపరార్జితాద్భుతపాప మడఁగంగ,
సత్యశీలంబు లచ్చటఁ దగంగ,
[2]కర్మవ్యపాయసౌకర్యంబు లొనఁగంగ,
సకల[3]రోగంబు లచ్చట దిగంగ,
అష్టాంగ యోగ భోగానంద మెదుగంగ,
పంచేంద్రియంబులభ్రమ లణంగ,
పరతత్త్వబోధ ప్రభావంబు లెసఁగంగ,
కామమోహాత్ములఁ గని నగంగ,

గంగఁజెలగంగ మునుగంగ ఘనదృగంగ
మాసఁ [4]జెలఁగంగ నేఁబోయి యచట గంగ
లాడి మరుగంగ జరుగంగ నరిదిగంగ
నిదురఁ[5]దూఁగంగ నిందుంటి నేఁ దగంగ. 236

1. యూరడిలి. 2. కర్మాద్యుపాయ. 3. రుగ్మంబు.
4. జలగంగ. 5. దూరంగ

చ. అన విని భూవిభుండు ముదమంది [1]దరస్మితుఁడై బుధోత్తమున్
గనుఁగొని పల్కెఁ బుణ్య [2]మెసఁగంగ భవం బణఁగంగ గంగకున్
జని యటఁగల్గు మానిజనసన్నిధి నెన్నికలైన ధర్మముల్
వినినవి గల్గెనేని యవి వేడుకతో వివరింపు నావుడున్. 237

సీ. *అలజడి[3]నెలలెన్మి దల జడినెలలకై
వలయు వస్తువులు దా వలయుఁ గూర్ప,
నిసి కనిశంబు మానిసి సర్వసామగ్రి
[4]దా సమార్జించియు దాఁచవలయు,
వృద్ధాశ్రమకు రాజవృద్ధశ్రవుల వేఁడి
యింపైనపైఁడి గడింపవలయు,
పరతత్త్వ మరయక పరతత్త్వనిర్ణయం
బీజన్మమున నరుం డెఱుఁగవలయు

నను ఘనశ్లోక మొకటి దా నానతిచ్చి
దానియర్థంబు తెలుప నాధరణివిభుఁడు
విని మహానందరసవార్ధి మునిఁగి తేలి
యలరి పరతత్త్వ మేఁ గాంతు ననుచుఁ జెలఁగి. 238

ఉ. వల్లభు లెవ్వడైన జనవల్లభుఁ డుల్లము పల్లవింప శ్రీ
వల్లభుఁ దప్ప తప్పుటిలవల్ల ప్రభుత్వమువల్ల సంపదల్
వల్ల నటంచు సంపదునివల్లఁ గనుంగొని కర్మధర్మముల్
కల్లరిబుద్ధి సల్పితిమిగా, పరతత్త్వముఁ గాన మెంతయున్.

శా. ఉద్యోగం బిది గాదు లేదు పరతత్త్వోపాయముం [5]దక్క నే
విద్యల్ నన్నుఁ గృతార్థుఁ జేయ వనుచున్ వీక్షించి హేమంబుతో
విద్యాశుల్కముఁ జేసి రాజు సభలో వ్రేలించి చాటింపఁగా
విద్యావంతులు వచ్చి మెచ్చి మది నువ్విళ్లూరఁ దామయ్యెడన్. 239

* శ్లో. వర్షార్థ మష్టౌ ప్రయతేత మాసాన్, నిశార్థ మర్ధం దివసం యతేత;
వార్ధక్యహేతో ర్వయసా నవేన, పరత్రహేతో రిహ జన్మనాచ. మూలము.

1. ధరాస్మితుడై. 2. మొసగంగ. 3. నేలలేన్మిద...నేలకై. 4. దాప. 5. దొక్క.

సీ. మతిచెడి బ్రహ్మాహ మస్మి కొందఱు పల్క,
అహమస్మి యని కొంద ఱాసపడఁగఁ,
అతిథులై ఈశ్వరోఽహము కొందఱు వచింప,
నార్తి సోఽహం బ్రహ్మ మనుచుఁ గొంద
ఱర్థకాంక్షల మనో బ్రహ్మేతి కొందఱు,
దారిద్ర్య లందఱుఁ దత్త్వమసిని,
హీనులై యానంద మే బ్రహ్మమని కొంద,
ఱల్పులై జీవోఽహ మనుచుఁ గొంద,

ఱిట్లు [1]వాదించి స్థాపించు నెఱుక లేక
ఖేదములు పొంది శుల్కంబు [2]క్రిందఁ బడదు
మా యదృష్టము లనుచు నమ్మాయిజనులు
ధనపిశాచంబు [3]పీడించి తల్లడింప. 240

మ. హరిచిత్తున్ వటపత్రశాయి గని పుత్రా, వేద వేదాంత [4]వా
గ్ఝరి మీఱన్ మధురాపురంబునకు వేగం బోయి నన్నెన్నిటన్
బరతత్త్వంబని తెల్పి శుల్క[5]మురలన్ బ్రాపించి రాఁ బొమ్మనన్
పెరియాళ్వా రరుదెంచి రచ్చటికి సంప్రీతిన్ సురల్ మెచ్చఁగన్. 241

క. అరుదెంచి తత్సభాసదు
లరుదెంచి విరించికైన నరు దెంచెదరన్
హరి మానసమున నిల్పుచు
హరిమానసముని వసించె నర్పితప్రీతిన్. 242

క. వసియించిన విద్వాంసులు
హసియించిన బుధులు చూచి యజ్ఞానమునన్
నసియించిన పరవాదులు
[6]కృశియించిన నిన్నిటికిని కిల్బిషమతులై. 243

1. వ్యాపించి...తెఱుక. 2. క్రిందు. 3. పీడించు తల్లడించు.
4. వాగ్ఝరి. 5. ములరన్. 6. కృసి.

మ. పరతత్త్వంబు పరాత్పరుండు పరమబ్రహ్మంబు సాధారణా
క్షరసద్బ్రహ్మము రీతిశబ్దములు తత్తత్సాధ్య సాధారణా
క్షరనారాయణ వాచకంబులు పునస్సత్యంబు లౌనంచు శ్రీ
హరిచిత్తున్ ప్రణవోధనుశ్రుతి శిరహ్యాత్మేతి వాచ్యంబులన్
పరతత్త్వం బానరింప శుల్క మిల శుంభత్కాంతితో రాలినన్. 244

క. పరతత్త్వమైన హరి దాఁ
బరపక్షులు పొగడ భక్తపరవశుఁ డగుచున్
పరమాదరమున వారికి
స్థిరముగ సాక్షాత్కరించు తీరున నుండెన్. 245

ఉ. అప్పుడమీశుఁ డప్పుడు జయధ్వను లంబరమెల్లఁ గప్పఁ దా
ముప్పిరిగొన్న మోదమున ముందుగ వచ్చి తదంఘ్రిపద్మముల్
గప్పి నమస్కరించి వరగంధకరీంద్రముమీఁద నుంచి యా
యప్పని [1]నప్పురాంతరమునందు మెఱింపఁగఁ జేసె భూవరా. 246

క. దిగ్గంతులైన విప్రులు
[2]ముగ్ధులగతిఁ జూడ మింట మురహరిఁ గని [3]యున్
స్నిగ్ధంబుగఁ బల్లాండని
వాగ్ధోరణిఁ జూపి గెలిచె వరయాళ్వారున్. 247

క. ఇత్తఱి నెత్తరి యాహరి
చిత్తుని [4]సచ్చరితమెల్లఁ జెప్పితి నీతో
నుత్తముఁ డీ గురుచిత్తజుఁ
డత్తఱిఁ దా గెల్చు నిక్క మవనీనాథా. 248

శా. వాదం బంది జయింపఁగూడ దితనిన్ వ్యాసాదిసంఘంబు త
ద్వాదుల్ మాయల కేమి లెక్క మన విద్వాంసుండు నార్యుండు సం
వాదం బందుటఁ గంటి స్వప్నమున నస్వప్నాదు లెన్నంగ నా
పాదించెన్ వడి మూఁడుయుక్తులు నభిప్రాయంబుగా దెంతకున్. 249

1. యప్పురాంతరము. 2. ముంగ్దల. 3. యూ. 4. తచ్చెరిత.

రాజదంపతుల పంతములు

ఉ. నావిని చోళభూమిపతి నాతిఁ గనుంగొని స్వప్నదృష్టముల్
ప్రోవగు భావదృష్టములు బుద్బుదదృష్టము లెండమావులున్
జీవనదృష్టముల్ తుహినశీకరదృష్టము వర్తమానమం
దేవిధి నిల్వవచ్చు బుధు [1]లెల్లెడఁ దెల్పఁగ నీవెఱుంగవే. 250

మ. అనఘుం డాప్తపురోహితుం డఖిలశాస్త్రాభ్యాస సర్వార్థసూ
చనుఁ డంభోనిధి మధ్యదేశముల రాజన్యుల్ గడున్ మెచ్చ వ
ర్తనలం జేసుక మించియుండు మనసంస్థానంబునం దెప్డు డీ
ఘనకోలాహలుఁ డేల యోడుఁ ; బరపక్షాలాపముల్ పాడియే. 251

ఉ. నిన్నఁటిబాలుఁ డాతఁ ; డవనిన్ నటియించినమేటి యీతఁడౌ ;
నెన్నిటనైన గెల్చునని యెన్నిటఁ దెల్పెద వేటి[2]మాట ; నీ
వన్నటులైన శాస్త్రబల మన్నటు లెంచెద రందు కేమి ; నే
మన్ననఁ జేయువాని గరిమన్ ననలూర భజింపఁ జెల్లదే. 252

ఉ. వారిజనేత్రి, నీవు పెరవారి[3]జయం బెదఁ గోరి స్వీయు[4]లా
వారిఁ [5]జెడన్ దలంచెదవు వారిజగర్భుని[6]శక్య మానె మా
వారి జయింప ; లోఁబడనివారి జగంబున నోట నోటమా
వారి జతంబు గెల్చు గల వారిజయోక్తులు తేటచేయవే. 253

చ. వనరుహగంధి, నీకు తెరవా తెరవా తెరవాడనాడ న
వ్వనరుహసూతిజాతిజుఁడు వాఁడనివాఁడని వాడ నీవు నీ
నెన రది లేదు నాయ మవునే యవునేయవునేఁటిదాఁక నే
మనమున నమ్మియుండు మనమామనమామనమాన...దనన్. 254

చ. సతి పతిమోముఁ గాంచి గురుచంద్రునివైభవ మెంత తెల్పినా
మతిని ససేమిరా యనుట మానవు ; మానవులం దరింప నీ
క్షితి నవతార మెత్తి ; రిది సిద్ధము బుద్ధిఁ దలంపు ; [7]మిందు కేఁ
బ్రతిన యొనర్తు గెల్తురని ; పాముని బట్టుదు ; మిన్నుముట్టుదున్.

1. లెల్లడ. 2. మాటి. 3. జయించెద. 4. డై.
5. జడన్. 6. శఖ్య. 7. మెందు.

ఉ. రోహితమాంసమోహితుఁ బురోహితు నాహితుఁ డంచు నంస నా
[1]రోహితుఁ జేసి రేతరి తిరోహితుఁడై చెడఁడంచు [2]నెంచి దా
సోహము సల్పె దే మహహ ; సోహము దాహముగొన్నవాని సం
దేహము మాని పూనుకొని తెల్పె [3]ద దేమన నేర్తు నీమదిన్. 256

క. అద్వైతయుక్తులు విశి
ష్టాద్వైతోక్తుల విడల్చి యామునగురుఁ డీ
విద్వాంసుని [4]గెలువనితఁడి
సీద్వారపుఁగాఁపు[5]వేఁపు లేఁ బోషింతున్. 257

మ. ఇది నేఁ జేయకచేయఁగా ననిన భూమీశుం డుమేశుండు నేఁ
డదయుండై బుధు నోడఁజేయఁడని ధైర్యం బాత్మలో నిల్పి యా
[6]మదిరాక్షిం గని నిక్కమా యనుచుఁ బల్మాఱుఁన్ విచారించి నే
మది నేనేమి ప్రతిజ్ఞ చేతునని యాహ్లాదంబుతో నిట్లనెన్. 258

శా. ఆదేశం బెడలన్ బురోహితుని నాయాచార్యవర్యుండు నా
నాదేశంబులవార లెన్నుకొన విన్నాణంబుగా గెల్చినన్
నాదేశంబున నర్ధరాజ్యము ప్రసన్నాత్మన్ సమర్పింతు నే
నాదేశభ్రమ మాని మత్సదృశదేశాధీశు లౌనా నరన్. 259

ఉ. రాజ్య[7]మొసంగ నేని నను రాజనరాదని భర్తృ[8]భార్యలున్
పూజ్యములైన పంతములు పూని సభాసదు లెన్న భోగసా
మ్రాజ్య మెలర్ప [9]నుండిరని యచ్యుతుఁ డంగనతో వచించె సా
యుజ్యమునందనన్ మునివరోత్తము లవ్వలఁ దెల్పు నావుడున్. 260

క. నాగేంద్రశయన రక్షిత
నాగేంద్ర ఖగేశయాన నాకారిజితా
నాగేంద్రభూషనుత పు
న్నాగసుమార్చితపదాబ్జ నారదవరదా. 261

1. రోహితు. 2. నెంచె. 3. రదేమన. 4. గెలువనీ. 5. వేఁపు.
6. మదిక్షిన్. 7. మొసంగ. 8. భార్యయున్. 9. నుండరని.

నరనరనాథ నాథయుగనాటకనాటక భవ్యభవ్య భూ
సుర[1]సురసేవ్య సేవ్యమత శోషణ శోషణదాహదాహకి
న్నరవర వర్ణవర్ణన వినాయక నాయక దేవదేవ పు
ష్కరకరవక్త్ర వక్త్రదశఘాతకఘాతక మోక్షమోక్షదా. 262

మాలిని. విమతకుమతనాశా వేదవేదాంతకోశా
సమహితజితపాశా సమ్యగర్చావివేశా
విమలగుణభృదాశా వేదమాతానివేశా,
భ్రమవిషయనిరాశా భర్మవల్లీరమేశా. 263

గద్య. ఇది శ్రీమద్వేదమార్గప్రతిష్ఠాపనాచార్య శ్రీశైలదేశికమహాప్రసాద
లబ్ధకవితావిచిత్ర నిఖిలభాగవతమిత్ర శఠమర్షణసగోత్రాపస్తంబ
సూత్ర పరమపవిత్ర తిరుమల చిగుళ్లి రేవులవంశాబ్ధిచంద్ర వృద్ధానంత
దేశికేంద్రపౌత్ర భరతమత్తేభకోలాహలకంఠీరవబిరుదాంక శ్రీనివాసా
చార్యపుత్ర శ్రీమద్వీరరాఘవపరివ్రాజకాచార్య చరణారవిందయుగళ
సమాశ్రయచరిత్ర శ్రీకాంతకృష్ణగురువరకృపాపాత్ర సరసకవి వేంకట
కృష్ణమాచార్య ప్రణీతంబైన శ్రీమద్యామునవిజయవిలాసంబను
మహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము,

---

1. సురు.

యామున విజయ విలాసము

పంచమాశ్వాసము

క. శ్రీకర కరుణాకర వర
కాక్షోదరశయన నయనకమలా కమలా
ప్తా కమలోద్భవభవనుత
కేకీపింఛాంగభూష కింగృహాపోషా. 1

గీ. అవధరింపుము శౌనకాద్యఖిలమునులఁ
గాంచి కరములు మోడ్చి య[1]క్క-థకుఁ డనియె
నారమాదేవి యవలివృత్తాంత మంతఁ
దెలియ నడిగిన శౌరి వైదేహిఁ జూచి. 2

క. ఆస్థానమంటపము త్రిది
వాస్థానమురీతి నీతి వదలకయున్నన్
స్వస్థాపనములు చూచి స
భాస్థలమున సురలు నరుదు[2]పడి రబ్జముఖీ. 3

ఉ. రాజవిరాజితాస్య గురు రాజజయంబుఁ దలంప రాజు లో
[3]రాజిలి రాజశేఖరుఁడు రాజపురోహితు గెల్వఁ[4]జేయఁడే
రాజసమొప్పఁగా ననఁగ రాజసభాసదు లెల్ల నాత్మలన్
[5]రాజసతిప్రతిజ్ఞ [6]చెడరా దని పల్క- రుచించె నయ్యెడన్. 4

1. కథకు. 2. పతిరజ్ఞ. 3. రాజివి.
4. జాయడే. 5. రాజసెతి. 6. చడ.

క. పత్రావలంబనం బతి
చిత్రము గావించి గురుఁడు చెలఁగుచు నుండన్
పాత్రాపాత్రము లరయక
పత్రంబులు వ్రాసి నోరుపడి బుధుఁ డుండన్. 5

ఉ. వాణి భవద్వశంవద ; భవానివరప్రదవై రుచించు గీ
ర్వాణివి నీవు దీనుఁడగువానిక్రియన్ వసియించు టేమి ; నీ
వాణివిలాస మెంచి [1]పెరవాని భజించి జయించు మంచు ని
ర్వాణమునన్ ధరేశుఁ డన వాణి మెదల్చుచు విప్రుఁ డెంతయున్. 6

సీ. కూప[2]పార్ష్ణిన్ రుచి కుంకుమ[3]పంచు ప
ట్టంచు దోవతి పింజె[4]లావరింప,
వక్షుస్స్థలంబుతో వయ్యార మొనరించు
తెలివైన [5]జందెముల్ దీడితీడ,
మేని [6]కడాని క్రొమ్మించు కాంతికి ఛాయ
సవరించుశాలు [7]వంసమున నొత్త,
గండయుగీచంద్ర ఖండ పాండిమము వ
న్నెలఁ బెట్టు మకరకుండలము లూఁగ,

[8]కేలు చిగురాకు పసిమితోఁ గ్రీడ[9]లాడ,
పొదలు పండాకు లంగుళచ్ఛదలఁ [10]బొదువ,
మందహాసంబు గావించి [11]మధురఫణితిఁ .
బలికె భాష్యార్యుతోడఁ గోపంబు చిలుక. 7

1. పర. 2. పార్ష్ణిన్. 3. బంచు.
4. సావరించు. 5. జంధ్యముల్. 6. కడాణి.
7. వంశముననొత్తు. 8. కేలి. 9. లాడు.
10. బొదవు. 11. పధురఫణతి.

కోలాహలుఁడు భాష్యగురు నధిక్షేపించుట

చ. అహహహా! భాష్యదేశిక, మహామహిమల్ గలవాఁడవై యిటుల్
మహితవివేకు లెన్నుకొన మమ్మనికిన్ జెనఁకన్ దలంచితో ;
తహతహ లేమి లేక బెడిదంబుగ నిద్దురవోవు బెబ్బులిన్
గహనమునందు మేల్కొలుపఁ గాంచిన వెఱ్ఱిమృగంబు కైవడిన్. 8

చ. బిడియము వీడి మోడక నభీరుఁడవై యరుదెంచి తౌనె యీ
బుధతతితోడఁ గూడుకొని ; బోరున నే నిఁకఁ జివ్వ రేగితే
[1]గడియయు నిల్వఁగూడ; దిటఁ గంపము నొందఁ బనేమి ; యింటికిన్
బుడిబుడిఁ బొమ్మి; కట్న మిటు పుచ్చుము పొచ్చెము లేక చెచ్చెరన్.

శా. నీ సాహిత్యము నీ యలంకరణముల్ నీ నాటకజ్ఞానమున్
నీ శాస్త్రంబులు నీ చమత్కృతములున్ నీ వాక్పటాటోపమున్
నీ సామర్థ్యము నీ కవిత్వ[2]ఝరియున్ నీకున్న పాండిత్యమున్
నీ సారజ్ఞత నీ విశిష్టమతమున్ నీ భాష్యమున్ గ్రొత్తలే. 10

సీ. భాష్యంబు వచియింపఁబడిననాఁటికి నేఁడు
బోధింప శిష్యుండు పుట్టి వచ్చె,
శాస్త్రంబు లరుదుగాఁ జదువునాఁటికి నేఁడు
వాదింప నాతోడ వాదు గలిగె ;
పరిదానములు పంచి బడలు నాఁటికి నేఁడు
పరిదాన మంపనిబలిమి దొరకె ;
చీటిఁ జూచిన భీతిఁ జెందునాఁటికి నేఁడు
లిఖితంబుఁ జించి గెలింప నమరె ;
మీటి యీపూరును జేరునాఁటికి నేఁడు (?)
సభకు రాఁగల్గె [3]నౌకార సభ్యులెల్లఁ
గనఁగ [4]వాదించెదో లేక కట్న మిచ్చి
మగిడిపోయెదో తెలుపు నీ మగతనంబు. 11

1. ఘడియదు. 2. ఝరి యున్. 3. నౌకార. 4. వాదించెదొర.

ఉ. నావుడు భాష్యసూరి విని నవ్వి పురోహితుఁ గాంచి నాఁటనుం
డీ వరదాఁకఁ గొన్నయది[1]యెంత విచార మొనర్చి తెచ్చి మా
కీవక పోము ; నీ చదువులెల్ల నటుండ[2]ని పూనుకొన్నరా
దావసరంబు మా నిటుఁ వృథా పరివాదముఁ జేయ నాయమా ? 12

క. ప్రత్యర్థి వచ్చి నిలిచినఁ
బ్రత్యుత్తర మొకనిఁ జూచి పలికెద వకటా ;
గత్యంతర [3]ముడివోయిన
సత్యంబుగ యామునేయు శరణను మనిరన్. 13

క. విద్వజ్జన [4]కోలాహల
విద్వత్కవి హుంకరించి విహ్వలమతియై
విద్వేషము మదిఁ [5]బెరుఁగఁగ
విద్వన్నుతు భాష్యగురుని వీక్షించి యనున్. 14

సీ. మందుల కెఱఁగించు మంత్రార్థములు గావు
కోలాహలాహలాకులిశవితతి ;
తలపడి బోధించు ద్రావిడంబులు గావు
వ్యాఖ్యానగుప్త గీర్వాణఫణితి ;
వెరవుగా నూహించు విష్ణుగాథలు గావు
వ్యాసఘట్టసమాన వచనతతులు ;
సౌలభ్యమును దెల్పు చరమార్థములు గావు
భీకరాద్వైత గంభీరకృతులు ;
పంచసంస్కారయుక్త సంపదలు గావు
భర్గ పంచాక్షరీమంత్ర బలము లహహ ;
వెఱ్ఱివైష్ణవ తత్త్వంబు విడువ విచట ;
ప్రేలెదవు బాలకరితోడఁ బెనఁగుకరణి. 15

సీ. నావిని కర్ణకుండలకాంతి చెక్కుట
ద్దంబులయందు నృత్యంబు సలుప ;
దరహాసవక్త్రచంద్రవిలాస మాలోక
[6]నచకోరములకు జ్యోత్స్నములు గరప ;

1. యంత. 2. నీ. 3. ముడిగిపోయిన.
4. కోలాహలు. 5. బెనుగగ. 6. చేకూర.

మధు సముద్ధృతసుధా మధురాధరస్ఫూర్తి
పలుకుఁ జిల్క కమృతఫలము లునుప ;
రుచినిమ్ననాభి సరోవరస్ఫురణంబు
వళిభంగములకు జీవనము గొలుప ;
లలితబాహు లతామోద లక్షణములు
కూర్మిఁ గరపల్లవముల కంకురము లొత్త,
జఘనకళ [1]లూరు రంభాంఘ్రి జలజములకు
భూములై [2]యొప్ప గురురాజపుంగవుండు. 16

యామునకోలాహల సంవాదము

చ. కవగొను మోవితావి చవికావునఁ జెక్కుచెదుర్ప దంతిపైఁ
గవిసిన కేసరిస్ఫురణ గన్పడ, మేఘ [3]సమూహగర్జితా
ర్జవవచనంబులన్ గరముఁ [4]జాచి సభాసదు [5]లెన్నఁగా మహా
కవి నను విప్రునిన్ దృణముగాఁ గని హాస్య మెలర్ప నిట్లనున్. 17

క. ప్రకరణము లమరునర్థ
ప్రకరణములు చదివినావు ; భళి వ్యాకరణ
ప్రకరణము లేల కట్ణ
ప్రకరణము లటోయి, నీదు ప్రాసంగికముల్. 18

ఉ. కట్ణముకట్ణ మంచుఁ బలుకం దగ ; [6]దేము వసించి మించు నీ
పట్ణమునందు నీకొసఁగు భవ్యుఁడు లేఁ డిటమీఁద ; పల్లెలన్
రాట్ణము లాశ్రయింపు ; మదిరాక్షు లొసంగిన కండెబొట్లతో
కట్ణములౌ నిజంబు [7]తమకంబున మమ్మడుగన్ లభించునే. 19

క. వర్తన లొసంగు విప్రుల
[8]వర్తన లాబుధజనముల వర్తన లడుగన్
గీర్తి [9]వహింపదు ; జను లిలఁ
గీర్తింపరు వాఁడె భువికిఁ గీడని పలుకన్. 20

1. లూర. 2. యొప్పు. 3. సమోహగర్జితార్జవచనంబులన్.
4. జూచి. 5. లెక్క. 6. దెమొవసించు.
7. తమకంబన. 8. వర్తనములా. 9. వహింపరు.

క. కంటారా వాక్ప్రౌఢిమ ;
వింటారా యుక్తిబలము ; విహితావిహితం
బంటారా ; [1]యూరకయే
యుంటారా [2]యనుడు నలపురోహితుఁ డలుకన్. 21

శా. ఏమీ యామునదేశికాఖ్యుఁడవు నీవేనా, భళా ; కంటి మా
నే మాపత్రికఁ జించివేసినది బాగేనా ; మఱిన్ గొన్ని యే
మేమో వ్రాసిటు పంపియుంటివట నీవేనా ; మహాభాగ్యమే ;
యేమీ రాజును దీసివేసినది నీతేనా యథార్థంబుగన్. 22

మ. తలిదండ్రుల్ గలరా ; సహో[3]దరులు సంతానంబులున్ గాంతురా ;
కులగోత్రంబులు వెల్గునా, [4]యెపుడు మీకున్ బంటలున్ బండునా ;
చెలులున్ బంధువు లుందురా, [5]సిరు లవిచ్ఛిన్నంబుగా నొప్పునా ;
కలకావ్యంబులు వచ్చునా, పదము లాకాంక్షింపఁగా నేర్తువా. 23

క. కూజంత మమర నమరము
రాఁ జెప్పెడిచోటఁ జదువరాదా, రాదా,
నేఁజెల్ల, యొజ్జ లేమో
యోజింపుచుఁ బెదవిఁ [6]దెరవకున్నాఁ డహహా. 24

క. వేదముఁ గావ్యము శాస్త్రము
వేదాంతముఁ జదివి భాష్యవేత్త లగుదు రీ
మేదిని నేది నరాధిపుఁ
డౌదల భాష్యంబు వచ్చునా యమునార్యా. 25

క. భాష్యాచార్యుఁడ ననుకొని
శిష్యులకున్ భాష్యమే వచింపను భళి వై
దుష్యముఁ దెచ్చితి విలఁగల
శిష్యార్యుల కనిన నార్యసింహుం డనియెన్. 26

1. యూరకనే. 2. యనుచు. 3. దరుల్సంతానంబు. 4. యపుడు.
5. శిరులవిచ్ఛిన్నంబుగా. 6. దేవర.

క. ఓహో విద్వజ్జనకో
లాహలబిరుదాంకుఁడవు భళా నీవేనా,
శ్రీహరణమునకుఁ బత్ర ము
దాహరణముచేసికొన్న దది నీవేనా? 27

చ. ధనములు దెత్తురా బుధులు ధాన్యము లన్యము లమ్మియమ్మి సా
ధనములు పుత్తురా కవులు, దారులు వేరులు మాని పూని దం
ధనములు నిత్తురా ఘనులు ధన్యులు దైన్యులు నీగి లోగి బం
ధనములు వల్తురా నిగమధర్ములు కూర్ములు గల్గి తల్తురా. 28

మ. వ్రతపర్వక్రతు [1]హవ్యకవ్యకుశలో ద్వాహర్క్ష మాసాబ్ద [2]స
త్క్రతుదానగ్రహణ ప్రయోగశుభచాతుర్మాస్య సంక్రాంతి దం (?)
పతి పూజాక్షవరోపవాస నిగమప్రారంభ కర్మంబులన్
క్షితిదేవోత్తమ, నీగృహంబు దినముల్ శ్రీమించునా నావుడున్. 29

క. విని మనము గనల నానన
మును వడిబడఁ గన్నుబొమలు ముడివడ విద్వ
జ్జనకోలాహలుఁ డయ్యెడ
బెనఁగొనుమదమున వచించె భీకరఫణితిన్. 30

మ. కుశలంబా యని నే వచింప మదిలోఁ [3]గ్రోధించి ఖేదించి దు
ష్కుశలంబుల్ పచరించి నన్నడుగ నీకుం బాడియే [4]యేన్గుతో
మశకంబుల్ సరిఁ బోరునా [5]తలఁకకన్ మాతోడ వాదింప నీ
వశమా బాలక, ప్రాలుమాలక మృషావాదంబు లే మూరకన్. 31

శా. వాణీనాథుఁ డజస్వభావ చతురవ్యాపారసత్యాత్మగీ
ర్వాణ జ్ఞానవివేక పాకనిగమ వ్యాకీర్ణలోక[6]త్రయ
త్రాణ శ్రీవిభవంబులుం గనుట శాస్త్రార్థంబుగా నీకు నా
వాణీసారము లేమి లేమి కపటవ్యాపారముల్ దోఁచెడిన్. 32

1. హార్య. 2. సత్కృతి. 3. కోధించి.
4. యన్గ. 5. తుకకన్, 6. త్రయూ.

సీ. కలఁగి పత్రిక కోడఁ గంబనాథుఁడఁ గాను,
సాహసోపేత కోలాహలుఁడను;
[1]ఒకచతుష్కవికోడ త్రికవిని నేఁగాను,
ఘటికాశతగ్రంథ ఘటితమతుఁడ;
శుల్కాభిలాషచే సోలుసభ్యుఁడఁగాను,
తత్త్వమసీతి సంస్థాపకుఁడను;
చీటిఁ జించిన పెరచీటిలేకరిగాను,
శతసహస్రాయత్తశాసనుఁడను;

బ్రహ్మవేత్తనుగాని నే బ్రహ్మచారిఁ
గాను; నే నేడ నీ వేడ? కలహ మేడ?
అహహ విను వేలు వాఁచి రోలంత[2]యైన
రోలు వాఁచిన నెంతఁగాఁబోలు [3]ననిన. 33

శా. ఓహో, రాజపురోహితుండ నని గర్వోద్రేకచిత్తంబునన్
దేహాత్మభ్రమ మానలేక త్రిగుణాధీనుండవై భూసుర
ద్రోహంబే తలపోసి వైదికులు నిర్దూషింప రోషింపుచున్
సోహంబ్రహ్మ మనేవు రాజసతి మున్ సూచింపదే నీదెసన్. 34

క. ప్రభుబలము సంశ్రితుల కది
శుభమగు వా రఘు మొనర్ప క్షోణిపుఁ [4]డలరన్
విభవము లేదని విబుధులు
విభజింతురు భూమి భూమివిభు వావినవా. 35

మ. గ్రహదానంబుల నీరుకాసుల సరిత్కాంతారభుక్తంబులన్
గ్రహణ[5]స్నానములన్ బ్రయోగముల సంక్రాంతిప్రవేశంబులన్
విహితారాధనలన్ ధనంబుఁ గొని [6]యుర్విన్ గాఁపురం బందుటల్
సహజం; బాపని మాని నీమదిని శిష్టద్రవ్య [7]మాశింతువే. 36

1. చివక. 2. యైతే. 3. నన. 4. నలరన్.
5. స్థానములన్. 6. యూర్విన్. 7. మాశింతురే.

ఉ. వేదము శాస్త్రమున్ జదివి వీటికిఁ ద్రోసి వివాదమే సదా
పాదన చేసి ప్రొద్దుజరుపం దలపెట్టితి వేది నేరవో
యేది వచింతు వే నది జయించెద పల్కుము భేదవాదముల్
లే దది నేగ్రహింతు ; మరలింపుము నీ వని పల్కె వెండియున్. 37

సీ. పన్నుఁ బంపించ నే భాష్యార్యుఁడనుగాను
పరవాదిదంతి[1]కేసరినిగాని ;
చీటిఁ బంపిన లోఁగుస్నిగ్ధభావుఁడఁ గాను
పాషండకులగోత్ర పవినిగాని ;
భయమంద నేఁ దంత్ర [2]పారగుండను గాను
కాణాదతిమిరభాస్కరుఁడఁగాని ;
వాదెఱుఁగనిహీనవాదిని నేఁ గాను
శాక్తేయవరధనంజయుఁడఁగాని ;

జరిగిపోవంగ నీవంటిజడుఁడఁ గాను,
శైవనీరదభిత్ప్రభంజనుఁడఁ గాని,
వాక్పటాటోపమున [3]కోడువాఁడఁగాను,
ఉదరి నిను గెల్చుయామునేయుఁడనుగాని. 38

క. దండనము సలిపి చదివిన
గ్రంథార్థవిచార మేమి గైకొన వకటా.
యంధస్య దీప మని[4]యను
సంధించుప్రమాణ మిపుడు సార్థక మయ్యెన్. 39

మ. అనినన్ గన్మెఱుఁగుల్ సగంబగునొడల్ హాహాశ్రుతుల్ భీషణ
స్వనముల్ తామసముల్ మహావిషమభాషల్ పాండురోమాకృతుల్
గనుపట్టన్ [5]ప్రళయోగ్రుఁడై కనలి వక్కాణించి విప్రుం డనెన్
హనుమంతుంబగిఁ గుప్పిగంతు లిడ నేమా యామునార్యోత్తమా. 40

4. కేసరుడ. 2. పాఠకుండను. 3. కూడె. 4. యెడి. 5. ప్రళయాగ్రుడై.

శా. ఓనామా లనలేవు నీవు నను మాయోపాయముల్ పూని వి
ద్యానైపుణ్యము లేమి లేమి యనినన్ దాథాల్ గుఱిం[1]చన్నిటన్
నేనే నేర్పరి నంచు నెంచెదవు నిన్నే నీవు వర్ణించుచే
నేనాఁటన్ విని చూడ నేఁటి కిచటన్ నీనోట వింటిన్ భళా .41

సీ. ఒకపక్ష మెత్తి వేఱొకపక్ష మూహించి
యొకపక్షమున మనం బూనఁజేతు ;
నొకశాస్త్ర మెంచి వేఱొకశాస్త్రమున నుంచి
యొకశాస్త్రమునఁ దెల్పుచుందు నెందు ;
నొకయుక్తిఁ బెంచి వేఱొకయుక్తి సాధించి
యొకయుక్తితో వాద ముడుపుచుందు ;
నొకపల్కుఁ బల్కి వేఱొకపల్కుఁ బల్కించి
యొకపల్కుఁ బాటించి యొప్పుచుందు ;

నొకటి వ్రాయింతు వ్రాయుదు నొకటి ; చదువు
దొకటి చదివింతు నొకటి ; లో నొకటి నుడువు ;
దొకటి యాడుదు నాడింతు నొకటి ; వేతు
నొకటి వేయింతు, నే నెంతు నొకటి కొకటి. 42

శా. వ్యత్యస్తాక్షరముల్ వచింతు ; శ్రుతులన్ వర్ణింతు ; గ్రంథంబులన్
నిత్యంబున్ బదివే లొనర్తుఁ ; ద్రుటిలో నిర్మింతు బంధంబు సా
హిత్యుల్ మేలన ; నూఱుగంటముల వ్రాయింతున్ ; భళా నన్ను నీ
వత్యంతంబుఁ బరిభ్రమించెదవు సత్యాసత్యముల్ గానకన్. 43

ఆ. నిన్న కన్ను దెఱచు నీవేడ నేనేడ ;
నిన్ను నీవె పొగడు నీతి యేడ ;
నన్ను గెల్తు ననెడు నన్నృతంబు లవియేడ ;
వచ్చుత్రోవఁ బోవవలయు ననుడు. 44

1. చెన్నిటన్.

క. కోలాహలముగ నవ్వుచుఁ
గోలాహలధైర్యుఁ [1]డార్య కులధుర్యుం డా
కోలాహలునిం గనుఁగొని
హాలాహలగుణము మానుమని యిట్లనియెన్. 45

సీ. బహుళసామ్రాజ్యసంపద లేని రాజేల ;
మనుజులఁ బీడించు మందుఁ డేల ;
సమదృష్టి లేని లక్షణహీనకవి యేల ;
సత్యవర్తన లేని సౌమ్యుఁ డేల ;
ఇష్టార్థఫలసిద్ధి యియ్యని గురువేల ;
మేలు గావింపని మిత్రుఁ డేల ;
పురుషార్థనిధి గాని పుణ్యజనుం డేల ;
కోప [2]మార్జించెడి కుజనుఁ డేల ;

విహిత విద్యావిదూరుఁడౌ విప్రుఁడేల ;
విధి నిషేధము లెఱుఁగని వేత్త యేల ;
దాన మొనరింపఁజాలని [3]ధనికుఁ డేల ;
కుచ్చితముఁ జేయు నీవంటి కుటిలుఁ డేల. 46

ఉ. ఈరస మారఁ గారు లెనయించి దురాగతపైతృకంబులున్
గూరలుఁ గూళ్లు భక్ష్యములుఁ గూర్చి శరీరముఁ బెంచి మమ్ము ని
స్సార[4]దురుక్తు లాడెదవు ; సామజసంఘము లెన్నియైనఁ గం
ఠీరము నేమిచేయుఁ ; గరటిన్ మును హంస జయించి పోవదే. 47

ఉ. శాలుఁడ వీవు పొమ్మనుచుఁ బల్కితి వౌ నిజ ; మీవు పెద్దవై
వ్రాలుట కేమిహేతు విట పన్ను గ్రహించుటకే కదా భళా !
కూలక పాప జీవనము గూబ [5]లభింపదె పెద్దగాల ; మే
వేళఁ బరాన్నముల్ గుడిచి పీగుదు ; వీఁబ్రదు కేమిసేయఁగన్. 48

1. డార్యకులధైర్యం. 2. మార్జించేటి. 3. ధన్యు.
4. దురోక్తు. 5. లభింపద,

క. శతపత్ర దృగాశ్రితులకు
శతధృతి జత కాఁడు కావ్యశత మేల నీకున్ ;
శత[1]మన్యు ధన్యకరగత
శతకోటిసుమంత తునుము శతకోటిగిరుల్. 49

చ. ఇనుఁ డిసుమంతయై [2]వెలుఁగు నెల్లెడ; దివ్వె [3]లవంతయై నిశీ
థిని దొలఁగించు ; నింట నిల దెవ్వల [4]వాసన ; వీటిసూక్ష్మముల్
గనఁ బనిలేదు ; తేజ మది కారణమౌఁగద ; నీకుఁ [5]దెల్యదా ;
ననుఁ గని నిన్ను గెల్వ నని నమ్మకు ; నిమ్మకుఁ బోయునీ రిఁకన్. 50

మ. చదువుల్ తక్కువ లేవు పెక్కు లనవా శౌర్యం బవార్యంబుగా ;
చదువుల్ వచ్చిన ముచ్చటా యిది ధరాస్వప్నాళి నొప్పించుటల్ ;
మదిరాపానము సేయుటల్ గురుసతీ మగ్నాత్ముఁ డౌటల్ మదో
న్మద [6]వృత్తిన్ విహరించుటల్ చదువులో మర్మంబులా భూసురా.

క. శవ [7]విధవాలంకారము
లవు గార్దభ జన్మమవు జలాక్షరమవు భూ
వివరమవు శిల్పినైపుణ
మవు నౌఁగా దవుచు వ్యర్థమగు నీచదువుల్. 52

ఉ. బాలుఁ డటంచు మున్ను శిశుపాలుఁడు నాజనపాలుఁ డాది గో
పాలునిఁ బూజ సేయునెడఁ బల్మఱుఁ జూచి భజింపఁ దత్కృపా
పాలుఁడు వానిఁ ద్రుంచి సులభంబునఁ బూజ లభించె ; నేఁడు కా
పాలుఁడవై వసించు నినుఁ బట్టి వధింప భవంబు లే దనన్. 53

చ. భవభవ యేమునేయుఁ డవ ; ప్రాణముగొన్నవ; రామరామ మా
ఘవభవ లేమి సాగవవ ; శాస్త్రవిదుం డవ ; సంధ్యముక్కలున్
మృషమృషగానె వచ్చునవ ; మించవ వజ్ఝలముందఱన్ ; మహా
ఘోషఘోష జేస్నువాఁ డవ; సఖుల్ సభవా రిషు జూస్నునారపే.

1. మధ్య. 2 వెలగునెల్లడ. 3. లవంతలై. 4. వాళని.
5. వెలియధా. 6 వృత్తుల్. 7. విధమా.

ఉ. నన్నిటఁ బన్ను వల్దని యనన్ నిటలాక్షుఁడుఁ జాలఁ; డీతఁ డే
నన్నిటఁ[1] బ్రోడనంచు సభ నన్నిట నోరణఁగించి మించి మా
పన్నిటమీఁద రానిపనిఁ బన్నిటుపల్కె మరేమి యోర్చి మే
మున్నటులెల్ల; వ్రాఁతఫలము న్నటులయ్యె నటంచు నెంచుచున్.

చ. నిలునిలు; చాలుచాలు; బలునేర్పులు తీర్పులు మాను; మూరకే
నిలు; నిలువెల్లఁగల్ల; లెద నిల్కడ లే; దనృతంపుఁ బుట్టలా
పలుకు లవేల; నీవెదురుభావము నీజవ మేమిగాన; నీ
పలుకు లజుల్ గనన్ జయముపల్కులు గాక ప్రసంగమే లనన్. 56

క. మోమును సోముని నేమము
నాముకొనన్ యామునేయుఁ డావిప్రునితో
నేమము నేమము నేమిక
నీమదిలోఁ దెలియవైతి నీతివిదూరా. 57

సీ. స్మృతులు విస్మృతులును; శ్రుతు లుపశ్రుతులు; శా
స్త్రములు శస్త్రములు; సత్కథలు [2]వ్యథలు;
మీమాంసమును మాంస; మితిహాస మతిహాస;
మారణములు మహామారణములు;
శ్రౌతంబు ఘాతంబు; జ్యోతిషంబు విషంబు;
ఛందముల్ మందముల్; [3]శబ్ద మబ్ద;
మమరముల్ సమరము; లానాటకములు బూ
టకములు; సుకృతులు వికృతు లనుచు

నేప్రసంగ[4]ముఁ జేయక హీనవాది
వగుచుఁ జదివినవిద్యల నటమటించి
ప్రొద్దు[5]పుచ్చుటో; లేక నీ పుట్టుమొదలు
చదువనే లేదో; దానికి సాక్షి యిదియె. 58

1. ప్రౌఢనంచు. 2. వెథలు. 3. మబ్దియము.
4. ములుజేయక. 5. బుచ్చుటే.

ఉ. [1]సుద్దులఁ బ్రొద్దుపుచ్చి పరిశుద్ధముగాఁ జనఁ దల్చి పల్కె; దీ
పద్దులు వద్దువద్దు; మును బట్టుట వీడుట యోడుటే కదా;
కొద్దిన కానవచ్చు మనకున్ గొనకున్ గనకంబు లేదనే
కొద్దిగుణంబుచేత నళుకున్ బెళుకున్ జొరనీదు నీమదిన్. 59

ఉ. వాదము చేసి గెల్తుమని వచ్చిన[2]నోచ్చెము లుచ్చరించి యా
వేదము శాస్త్రముల్ మఱచి విచ్చవిడిన్ సభవారు చూడ వా
గ్వాదముఁ బూని ప్రేలెదవు; వచ్చినదే [3]యొకమిథ్య; తథ్యమున్
గా దది; నిన్నుఁ [4]జూచదరి కట్నము లిత్తురు నిర్ధరామరుల్. 60

శా. నీపాండిత్యము నీవచస్స్ఫురణమున్ నీనేర్పు నీతీర్పు లా
క్షేపంబుల్ కవితాప్రభావ మొకటిన్ శిక్షించి రక్షించుటల్
నీపంతంబులు మాకుఁ జూపి ధనముల్ నీవందు మంచున్ మరిన్
బైపై యామునసూరి పల్కె నతికోపం బాత్మ నుప్పొంగఁగన్. 61

సీ. గోష్ఠివై స్వమతాభిలాషివై చటులదు
ర్భాషివై వైష్ణవద్వేషి యగుచు,
క్రోధివై [5]బలవద్విరోధివై సంవాద
మేధివై యజ్ఞానబోధి యగుచు,
గర్వివై బుధభాండదర్వివై కవినేత్రి
కోర్వివై పూర్వసుపర్వుఁ డగుచు,
కటికవై గొంకైన మొటికవై యనృతంపుఁ
బుటికవై రసహీన[6]ఘుటిక యగుచు,

బొమలు ముడివడఁ గటము లుప్పొంగి యదర
నక్షతలు రాల, నొక్కింత కుక్షిఁ గదల,
బింజశిఖ లూడ, సవరించి పెదవి గఱచి
త్రస్నపడ విప్రుఁ డార్యతోఁ దఱిమి యుఱికె. 62

1. సుద్దులప్రా. 2. నొచ్చము. 3. వక.
4. జూచెదరి. 5. బలపవ్విరోధి. 6. ఘుటిక.

ఉ. పాయము లేఁత శాస్త్రములపాయమువాత సులక్ష్యలక్షణో
పాయము గీత గీతమనపాయముమూఁత విరోధమూఁత సా
పాయముచేత లేదు సదుపాయముపూఁత యదేమివాద మిం
పాయము గాదు మాదె గెలుపాయె ముదంబునఁ జూడు మీఁయెడన్.

మ. టకటొంకుల్ పచరించి మమ్మనికిఁ గట్టాయంబు గావించి మా
టకటొంకుల్ గొన నిన్ను గెల్చు టొక టడ్డం[1]బొడ్డు వాడంచు హా
టకటంకంబులు గోర కే మఱచియుండన్ జూచి పైపైన బూ
టకటంకంబులు వేయఁ బట్టితివి కట్టా, కొట్టుమిట్టాడుచున్. 64

శా. కిష్కింధా, నను గ్రంథలుబ్ధుఁడని లోఁ గీలించి గేలించి యా
కిష్కింధేంద్రరిపు[2]ప్రసాది నని మేల్గీ డెన్నకన్ బల్కెదా
శుష్కాలాపములెల్ల బైలుపడ [3]వాక్శుద్ధిప్రకారంబులన్
నిష్కర్షార్థము మాకు నీ కొక టెఁకన్ నేటింతుఁ జాటింపుమా. 65

క. దిగ్విజయ మంది [4]తిట్టి పృ
థగ్వాదిని గాన నిది యథార్థము నీతో
వాగ్వాదమునకు శపథము
[5]దిగ్వాసునియాన వినుము ధీరవిచారా. 66

కోలాహలుని శపథము

గీ. మూఁడునుడులు నుడువు మూఁడునుడుల్ దిర్వి
మూఁడునుడులు నేను మూఁడునుడులు
నుడివి మడువలేక నుడిగిన నీకాలఁ
దొడువుదాన మోముఁ దుడువు మనఘ. 67

చ. ప్రతిన యొనర్చినాఁడ నిది భాను[6]విధు ప్రభృతి గ్రహంబులున్
గతులు దొలంగినన్ దొలఁగుఁ గాంచుము నీవని యామునేయుతో
క్షితిసురుఁ డట్టహాసములు చేసి వచింప సభాసదుల్ మదిన్
బ్రతివచనంబు లే మితఁడు పల్కునో యిందుమటంచు నుండఁగన్. 68

1. బొడుడ్డె. 2. ప్రసాద. 3. వాక్శుద్ధి.
4. తెట్టిపృథ. 5. దిగ్వాసుని. 6. విధుః.

పంచచామరము.

మనంబునం గడంగి పొంగి మందహాసభాస మా
ననంబునన్ బెనంగ యామునార్యవర్యుఁ డందఱున్
వినం గనన్ స్వనంబుఁ బెంచి [1]విప్రు నెంచి కాంచి దా
ననున్ నినున్ క్షణంబునన్ మహాపరాధుఁ జేసెదన్. 69

మ. చదివింతున్ వచియింతు వ్రాఁతుఁ గథలున్ [2]జర్చింతు వ్యత్యస్తముల్
గదియింతున్ వివరింతు బంధములు వక్కాణింతుఁ బాడింతుఁ బా
డుదు నాడింపుదు నాడు దే ననఁగ రెండో స్థాణు [3]పీవంచునా
మది నుండెన్; దుద కేమి లేక యిదె నామాటల్ వినన్ గోరితే. 70

క. నీమాటలు మామాటలు
మోమాటము లేక రాజముఖ్యులు వినరా,
యీమాట కేటిమాటలు
నా మాటను సభను గని బృహద్ధ్వనిఁ బలికెన్. 71

సీ. వినరయా వాదంబు వీడి ముచ్చటఁ బెట్టెఁ
గవిత పాండిత్యంబుఁ గాలిఁబుచ్చి,
కనరయా సత్యంబు గాదనం దలపెట్టె
విహితవిజ్ఞానంబు వీటిఁబుచ్చి,
యనరయా బుద్ధి గాదని వీని మీరెల్లఁ
బ్రబలపత్రస్ఫూర్తి బయలుపెట్టె,
చనరయా మమ్మును సారెసారెకు దాఁటి
కొనకుఁ బ్రసంగంబు కోలుపుచ్చి,
అహహ, యితఁ డెంతవాఁడో నే ననెడిపల్కు
లవి [4]యబద్ధంబు గావింతు ననుచుఁ బలికె
నటులఁ గాకున్న నితనికి నాత్మహాని
విప్రహాని యశోహాని వేదహాని. 72

1. విప్ర. 2. జెర్చింతు 3. వేసంచునా. 4. యవద్ధంబు.

క. ముచ్చటలకు ముచ్చటలని
ముచ్చటపడు టింతె, దీన ముచ్చట లగునా
మెచ్చట విన మిది, యిదియొక
ముచ్చటయని గురుఁడు బుధునిమోమున్ గనుచున్. 73

శా. ఏవీ యెప్పటిమాట లే నవుననే వేవైనఁ గావే యనన్
భావజ్ఞానము గల్గునంటివిసుమీ పంతంబుఁ జెల్లింపమిన్
మావామాంఘ్రిని మోము రాచుమని నీ[1]మాటాసుమీ చూడుమీ
నీవాక్చాతురి నేఁడు బైటఁ బడు నానిర్విఘ్నవాక్యంబులన్. 74

క. పలుకులు పలికిన నలతోలు
పలుకులవలెఁ దెలియఁబడనిపలుకులు పలుకన్,
పలుకులు పలుకుచుఁ బలికెదఁ
బలుకులు వినవోయి వేయుపలుకు లిఁకేలా. 75

క. ఈరాజు సార్వభౌముం
డారాజసతీలలామ యనవలెను మహా
వీరపతివ్రత, నీయమ
యారయ గొడ్రాలు గాదయా నిక్కముగాన్. 76

చ. అని పలుకన్ బురోహితున కాపలుకుల్ ఘననారసంబులై
మనమునఁ గాఁడిపాఱ మనమాటలు లేక విరాళిఁ బొంది మేన్
బనుకుచుఁ బ్రాణముల్ మఱచి మూర్ఛిలి చిత్తరుబొమ్మకై వడిన్
దనుఁ గని తాను దూఱుచు వితాకుఁడునై తలవంప నార్యుఁడున్. 77

చ. మరిమరి పల్కుపల్కు మనుమల్లడి కోర్వక మూఁడుమాటలున్
ద్వరపడి పల్కినాఁడ నివి తథ్యములో కడుమిథ్యలో కదా
వెరవున వీటిఁ గాదనువివేక మదెట్టిదొ నేనుఁ జూచెదన్
సరగునఁ దెల్పుమంచు నెకసక్కెము లాడి హసింపుచుండఁగన్. 78

1. మాటో.

ఉపేంద్రవజ్రము. సభాసదుల్ యామునసార్వభౌమున్,
శుభావహంబై తగఁ జూచి యంతన్
స్వభావపద్మంబులఁ జాలఁ బ్రీతిన్
ప్రభావ మంతంతకుఁ బ్రస్తుతింపన్. 79

సభాసదులు యామునేయునిఁ బ్రస్తుతించుట

సీ. రాజు లావైష్ణవరాజు[1]ను నుతిచేయ,
గురువరు లాజగద్గురువు నెన్న,
మిత్రు లాబాంధవమిత్రునిఁ గీర్తింప,
కవు లావిచిత్రాశుకవి నుతింప,
సంవిజ్జనంబు లాసర్వజ్ఞు వర్ణింప,
వాగ్వేత్త లాసత్య[2]వర్తి నెంచ,
విబుధు లావసుమతీవిబుధుఁ బ్రస్తుతి సల్ప,
ధర్మ [3]లాయమనుష్యధర్ముఁ బొగడ,
సరసు లాపుండరీకాక్షు సంస్తుతింప,
హితులు నానాటకాంత[4]సాహితి గణింప,
శాబ్దికులు నంద ఱాగుణశాలి మెచ్చ,
తంత్రపారగు లాస్వతం[5]త్రపరు మ్రొక్క. 80

కవిరాజవిరాజితము.
వదలక దుర్మతవాదులఁ దోలిన వైష్ణవవంశవివర్ధన, మీ
వదనముఁ గన్గొనువారికి మోక్ష మవారిత మేమనవచ్చు నహో
మదమున విప్రుఁడు మాఱ్కొని మాటలు మాఱన నేరక మ్రానువలెన్
కదలఁడు వీఁడు మెకాయకితో నిట గాచుట కెవ్వరుఁ గల్గి రిఁకన్.

శా. ఓహో యామునదేశికేంద్ర, జయసంయుక్తప్రభాసాంద్ర, వై
దేహీభావ శుభాబ్ధిచంద్ర, కవిజిద్ధీశాంతనిస్తంద్ర మా
యాహాలాహల భిద్గిరీంద్ర, కుమతాహంకార కుంభీంద్ర మ
త్తాహారోగ్రమృగేంద్ర, భక్తజనబృందానంద [6]రుంద్రస్వనా. 82

1. నభినుతి. 2. వర్తు. 3. లాయ. 4. సాహితు. 5. త్రునకు. 6. రుద్ర.

సీ. లోకవార్తలరీతి లోవార్తలును గావు
ఆక్కియాశ్వాను పంకాతపములు ;
పూర్వసూక్తులచేతఁ బొలియుసూక్తులు గావు
వాదవిప్రారణ్య వహ్నిశిఖలు ;
ఒరులాడు పల్కులకోడుపల్కులు గావు
పౌరోహితాభ్ర ప్రభంజనములు ;
ఎన్నిమాట లిఁకేల యివి మాటలే కావు
కోలాహల[1]మహీధ్రకులిశతతులు

వాద మవునయ్య, మదమెల్ల నదలెనయ్య,
పంత మవునయ్య, కోపంబు పాసెనయ్య,
యుక్తు లవునయ్య, కపటంబు లుడిగెనయ్య,
విజయ మవునయ్య, జడమెల్ల విడిచెనయ్య. 83

ఉ. ఎక్కడియుక్తు లీపలుకు ; లెవ్వరు గాదన నేర్తు రయ్య ; నీ
కెక్కడ దోఁచె నయ్య ; యిఁక నెక్కడిమాట ; పురోహితుండు చేఁ
జిక్కెఁగదయ్య ; మాఱనక చిక్కెఁగదయ్య ; తదీయవర్తనల్
దక్కెఁగదయ్య ; మాఱెదలఁ దక్కెఁగదయ్య, భవత్పదాబ్జముల్. 84

చ. కపురపుఁబల్కులో యివి చొకాటపుఁ జిల్కలపల్కులో వినో
దపుతులుపల్కులో చవులుదక్కిన చక్కెరపల్కులో చకో
రపు జిగిపల్కులో మరుని [2]రచ్చలవెచ్చలు దెచ్చి హెచ్చిన
చ్చపుమరువంపుఁ బల్కు లివి సామెతపల్కులె మాఱుపల్కఁగన్.

సీ. శతపత్రకర సదా శతపత్ర కరవిప్ర
సూక్తిని సూక్తిలోఁ జొచ్చు టరుదె ;
కాంచన నాశహృత్కాంచనాభాస భూ
సురుఁ డింక సాధింపఁ జూచుటరుదె,

1. మహీంద్ర 2. పచ్చల.

సింహాసనాంశజ సింహాసనారూఢ
భూనాథుఁ డనుకంపఁ బూనుటరుదె ;
విష్ణుపదాప్త భూవిష్ణు పదవ్యాప్త
పౌరుషస్థుఁడు మాఱుపలుకు టరుదె ;

నీ వహీనప్రభావ పాండిత్యఫణితి
నీ వహీనప్రభావ పాండిత్యఫణితి
యుడిగె భూలోకదేవేంద్రుఁ డొకఁడు నీకు
సమమె భూలోకదేవేంద్ర జలధిచంద్ర. 86

మ. అనుచుం బల్కి కవీశ్వరుల్ దొరలు విద్వాంసుల్ సభాసీను లుం
చిన కేల్మోడ్పులు మొల్క లొత్తఁగ నమ శ్రీయామునా యేతి ని
స్వనులై యంత నుతింపుచుండ బుధుఁ డాస్థానంబులో ఖిన్నుఁడై
తనలోఁ దాన కృశించి మోమెగయ కాత్మారోపుఁడై యిట్లనెన్.

పరాజితుఁడైన కోలాహలుని యాత్మవిచారము

శా. నానాభూములు సంచరించి ; తిల నానాభోగముల్ గంటి ; నే
నానాశాస్త్రము లభ్యసించితిఁగదా ; నానాపదార్థంబులున్
నానాభూషణముల్ గడించి ; తిట నే నానాఁట వర్ధిల్లి ; తొ
యానాపూన సమర్థముం గలిగి యిట్లైతిన్ దుర్దిన నేఁటికిన్. 88

సీ. కట్నంబు లేమాయె, కానుక లేమాయె, నా
క్షేత్రంబు లేమాయె, క్షీణమాయె ;
ధనము లేమాయె, నాధాన్యంబు లేమాయె,
నార్జనం బేమాయె, నటనటాయె ;
వ్యవసాయ మేమాయె, వ్యాపార మేమాయె,
భోగంబు లేమాయెఁ, బొగలనాయె ;
పరివార మేమాయెఁ, [1]బశువులు నేమాయె,
పత్రంబు లేమాయెఁ, బఱుపనాయె ;

1. పశువు లేమాయె.

పల్లె లేమాయె, సిరులెల్లఁ బాసిపోయె;
చదువు లేమాయె, దేహంబు సమయ నాయె;
గజము లేమాయె, తురగముల్ ఘనము లాయె;
కుశల మేమాయె, ననిశంబుఁ గుంద నాయె. 89

ఉ. జౌననఁ గాదనంగల మహాత్ముఁడ నంటె; విచార మూని నీ
వౌననఁ గాదనంగ వశమైనవిగా వటు చేయకున్న నా
యానన మంత్రిరక్షఁ గొని యాఁపక వైపు మటంటె; వెన్కకున్
బో నిది చూడు మంటె; నివి బొంకు లనే దిఁక నెట్లు దైవమా. 90

ఉ. ఏగతి దోఁచ కిట్టు లిఁక నేగతి నే గతిమాలి మాలి య
భ్యాగతి నైతి దీని కొకయాగతి నిర్గతి [1]గాననైతి నన్
వేగతి రోషుఁడై నృపుఁడు వేగ [2]పురోహితుఁడై దురుక్తులన్
వీగితి; నాగ తేమి; చెలు వీఁగితిఁ దూఁగితి సేగి లోఁగితిన్. 91

ఉ. రే వెఱపింపఁ బోయి బెదరే వెరవై యిరవైన మేనిపైఁ
జేవ రవంత లేక నలచేవర వేయనఁ గంది తిండుఁ గా
చేవరదుం డెవండు మునుచేవరదుస్సిన పైనవచ్చు టెం
చేవర కేమిచెప్ప ననుచీవర కూరక తన్ను దూఱుచున్. 92

చ. కొఱకొఱ ప్రాణముల్ నిలిచి ఘోరమదం [3]బుడి వోయి వైరినే
కొఱ కొఱయంగ లేక యిటు గూడి విరాలి[4]పాకాలి నెమ్మదిన్
కొఱకొఱ మానఁజాలఁ దనకున్ గొని పంతముఁ దీర్పుటొక్క టే
కొఱ కొఱనోము నోము టొనఁగూడెఁగదా విధివ్రాఁత దప్పునే. 93

ఉ. ఏమనువాఁడ మేనువిడ కేమనువాఁడ కృతప్రతిజ్ఞ కే
నేమనువాఁడ రాజు నను నేమనువాఁడని యోడ నంటె నా
నో మదియేల యేలచెడెనో మది యేలఁగదా తురంగముల్
సామజముల్ నిజంబు పులి సామజముల్ విభజింప నేర్చునే. 94

1. గావి. 2. తికోవా...దురోక్తులన్.
3. బొడి. 4. పోకాలి.

సీ. ఆగమంబులను ననాగమంబులఁ ద్రోసి,
నీతిశాస్త్రంబు లనీతి చేసి,
పంచమవేదంబుఁ బంచత్వ మొనరించి,
గురుతర్కవాదంబు గుఱుతు చెఱచి,
సుకర భాగవతంబు శుకభాషణముచేసి,
కపట మీమాంసయుఁ [1]గడకుఁ ద్రోసి,
కరము మేలగు ప్రభాకరము మూలకుఁ ద్రొబ్బి
సత్యాదిపలుకు లసత్యమనుచు,

ఘనగుణంబైన శబ్దంబు ఘనముపఱచి,
చంబుః భాట్టంబు కథలు హాస్యంబు నెఱపి,
వాద మొనరింప కతిహీనవాది నైతి;
చేఁతఫల [2]మెల్ల నేఁడు చేఁజేతఁ జెల్లె. 95

శా. నాశీలిత్వము నామహామహిమయున్ నాకీర్తి నాసంపదల్
నాశిష్టత్వము నావివేకము మఱిన్ నాశాంతి నాదాంతియున్
నాశోభాగతి నావిచారగతియున్ నామేలు వేవేలకున్
సైఁస(చ)ంజాలక (?) దైవ మింతపని నాజన్మంబునం దల్చుటల్. 96

మ. క్షితిపాలుం గని సార్వభౌముఁడని పల్కన్; రాజపత్నిన్ బతి
వ్రత యానంచు వచించె; వీని నొకదుర్వ్యా[3]గాదనం దల్చినే
మతి నూహింపఁ; దృతీయవాక్యమునఁ ద్వన్మాతా నవంధ్యా యనెన్;
ప్రతినేనే నను నొచ్చి కన్నతలి గొడ్రా లౌనసం బాడియే. 97

ఉ. రాజును నేను హీనుఁ డనరాదు; [4]గుణాన్విత గాదటంచు నీ
రాజసతిన్ మదిం దలఁపరాదు; తలంచినఁ గాదు మీఁద నీ
రాజుకు నూడు వచ్చు; వినురాజులచే నొకకీడు వచ్చుఁ; బై
నే జనియించి వంధ్యయగునే జన నీజనులైన మెత్తురే? 98

1. కతకు...సి. 2. మేల. 3. గాథనం. 4. గుణాన్వితు గాఁడటంచు.

చ. హితుఁడు హితాహితాప్తుఁడు నహీనుఁడు వేదశిరోవిచారసా
హితుఁడు వివాదమోహితుఁ [1]డహేయుఁడు నేమొడనైన మాపురో
హితుఁ డిఁగ గెల్చునం చనుమహీశుఁడు నే నిటు[2]లోడఁ దాఁ దిరో
హితుఁడయి పాప మొందు విధియించి వధింపక పోవనిచ్చునే. 99

క. కాదనరానిది కాదన
కాదనరా దనర బుధులు కాదనరా దా
లేదు ప్రతియుక్తి దీనికి
లేదు ప్రతిజ్ఞకు నివృత్తిలే దని మిగులన్. 100

చ. గిరితనయా నయం బొదవఁ గేల్గొను మీకవులెల్లఁ జల్లవే
గిరి తనయాతనల్ దవిలి క్రిందవుటల్ గని చుట్టుముట్టి యా
గిరి తనయాలిపల్కు పరికించె ధరేశుఁడు, కూడు లేక ప్ర
గ్గిరి తనయా ; లి దేల పలికించె విధాత వృథా [3]దురుక్తులన్. 101

ఉ. చించిన చీటి నేను విరచించిన దోషమువచ్చె నొచ్చి యో
చించిన నేమి కట్నము రుచించినకీడిది యీఘనుండు సూ
చించినవెల్ల కల్లలె వచించిన వస్తువు[4]దాఁచి నట్లు వా
చించిన శాస్త్రముల్ విడి వచించినమాటలకెల్ల నోడితిన్. 102

ఉ. మాంసము క్రొవ్వి నవ్వి సుషమాంసము లుబ్బి ముదంబు ప్రబ్బి మీ
మాంసమునన్ [5]బ్రసంగమహిమాంశములున్ గని సల్పనైతి దు
ర్మాంసము కండ్ల నిండి మహిమాంశముఁ గాననివాని నన్నుఁ గ
ర్మాంశబలంబు సల్పదె సమాంశము రంగమ మున్న దెల్పదే. 103

చ. ధనములు లేవు ; కట్నములు దబ్బర ; వృత్తులు మట్టు ; పత్రదం
ధనములు [6]డొల్ల; వర్తన లతథ్యము ; పూజ్యను త్యాజ్యమా; నిబం
ధనములు కర్వు ; దంభ మిఁక నాస్తి ; సమస్తవిధోపభోగసా
ధనములు [7]రిత్త; కీడెపుడు తప్పదు ; లేదు ప్రతిజ్ఞఁ బొందఁగన్. 104

1. దహేయుడు. 2. యోడ. 3. దురోక్తులన్. 4. దాసినట్లు.
5. బ్రసంగిము. 6. డుల్లు. 7. రుత.

సీ. విజ్ఞానముదిక ...న ముదయించి
ముచ్చట లాలించి మోసపోతి ;
నైపుణి [1]విడి శిల్పినైపుణంబు వహించి
[2]ధాతువాదము చేసి తల్లడిలితి ;
భేదంబు నుడివి యభేదంబు సాధించి
వాదింపక మహాపవాది నైతి ;
అద్వైతమే బ్రహ్మ మని విశిష్టాద్వైత
రాద్ధాంత మెఱుఁగక అట్టుపడితి ;
నేటిచదు ; వేటిప్రౌఢత్వ ; మేటిజ్ఞాన ;
మేటియుని ; కేటిబహుమాన ; మేటిజన్మ ;
మేటితను ; వేటికులశీల ; మేటికలిమి ;
యేటిబలి ; యేటిగుణ ; మింక నేటిబ్రతుకు. 105

ఉ. మేను [3]విదుల్తునో ; విషము మ్రింగుదునో ; దవవహ్నిఁ జొత్తునో ;
కానల నిల్తునో ; నియతిఁ గాంచుదునో ; [4]యతినై చరింతునో ;
కోనకుఁ బోదునో ; నదులఁ గూలుదునో ; కుల ముద్ధరింతునో ;
యే నిఁక నేమి సేతు ; మది నేమనిదూఱుదు నంచు విప్రుఁడున్. 106

చ. మననవిదూరుఁడై కుటిలమానసుఁడై జడుఁడై ప్రమత్తుఁడై
యనితరవాచ్యుఁడై కుపితుఁడై వికృతాననుఁడై కృతఘ్నుఁడై
జనపరివాదుఁడై కపటచర్చితుఁడై బయ లాలకించి హా
యని తలయూఁచుచుండు [5]బుధు నారసి యామునసూరి యిట్లనెన్. 107

యామునాచార్యుఁడు కోలాహలు నధిక్షేపించుట

క. ఓహో విద్వజ్జనకో
లాహల బాలకుని [6]మాటలకుఁ దడవేలా
యూహాపోహలు చేతురె
బాహుళ్యపురాణబోధి, పటుశాస్త్రనిధీ. 108

1. వీడిశిల్పి. 2. ధాతృ. 3. విదల్తునో.
4. యెతి. 5. బుధ. 6. మాదలకు.

శా. విజ్ఞానేశ్వర ధర్మమా యిది ; మనోవిజ్ఞానమా ; లేక, క
ర్మజ్ఞానాత్మవిచారమా ; ప్రణవసూత్రన్యాసమా నీకు బ్ర
హ్మజ్ఞానా[1]వధియోగమా ; మనుగతవ్యాఖ్యానమా ; యేమి నీ
స్వజ్ఞానం బుడివోయి యోచనకు వ్యాజంబేమి విప్రోత్తమా. 109

ఉ. సత్యములైనవాక్యము లసత్యము చేసి యసత్యవాక్యముల్
సత్యము చేతునంచు నొకసత్యము చేసిననిన్ను నీతిసాం
గత్యములైనసూక్తుల నగత్యము పల్కితి ; నీవు వీటికిన్
[2]నిత్య మనిత్యమున్ దెలుప నేరక యూరకయుండఁ జెల్లునే. 110

ఉ. తప్పునఁ[3]జెప్పవోయి ; యిఁకఁ[4]దప్పునటోయి ; ప్రతిజ్ఞచేయుటే
తప్పనవోయి ; లేక [5]యిదె తప్పనవోయి ; యథార్థమైన నే
నప్పని మానవోయి ; యిది యప్పని తీర్పఁ గదోయి ; [6]తీర్పవే
నప్పన వేఁడవోయి ; చదు వప్పన మాయెఁగదోయి భూసురా. 111

శా. ఘట్టంబాది సమస్తపట్టణములం గట్నంబు లార్జించి వా
గ్ఘట్టంబుల్ పచరించి పత్రములు వక్కాణించి రాణించు నీ
ఘట్టంబుల్ విడి నానుడుల్ మలఁప లేకన్ వ్యాసఘట్టంబులై
యట్టిట్టుం [7]జరిగే వదేమి ; యివి ని న్నట్టిట్టు గావించెనో. 112

ఉ. విందురు రాజులున్ [8]శ్రుతులవిందులుచేయ భవత్ప్రలాపముల్
గందురు విప్రులున్ [9]గనులకందువు పాయ వచింపవోయి నీ
వందఱుఁ జూడ నోడ ముదమందరు కొందఱు మళ్లి వర్తనల్
గొందఱు నేఁడు గెల్వ వనుకొందురు [10]తొందర మాని పల్కుమా.

సీ. ఈనాటకములచే నీనాటకములెల్ల
నానాటదరుగు నీశానుఁ డెఱుఁగు ;
ఈపాండిమముచేత నీపాండిమంబెల్ల
నల్లైవనవెరగు గంధర్వుఁ[11]డెఱుఁగు ;

1. విధి. 2. నిత్యము. 3. జప్ప. 4. తప్ప.
5. నిదె. 6. తీర్పకే. 7. జనిగె. 8. రుచు...లుచేయు.
9. గనులుకందువబాయ. 10. తొందురు. 11. షెఱుగు.

ఈపల్కుపొలఁతిచే నీపల్కుపొలఁతి చిం
తనఁజేయు తెలుఁగు విధాత యెఱుఁగు ;
ఈప్రతిజ్ఞకుఁబోలి నీప్రజ్ఞలన్నియు
బైకామెరుంగుగీష్పతి యెఱుంగు ;

ఈగభీరోక్తిరసముచే నీగభీర
సూక్తిరస మింకు టది సరసులకుఁ దెలియు ;
నీకుఁ దెలియదె నాతోడ డీకొనంగ
నుజ్జియని వెన్క చింతింప వెజ్జికాదె. 114

ఉ. ఆసనశుద్ధి లేనిమనుజాధముఁడై గుణహీనుఁడైన దీ
ర్ఘాసననామధేయునిఁ బిశాచసమానుని వీనిఁ బంప నీ
వాసనగానవచ్చిన నవాసన వాదము మాని మాన ము
ద్వాసనచేయఁ నీకుఁ దగవా సనకాదులఁ బోలువానికిన్. 115

ఉ. [1]వాననఁ దోఁచి పైఁబడుతవాననఘర్మకణంబు లేమి భా
వాన. నరాధినాథుఁడు దివాననుఁ డాననలూన నాక్కియా
ఖ్యానన మించి యోడఁ దగవా ననబోఁడులు నవ్వ నిన్ను వి
ద్వా ననరాదు మించుట జవాన నశించుట మోమువంచుటల్. 116

క. చెంబైన నీకు నతినీ
చంబైనజనంబు లక్కజంబైన బుధుల్
చెంబైన నొసఁగరు పిశా
[2]చంబైన గ్రహింప దా నిజం బైనదిగా. 117

భుజంగప్రయాతము.

పురారాతిభక్తున్ స్వపూజాప్రసక్తున్
దురాటోప[3]బద్ధున్ ప్రదోష ప్రవృద్ధున్
వరారోహ[4]సంగున్ వివాదప్రసంగున్
దురాచారసంపూర్యు దూషింతు రార్యుల్. 118

1. పానన. 2. చెంబైన. 3. భగ్ధున్. 4. సగ్గున్.

ఉ. తాలిమి లేనివానిఁ [1]బరుఁ దాళనివాని శరించువాని [2]నే
వేళకు రానివాని నలువీథులు ద్రిమ్మరువాని వాదిచేఁ
దూలినవాని సి గ్గెడలఁదోలినవానిఁ బ్రతిజ్ఞ[3] నిల్పఁగాఁ
జాలనివాని [4]నోట నుడిజారనివాని గ్రహింప రెవ్వరుఁ. 119

సీ. సూతుఁడు జమదగ్నిసుతుఁ డిచ్చుమంత్రంబు
కడకుఁ దోఁచక కాలు కడకుఁ జనఁడె ;
నీలకంధరుఁ డిచ్చ నీ.తరతమములు
గానక భిక్షుఁడై కాశిఁ బడఁడె ;
అలసు యోధనుఁడు పెద్దలు చెప్పు బుద్ధులు
తలఁపులో నమ్మక తాను జెడఁడె ;
అభిమన్యుఁడును [5]సమీకాశ్రితాటోప మం
త్యమున లో మఱచి జీవములు విడఁడె ;

కాస నీ వట్లు శాస్త్రవిజ్ఞానమెల్ల
బయలు ప్రాఁకించి మాటల భంగపడితి ;
వహహ, నీ కెంతదోఁచు నంతైనఁ బలుకు ;
పలుకకుండిన నీ వాదు ప్రతినఁ జూడు. 120

చ. పలుకుల కోడిపోరె శిశుపాలజరాసుతరుక్మి లెల్లచో ;
పలుకుల కోడిపోరె శివభాస్కరయాదవు లాదిగాఁగ ; నా
పలుకుల కీవు నోడుటలు భారతి గీష్పతి దామెఱుంగరే ;
పలుకు లసత్యమే యనుచుఁ బల్కుము చింత లిఁకేల భూసురా ! 121

క. గర్వమున హిరణ్యాక్షుఁడు,
గర్వంబునఁ గనక [6]కశిపు కాలకవచులున్,
గర్వమున రావణుం, డతి
గర్వంబున బాణనరక [7]ఖరులుం బడరే. 122

1. వరు. 2. యే. 3. నిల్వ. 4. నోటనునుడి.
5. శమీకాశ్రితాలోప, 6. కశపు. 7. బరులుం,

మహాస్రగ్ధర. నావాక్యంబుల్ భజింపన్ నలినభవభవేం
ద్రాద్యశక్యంబు ; నీకున్
భావింపన్ దుర్లభంబుల్ ప్రతికథకశిరో
భారమై సార్వభౌమున్
భావజ్ఞానప్రభావప్రకటగుణవతిన్
[1]పై భవన్మాత నెంచన్
గావంచున్ బల్క [2]నోర్వం గలిగినఁ దెలుపం
గావలెన్ నీవు శిష్యుల్. 123

....

చ. జలజలరావమై [3]చెమట [4]జా లొడికల్ గొని చెక్క జేర్చి లో
మలమల మాఁడి విప్రుఁ డొకమా టననోడి మొగంబు వాడి బొ
మ్మలు ముడి వెట్టి వాఁడి చెడి మానము గాఁడి విరాలిఁ గూడి...
.... 124

క. గడగడ వడఁకుచుఁ బెదవులు
దడుపుచుఁ గడుబెడఁగు లుడిగి తడఁబడి వెడఁగై
నడు మడర బడలి సుడిఁబడి
[5]యొడయఁడు లో నడల నోడి యూరకయుండెన్. 125

వ. అయ్యవసరంబున నవరసాలంకార సరస విలాస దరహాస విభాస [6]మానానూన సన్మాన మానసానందంబై యొప్పు చిప్పిలు సభాసదనం బనాలాపకలాప స్వరూప దీపితంబై జనస్థానంబు నబోధిత మేధానిరోధ విరోధ క్రోధసంవిధానంబై లంకాపురంబు నసంఖ్యాత...విరాజమానంబై బ్రహ్మాండంబు నచేతన స్వరూపమహాపురుష సమూహ మహిమాభిరామంబై శ్వేతద్వీపంబు ననలోచితాలోకన భీకర కనక మణి [7]ప్రకృష్టంబై వైకుంఠపురంబుఁ బురుణించె నంత. 126

1. పై. 2. నోర్పం. 3. చమట. 4. జాలిడికల్.
5. యొడయొడు. 6. మానానుమాన. 7. ప్రకృష్ణంబై.

క. ధాత్రీశు లభినుతింపఁగ
ధాత్రీశుఁడు చూడ రాజధాత్రీకటి మా
ధాత్రీశుఁ డితఁడె యన ది
గ్ధాత్రీశులు బెగడ నార్యధాత్రీశుఁ [1]డనెన్. 127

ఉ. వింటివె రాజ, రాజసము వీడి మముర్ జెడనాడి నోడుటల్ ;
కంటిరె సభ్యులార, యవుఁగా దననేరక యూరకుండ ; మే
లంటిని విప్ర, గాదని [2]మదాస్యము రక్షను వైవు మంచు నీ
కంటకమా ప్రతిజ్ఞ చెయిగాచితి నా కిఁక దాన నేమగుర్. 128

ఉ. [3]ఓడఁడు ప్రోడఁ డంచు నృపుఁ డోడక పంత మొనర్చె దేవితో ;
నాడినమాట నోట విడనాడిన నీవు పురోహితుండవా ;
బూడిదఁ బూసి నీచదువు బూడిదఁ ద్రోసి సమస్తవైదికుల్
సూడు దలంపఁ గొంటి వొకసూడు మనంబున లేక యెయ్యెడన్. 129

క. ఎదిరితనబలం బెఱుఁగక
యెదిరిన నది యింత చెఱిచె ; నిలపై రజ మీ
వెదిరెదిరి పోసికొన్నను
చెదరినపని చక్కఁబడునె క్షితిసుర, వింటే. 130

యామునేయుఁడు రాజపురోహితునకుఁ గావించిన హితబోధ

మ. పరభామాపరిరంభణంబు పరదార్బల్యప్రమోదంబు చి
త్పరసంవాదనిరోధనంబు పర[4]సౌభాగ్యాపహారంబు దు
ర్భరఘోరప్రతిపాదకంబు పరనిర్బంధప్రసంగంబు నా
పరదుఃఖాతిశయంబు లెందుఁ గుజనప్రాప్తంబు ప్రాప్తంబుగన్. 131

సీ. తలఁప 'విద్యా వివాదాయ, ధనం మదా
[5]య ఇతి' దుర్బుద్ధి నీయందుఁ బొందు ;
సరస 'శక్తిః పరేషాం పరిపీడనా
యేతి' బలంబు ని న్నెనసియుండు ;

1. డనర్. 2. మదాస్యము. 3. వాడడు. 4. సౌభాగ్యప. 5. యేతి.

భావింపఁగా 'రాజపాపం పురోహిత'
యనెడివాక్యంబు నీయందె చెల్లు ;
గుఱి సనారాధితగోవిందచరణస్య
కుతో భవేతు నిన్గొని పెనంగు ; (?)

సరవితో జ్ఞానదాన రక్షణగురుత్వ
శీలసత్వవినాదైన్య[1]జీవనత్వ
లసదనాయాసమరణత్వలక్షణంబు
లవియు నీయందుఁ గఱవాయె నహహ నేఁడు. 132

చ. మతి చెడి పల్కఁ బల్కమని మాటల తేట లెఱుంగ కీవు దు
ష్ప్రవృతిన యొనర్చి లేని దొకపౌరుషముం దలపెట్టి యిప్పుడుర్
కొతుకుచు వెన్కఁ ద్రొక్కెదవు కోపము తాపము నిచ్చెఁ జూడుమీ
క్షితిజనముల్ కుహూపి బహుచేష్టిత యన్నది నిక్క మయ్యెడిర్. 133

మ. పరనిందాశ్రవణంబునర్ [2]బధిరుఁడున్, బాపావలోకక్రియన్
వర[3]జాత్యంధుడు, వాదమానెడల లేవర్ మూగవాఁ, డుర్విలోఁ
బరనారీమణి సంగమంబునను స్త్రీప్రాయుండుగా నుండు లే
పురుషశ్రేష్ఠుని వృత్తి[4]యంచును బుధుల్ బోధింతు రెల్లప్పుడుర్. 134

చ. అపకృతులందు దేవగురు హంతలయందుఁ గృతఘ్నులందు దు
ష్కపటులయందు నింద్రియ వికారులయందు వివాదహీనులఁ
దపయశులందు దూషకులయందుఁ గుచోద్యులయందు మందులం
దుపకృతిఁ జేయు టొప్పదిదె యుత్తమధర్మము సజ్జనాళికిర్. 135

సీ. తలమీఁదఁ దలవచ్చి తానెచ్చు [6]నంతైన
విప్రవిత్తమున జీవింపరాదు ;
కులగోత్ర సూత్రముల్ గొని మున్గు [7]నంతైనఁ
బరహింసలకుఁ బొలుపడఁగఁ రాదు ;

1. జీవనంసదనాయాస. 2. బధిరికర్. 3. జాత్యంధుడు.
4. యందుబుధులు. 5. నిత్య. 6, 7. సెంతైన.

దార పుత్రాదులు తనుఁ బాయు [1]నంతైన
నార్యులచేఁ బన్ను నందరాదు ;
సకల హింసలు పెట్టి సమయించునంతైనఁ
గులజులతోడ మార్కొనఁగ రాదు ;
యంగములు గోసి తినిపించు నంతయైన
యవనిఁ [2]బెద్దలఁ దాను బోనాడరాదు ;
సుజనధర్మంబు లివి నీవు చూడు మనుచు
యామునేయుఁడు వచియించు నవసరమున. 136

విద్వత్సభ కోలాహలుని దూఱుట

ఉ. కుండలపంక్తు లూఁగఁ బలుకుండలఁ బోసినయట్లు [3]త్రస్నలున్
జెండులభంగి రాల ముడిఁజెందులలాటము లొప్పఁ బండితా
ఖండలులెల్లఁ బెల్లగిలి కండలు దీయుఁడి పెట్టి కొట్టుఁడీ
ముండలరీతి మమ్ము [4]నధముం డలయించె నటంచుఁ బల్కుచున్. 137

మ. రమణన్ దక్రపయాశయంబు బహుదూరస్థాద్రిరమ్యంబు దుర్
భ్రమ జాత్యంధునిదృష్టి శుక్తిరజతవ్యావృత్తి స్థాణూపమా
గమచోరత్వము శిల్పినైపుణముజోకన్ రజ్జుసర్పస్థితిన్
కుమతున్ బండితుఁ గాఁ దలంచితి ... క్రూరంబు సారంబుగన్. 138

మ. అనుచున్ దోవతిపింజ లూడ సిగ లల్లాడన్ గడున్ శాలువుల్
నునుగౌను గఁల్బి జుట్టి వేఁడిమిగఁ గన్నుల్ముట్టి దంతంబులున్
గినుకన్ గీఁటుచు హాసమున్ నిగుడ [5]కెంగేళ్లెత్తి మొత్తంబులై
ఘనముల్ కొండకు వ్రాలినట్లు బుధులున్ ఘర్షించి హర్షింపఁగన్. 139

ఉ. మమ్ముల నెమ్మిఁ గ్రమ్మి గరిమమ్ముల మాడలు దెమ్మటంచు సా
మమ్ములఁ గమ్మ లంపుచుఁ గ్రమమ్ముల నందితి మెమ్మజిమ్మ నే
మమ్ములఁ బ్రమ్మి తుమ్మెద సుమమ్ములఁ గ్రుమ్మరుదారి యల్లనా
మమ్ముల సొమ్ములిమ్ము యిడుమమ్ములఁ బొందక లెమ్ము గ్రమ్మఱన్.

1. నెంతైన. 2. పెదల. 3. త్రప్పముల్. 4. ధనముం. 5. కేగళ్లెత్తి.

మ. బల[1]వేధాంగుల ముంగలం బనిచి నిర్బంధించి మమ్ముం ద్రయీ
బలవేధాంగుల మోసపుచ్చి [2]బహుదుర్భాషా విశేషంబులన్
బలువిత్తంబు లభించి ; తౌర, సరిచెప్పన్ రాదు నీ కిద్ధరన్ ;
బలువిత్తంచుఁ దలంతు మెప్పు; డిట నీ పాండిత్యమున్ గన్పడెన్. 141

ఉ. మాటలచీటి గోఁకి పలుమాటలవాటున నేఁట నేఁట మో
మాటము లేక పన్నుగొని మాటలు [3]మూఁటికి మాటలేదు నీ
కాటకుఁ డా గృహంబులకుఁ గాటకు సౌగ్యము లేకపోయె బూ
టాటక మాటఁ గాన మకటా టకటొంకుల మోస[4]పోతిమిన్. 142

క. ఈవఱకుఁ దెలిసె నీపస ;
యీవర మాధనములెల్ల నీ వఱలేకన్ ;
స్థావరమురీతిఁ బలుకవు ;
స్థావరమా కలిమి నరపిశాచమ, నీకున్ ; 143

క. అని విద్వత్సభ విద్వ
జ్జన కోలాహలునిఁ దనివి చన బహుగతులన్
గని దూఱి భారి భూరి
స్వనముల గురువరునిఁ జూచి సన్నుతు లొప్పన్. 144

విద్వత్సభ యామునేయుని సన్నుతించుట

సీ. నీవాగ్విభూతి వర్ణింపనేరక గదా
ధాత దాఁ జతురాస్యతను వహించె ;
నీ వేదమూర్తిలో నిలువనేరక గదా
[5]యాయహర్పతి ద్వాదశాత్ముఁ డయ్యె ;
నీ విభూతులసాటి నెగడఁజాలక గదా
[6]యామహేశుఁడు మేను సాము దాల్చె ;
నీ భోగకళలతో నిలిచియుండక గదా
యాయింద్రుఁ డాస్వర్గమందు డాఁగె ;

1. వేధాయుల. 2 బహ. 3. మాటికి.
4. పోతిమ్. 5. యయహప్తతి. 6. సాము......సగము.

అహహా [1]నీరూపరేఖఁ జూ చావసంతుఁ
డెల్లకాలంబుఁ గానల నెనసియుండె ;
నీ గభీరంబుఁ గాంచి యా సాగరుండు
[2]తా నగాధము నొందె గోత్రామరేంద్ర. 145

సీ. నీమృదు శ్రీపాద నీరజామోదంబు
మోదంబుఁ గూర్చుఁ గూర్మాదులకును ;
నీవక్త్ర సత్కళానిధి దివ్యకాంతంబు
[3]కాంతంబుఁ గల్పించుఁ గుసుమములకు ;
నీ కపోలార్ధేందునికర ప్రభావంబు
భావంబుఁ జూపు దర్పణములకును ;
నీ నయనోత్పలోన్మేష సంజీవంబు
జీవంబు లిచ్చు రాజీవములకు ;

నీదు కటియూరు [4]లుర్వి రంభాదు లెన్న ;
జాను జంఘలు గోత్రాగ్రశాలికలకుఁ
గలుము లొసరించు ; నార్య శేఖరులకైన
నిన్ను వర్ణింప నలవియె నీతివిదుర. 146

శా. నీ పాదంబులకాంతి [5]జంఘికలయున్మేషంబు జానూరుని
ష్కాపట్యంబు కటిద్వయోదరరుచుల్ గంభీర నాభిద్యుతుల్
శ్రీపర్వోదర మీయురోవిశద మత్క్షీణాబ్జకంఠంబు స
ల్లాపస్ఫూర్తి ముఖప్రకాశ మిఁకఁ బల్కఁ దెన్న మాశక్యమే. 147

శా. ఆహో యామునసూరి గెల్చెనని విద్వాంసుల్ నుతు ల్సేయ నా
హాహాహూహూ లఖండదుందుభులు మ్రోయన్ బుష్పవృష్టుల్ సురల్
బాహాటోపముగాల్చి...నట రంభాదుల్ నటింపన్ ఘనుల్
బాహుళ్యధ్వను [6]లియ్య నయ్యెడ సభాపర్వం బగున్ సర్వమున్.148

1. నీరూపునీరేఖ. 2. నెడ. 3. కాంతిసంకల్పించు4.
4. లూర్వి. 5. జమ్మికల. 6, లివ్య.

రాజపత్ని యామునేయుని సన్నుతించుట

ఉ. అప్పు డకుంఠవేగమున నప్పుడమీశునిరాణి పాణులన్
జప్పట లిచ్చి చాటుపర చప్పటముం దొలఁగించి వచ్చి మా
యప్ప యటంచు నెత్తుకొని యప్పుడునట్ గదియించి ముద్దులన్
దప్పునఁ బెట్టి [1]డించి యది దప్పు ననుం గిరుణించి కావవే. 149

సీ. నాపెన్నిధానమ్మ, నాదు ప్రాణపదమ్మ,
నాపాలి దైవమ్మ, నాయశమ్మ,
నాదునోముఫలమ్మ, నామహామహిమమ్మ,
నామానికపుసామ్మ, నాఘనమ్మ,
నాభోగభాగ్యమ్మ నాపుణ్య[2]పాకమ్మ,
నాపూర్వసుకృతమ్మ, నాధనమ్మ,
నామేటి జీవమ్మ, నామనోవిభవమ్మ,
నాకుందనపుబొమ్మ, నాఫలమ్మ,

నాకలిమిప్రోడ, నాతోడ, నాదునీడ,
నాదువెనుగాఁపు, నాదాఁపు, నాదుప్రాపు,
నాదుగురుమూర్తి, వశవర్తి, నాదుపూర్తి,
నిన్నుఁ బొడ[3]గనఁ గంటి, నే నెమ్మి నుంటి.

చ. చరణములన్ బ్రవాళ[4]ముల సాఁకు ; తొడల్ [5]తొడవిచ్చు రంభకున్ ;
పిఱుఁదు [6]పిఱుందునై యచలభీతి విదల్చు ; ముఖాబ్జ మబ్జమున్
తరమిడు ; చెక్కుదోయి కళ దాల్చు నిశాకరఖండముల్ ; తను
స్ఫురణము కాంచనచ్ఛవిని బ్రోచు ; భళారె, భవత్స్వరూపమున్.

చ. పరగఁ దపోధనుల్ పొగడ భాసిలు దేవర దివ్యసూక్తులన్
బరమతవాదు లెంద ఱిటు పాఱుట నిక్కము ; కల్లగాదు ; చూ
[7]పరమతులన్ ముదం బలరఁ బల్కితి వే మనవచ్చు నిచ్చ ; నో
పరమతనాగసింహ, పరిపాకహృషీకవశీక రాచ్యుతా. 152

1. డాచి. 2. పాశమ్మ. 3. గడ. 4. ములకు.
5. తొడలిచ్చు. 6. పిరందు. 7. పరమతుల్.

ఉ. తారనుమీఱు నాదుశపథంబు ఫలించుటచేత నాళవం
దారనుపేరు సార[1]మవధారు యథోచితకాన్కఁ జేతు ను
త్తారకమైన యుష్మదవతారకథల్ వినుతింతు వైరికు
వ్వారముఁ దోలుటల్ స్వపరివారము నేలుట మీకె చాలుటల్. 153

ఉ. నప్రతి మీకు నాదుకఠినప్రతినన్ సఫలంబుఁ జేసి యీ
విప్రవరుం జయించితి [2]భు విప్రవరాభసుశీల మంత్రిరా
జప్రభలెల్ల... మనుజప్రభువుం గరుణించు జ్ఞాన[3]దీ
పప్రద, యేల[4]వేనియు నపప్రథ వచ్చు ననుం గ్రహించుచోన్. 154

మ. అని రాజానన సన్నుతించి సభలో నాసీనుఁడై వచ్చి ప్రమొ
క్కని రాజానన మాలకించి పలికెన్ గంభీరతన్ [5]జూడు మీ
యన మాభర్తకొఱంత దీఱ విను వాదార్థిన్ జయించున్ సుమీ
యన మాభర్త మదిన్ గ్రహిం చిపుడు సాష్టాంగంబు సేవింపుమీ.

ఉ. ఈచెలు వీబెడంగుకళ లీసొబ గీసిరు లీవిలాసముల్
ఈచవు లీమహామహిమ లీనగ వీబిగు వీగభీరమున్
ఈ చతురత్వ మీసరస మీఘన మీనవమోహనాకృతిన్
జూచిన నీడు జోడు మధుసూదనుఁ డొక్కఁడు గాక కల్గునే. 156

సీ. నిత్యముక్తులఁ గూడి నిత్యానుభవముతో
నిత్యవిభూతిలో నిలుచువాఁడు;
వ్యూహావతారుఁడై వ్యూహచతుష్టయ
వ్యావృత్తుఁడై వార్ధి నలరువాఁడు
విభవస్వరూపుఁడై విభవాత్మకుఁ డగుచు
విభవంబుతో భూమి వెలయువాఁడు;
సర్వాంతరాత్ముఁడై సర్వప్రపంచంబు
సర్వేశ్వరుండయి జరుపువాఁడు;

1. ఘత, 2. భువివిప్రవరాభ, 3. దీవ, 4. లేని. 5, మూఢు.

పుడమి నర్చావతారుఁడై పూజగొనుచుఁ
బ్రజల రక్షింప నాచార్య పట్టభద్రుఁ
డగుచు వేంచేసె ననుచు నీయాత్మలోన
తలఁపుదువుగాని నరునిఁగాఁ దలఁపవలదు. 157

మ. ప్రణవార్థాయనమః పదార్థములు [1]సారార్థప్రయుక్తంబుగా
గుణయుక్తాత్మలకెల్లఁ దెల్పి ప్రణవజ్ఞుండైన జీవుండు దా
నణురూపంబని చేతనేశ్వరులు చిద్వ్యావృత్తు లంచున్ విశే
షణపర్వత్రయ మర్థపంచకము శాస్త్రార్థంబుగాఁ జూపుచున్. 158

క. తాపము పుండ్రము నామము
శ్రీపతి మంత్రంబు దనదు శ్రీపాదంబుల్
చేపట్టి యొసఁగి మనలను
లోపరచుం దుదను విష్ణులోకం బిచ్చున్. 159

క. సేవింపుము; కైంకర్యము
గావింపుము; మధుర విధుర కౌశల ఫణితిన్
భావింపుము; పల్లాండని
దీవింపుము; లెమ్ము రమ్ము ధీరవిచారా. 160

సీ. దివ్యచిహ్నాలు లేనిదేహంబు యేహంబు,
వుదిటిపుండ్రము లేనినుదురు చదురు,
శౌరినామములేని జననంబు హననంబు,
పరునిమంత్రము లేనిపలుకు చిలుకు,
పూజ గావింపనిభోగంబు రోగంబు,
గురుని [2]జేరనివాని కులము కలము,
వైష్ణవార్చన లేనివాసంబు మోసంబు,
అర్థపంచకము లేనసువు నుసువు,

1. సారార్థ. 2. బా

శేషి శేషత్వ మెఱుఁగనిచిత్తు వృత్తు,
[1]పారతంత్ర్య మ్మెఱుంగని బ్రతుకు లతుకు
కొసరి కైంకర్యరుచి లేని[2]గుణ మగుణము
ధర్మహీనునియునికి వ్యర్థమ్ము సుమ్ము. 161

మ. మదిరాపానముఁ జేయువానివలె నున్మాదుండవై యుండినన్
మదిరాక్షుల్ నగరా; గ్రహింపు మిది సన్మార్గంబు నేఁ జెప్పితిన్;
మది రారాపులఁ బెట్ట కెందు గురుసంబంధంబు గైకొందువే
మది రాజన్యునివన్నె గా దనిన రా జాలించి మేలెంచుచున్. 162

ఉ. తమ్ముల పూజితమ్ముల హితమ్ముల నిమ్ములఁ బిల్చు దేవి నీ
తమ్ముల నమ్మి తమ్ముల ముదమ్ములఁగూడి మదమ్ము లూడి యం
దమ్ముల విప్రుతో గురుపదమ్ముల [3]మక్కువ మ్రొక్కి పారిజా
తమ్ములఁ బూజచేసి విహితమ్ములఁ దమ్ముల మిచ్చి మెచ్చులన్. 163

రాజు యామునేయుని సంస్తుతించుట

క. ఆధరణీశుఁడు విప్రుని
నా ధరణీసుర పురందరా [4]ధీశునిఁగా
బోధించి [5]యిచ్చు మాయప
రాధంబులు మఱచి మమ్ము రక్షింపుఁ డికన్. 164

క. రక్షింపుఁడి దాసులుగా
శిక్షింపుఁడి మమ్ము మిమ్ముఁ జేర్చి కరుణతో
వీక్షింపుఁడి నిల్కడలు ప
రీక్షింపుఁడి మనము ఘనము ప్రీతిన్ బొందన్ 165

తే. నలువలరుమిమ్ము వినుతింప నలువకైనఁ
దరము గాదట; మేము మాతరమువారు
వినుతిసేయంగ శక్యమా విశ్వమునను
మీమహిమ మీకె తెలియుసుమ్మీ మహాత్మ! 166

1. పారతంత్రియ మెఱుఁగని. 2. గుణము గుణము. 3. మక్కు మ్రొక్కి.
4. ధీశుని. 5 యిచ్చి.

సీ. తనురుచిమిత్ర మోహనమైత్రి నెగడించు;
కళలందు రాజచిహ్నలు ఘటించు;
పలుకులు హంసయానల భ్రమింపఁగఁ జేయుఁ;
చిఱునవ్వు ఘనరసస్ఫురణ మెఱయు;
నడకలు సౌమ్యమందవినోదముల నెంచు;
ఘననాభి......గమ్య మగును;
[1]ఊరులు రంభావిచారగౌరవ మొప్పు;
కరములు కమలాప్రకాశ మొనరు;

వక్ష మక్షీణలక్షణాధ్యక్ష మగును;
గళము కలకంఠశంఖమంగళము; బొజ్జ
నిఖిలదివ్యార్థములకుఁ బెన్నిధియుఁ బోలి
శుభదమై యొప్పు భవదీయసుందరంబు. 167

దండకము. శ్రీమన్మహా[2]వేదమార్గ ప్రతిష్ఠాపనాచార్య [3]వర్యోభయా
మ్నాయ [4]శీర్షార్యవర్యా సదా శాంతదాంతాద్యనంత ప్రభామూల్య
కల్యాణ [5]విద్వద్గుణాపారపూర్ణా పరత్వాప్రమేయస్వరూప స్వభావా
నుకూలాత్మ విజ్ఞాన సర్వజ్ఞ చూడావతంసా సు[6]చాతుర్విధవ్యూహ
నిర్వాహకోత్సాహ సామ్రాజ్యధుర్యా రఘూత్తంసవంశోద్భవ శ్రీ
మహారాజ రాజాభిరామాద్భుతాయోధ్యరామా [7]యదూత్కృష్ట
రాజాన్వవాయోత్సవశ్రీ ప్రకాశాంతితానేక సంతానసంప్రాప్తవంతా
[8]త్రిలోకోద్భవస్థిత్యవిచ్ఛిన్నసంహార వృద్ధగ్వి[9]తిర్యఙ్మనుష్యాస్థిరస్థావ
రాత్మోచితవ్యాపకజ్ఞాన సర్వాంతరాత్మా ప్రజాపూజితార్చావతార
ప్రసాదోన్నతాశేష శేషత్వసౌలభ్య శేషిత్వ[10]సీమా గుణౌదార్య
చాతుర్య మీదివ్యభవ్యస్వరూపప్రభావంబు వర్ణింప నే నెంతవాఁడన్

1. పూగులు. 2. దేవ. 3 తురోర్థవామ్నాయ.
4. శీర్షాయ. 5. విద్య. 6. చాతూర్విధ.
7. యదువృత్కృష్టరాజాన్వవాయో. 8. త్రిలోకో. 9. తీర్య. 10. సీమా.

భవత్పాదనీరేజసందర్శ[1]నస్పర్శసంజాతసారస్వతిన్ దోఁచిన నెల్లంతు నెట్లన్నఁ జక్రాబ్జవజ్రాంకుశాంభోజ శార్ఙ్గాసికల్పాహికూర్మావ[2]తారాది రేఖామహామోదముల్ [3]భక్తనిక్షేదముల్ మాయినిర్భేదముల్ శిష్యసంపాదముల్ మీదు శ్రీపాదముల్ కంజకల్హారపత్రావలంబప్రభామంగళంబుల్ [4]త్వదీయాంగుళంబుల్ కళాతారకాహారమంజుప్రబోధానఘంబుల్ నిశారా[5]ట్సుఖంబుల్ నఖంబుల్ లసత్కూర్మపృష్ఠాపహాసప్రసాదాను[6]కంపాగ్రముల్ నర్తకీజాగ్రముల్ దివ్యపాదాగ్రముల్ సారకస్తూరికాసారభోదారమాత్ర ప్రమాణప్రశస్తాత్మసౌలభ్యముల్ గుల్ఫముల్ లోక విఖ్యాతనిర్మాభివర్ధిష్ణులున్[7]పార్ష్ణులున్ శారికాహల్లకల్లోలసల్లాపజాంబూనదోల్లంఘులున్ జంఘులున్ భర్మగోత్రాగ్రతేజోపమానస్ఫుర[8]ద్వృత్తసంతానులున్ జానులున్ భద్రకుంభేభతుండద్యుతిచ్ఛేదకశ్లాఘ్య సత్కారులున్ ఊరులుం శైలచక్రావనీకర్కశోద్వృత్తి భారానుసారచ్ఛవి[9]ప్రాకటుల్ నీకటుల్ సింహమారంబరాభీలసంవిత్సభామధ్యమున్ మధ్యమున్ మానసోదారకాసారసారానుసారాతిశైత్యప్రభా[10]శోభియున్ నాభియున్ తుంగగంగాతరంగప్రసంగస్వభారావళుల్ మీవళుల్ మాధురీపుంజసంపత్సుధా[11]వాహినీనిర్ఝరగ్రస్తవిన్యస్తరూపాశ్వముల్ పార్శ్వముల్ బ్రహ్మసూత్రాభిమానానురాగాతివిస్తారకారుణ్యదృగ్దక్షమున్ వక్షమున్ పల్లవారాధనోపాయసంపూజ్యరాజ్యాభిషేకాధికారారుణోపేతసన్యస్తముల్ హస్తముల్ పద్మకాండోపమానోప[12]మామోదదీర్ఘప్రచండంబులున్ బాహుదండంబులున్ మన్మథాస్త్రాసనాటోపదీపప్రసన్నాశయాతీతహృద్గాధచిత్రంబు మీగూఢ[13]జత్రంబు సత్కంబు సౌందర్యనిర్యాణ

1. నాస్పర్శ. 2. చారాది. 3. భక్తినిష్పేభధ...నిర్భేధ.
4. తదీయాం. 5. ట్యఖంబుల్. 6. కంపగ్రముల్.
7. పాష్ణులుం. 8. ద్వృత్తు. 9. ప్రాకటుల్ సింహ.
10. శోభియుంతుంగ. 11. రాహినీ. 12. జోమోద. 13. చిత్రంబు.

శౌర్యాతి[1]రేకప్రభాదక్షిణా[2]వర్తవైకుంఠమున్ కంఠమున్ బింబసంభూతశోణాస్పదాశక్త సత్వప్రవాళాన్వితాస్వచ్ఛభిత్తూన్నక్తసువ్యక్త[3]భృత్సౌష్ఠమున్ ఓష్ఠమున్ కుందముక్తావళీప్రాప్తమాణిక్యకాంత్యైక్యనిర్మాణధీమంతముల్[4]దంతముల్ చంద్రఖండాతికర్పూరపాండిత్యదండాశ్రితాఖండముల్ గండముల్ తైలచాంపేయసూనానువాదాస్పదావాసమున్ [5]గంధలిడ్భాసమున్ నాసముం, ఫుల్లదిందీవరాంభోజచంచద్దళానందసందోహచారిత్రముల్ సత్కృపా[6]సంస్థితిస్తోత్రముల్ మీ మహానేత్రముల్ బాణలక్ష్యప్రమాణస్వనిర్మాణతేజోమమోపాంగముల్ కర్ణసాంగాంగముల్ రంగదుత్తుంగముల్ మీదయాపాంగముల్ శక్రధన్వోన్యతాపన్నసంపన్నదివ్యప్రకాశాలవాలార్హతల్ నిత్యసంశీలతల్ భ్రూలతల్ శుభ్రజైవాతృకార్ధాంచితాపాదసాంద్రోర్ధ్వపుండ్రాత్తతృప్తస్పృహామూలముం హాసకల్లోలముం కేశసంశీలముం ఫాలముం శ్రీనవోత్తారకాకారరేఖాశ్రితానేకభూషా[7]విశేషావహోదీర్ణముల్ కుండలాకీర్ణముల్ నిత్యసౌవర్ణముల్ కర్ణముల్ నీలశైవాలజీమూతసంఘాతపూతాత్మసంకాశముల్ కృష్ణనిర్దేశముల్ మస్తకాదీశముల్ మాలికా[8]కోశముల్ మీశిరఃపాశముల్ భానుకోటిప్రభావిద్యుతస్ఫార[9]నిత్యోచితస్ఫూర్తి మీమూర్తి [10]నేనార్తిఁ గీర్తించితిం మేలు వర్తించితిం మిమ్ముఁ బ్రార్థించితిం బుణ్య మార్జించితిన్ బాపముల్ చించితిం జన్మముల్ ద్రుంచితిం నాఁము రాలింపవే, నన్ను రక్షింపవే విప్రునిం బెంపవే మేలు సాధింపవే మీకృపం నింపవే పంచసంస్కారముల్ చేయవే నేరముల్ చూడకం నన్నుఁ జేపీడకం విప్రుఁ బోనాడకం మీకు దాసుండనై యుండగా[11]నీయవే జాయమానంబు నామీఁదటం వేయవే మూఢచిత్తుం మహాగాధమత్తుం ప్రకృత్యాత్మ

1. రేఖా 2. వృత్త 3. భృత్సౌష్ఠముం...కుంద. 4. దంతముత్.
5. గంధవిద్భావముం. 6. సంస్థితా. 7. విశేష. 8. రోశముల్...రోపాశ.
9. నత్యో...మూర్తి. 10. నేకార్తి. 11. నియ్యేదే.

సత్కృతిన్ నన్నుఁ [1]నీవు మంత్రాంగునింజేసి యీడేర్చవే యామునేంద్రా
పదాచార్యచంద్రా పదాచారసాంద్రా శరణ్యాద్యుపేంద్రా నమస్తే
నమస్తే నమస్తే. 168

ఉ. ఆర్య కులేశ మాదృశకులార్య కులేశ పదాబ్జ మానస
స్థైర్య కులాచలాభపటుధైర్య విలక్షణతత్త్వమార్గచా
తుర్య విరోధిపక్షజయధుర్య నిరంకుశకార్య యామునా
చార్య, పరిగ్రహింపు నిజసాధ్విని నన్నుఁ బురోహితున్ గృపన్. 169

ఉ. దాశరథిప్రభావ వరదా [2]శరధిప్రగభీర తత్త్వని
ర్దేశముఁ జేసి మంత్ర ముపదేశము చేసి భవత్పదంబు లా
దేశము లేక చూపి పరదేశముఁ జూపఁ దలంచి మమ్ము మీ
దాసులఁ గూర్చి యేలవలదా సులభంబుగ నంచుఁ బల్కుచున్. 170

ఉ. చందనగంధిఁ గాంచి నృపచంద్రుఁడు భూషణవస్త్రముక్తస
క్చందనచంద్రఖండమణిజాలముఁ దెమ్మనఁ దెచ్చినంతలో
ముందఱఁ బెట్టి భూసురుని ముందరగాఁ గృపఁ జేయుఁ డంచుఁ దా
వందన మాచరించి చెలువంద నయంబని యామునేయులున్. 171

గీ. ఈక్షణధ్యానసంస్పర్శ [3]లీక్షణంబు
కలిగియుండుట భవము మీ కలిగియుండు
మేలు వాటిల్లె నేఁడు మి మ్మేలువాఁడ
నని సుదర్శనహోమంబు నాచరించె. 172

చక్రాంకనప్రక్రియ

చ. పౌలతి నుపావరోహ మనుపూర్వముగా నలవీతి[4]హోత్రమున్
నిలిపి [5]తదగ్న యేసమహనీతి దిగష్ట [6]మలంకరించి రెం
డలవడుతండులాహుతుల[7]నగ్ని జపం బవుపాస[8]నాంతమున్
నలిపి త్రయీమమో క్తు[9]లను శంఖసుదర్శనపూజ నల్పుచున్. 173

1. మీరు. 2. శరధి. 3. వీక్షణంబు. 4. మొత్రమున్. 5. తదజ్ఞయే.
6. ముళంకరించి. 7. లగ్ని. 8. నంతమున్. 9. లసు.

ఉ. హోమముఁ జేయ భాష్యగురుఁ డున్నతిఁ గైకొని శంఖచక్రముల్
వేమఱు వీతిహోత్రమున వేఁకఁగఁ దప్తముఁ జేసి యీయఁగాఁ
దాము గ్రహించి శాస్త్రవిధి దప్పక బాహుయుగంబునన్ మహా
నేమము మీఱ నిల్పె నవనీసురు లెన్నఁగ మంత్రసూక్తులన్. 174

క. తాపము దీఱ ధరామరు
తాపము కృప సేసి ఫాలతలమున [1]ఛిద్రో
ర్ధ్వాపాదపుండ్ర మొసఁగుచు
స్థాపించె నాథమానిదాసుం డనుచున్. 175

క. దరచక్రములు భుజంబులఁ
దిరముగ నలరించి నుదుటఁ దిరుమణిఁ గరమున్
[2]గరుణించె దాస్యనామము
నరపతికిఁ దగంగఁ జోళనాథుం డనుచున్. 176

క. సోయగముగఁ జక్రాంకన
మాయెడఁ గావించి పుండ్ర మలఁది వెలఁదికిన్
[3]ఆయ నిడె దాస్యనామము
నాయక మలరంగ రంగనాయకి యనుచున్. 177

క. ఈరీతి విప్రనరపతి
నారులకున్ దప్తపుండ్ర నామములు గడున్
గూరిమి నిడి యుపదేశము
గారవమునఁ [4]జేసె మంత్రకల్పం బరయన్. 178

మ. నరరూపంబున [5]వేఁడఁ జూచి బదరీనారాయణుం డిచ్చునా
వరమంత్రంబు, రమాలలామ విన నావైకుంఠమం దుండి శ్రీ
హరి చెప్పంబడు మంత్రరత్నము, రణజ్యామధ్యసీమన్ గృపా
పరుఁడై శౌరి కిరీటి కిచ్చు చరమప్రఖ్యాతమా మంత్రమున్. 179

1. ఛిద్రో. 2. గరుణించి. 3. హాయనిదేవాస్య. 4. జేసి. 5. లేడ.

ఉ. ఇట్టి మనుత్రయంబు ప్రియ మేర్పడ విప్రునకున్ ధరేశుకున్
బట్టపురాణికిన్ మనసు పట్ట వచించి హితోపదేశమున్
గట్టిగఁ జేసి యాగ మొకటై వడిఁ జూపి సమస్త మాత్మకున్
బట్టగువైష్ణవార్చనము బాగుగఁ జేయుఁ డటంచు వెండియున్. 180

క. యేమఱక యివి పఠించిన
నామరకతవర్ణుఁ డిచ్చు నమితమగు సిరుల్
యేమిూ వలసిన నొసఁగు న
వే మిూవల సమత లేని దీ మంత్రంబుల్. 181

తత్త్వత్రయ వివరణము

వ. అని మఱియుఁ దత్త్వత్రయంబు [1]వివరింపం దలంచి యిట్లనియెఁ జిదచి దీశ్వర రూపంబులై మూఁడు తత్త్వంబులు విలసిల్లు; అం దీశ్వరుం డైన భగవంతుండు స్వేచ్ఛానుగుణంబుగా [2]నకార ఉకార మకారం బుల [3]యన్యోన్య మేళనంబునఁ గరఁగించి ప్రణవయోని ముఖంబున నమృతవెల్లి యనునామంబుగల మహాజలం బుద్భవించె. దానివలన నవిద్యాది నామంబులం దేజరిల్లి మూలప్రకృతి యన సంకల్ప వికల్ప విలోలంబై గుణవ్యాప్తంబువలన నవతరించె. తదాకృతి మూలం బుగా గుణసంయోగంబున మహాతత్త్వం బావిర్భవించె. దానియందు ననంతవికారాస్పదంబై యుద్భవస్థితి లయ కాలంబణ పురుషసంయో గంబుగా నహంకారం బుదయించె. నట్టి [4]యహంకారంబున శబ్ద తన్మాత్రలం గలుపుకొని గగనం[5]బనం జననంబయ్యె. దానఁ గూడి యనిలంబు, ననిలంబున ననలంబు [6]నాయనలంబున...నాకాశ వాయు జల సమ్మిళితంబై పృథివీభూతాద్యోషధులు వెలింగె.[7]ఇవి స్థావరంబు లనం బ్రఖ్యాతిఁగాంచు. ఈరీతి వ్యోమాది పంచభూతంబులు తన్మాత్ర

1. విరచింపం. 2. యకారపుకార. 3. నన్యోన్యమిళితంబు. 4. హంకారంబున.
5. బునంజననం. 6. నానన. 7. నిలిపిస్థావరణం.

పంచక సంసర్గంబుకతనఁ బంచీకరణంబు నొంది గుణానుగుణంబులైన వాక్పాణిపాద [1]పాయూపస్థలను కర్మేంద్రియంబులు [2]చూపట్టె. తద్గో చరంబులై శ్రోత్రత్వ[3]క్చక్షు ర్జిహ్వాఘ్రాణంబు లను జ్ఞానేంద్రియంబు లుదయించె. [4]చైతన్యంబు గలిగించుటకు మనోబుద్ధి [5]చిత్తాహంకారం బులన నంతః కరణ చతుష్టయంబు జన్మించె. వాని నాధ్యాత్మికాధి భౌతికాధిదైవికంబులను తాపత్రయం [6]బను వర్తించె. తద్వికారం బులై కామ క్రోధ లోభ మోహ మద మత్సరంబులన నరిషడ్వర్గం బావిర్భవించె. అట్టి శత్రుసముదయంబువలన తనుమనుధన రాజ్య విశ్వావత్సాహత్సవకులను సప్త వ్యసనంబు లుత్పన్నంబులయ్యె; తదనుకూలంబులై జాయతే [7]అస్తి విపరిణమతే వర్ధతే, అపక్షీ యతే వినశ్యతి యను షడ్భావంబులుం బరంగె. అందుల కను భవంబులై సంస్థిత తృణీకృతవర్తని క్రోధిని మోహిని యతి చారిణి గంధచారిణి వాశిణి యన నంతరంగాష్ట మదంబులు దోఁచె. వీని కనువాదంబులై శోకమోహా[8]క్షుత్పిపాసా జరామరణంబులను షడూ ర్మలు నిర్మాణంబులయ్యె. వానికి హేతుభూతంబులై పృథివీసలిల వహ్ని[9]వాయ్వాకాశసూర్య చంద్రాత్మలన బాహ్యారంగాష్టమదం బులును పరాధీనంబులయ్యె. [10]తదధీనంబులై అన్నమయ ప్రాణమయ మనోమయ విజ్ఞానమయానందమయంబులను పంచకోశంబులు ప్రకాశం బులై చెలంగె. [11]తదధీనంబులై వాతపిత్త [12]శ్లేష్మంబు లను దోషత్ర యంబు పాత్రంబై యొప్పె. తత్సారంబులై లాలామూత్రంతి పంచ కంబులు పంచభూతోత్పన్నంబులై సంచరించె. తజ్జీర్ణ వినియోగ

1. పాయోపస్థ. 2. జూడజూపట్టె.
3. చేక్షుంజింహ. 4. నచ్చైతన్యంబు.
5. చిత్తహం. 6. బును.
7. అస్తితే...విపరణతే...విపక్షుయ దేవినస్యతే. 8. క్షుత్పిపాశ.
9. వాయువు ఆకాశ. 10. 11. తదాధీ.
12. శ్లేష్మతముంబులను.

ప్రేరణకారణంబులై ప్రాణాపానవ్యానోదాన సమాననాగ[1]కృకర దేవదత్త కూర్మ ధనంజయాహ్వయంబులుగల దశవాయువులు సమానంబై వసించె. వాని విహరణస్థానంబులై యిడాపింగళా సుషుమ్నా గాంధారి హస్తిజిహ్వా పూషా యశస్విన్యాలంబ కుహూలంబికలను దశ నాళంబు లరాళంబులై వెలసె. వీని సహకారంబున నాత్మస్థానంబులుగా స్థూలసూక్ష్మకారణ నిర్మలానంద చిన్మయ చిద్రూప విశుద్ధంబులన నెనిమిదివిధంబుల శరీరంబులు చూపట్టె. అవి వర్తిల్లుటకై [2]వసారుధిర మాంస మేదోస్థిమజ్జాశుక్లంబులన సప్తధాతువులు వ్యాపింపంబడె. ఇన్నిటినిం గూడుకొని జీవునకు భోగార్హంబై ప్రాకృతంబైన శరీరం బను క్షేత్రంబు గలిగె. ఇట్టి [3]ప్రాకృతశరీరంబున కతిదూరంబై ప్రకాశించెడి యాత్మవిచారంబు చెప్పెద నాకర్ణింపుడు: జాగ్రత్స్వప్న సుషుప్తు లనంబడు నవస్థాత్రయంబున విశ్వతైజస ప్రాజ్ఞనామధేయంబులం బరంగి కర్త జీవ క్షేత్రజ్ఞ సాక్షి కూటస్థాంతర్యామి భేదంబుల జీవుండు నెలవుకొని జీవాత్మ పరమాత్మాంతరాత్మ పరిశుద్ధాత్మ జ్ఞానాత్మ భూతాత్మ విమలాత్మ మహాత్మ లన నష్టవిధ స్వరూపంబులై వసియించు. అందు జీవాత్మ పరమాత్మాంతరాత్మ లన నాత్మత్రయంబు గలుగు. అందు జీవాత్మ మకారవాచ్యుండై ప్రణవంబన విలసిల్లు. అట్టి యాత్మకుఁ బృథివీవాసనాదోషంబున గుణత్రయంబు సంప్రాప్తంబై యంగాంగిభావంబున నవి యొకటొకటి మూఁడు విధంబుల విస్తరిల్లు. అందుఁ జేతనుం డుద్భవస్థితిలయంబులం బొదలి యనేక కాలంబు జన్మమరణంబులం దగులుపడు. ఆత్మస్వరూపంబు ప్రకృతేః పరత్వాణుత్వైకరూపత్వ[4]స్వయంప్రకాశత్వేశ్వర శేషిత్వజ్ఞానానందత్వ జ్ఞానగుణశుద్ధత్వ శుచిత్వంబుల నిత్యకేవలముక్త[5]బుద్ధముముక్షుత్వదశలం బ్రకాశించి [6]వసించు. ఇవియునుం దెలిసిన స్వస్వరూ

1 కృకుర. 3. రసరుధిర... మేధోస్థితుజ్జ. 4. పాకృతప్రాకృతంబుల.
5. స్వస్మేయం. 6. బద్ధ. 7. వసించి.

పంబునుం దెలియంబడు. ఇంక నీశ్వరస్వభావంబుఁ జెప్పెద. అది సావధానులై విని విశ్వసింపుఁడు: అకారవాచ్యుండైన విష్ణుండు సర్వరక్షకత్వ సర్వవ్యాపకత్వ సర్వనియంతృత్వ సర్వశేషిత్వ సర్వకారణత్వ, శ్రియఃపతిత్వంబులం దేజో[1]మయుండై, ప్రకృత్యాత్మలకు వేత్తై ప్రవర్తించు. అట్టి పరబ్రహ్మంబును గొందఱు మిశ్రసత్వుం డనియు, మఱికొందఱు సర్వబ్రహ్మంబనియుఁ గొందఱు బ్రహ్మంబే మిథ్యయనియు, కొందఱు జీవుండే బ్రహ్మంబనియు, బలుకుచుందురు. ఇట్లు శుద్ధ[2]సత్త్వాశ్రయుండై సర్వవిలక్షణుండైన పరబ్రహ్మ స్వరూపంబును జెప్పినవెనుక నన్ని నపద్ధంబులై యుండు. సర్వస్మాత్పరుండైన యీశ్వరుండు పరవ్యూహ[3]విభవాంతర్యామ్యర్చావతారంబులం దీపించి యనంతకోటి బ్రహ్మాండంబు [4]లూర్ణనాభిచందంబునఁ దన రోమకూపంబులం [5]బుట్టించి తద్రక్షణార్థంబై విష్ణుత్వంబు వహించి పోషించుచుఁ గల్పాంతంబున వామదేవత్వంబుఁ గైకొని పొలియింపఁ జేయుచు ధర్మ[6]సంస్థాపననిమిత్తం బనంతావతారంబు లంగీకరించి సర్వవిధచేతనరక్షకుండై ప్రకాశించుచుండు. ఇది తత్త్వత్రయం బనంబడు. దీని దేశికోపదేశంబునం దెలిసి [7]స్వస్వరూపంబు గుఱుతెఱింగి పరస్వరూపంబున మరంగి యుపాయస్వరూపంబు గలిగి పురుషార్థస్వరూపంబునఁ జెలంగి విరోధిస్వరూపంబు [9]దొలంగి యర్థపంచకజ్ఞానంబున నజ్ఞానత్రయంబు వీడి సదాచార్యుండే పరమదైవంబని నిష్కర్షించి విమలజ్ఞానంబున భాగవత [9]నిష్ఠాగరిష్ఠులై [10]ప్రవర్తింపుఁ డని తత్త్వత్రయంబు సంకుచితంబుగా నానతిచ్చి యిట్లనియె. 182

శా. ఆకారత్రయ[11]నిష్ఠ గల్గి నిజశిష్యాచార్యసంబంధమై
క్యాకారంబని యొర్చి భాగవతకైంకర్యంబుఁ గావించి లో
కైకత్రాణుఁడు వాసుదేవుఁ డని మీరాదర్శనాసక్తులై
వైకల్యంబులు లేక యుండుఁ డని భావజ్ఞానముం దెల్పినన్. 183

1. మయుంబై. 2. సత్వ. 3. విభంతర్యా. 4. లూనన్.
5. బట్టించి. 6. సంస్థాపనిమిత్తం. 7. సస్వరూ. 8. మెలంగి.
9. నిష్ఠాగరిష్ఠులై. 10. ప్రవృత్తి. 11. నిష్ఠ.

క. వారధికరించి మించియు
వారధికప్రియముతోడ వర్ణింపుచు నా
[1]వారిధికన్యా[2]ధిపుదయ
వారధిక[3]న్యాయమార్గవర్తను లగుచున్. 184

మ. ఉపదేశంబు లభించి మించి భువి సర్వోత్కృష్టులై చూచి య
య్యుపదేశంబుల వారు మెచ్చ బుధు లోహోయంచు నుప్పొంగ భూ
మిపుఁడున్ భూసురుఁ డంగనామణియు మేల్మిన్ మీకృపాదృష్టి మ
మ్మిపుడున్ ధన్యులఁ జేసి ప్రోచితిరి నెమ్మిన్ దేశికేంద్రోత్తమా. 185

యామునేయునకు రాజ్యార్థప్రాప్తి

వ. అనుచు [4]నుతించి రాజు తనయంగనతోడఁ బ్రతిజ్ఞ చేసి తే
ననుచును యామునేయునికి రాజ్యము[5]నందున నర్ధరాజ్యమున్
[6]మనుచు మటంచుఁ దాను బహుమానము గన్పడ ధారపోసి కొ
మ్మనుచును బల్కి పైపయి నమస్కృతి నిచ్చి...మెచ్చుగన్. 186

సీ. పుణ్యాజనేశుఁడా పుణ్యాజనేశుండు
ధారుణి నర్ధంబు ధారపోసి
భూషణంబుగ వస్త్రభూషణంబు లొసంగి
ధనముఁ గైంకర్యసాధనముఁ జేసి
మణికీలితము లార్యమణికి సమర్పించి
కరమంగుళముల నుంగరము లుసిచి
హారంబుల నురోవిహారంబులుగ వేసి
పాలఁతిని దనకల్మిపాలఁతి నొసఁగి
కువలయానంద మొనరించి [7]కువలయముల
సారకస్తూరిఘనసారసారసములఁ
బాదములఁ బూజ సల్పి యాపాదమస్త
కమును సేవించి మించి లోకము నుతింప. 187

1. వారధి. 2. దిపు. 3. న్యాయవర్తను. 4. నుతింప.
5. వందలి. 6. మనుచు. 7. కావల.

క. తావినయమడుగుఁదమ్ముల
తా వినయముతోడ నడుగుఁదమ్ముల తేనెల్
ద్రావి తనదేవితోడను ... ...
భూవిభుఁ డలరించి యుభముఁ బూన్చి ప్రియమునన్. 188

క. నరపతి గురుపతిఁ గేల్గొని
కరిపతి నెక్కింప నదియుఁ గని నాథమునీ
శ్వరదాసుఁ డపుడు నిజమగు
సిరిసప్తాంగంబు లొసఁగి శిష్యుం డగుచున్. 189

సీ. మీపాదపద్మసమ్మిళిత[1]మరందంబు
నామనోభృంగంబు [2]నమ్మెఁ గ్రోలె;
మీకృపాజలధి నామేధామరాళంబు
ఈఁది బ్రహ్మానంద మినుమడించె;
మీగుణాంబుదము నామృదులవచశ్చాతకంబు పానముసేసి కడుపునించె;
మీముఖచంద్రసుస్మితచంద్రికలు నాదు
నేత్ర[3]చకోరముల్ నిలిచి త్రావె;

మీమనుత్రయమయసూక్తి మేలు నాదు
వీనులకు వింతవింతగా విందొనర్చె;
దాంతి మీరూప మాయాత్మదర్శనమునఁ
జూచి తరియించె నా[4]పూర్వసుకృత మేమొ. 190

మ. అని సేవించి నుతించి...వినయుండై ....
... ...
... ...
... ... 191

1. మకరందంబు. 2. నెమ్మి. 3. చేకొర...త్రాలె.
4. పుణ్య.

గీ. నెలమి నొక్కదిక్కు వసియించు నిగురుఁబోండ్లు
వతని మాధవుఁడని లోవ నభినుతింప ... ...
... ...
... ... 192

యామునేయుని నిజగృహాభిగమనము

ఉ. సేసలు[1]చల్లువారు, బగిఁ జేరి నమో యనువారు, మంగళా
శాసన మిచ్చువారుఁ, బురుషాయువుఁ గోరెడివారు, దీవెనల్
చేసెడివారు, శోభనవిశేషముఁ దల్చెడివారుఁ, గౌశల
శ్రీసుఖ మెంచువారు, బహుసేవ లొన[2]ర్చెడివారుఁ జూపడన్. 193

ఉ. వాదము గెల్చె, గెల్చి పరవాదిని గాచెను ; గాచి యర్ధ మి
మ్మేదిని నేలె ; నేలి పుడమీశు గ్రహించె ; గ్రహించి భూమిపై
వేదన తీర్చెఁ ; దీర్చి పుర వీధి మెరించె ; మెరించి కీర్తి సం
పాదన చేసెఁ ; జేసి కరిపైఁదగెఁ బైఁదగ నంచు భూజనుల్. 194

చ. కవిభటగాయకోన్నతు లఖండతరస్తుతు లాగమోక్తవై
భవము లపారమంగళసుపాఠము లద్భుతశబ్దతాండవో
త్సవము లనేకవేణురవతాళమృదంగవిపంచినాదముల్
వివిధములై చెలంగ నలువీథులుఁ జూచుచు యామునేయుఁడున్. 195

చ. విజయ మొనర్చినాఁడు నిజవీర్యముఁజేకొని యల్లఁగాంచి ది
గ్విజయ మొనర్చినాఁడు నిజవీర్యము చేకొని యల్లఁగాంచి భూ
భుజుఁడు పురోహితుండు బహుపూజలు సల్ప నమోఘవైఖరిన్
నిజగృహ మొప్పువీథిఁ బడి, నిండినప్రేమను బోవుచుండఁగన్. 196

సీ. ఈవచ్చువాఁడె పో యీశ్వరాఖ్యునిపట్టి,
యీవచ్చువాఁడెపో యీశ్వరుండు,
యీనాగపతిమేన నేతెంచు నాస్వామి,
యీనాగపతిమేన నెసఁగుస్వామి,

1. జల్లి. 2. ర్చటి.

యీమేలుగొన్నవాఁ డీధరం[1]బాఱుండు,
ఈమేలు గొన్నవాఁ డీఘనుండు,
యీరాక గలుగువాఁ డీలోకబాంధవుం,
డీరాక గలుగువాఁ డీగురుండు,

యిందుముఖుఁడైనవాఁడె పో యిందుముఖుఁడు
మాగురుండగువాఁడెపో మాగురుండు
[2]అనుచు వైష్ణవులెల్ల మేలనుచుఁ బొగడ
గెలిచి వేంచేసె నిటు నిజగేహమునకు. 197

ఉ. వాకిటఁ గాచియుండఁ దమవాకిట నేటి కటంచు భూసురుల్
వాకిటఁ గాచియుండుశిలవాకిటఁ బ్రాకట మొంద రాజు కేల్
పై కొనఁగంగ నార్యుఁ డొరపై కొని యక్కరి డిగ్గి ద్రావి[3]డ
ప్రాకృతసంస్కృతోభయశుభధ్వను [4]లొప్పఁగ నేఁగి బాగుగన్. 198

క. గురువరుఁడు హితపురోహిత
నరపతు లరుదెంచి మించి నడచి గడచి లో
నరుగ నిరుగడల వైష్ణవు
లరు[5]దని కొనియాడు[6]చుండు నవసరమందున్. 199

చ. తనయుఁడు గెల్చు టెంచి తలిదండ్రులు మెచ్చఁ బరేత[7]రాజయా
తన[8]యుడుగం ధరం గలుగు[9]తామసముం దొలఁగన్ జనించెపెం
తనయుడురాజశాయి యిది తథ్య మటంచు నుతిం...........
... ... 200

---

1. బారంబు. 2. యానంద. 3. డా. 4. లొప్పనేగి. 5. దను.
6. చుండ. 7. రాజు. 8. యుడగం. 9. తామసముం,

అనుబంధము

వేఱు వేఱు గ్రంథములందు వర్ణింపఁబడిన
యామునాచార్య చరిత్రముల సంగ్రహములు :

I దివ్యసూరి చరితము :

కావేరీ నదీ తటమున శ్రీవీరనారాయణ గ్రామము కలదు. అందు వీరనారాయణ నామముతోఁ గృష్ణుఁడు నెలకొనియుండును. అచట నివసించు బ్రాహ్మణులలో శొట్టైకులమున నీశ్వరభట్టను వైష్ణవాగ్రేసరుఁ డొకఁడుండెను. అతనికి విష్వక్సేనునాద్యభృత్యుఁడగు గజముఖుని యంశమున నాథముని యను కుమారుఁడు కలిగెను. అతఁడు గానవిద్యావిశారదుఁడు ; సకలకళానిపుణుఁడు ; కృష్ణసాక్షాత్కారమును బడసినవాఁడు. అతని కుమారుఁ డీశ్వరుఁడు ; కృష్ణభక్తినిరతుఁడు. ఆ పితాపుత్రు లిరువురు వీరనారయణానుమతులై విష్ణుక్షేత్రములను, తీర్థములను సేవించుచు నుత్తరదేశమునకుఁ బోయి యమునాతీరమునందలి గోవర్ధనపురమున నాఁగి అచట నెలకొనియున్న బాలకృష్ణు నర్చించుచుండిరి. తద్విరహాసహిష్ణు వగు వీరనారాయణస్వామి వారికి స్వప్నమునఁ గానుపించి వీరనారాయణపురమునకు రండని పిలువఁగా వారు తిరిగి వచ్చి యచట నివసించుచుండిరి. జయత్సేనాంశజుఁడగు శ్రీపుండరీకాక్షుఁడును, కాలాధిపాంశజుఁడగు కురుకాధిపతియును నాథమునికి శిష్యులైరి. నాథముని తన యంతిమసమయమున 'విష్ణుదేవుని సింహాసనాంశమున నీకుఁ గుమారుఁడు జనింపఁగలఁడు. వానికి యామునేయనామ మిడు' మని తన కుమారునికిఁ జెప్పెను ; 'శ్రుత్యర్థములతోడను, ద్వయమంత్రతత్త్వయోగములతోడను ద్రామిడవేదమును నా పౌత్రుని కుపదేశింపుఁ'డని పుండరీకాక్షాదిశిష్యులను నియోగించెను. అనంతరము నాథముని విష్ణుపదమును బ్రాపించెను. పుండరీకాక్షుఁడు తన శిష్యుఁడు శ్రీరామమిశ్రునకు

స్వగురూపదిష్టమైన పరమార్థజాతము నుపదేశించి దీనినంతయు ముందు జనింపఁబోవు నాథమునీంద్రపౌత్రునకు రహస్యముగా నుపదేశింపు మని చెప్పెను.

తరువాత నీశ్వరమునికిఁ గుమారుఁడు పుట్టెను. వానికి యామునేయుఁడను నామ మిడి, ఉపనయనానంతరము వానిని దండ్రి వేదాధ్యయనమునకయి గురువునొద్దకుఁ బంపెను. ఏకసంథాగ్రాహియగు నాబాలుఁడు తొలినాఁడు చెప్పినదానినే మఱునాఁడు గురువు సంత చెప్ప నతనికడకుఁ జదువఁ బోవ మానెను. 'ఏల యధ్యయనము చేయఁబో' వని తండ్రి యడుగఁగా 'గురువు నిన్నఁ జెప్పినదానినే నేఁడును జెప్పుచున్నాఁడు. చెప్పిన దానిని మరలఁ జెప్పుట నాకిష్టములేదు. కావునఁ బోవనైతి' ననెను. అనంతర మాతఁడు తండ్రికడనే సకలవేదశాస్త్రములను సాంగోపాంగముగా నభ్యసించి, వివాహితుఁడై, మహాభాష్యగురువునొద్ద భాష్యము నధిగమించుచుండెను.

అపుడు ఆక్కియాళ్వా నను చోళరాజపురోహితుఁడు, విద్వజ్జనుల ద్రవ్యమున దశాంశమును గొనువాఁడు, భాష్యగురునకు నిదేశపత్ర మంపెను. గురువునకు ఖేదహేతువైన యానిదేశపత్రమును గైకొని కుపితుఁడై యామునేయుఁడు చించి పాఱవైచి,

'నకేవలం సత్కవయో వయం స్మః నకేవలం తంత్రతటం ప్రయాతాః ;
కింతు ప్రతిద్వంద్వకరీంద్రగర్వసర్వస్వ నిర్వాపణపంచవక్త్రాః'

అను శ్లోకము నొక పత్రముపై వ్రాసి దానిని రాజపురోహితునికిఁ బంపెను. అతఁ డా పత్రమును గాంచి రాజునకు దానియుదంతమును దెలిపి తదాజ్ఞఁ గొని భాష్యగురునితోఁ గూడ యామునేయుని రప్పించెను. యామునేయుఁ డొక పత్రముపై,

'ఆకాలికాకాంతనివాసశైలా దాజానకీజానికృతాచ్చ సేతోః ;
ఆశైలయుగ్మా దరుణేందుచూడా న్మీమాంసకో మత్సదృశోఽస్తి నాన్యః'

అను శ్లోకమును వ్రాసి యా పత్రమును రాజద్వారమునఁ గట్టి, వాదము నకై సభలోనికిఁ బ్రవేశించి, రాజుచే సంపూజితుఁడై 'మావాద

విధానమును బరీక్షింప విద్వాంసులను బిలిపింపుఁ' డని రాజుతోఁ జెప్పఁగా నాతఁ డట్లుచేసి, తనదేవితోఁ 'బురోహితుఁ డోడిన నర్ధరాజ్య మిచ్చెద'నని శపథము చేసెను. 'అస్తి' యనిన 'నాస్తి' యని, 'నాస్తి' యనిన 'అస్తి' యని లౌకిక వైదికార్థములను ఖండించెదను. అట్లు చేయని యెడల నా శిరస్సును నీ పాదుకతో మోదు'మని పురోహితుఁడు యామునేయునితోఁ జెప్పెను.

అంత యామునేయబాలుఁడు [1]'నీజనని అవంధ్య ; రాజు సార్వభౌముఁడు' వీనిని ఖండింపు' మనఁగా రాజపురోహితుఁడు నిరుత్తరుఁడై తలవంచెను. తరువాత శాస్త్రీయ విషయములందును వాదించి యామునేయుఁ డాతని జయించి తర్కప్రహతుఁడవైన నిన్ను వృద్ధుఁడ వగుటచేతఁ బాదుకతోఁ బ్రహరింపనని పలికెను. అనంతరము రాజ్ఞి సాధువాదముతో [2]'నన్ను రక్షింపఁ జనుదెంచితి' వని యామునుని మెచ్చి కౌఁగిలించుకొనెను ; రాజును, పురోహితుని యామునేయునికి శిష్యులఁ గావించెను. రాణికిఁ బ్రతిశ్రుతముచేసిన యర్ధరాజ్యము నామె యాదేశానుసారము రాజు యామునేయున కొసఁగెను.

ప్రాప్తరాజ్యుఁడై రాజ్యభోగముల ననుభవించుచున్న యామునేయునికి స్వహృదయనిహిత పరమార్థదానము గావింప రామమిశ్రుఁ డేతెంచి యాతనిదర్శనముఁ బడయఁజాలక యాఱునెలలకాల మతనికిఁ బ్రియమైన యలర్కశాకమును దెచ్చి పాచకున కిచ్చుచుండెను. అప్పటికిని దర్శనము లభింపకపోఁగా ఖిన్నుఁడై రామమిశ్రుఁ డొక్కనాఁడు శాకమును దేమానెను. ఆనాఁటి భోజనమున నా శాకము లేకపోఁగా యామునుఁడు 'నేఁడేల యా శాకమును వండవైతి' వని వంటవాని నడిగెను.

---

1. తథేతి వృద్ధం విహితప్రతిజ్ఞం సతార్కికన్యాయవిదాహ బాలః;
అత్రోత్తరం దేహి జనన్యవంధ్యా తవేతి రాజాపిచ సార్వభౌమః.
సర్గ 16, శ్లో. 57.

2. అనంతరం సాధ్వితి సాఽఽలిలింగ మాం త్రాతు మాయాత ఇహేతి రాజ్ఞీ.
సర్గ 16, శ్లో. 66.

వాఁడు ‘ఒకానొక వృద్ధబ్రాహ్మణుఁడు మీ దర్శనము నపేక్షించి యీ శాకము నాఱునెలలనుండి ప్రతిదినమును దెచ్చి యిచ్చుచున్నాఁడు. నేఁ డేల తేఁడయ్యెనో యెఱుఁగ’ ననెను. ‘రే పాతని నాకడకుఁ గొనితె’ మ్మని యామునుఁ డాజ్ఞాపింపఁగా మఱునాఁడు పాచకుఁడు కూర తెచ్చినపాఱుని యామునునొద్దకుఁ దోడ్కొని పోయెను. ‘ఏల యనుదినము నలర్కశాకమును దెచ్చియిచ్చుచున్నావు? నీ కేమికావలెను?’ నని యామునుఁ డడుగఁగా — నాతఁడు ‘నాకేమియుఁ గోరికలు లేవు. మీ పూర్వులొక యపూర్వ నిధిని దాఁచియున్నారు. దానిని నీవు గ్రహింపుము’ అని చెప్పెను. ‘అందుకు నే నేమి చేయవలె’ నని యామునుఁ డడుగఁగా ‘అనుదినము నాలుగుగడియలకాలము నేను నీతో నేకాంతమున నుండవలెను. నీ మందిరములోనికి నా ప్రవేశమున కాటంకము కలుగకుండఁ జేయుము’ అని కోరెను. యామునుఁ డట్లుచేయ రామమిశ్రుఁ డాతని కష్టాదశాధ్యాయపరిమిత గీతోపనిషదర్థమును బదునెనిమిది దినములలో వివరించెను; ఏకాంతమునఁ జరమశ్లోకార్థమును బోధపరచెను. క్రమముగా విరక్తుఁడైన యామునేయుని వెంటఁ గొని శ్రీరంగమునకుఁ బోయి శ్రీరంగనాథునిఁ జూపి ‘ఇదియే మీ పూర్వు లార్జించి దాఁచిన నిధి’ యని రామమిశ్రుఁ డాతనికిఁ జెప్పెను; అతనికి ద్వయమంత్రము నుపదేశించెను. అంత యామునేయుఁ డానందకందళిత హృదయముతో రంగనాథుని సేవించి సర్వసంగములను ద్యజించి సన్న్యాసి యయ్యెను. (సర్గ 16.)

II పరమయోగి విలాసము :

కావేరిచెంగట వీరనారాయణమను నగర మొప్పుచుండెను. వీరనారాయణస్వామి యనుపేరి దైవ మచ్చట నెలకొనియుండును. ఆ నగరమున వేదవేదాంగపారగులు, పరమ భాగవతులు నగు జగతీసురులు చతుస్సహస్రసంఖ్యవారు నివసించుచుండిరి. వారిలో శొట్టైకులజుఁడగు నీశ్వరభట్టుఁడను వైష్ణవునకు శౌరిసేనాధినాయకుని యాదిమమంత్రియగు గజాస్యుని యంశమున ననుపమ గానవిద్యావిచక్షణుఁడు, యోగాసక్తుఁడు నగు కుమారుఁడు జన్మించి నాథముని యను పేరఁ బరఁగెను. అతనికిఁ బృశ్నిగర్భాంశజుఁడగు నీశ్వరమౌని జనించెను. అష్టాంగయోగ తత్పరులగు నా పితాపుత్రులు నిరంతరము వీరనారాయణస్వామి నారాధించుచుండి, ఆయన యనుమతిని సకల హరిమందిరములను, తీర్థములను సేవించుచుఁ బోయి యమునానదీ తటమునందు గోవర్ధనపురమున నెలకొని

యుండు బాలకృష్ణుని సేవించుచుఁ జాలదినము లుండిరి. వీరనారాయణస్వామి వారి వియోగమును సహింపఁ జాలక వారికిఁ గలలోఁ గానుపించి తన్నుఁ జూడఁ దిరిగి రమ్మనఁగా వారు వీరనారాయణపురమున కేతెంచిరి.

చిరకాలమునకుఁ దరువాత నాథముని తనకుమారు నీశ్వరమౌనిని జూచి ‘నీకు విష్ణుదేవుని సింహాసనాంశమునఁ గుమారుఁ డుదయింపఁ గలఁడు. వానికి యామునుఁడను నామము నిడు’ మనెను. తన శిష్యులగు కురుకేశుని, పుండరీకాక్షునిఁ గాంచి ‘ఇటమీఁదఁ బొడము నాపౌత్రునకు మీకు నే నుపదేశించిన సకల రహస్యార్థములను, యోగవిద్యను గూడ నుపదేశింపుఁ’ డని వారిని నియమించెను. అనంతరము కొంతకాలమునకు నాథముని పరంధామమును జేరెను.

అంతఁ గొన్నినాళ్ల కీశ్వరమౌనికిఁ గుమారుఁ డుదయించెను. ఈశ్వరముని వానికి యామునేయుఁడను పేరు పెట్టి, ఉపనయనము గావించి వేదాధ్యయనమునకై వాని నాచార్యునొద్దకుఁ బంపెను. ఆచార్యుఁడు తొలినాఁడు చదివినచదువునే మరలఁ జదువు మనఁగా యామునుఁడు నవ్వుచు నింటికి వచ్చెను. వానిని గాంచి తండ్రి ‘చదువలేదా’యని యాతని నదలించెను. యామునబాలుఁడు ‘నాయనా, నిన్నఁ జెప్పినదే నేఁడుఁ జెప్పెడివి. నే నటఁ బోయి చదువను’. అనఁగాఁ దండ్రి ‘నిన్న చెప్పినది వచ్చునా; చెప్పుము’ అనెను. అతఁడు ఇంతయుఁ గడమలేకుండ నంతయుఁ జెప్పెను. తండ్రి విని మిక్కిలి వెఱఁగంది కుమారుని కఖిలవేదములు చెప్పించి పరిణయ మొనరించెను. తరువాత యామునుఁడు భాష్యగురుఁడను విద్వాంసునొద్ద శాస్త్రములను జదువుచుండెను.

చోళరాజుకడ నాతనికి శాస్త్రములను వివరించుచు హితుఁడును, పురోహితుఁడును నగుపండితుఁ డొకఁ డుండెను. అతఁడు తనతో వాదింపఁజాలని విద్వాంసులయొద్ద పన్నుఁ దీసికొనుచుండువాఁడు. యామునుఁడు చదువుచున్నకాలమున నా రాజపురోహితుఁడు భటులచేత భాష్యగురునికిఁ బన్ను పంపుమని బిరుదదీపితమైన పత్రికను బంపెను. దానిని జూచుచు భాష్యగురుఁడు ఖిన్నుఁడై యుండఁగా యామునుఁ

డాపత్రికను జూచి పెలుచఁ గోపించి దానిని బలిమిఁ గైకొని చించి పాఱవైచి తన బిరుదుపత్రమును బంపెను. అది చూచి పురోహితుఁడు దానిని రాజుముందరఁ బెట్టి యా వృత్తాంతము వినిపింపఁగా, రాజు యామునేయుని రప్పించి, ఆతఁడు తన బిరుదములను బ్రకటింపఁగా 'నీవు మా పురోహితునితో వాదించి గెలువవలయు' ననెను. యామునుఁ డందు కంగీకరించెను. అంతట నరపతి విద్వాంసులను రప్పించి తన పట్టపు దేవితోఁ గొలువు దీరి ఆ యిరువురిని వాదింపఁ గోరెను. అపుడు రాణి యామునేయునిఁ గాంచి రాజుతో 'ఈ ఘనుఁ డవశ్యము గెలుచును. గెలువఁడేని నీ నగరి కుక్కలకెల్ల వండిపెట్టెద' నని ప్రతిజ్ఞచేసెను. రాజును 'మా పురోహితుఁ డోడినచో నా రాజ్యములో సగము నీకిచ్చెద' నని శపథము చేసెను. తరువాత రాజపురోహితుఁడు యామునేయునితో 'నీవు కావన్నవానినెల్ల నే నవుననియు, నీ వవు నన్నవానినెల్ల నేను కావనియు నిలుపఁగలవాఁడను. కాకున్న, మా రాజు వీక్షింప నీ పాదుకతో నా నోటిపై వైవు' మనెను. 'మాట తప్పకుము సుమా' యని యామునేయుఁడు 'నిన్నుఁ గన్నతల్లి యవంధ్య; ఈ రాజు పట్టమహిషి పతివ్రత; ఈ రాజు సార్వభౌముఁడు. వీనినిఁ గాదను' మనెను. పురోహితుఁ డేదియుఁ గాదనఁజాలక యోడిపోయెను. అంతట విడువక యామునుఁడు శాస్త్రవిషయములలోఁ గూడ నా పురోహితునితో వాదించి గెలిచెను. అపుడు రాజపత్ని మెచ్చి యా యామునేయు నెత్తుకొని 'నన్నేల వచ్చితివి తండ్రీ' అనెను. అందువలన యామునేయునకు 'ఆళవందా' రను పేరు కలిగెను (ఆళ్వన్=ఏలుటకు, వందార్=వచ్చినవారు అని యర్థము). అంత యామునాచార్యుఁడు రాజపురోహితునిఁ జూచి 'నేను నిన్ను గెలిచితిని. నాపాదుకతో నిన్నుఁ గొట్టుమంటివి. కాని, నిన్నుఁ గొట్ట నేమిటికి? రాజపురోహితుఁడ వని నిన్నుఁ గాచితి' ననెను. రాజు యామునాచార్యున కవనతుఁడై తన పురోహితు నాతనికి శిష్యునిఁగా నొనరించెను; తన శపథము చొప్పునఁ దేవికి రాజ్యములో సగము పంచి యిచ్చెను. ఆ దేవి దానిని నెయ్యముతో యామునేయున కొసఁగెను. యామునేయుఁ డా యర్ధరాజ్యము నేలుచుండెను.

పుండరీకాక్షనియుక్తుఁడైన శ్రీరామమిశ్రుఁడు యామునేయుని విజయవార్త నెఱిఁగి రహస్యార్థముల నాతని కుపదేశింపవచ్చెను. కాని, మహైశ్వర్యమునందున్న యామునార్యుని కొలు వబ్బకపోవ నాతఁ డొక యుపాయము నాలోచించెను 'యామునాచార్యులకు మిక్కిలి ప్రియమైన శాకము ముండ్లములిచిత (ముండ్లముస్తె) కూర యని తెలిసి దాని నతఁడు తెచ్చి ప్రతిదినము నాఱునెలలకాల మిచ్చెను. కాని, యామున దర్శనము లభించినది కాదు. ఏమి చేయుటకుఁ దోఁపక యాతఁ డొకనాఁడు కూరను దెచ్చియిచ్చుట మానివైచెను. నాఁటి యారగింపు సమయమునఁ దన కిష్టమైన యా శాకము లేకుండుటచే దాని నేల వండలేదని యామునుఁడు పాచకుల నడుగ 'ఆఱునెలలనుండి యా కూర నొక వృద్ధవైష్ణవుఁడు కొనివచ్చి యిచ్చుచుండెను. నేఁ డాతఁడు దానినిఁ గొనిరాకపోయె' ననిరి. 'అతఁడు వచ్చిన రేపు నాకడకుఁ దోడుకొనిరం' డని యామునార్యుఁడు వారికిఁ జెప్పెను. మఱునాఁడు వారాతనిఁ దోతేర యామునుఁ డాతని పదముల కెఱఁగి 'దేవర యిట్లు చేయుటకుఁ గారణ మేమి?' యనఁగా నాతఁడు 'మీవారు నాయొద్ద నర్థనిక్షేప మునిచిరి. దానిని నీకుఁ దెలుపుటయే కాని మఱి యేదియుఁ గోరినవాఁడను గా' నని చెప్పెను. దానిని దెలుపుఁడని ప్రార్థింపఁగా దినక్రమమున శ్రీగీతలన్నియుఁ దేటపడ నాతఁ డానతిచ్చెను. యామునుఁ డదియంతయు మదిఁ జిగురించు కూర్మితో గ్రహించి, విష్ణుదేవుఁ బొందుట కుపాయ మానతీయ వేఁడెను. అపుడు పరమప్రీతుఁడై శ్రీరామమిశ్రుఁ డాతనికిఁ బ్రపత్తిమార్గమును దెలుపఁగా యామునదేశికుఁడు పరమవిరక్తుఁ డయ్యెను. అంతట శ్రీరామమిశ్రుఁడు యామునుని శ్రీరంగమునకుఁ దోడుకొనిపోయి రంగనాథుని సేవింపఁజేసి, 'ఈ మూర్తియే, మీ తాత లిడిన నిక్షేప' మని, ద్వయమును, రహస్యార్థములను ఉపదేశింపఁగా నాతఁడు సన్న్యాసియై యా రంగనాథుని హృదయసంగతునిఁ జేసికొని కృతార్థుఁ డయ్యెను. (ఆశ్వాసము 8.)

III ఆచార్యసూక్తి ముక్తావళి :

వీరనారాయణపురమున మన్నారు రాజగోపాలదేవుఁడు వాసమై వెలసియుండెను. ఆపురమున నీశ్వరభట్టను వైష్ణవుఁ డుండెను. అతనికి నాథమునియను పరమభక్తి ఘనుఁడగు కుమారుఁడు జననమందెను. అతని కీశ్వరముని పుట్టెను. నాథముని స్వకుటుంబసహితుఁడై తీర్థయాత్ర యొనరించుచు యమునానదీతీరమునందలి గోవర్ధనపురమున నెలకొనియున్న గోపకుమారుని కైంకర్యము సేయుచుఁ గొన్నినాళ్లుండెను. మన్నారు గోపాలదేవుఁడు నాథమునికిఁ గలలోఁ గనిపించి వీరనారాయణపురమునకు రమ్మని పిలువఁగా మరల వీరనారాయణపురమునకు వచ్చి యచ్చట నివసించుచుండెను. ... నాథముని తనకుమారుడైన ఈశ్వరముని నవలోకించి 'నీకస్మత్సమానుఁడగు కుమారుఁ డుదయించును. వానికి యమునత్తురవరను నామము నిడు' మని యానతిచ్చెను. అంత, 'మీకు నేనుపదేశించిన దర్శనతాత్పర్యయోగరహస్యార్థ విశేషములన్నియు యామునేయున కుపదేశింపుఁ' డని తన శిష్యులను నియోగించెను. నాథముని పరమపదమును జెందిన తరువాత నాథముని శిష్యుఁడగు పుండరీకాక్షుఁడును తన ప్రియశిష్యుఁడగు శ్రీరామమిశ్రుని 'నాథముని కుమారుఁడైన యీశ్వరముని కుదయించు పుత్రునకు యమునత్తురవరను పేరుపెట్టి యాతనికి దర్శనతాత్పర్యాది సర్వహితోపదేశ మాచరింపు' మని యాజ్ఞాపించి పరంధామమును జేరెను.

ఈశ్వరమునికిఁ గుమారుఁ డుదయించెను. ఆవార్త విని శ్రీరామమిశ్రుఁ డీశ్వరముని నివాసమున కేతెంచి యా బాలకునికి యమునత్తురవరను పేరుపెట్టించి విష్ణులక్షణసంస్కారవిధి కావించి, శిశువు కుడిచెవిని మంత్రములు చెప్పి పోయెను. ఈశ్వరముని కుమారుని కుపనయనానంతరము వేదాధ్యయన మారంభించి యొక్కసంత చెప్పఁగాఁ జెప్పి, రెండవసంత చెప్పనాతఁడు చెప్పఁడయ్యెను. అదేమని తండ్రియడుగఁ 'జెప్పినది మరలఁ జెప్ప'ననెను. 'మున్ను చెప్పినది చెప్పు' మనఁగాఁ జెప్పినదంతయు సరిగాఁ జెప్పెను. వాని మేధకుఁ దండ్రి హర్షించి యెల్ల వేదముల నొకసారి వినిపించెను. ఇట్లధీతామ్నాయుఁడై యతఁడు తండ్రికడనే అర్థశాస్త్రత్రయ మధికరించి వక్తయై విలసిల్లెను. అనంతరము తండ్రి యతనికిఁ వివాహముచేసి వైకుంఠము నలంకరించెను.

పదపడి యామునార్యుఁడు మహాభాష్యభట్టరుకడ కేఁగి పాతంజలభాష్యమును జదువుచుండెను. ఒకనాఁడు చోళరాజు పురోహితుఁడు ఆక్కియాళ్వాను (విద్వజ్జనకోలాహలుఁడు) అను సర్వజ్ఞమాని దశబంధమిమ్మని తరువుకానిచేఁ జీటిఁ బంచినఁ గని భాష్యగురుఁడు విచారముతో నుండెను. యామునార్యుఁ డది గ్రహించి తరువుచీటిని గొని చదివి దానిని జించి పాఱవైచెను. తరువుకాఁడు పోయి ఆక్కియాళ్వానున కావృత్తాంతముఁ దెలిపెను. అతఁ డలిగి ఆబాలుఁడు కవియో, విద్వాంసుఁడో పోయి కనుఁగొనిరమ్మని మరల వానిని బంపెను. వాఁడు యామునార్యునికడకుఁ బోయి భయభక్తులతో 'మహాత్మా, విద్వజ్జనకోలాహలుఁడు నీవు కవీంద్రుఁడవో, తంత్రపారగుఁడవో తెలిసికొనిరమ్మనె' నని విన్నవింపఁగా అతఁడు,

> 'న వయం కవయస్తు కేవలం న వయం కేవలతంత్రపారగాః;
> అపితు ప్రతివాదివారణ ప్రకటాటోపవిపాటనక్షమాః.'

అను శ్లోకమును జీటిపై వ్రాసి యిచ్చెను. వాఁడు దానినిఁ గొనిపోయి రాజపురోహితున కిచ్చెను. అతఁ డా చీటిని రాజునకుఁ జూపి 'అతఁడు ప్రబల పండితుఁడు. అతని నిచ్చోటికిఁ బిలిపింపుఁ' డని యాతనిఁ గోరెను. రాజు 'వేగ ర'మ్మని యామునాచార్యున కాజ్ఞాపత్రికఁ బంపెను. యామునార్యుఁడు రాజు పంపిన పత్రికను సైతముఁ జించి పాఱవైచెను. భటుఁ డావృత్తాంతమును రాజునకుఁ జెప్ప నాతఁడు యామునాచార్యుఁడు సామాన్యుఁడు కాఁడని తలంచి యాందోళికం బంచి రావించి సముచితప్రకారమున గౌరవించెను. అపుడు రాజపురోహితుఁ 'డితనికి మీమాంసాశాస్త్రపరిశ్రమము గలదో లేదో' యని సంశయోక్తులు పలుక విని యామునుఁ డొక పత్రము మీఁద,

‘ఆశైలా దద్రికన్యా చరణ కిసలయన్యాసధన్యోపకంఠా
దారక్షోనీతసీతా ముఖకమలసముల్లాసహేతోశ్చ సేతోః ;
ఆచ ప్రాచ్యప్రతీచ్యక్షితిధరయుగళా దర్క-చంద్రావతంసా
న్మీమాంసాశాస్త్రయుగ్మశ్రమ ముదితమనా మృగ్యతాం మాదృశోఽన్యః’.

అను శ్లోకమును వ్రాసి యిచ్చెను. దానిని జదివి ‘యితఁ డఖర్వగర్వపర్వతారూఢుఁడు. నేను వాదులను జయించి శిరస్తాడనం బొనర్చుచున్న వాఁడ ; ఈ దారకుని జయించు టెంతపని’ యని యధిక్షేపించుచున్న రాజపురోహితునిం గని యామునార్యుఁడు ‘అసాక్షిక ప్రసంగంబున కుత్సహింప’ ననిన విని రాజు చోళమండలమునందలి దండి పండితులను బిలువఁ బంపెను. అంత నారా జంతఃపురంబునకుం జని యా సంగతి యంతయు తన పట్టమహిషి కెఱిఁగింప నామె మిగుల హర్షించి ‘ఇతఁ డజేయుఁడు. మన పురోహితుఁ డితని జయించునేని మనయింటి వేఁట కుక్కలకు మాంసాహారప్రదానాదివిహీనకృత్యముల నొనర్చుదాన’ నని ప్రతిన గావించెను. ‘మన పురోహితు నతఁడు జయించునేని యా మహాత్మున కర్ధరాజ్య మిచ్చెద’ నని రాజు పంతము పలికెను. మరునాఁడు రాజు సభలో ‘ఆక్కియాళ్వానుతోఁ దర్కింపు’ మని యామునార్యునిఁ గోరెను. యామునుఁడు పురోహితునితో ‘మన మొక శపథము చేసికొనుట మేలు. నే నాడు మూఁడుమాటల కాఱు తప్పులు నీవు చెప్పవలెను. నీవాడు మూఁడు మాటలకు నే నాఱుతప్పు లెంచెదను’ అనెను. అంతఁ బురోహితుఁడు ‘మొదట నీవు మూఁడు మాటలు పలుకు’ మనెను. అపుడు యామునుఁడు ‘నీ తల్లి వంధ్య గాదు. ఈ రాజు ధర్మాత్ముఁడు. ఈతని పత్ని పరమ పతివ్రత. ఈ మూఁడు మాటల కాఱు తప్పులు పలుకు’ మనెను. పురోహితుఁ డొక్క-మాటకైనఁ బ్రత్యుత్తర మీయలేక తలవంచుకొనెను. ‘నీవు ఆహితాగ్నివి ; రాజపురోహితుఁడవు ; వృద్ధుఁడవు ; కాన నీ శిరస్తాడనము చేయ’ నని యామునాచార్యుఁ డనఁగా సభాస్తారులు మెచ్చి యాయనకు బ్రహ్మరథము పట్టిరి. రాజాయన కర్ధరాజ్యము నొసఁగెను. అంత యామునుఁడు తన భార్యను బిలిపించుకొని సకల భోగానుభవముతో రాజ్యపాలనముఁ గావించుచుండెను. ఈ యుదంతమునంతయు విని శ్రీరామమిశ్రుఁ డొకనాఁడు

యామునున కలర్క-శాకము కరము ప్రియమని వంటవారివలనఁ దెలిసికొని యాశాకము నాఱునెలలు ప్రతిదినమును దెచ్చి యిచ్చుచుండెను. అనంతర మాతఁడు దానిని నాలుగు దినములు తేకపోఁగా యామునాచార్యుఁడు భోజనసమయమున ‘ఆశాక మేలవండలే’ దని వంటలవారి నడిగెను. ‘ఒకవృద్ధవైష్ణవుఁ డా కూర నాఱు నెలలనుండి తెచ్చుచుండి యిప్పుడుమానె’ నని వారు చెప్పిరి. ‘ఈమా ఱాతఁ డాకూరను దెచ్చినప్పుడు నా కెఱిఁగింపుఁ’ డనెను. మఱునాఁడు రామమిశ్రుఁడు శాకమును గొనిరాఁగా వారు యామునసూరికిఁ దెలిపిరి. వెంటనే ఆయన యా మహాత్ముని భక్తిపూర్వకముగా నర్చించి ‘మీ శుభాగమన ప్రయోజనమానతిం’ డని యడిగెను. ‘వత్సా, నా కెట్టివాంఛయు లేదు. మీ పెద్దలు సాటిలేని యత్యుత్తమమగు నిధిని గనుఁగొని దాఁచి దానిని నీకుఁ జూపుమని నాకుఁ జెప్పిరి. అది నా యధీనమున నున్నది. నీకు దానిని గాన్పించెదను ; రమ్ము. నీవు వచ్చువఱకు నేను నీకడకు వచ్చుచుండుట కభ్యంతరము లేకుండఁ జేయుము’ అనెను. యామునుఁ డట్లొనరింప, రామమిశ్రుఁ డన్వహము వచ్చుచు యామునార్యునకు గీతాపరమార్థమును, తత్త్వదర్శనైకోపాయమును, చరమార్థమును దెలుప నాతఁడు సర్వసంగములను ద్రుంచి రామమిశ్రునివెంట రంగసదనమునకుఁ బోయెను. అచ్చట రామమిశ్రుఁడు యామునాచార్యునకు శ్రీరంగని పాదపద్మములను జూపి ‘ఇది మీ తాత తండ్రులు గడించియుంచిన నిధి’ అని దాని మహామహిమను దెలిపి ‘దీనిని నీవు చేపట్టు’ మని చెప్పెను. యామునార్యుఁడు పరమానందభరితుఁడై శ్రీరంగనాథుని మూర్తియందుఁ దన యాత్మను నిలిపి సన్న్యసించి శ్రీరంగమున నివసించుచుండెను.

IV యామునాచార్య చరితము (సింగరార్యకృతము) :

యామునాచార్యుఁడు నాథమునికిఁ బౌత్రుఁడు ; ఈశ్వరమునికి పుత్రుఁడు. యామునుఁడు బాల్యమున నొక శ్రోత్రియునొద్ద వేదాధ్యయనము ప్రారంభించెను. కాని, తృప్తిలేనందున మఱునాఁడే యతనిని విడిచి వైష్ణవుఁడగు భాష్యదేశికునొద్ద విద్య నభ్యసింపసాగెను.

ఆకాలమునఁ జోళదేశపురాజునొద్ద రాజగురువగు విద్వత్కోలాహలుఁడను విద్వాంసుఁ డుండెను. అతఁడు తన బిరుదపత్రమును తక్కిన విద్వాంసులయొద్దకుఁ బంపుచు, వారివలన వార్షికములను రాఁబట్టుకొనుచుండువాఁడు. ఆతఁ డొకపుడు తన బిరుదపత్రమును భాష్యగురుని కడకుఁ బంపఁగా, దానిని యామునాచార్యుఁడు చూచి కోపించి చించి పాఱవైచెను. అంతతో నూఱకుండక యాతఁడు తాను మాయావాదివాగ్గర్వజిద్బిరుదు కలవాఁడ నని వివరించి జాబువ్రాసి, విద్వజ్జన కోలాహలుని కాతని భటునిమూలమునఁ బంపెను. భటుఁడు విద్వజ్జన కోలాహలున కీయంశము నెఱిఁగించి, యాజాబు నిచ్చెను. విద్వజ్జన కోలాహలుఁ డీయవమానమును భరింపఁజాలక యానగరమునుండి యెట కేని పోఁదలఁచెను. కాని చోళరా జతనిని వారించి 'మీరు పోనక్కఱలేదు. మీవంటివిద్వాంసుల నితఁ డవమానింపఁజాలరు. నేను యామునాచార్యునిచటికి రప్పించెదను. వాదమున నాతని నోడించి సుఖముండుఁడు' అని పలికి, యామునాచార్యునిఁ బిలిచికొనివచ్చుటకు భటులను బంపెను.

యమభటులఁబోలిన రాజసేవకులను జూచి భాష్యగురుఁడు మిగుల భయపడెను. అతఁడు యామునునిఁ జూచి 'నీవు చీటిని జించుటవలన నిట్టి ముప్పు వచ్చెను. విద్వజ్జన కోలాహలునితో వాదించి గెలువ నెవ్వరికిని శక్యముకాదు. వాదమున నోడినచో రాజు మనల నెట్లు దండించునో తెలియరాదు. మనము వెంటనే యిటనుండి పాఱిపోవుట మేలు' అని పలికెను. యామునుఁడుమాత్రము భయపడలేదు. తాను తప్పక వాదమున జయింపఁగలనని గురువునకు ధైర్యముచెప్పెను. తర్వాత గురుశిష్యు లిద్దఱును రాజభటులవెంట చోళరాజధానిని జేరిరి.

రాజధానియందలి రాజమార్గమునందు గురుశిష్యులు పోవుచుండఁగా సౌధాగ్రములనుండి పురస్త్రీలు యామునాచార్యునిఁ జూచుచు 'ఆహా! ఈబాలకుఁ డేనఁట విద్వజ్జనకోలాహలునితో వాదించును!' అని యాశ్చర్యపడుచుండ భాష్యగురుఁడును, యామునాచార్యుఁడును రాజాస్థానమునకు వచ్చిరి.

రాజు దేవేరి గొప్ప విష్ణుభక్తురాలు. యామునుఁడు వచ్చుటకు ముందే యాతనిఁగూర్చి యామె విని, యామునుఁడు సాక్షాత్తుగా విష్ణుస్వరూపుఁడనియు, అతఁడు వాదమునఁ దప్పక విజయము గాంచుననియు దృఢముగా నమ్మియుండెను. వాదమున గెలువఁగలనను ధైర్యమే లేనిచో నాతఁడు రాజగురుని చీటిని జించియుండఁడని తలఁచెను. ఆమె రాజుదగ్గఱకుఁ బోయి యామునుఁడే వాదమున గెల్చు ననెను. రాజు తన గురువే గెల్చునని యనెను. కొంతసే పిరువురును వాదించినపిదప, ప్రతినలు పట్టిరి. రాజగురువే గెల్చినయెడల తాను నగరి వేఁపులకు వండి పెట్టెదనని రాణి ప్రతినచేసెను. యామునుఁడే గెల్చినయెడల, తాను రాణి కర్ధరాజ్య మిచ్చునట్లు రాజు ప్రతిజ్ఞచేసెను. రాణియు, నామెకు హితురాండ్రగు బంధుస్త్రీలును, యామునునే వాదమునందు గెలిపింపవలెనని శ్రీరంగనాథుని, ఆయన దేవేరియగు శ్రీరంగనాయికను ప్రార్థించి పూజించిరి.

సభలో విద్వజ్జనకోలాహలుఁడు భాష్యగురుని, యామునుని హేళనచేసి నిందించెను. ధర్మసభలో నెదుటిపక్షమువారిని నిందించుట యధర్మమని పలుకుచు, యామునుఁడు రాజగురుని ప్రవర్తనను గర్హించెను. మఱియు యామునుఁడు 'ఆత్మస్తుతి యొనర్చుట యనుచితము. అట్లయ్యును, తన విషయము చెప్పక తీరని సందర్భ మేర్పడినందున చెప్పవలసివచ్చుచున్నది.' అని తన శక్తిసామర్థ్యముల నిట్లు వివరించెను: 'నీ వెవ్వఁడవు? ఎవ్వరిని మోసగించి యీ విద్వజ్జనకోలాహల బిరుదమునుఁ దెచ్చుకొంటివి? కట్నము లేల పుచ్చుకొనుచున్నావు? నీ బిరుదము నిప్పుడే తీసి పాఱవేయించెదను, చూడు' మని యామునుఁడు రాజగురువుతోఁ బలికెను.

పిదప రాజగురుఁడు 'నీవంటి బాలుఁడు వేదశాస్త్రములలో వాదించుట దుర్లభము. కాన, యుక్తివాదమునే సాగింతము. నీవవు నన్నది కాదని నేనందును. నే నోడినయెడల రాజుగారు నీ కాలి పాదుకతో నా నోరు మూయింపవచ్చును' అని పలికెను. పిదప యామునుఁడు

మూఁడు విషయములు చెప్పెను. అవి: 1. ఈరాజు ధర్మశాలి. 2. ఈరాజు దేవేరి పతివ్రత. 3. నీతల్లి గొడ్రాలు కాదు — అనునవి. విద్వజ్జనకోలాహలుఁడు వీనిని గాదనలేకపోయెను. అపుడు యామునుఁడే 'నీవు వీనిని గాదనలేకపోయితివికదా! ఈ విషయములు సరికావని నేనే సమర్థింతును చూడుము. 1. ఈరాజు పాపియని ప్రజలందఱనుచున్నారు. పాపములు లేక ప్రజాపాలనము చేయువాఁడు ధర్మి; కావున రాజు ధర్మి కానేరఁడు. 2. రాజు దేవేరి భర్తమాట వినక, అతని నెదిరించి పందెము నొడ్డెను. భర్త కెదురాడుట పతివ్రతల లక్షణము కాదు. కావున రాజుభార్య పతివ్రత కాఁజాలదు. 3. అపకీర్తికిఁ బాలయి, పండితులవలనఁ గష్టములను రాఁబట్టుచు వానివలనఁ గాలమునుగడుపు నీవు జీవన్మృతుఁడవు. కావున నీతల్లి గొడ్రాలే యగును' అని పలికెను.

యామునుని యుక్తులకు సభ్యులందఱును మిక్కిలి యాశ్చర్యపడిరి. చోళరాజు సంతసించి, తనపందెము మేరకు దేవేరి కర్ధరాజ్యము నొసంగెను. ఆమె యా రాజ్యమును యామునాచార్యునకు సమర్పించెను. యామునుని విజయమునుగాంచి తండ్రి యాతనిని మిగులఁ బ్రశంసించెను.

యామునుఁడు తనకు లభించిన రాజ్యమును బాలించుచు, సుఖము లనుభవించుచుండి పారలౌకిక విచారమున శ్రద్ధ లేకయుండెను.

రామమిశ్రుఁడు తన గురువగు పుండరీకాక్షుని యాజ్ఞ ననుసరించి లౌకిక సుఖములందు మునిఁగియున్న యామునునికిఁ దత్త్వము నుపదేశింపఁగోరెను. రాజదర్శనము సులభము కాదు. యామునునికి ముస్తెకూరపయి మక్కువ మెక్కువయని రామమిశ్రునకుఁ దెలియును. కావున నతఁడు ప్రతిదినము ముస్తెకూర తెచ్చి యామునుని పాచకున కిచ్చుచుండెను. అతఁడు దానిని వండి యామునునికిఁ బెట్టుచుండెను. ఇట్లాఱు మాసములు గడచెను. ఒకనాఁడు రామమిశ్రుఁడా కూరను దెచ్చి యీయనందునఁ బాచకుఁడా కూరలేని భోజనమునే యామునునికిఁ బెట్టెను. 'నేఁడు ముస్తెకూర నేల వండలేదు?' అని యామునుఁ డడుగఁగా, పాచకుఁడు 'ప్రభూ! ప్రతిదినము వృద్ధబ్రాహ్మణుఁ డొకఁ డాఱు నెలలనుండి

యీ కూరను దెచ్చియిచ్చుచుండుటచే వండి తమకుఁ బెట్టుచుంటిమి. ఈదిన మాతఁడు కూరను దెచ్చియీయనందున నది లేకపోయినది' అనెను. 'సరియే! అతఁడు మరల వచ్చినయెడల నాయొద్దకుఁ దీసికొనిరమ్ము' అని యామునుఁ డనెను.

పిదప రామమిశ్రుఁడు యామునునియొద్దకుఁ బోఁగా, యామునుఁడు రామమిశ్రుని పాదములపయిఁ బడి 'వచ్చినకార్య మేమి?' అని ప్రశ్నించెను. 'మీపెద్దలు మీకై సంపాదించియుంచిన నిధిని మీకుఁ జూపుటకు వచ్చితిని. ఇంతకంటె వేఱొకపని లేదు' అని రామమిశ్రుఁడు సమాధాన మొసఁగి యామునుని శ్రీరంగక్షేత్రమునకుఁ దీసికొనిపోయి శ్రీరంగనాథస్వామిని జూపి 'ఇదియే మీ పెద్దలు సంపాదించియుంచిన నిధి' యని తెల్పెను.

V ఆముక్తమాల్యద :

పూర్వము పాండ్యదేశాధీశులలో నొక్కఁడు శివభక్తితత్పరుఁడై శివునిఁ బరమదైవముగా నారాధించుచు, నిరంతరము జంగమార్చనము గావించుచు, తన సర్వస్వమును వారి కర్పించుచు వీరశైవము నవలంబించియుండెను. ఆరాజు పట్టపుదేవి విష్ణువును బరదైవముగా భావించి నిరంతరము విష్ణుపూజనము గావించుచు, విష్ణుప్రియములగు వ్రతముల నాచరించుచు, విష్ణుభక్తుల నర్చించుచు నుండెడిది. తన భర్త విష్ణుభక్తుఁడుకామి కామె వ్యథ చెందెడిది; అట్లయ్యును, పతివ్రతయై భర్తకుఁ గన్ను, మనస్సు తనియ నత్యంతము ప్రియమగునట్లు ప్రవర్తిల్లుచుండెడిది.

ఆదేశములో విష్ణుభక్తుఁడగు విప్రకుమారుఁ డొకఁడుండెను. ఆతఁడు చిన్ననాఁడే గురువులకడ వేదశాస్త్రాది విద్యల నభ్యసించుచుండెను. విష్ణుదేవుని ప్రేరణమున నతని కారాజుసభ కేఁగి యచటిశైవులతో వాదించి వారిని జయించి యారాజును విష్ణుభక్తునిఁగాఁ జేయవలెనను తలఁపు గలుగఁగా నాతఁడు రాణివాసముకడ కేఁగి దానధర్మపరురాలైన యా రాజపత్నికి దౌవారిక ముఖమున నాశీర్వచనాక్షతములను, 'వైదేశికుఁడ

నగు వైష్ణవవటుఁడను; వాది గలిగిన విష్ణుతత్త్వమే పరతత్త్వమని వాదించి గెలిచెదను. రాజు విష్ణుభక్తి విముఖుఁడు. వైష్ణవుని మనవి నాతనికి విన్నవింప నెవ్వరును వెఱతురు. నీవు విష్ణుభక్తిపరాయణవు; పతిహితాచారవు. కావున నీకు విన్నవించితిని. నీ విభుఁడు నీకు విధేయుఁడు. నాసంగతి నతనికి విన్నవించి నన్ను రప్పించి వాదము సేయింప నోపుదేని వాదించి నీ భర్తకు విష్ణుభక్తి పుట్టించి కృతార్థునిఁ గావించెద' నను విన్నపమును బంపెను. అందు కామె యలరి, నారాత్రి యేకాంతమున నావృత్తాంతమును బ్రాణేశున కెఱిఁగింపఁగా రాజు ఇట్టట్టుపడుచు 'ఎట్టెట్టూ! వైష్ణవవటువు వాదించి శివమతమును జయింపవచ్చెనా తాను! చూతము రప్పింపు' మనెను. మఱునాఁడు కొలువున మగనితోనుండి రాణి యా బ్రాహ్మణకుమారునిఁ బిలిపించెను.

ఆవైష్ణవ బ్రహ్మచారి ద్వారముఁ బ్రవేశించి యచటనున్న యొక్క రావిచెట్టును గని, దానిని వాదసాక్షిగా నుండ వేఁడి లోనికిఁ జని వీరశైవ వేషముతో సింహాసనము నధిష్ఠించియున్న పాండ్య రాజును జూచెను; అంత వినయముతో రాజును సమీపించి యజ్ఞోపవీతమును గానుకిచ్చి కూర్చుండెను. రా జాతని నాదరింపక సంరంభముతో 'ఓయీ, నీ వింతయైన లేవు. పరతత్త్వనిర్ణయము నీకు సాధ్యమా! వాదమున నోడితివా నీవు మొఱపెట్టుచున్నను లింగమును నీ మెడకు వ్రేలఁగట్టింపక మానను. ఈసంగతిని గ్రహించి మాటాడుము. వాదులమని చెప్పించుకొని వచ్చి, రాజసభలలోఁ బ్రవేశించి, ఓడిపోయినచో నేమయిన నిండని సిగ్గుమాలినవారై యాచించు నట్టివారు బ్రాహ్మణులు. నామతము వారోడినచో వారును, నేనును విభూతి రుద్రాక్షలతోపాటు శైవమును ద్యజించి తప్తముద్రాంకనములను బొంది వైష్ణవుల మయ్యెదము' అని, భార్యను గని 'నీ విద్వాంసుఁడోడిన యెడల నీకును నీతనిగతియే' అనెను. రాణి 'పంచభూతములు సాక్షిగా మీ మాట కొప్పుకొంటిని. మీరును మీ మాటను దప్పక పాటింపవలెను' అనెను. అంత నా బ్రహ్మచారి వినయముతో 'దేవా, ఇట్లనవలదు. కడుపుఁగూటికోసము నే నిక్కడికి రాలేదు. నే నెవరిని బోషింపవలెను? బ్రహ్మచారికి భిక్షాజీవిక విధి నిర్ణయించియున్నాఁడే

కదా! సర్వభూతాంతర్యామి యగు భగవంతుఁడు నన్నిందుకుఁ బ్రేరణ చేసినాఁడు. ఆతని పలుకులే నానోటఁ బలికెదను. అవియే బొంకులయిన నేనేమి చేయఁగలను? ఎట్లయినను మంచిదే. ఒక్కసంగతి: నాకుఁ బరాజయము కలిగెనా అమ్మగారు తెచ్చినవాఁడని నన్నింతయైనఁ గనికరింపవలదు. ఎట్లెట్లు చేయవలయునో అట్లట్లు చేయుము.' అని యులుకువిడిచి పలికి, వాదమును సాగించి వరుసగా నెల్ల పరవాదుల సిద్ధాంతములను ఖండించి విష్ణుదేవుఁడే పరతత్త్వమని, విశిష్టాద్వైతమే మతమని ప్రతిష్ఠాపించెను. అపు డెదుటనున్న రావిచెట్టునుండి 'రాజా, ఇది సత్యము. నారాయణుఁడే పరతత్త్వము. ఆ దైవమును సేవింపుము' అను వాక్కు వినవచ్చెను.

అంత రా జాతని మహత్త్వమునకు సంతోషించి, విష్ణుభక్తిభరితుఁడై, పాండ్యమండలమునకు భాగినేయుఁడే పట్టార్హుఁడని, బ్రహ్మచారియగు నాతనికిఁ దన కనిష్ఠసోదరి నిచ్చి పెండ్లిచేసి, అరణముగాఁ దన రాజ్యమున నర్ధాంశము నొసఁగెను. ప్రాప్తరాజ్యుఁడయి అంగీకృతక్షత్రధర్ముఁడగు యామున ప్రభువు వర్షాసమయముఁ గడపి శరదృతువున దిగ్విజయయాత్ర యొనరించి శత్రువులను జయించి యజ్ఞములు సేసి, దానాది సత్కార్యము లొనరించుచు రాజ్యభోగముల ననుభవించుచు నిర్విచారుఁడై సుఖముండెను.

యామున పితామహుఁడైన నాథమునికి శిష్యుఁడగు పుండరీకాక్షునకుఁ బ్రియశిష్యుఁడైన శ్రీరామమిశ్రుఁడు తన పరమగురు పౌత్రునకుఁ గలిగిన రాజ్యబంధమునకు వగచి, ఉపాయమున నాతని మనమును యోగసామ్రాజ్యము వంకకు మరల్పఁ దలఁచి ముండ్లయుచ్చింతకూరను దెచ్చి యొక వైష్ణవుఁడు కానుకిచ్చెనని వంటవారిచేతఁ బంపఁగా యామునుఁడు ప్రియపడి దానిని వండించి తినెను. రామమిశ్రుఁడు కొన్నాళ్ళిట్టు లాకూరను దెచ్చియిచ్చుచుండెను. ఒకనాఁ డాతఁడు భోజనసమయమున నాకూరను దినుచు, 'భోజనానంతర మాకూరఁ దెచ్చు భాగవతుని మమ్ముఁ గాన్పింపుఁ' డని వంటవారికిఁ జెప్పెను. వా రట్లుసేయ, యామునార్యుఁ డాతనికి నమస్కరించి, ఆ తీరునఁ గూర తెచ్చియిచ్చుటకుఁ గారణ మడు

గంగా-నాతఁడు 'రాజా, మీ పెద్దలు కూడఁబెట్టిన నిధి కావేరినదియందలి ద్వీపమగు శ్రీరంగమున నున్నది. దానిని నీకుఁ జూపవచ్చితిని. నిధి నాకెందు కందువేమో. నిధులు, నాకరములు రాజులసొమ్ము. దాని నేకాంతమున నీకొక్కనికే చూపవలెను.' అనఁగా సంతసించి యతని వెంట సేనాసమేతుఁడై శ్రీరంగమున కేఁగి శ్రీరంగనాథుని సేవించి శ్రీరామమిశ్రునివైపు చూడఁగా. నాతఁడు 'మీ పెద్దలు కూర్చిన నిక్షేప మిదియే. దీనిని గ్రహింపు' మని శ్రీరంగనిపాదయుగ్మమును జూపెను. యామునుఁడంత భ్రాంతి విముక్తుఁడై, నిర్వేదముతో 'నీ వెవ్వఁడ' వని ఆయన నడిగెను. 'నేను మీ పితామహుఁడగు నాథమునికిఁ బ్రశిష్యుఁడను. ఆయన, నీవు జన్మింపనున్నావని గ్రహించి, భాగవతవతంసమగు నీచేత విశిష్టాద్వైతము సకలభూతహితముగా వెలయఁగలదని నిశ్చయించి నీకు ద్వయముపదేశింపుమని తన శిష్యుఁడగు పుండరీకాక్షున కుపదేశించెను. అతఁడు భోగాసక్తుఁడవైన నిన్నుపాయమునఁ దెలిపి నీ కుపదేశింపుమని నాకాదేశించెను.' అనఁగా, యామునుఁ డాతనికి సాష్టాంగనమస్కారము కావించి యతని చేతఁ బంచసంస్కార సంస్కృతుఁడై సేనానివేశమునకు వచ్చి రాజ్యమును గుమారున కొసఁగి, యతనికి రాజనీతిని బోధించి సన్న్యాసమును స్వీకరించెను. ఆ. 4.

VI గురుపరంపరా ప్రభావము (తమిళము)

1. యామునాచార్యుని జననమునకు సంబంధించిన వృత్తాంతము :

ద్రావిడదేశమందలి దివ్యక్షేత్రములలో నొకటియగు వీరనారాయణపురమున[1] శ్రీమహావిష్ణువు మన్నారుదేవుఁడను పేరుతో వెలసియుండెను. నిరంతరము నా దేవుని సేవించుచు నా పురమున నీశ్వరభట్టాళ్వారను వైష్ణవోత్తముఁ డొకఁ డుండెను. అతనికి నాథముని యను కుమారుఁడు జనించెను. అతఁడు ద్రావిడవేదముల నుద్ధరించి ప్రవర్తింపఁ జేయుటకై తిరువేంగడనాథుని దివ్యాంశమున నవతరించినవాఁడు. సమస్తశాస్త్రములందు, సకలకళలయందు నతఁడు ప్రావీణ్యమును గడించి అష్టాంగయోగనిరతుఁడై యుండెను. అణిమాద్యష్టసిద్ధులు నాతనికి

1. కాట్టుమన్నార్ కోయిల్ అనునది దీని యిప్పటి పేరు. ఇది దక్షిణ-ఆర్కాటు జిల్లాలో నున్నది.

హస్తగతములై యుండినవి. ఆతని కీశ్వరముని యను పుత్త్రుఁ డుద్భవించెను. ఆ తాతతండ్రి కుమారులు మువ్వురు మన్నారుదేవునికిఁ గైంకర్యముల నొనరించుచుండిరి.

కొంతకాలమునకు నాథమునికి నుత్తరదేశ దివ్యక్షేత్ర యాత్ర గావింప బుద్ధి జనింపఁగా మన్నారుదేవు ననుమతినిగొని, తండ్రికుమారులతో, సకుటుంబముగా బయలుదేరి క్రమముగా ననేక పుణ్యక్షేత్రములను దర్శించుచు యమునాతీరమందలి గోవర్ధనపురమును జేరి, అచట నెలకొని యున్న యమునైత్తురైవరును (ఇది శ్రీకృష్ణుని ద్రావిడనామము) బూజించుచుఁ గొన్నాళ్లు నివసించియుండెను. ఆ సమయమున నొకనాఁటిరాత్రి మన్నారుదేవుఁడు నాథముని స్వప్నమున సాక్షాత్కరించి వీరనారాయణపురమునకు మరలిరమ్మని సెలవిచ్చెను. అంత మఱునాఁడు నాథముని యమునైత్తురైవరు సన్నిధిని మన్నారుదేవుని యభిలషితము నెఱుకపరిచి, ఆదేవు ననుమతిని బొంది కుటుంబసహితముగాఁ దరలి మార్గమందలి దివ్యక్షేత్రములను సందర్శించుచుఁ గొన్నిదినములకు వీరనారాయణపురమునకుఁ జేరి యచటఁ బూర్వమువలె మన్నారుదేవునకు వివిధములగు కైంకర్యముల నాచరించుచు, పండితులతో శాస్త్రార్థములను జేయుచు, ఉయ్యక్కొండార్, (పుండరీకాక్షముని), కురుకైక్కావలప్పన్ (కురుకేశుఁడు) మున్నగు గుణవంతులగు శిష్యులకుఁ బరమార్థతత్త్వమును వివరించుచుఁ బ్రొద్దులు గడపుచుండెను.

అనంతరము నాథముని ఖిలములైపోయి యుండిన యాళ్వారుల దివ్యప్రబంధములను నమ్మాళ్వార్ దివ్యవాణినుండి గ్రహించి యుద్ధరించెను. ఆయన యనుగ్రహమునఁ దద్దివ్యశక్తిచేఁ గల్పింపఁబడిన భవిష్యదాచార్యపురుషుఁడగు శ్రీరామానుజుల విగ్రహమును బడసెను. అది మొదలుకొని, దివ్యప్రబంధములను, దివ్యదర్శనములను శిష్యులమూలమున లోకమునఁ బ్రవర్తిల్లఁ జేయుచుండెను.

నాథముని, యవసానపూర్వసమయమున నొకనాఁడు కురుకైక్కావలప్పనిఁబిలిచి యతనికి యోగవిద్యను సరహస్యముగానుపదేశించెను;

ఉయ్యక్కొండాను నాహ్వానించి శాస్త్రములను, తిరువాయ్‌మొళ్ళి మొదలయిన దివ్యప్రబంధములను బ్రవర్తిల్లఁజేయుచుండుమని చెప్పెను. తన కుమారుఁడగు నీశ్వరమునిని జేరరమ్మని 'నీ కొక కుమారుఁడు పుట్టఁగలఁడు, వానికి నీవు యమునైత్తురైవరు అని పేరు పెట్టు' మనెను. అతఁడు మఱల ఉయ్యక్కొండానును బిలిచి నమ్మాళ్వారు తన కనుగ్రహించిన భవిష్యదాచార్యవిగ్రహము నాతని కిచ్చి 'దీని నీశ్వరముని కుమారునికి గుర్తుగా నొసంగు' మని కట్టడచేసెను. పదపడి, కురుకైకావలప్పనిఁ గని 'నీకు నే నుపదేశించిన దర్శన తాత్పర్య యోగ రహస్యార్థవిశేషముల నీశ్వరపుత్రుని కుపదేశింపు' మని నియమించెను.

ఉయ్యక్కొండాను తన యంతిమసమయమునఁ దన ప్రియశిష్యుఁడైన మణక్కాల్‌నంబిని జేరఁ బిలిచి, నాథముని తనచేతికిచ్చిన భవిష్యదాచార్యవిగ్రహము నాతని కొసఁగి, 'నంబీ, మన యాచార్యులగు నాథముని తన యంత్యదశయం దీ విగ్రహమును నాచేతి కిచ్చి తన కుమారుఁడగు నీశ్వరమునికి జనింపఁబోవు కుమారకునకు యమునైత్తురైవ రను నామ మిడి, వానికి దివ్యప్రబంధములను, దివ్యదర్శనములను బోధించి యీ విగ్రహము నాతనికి గుర్తుగా నిమ్మని యాదేశించెను. తదాదేశమును నిర్వర్తింప మిగుల నాశగొనియుంటిని. కాని, నాజీవితకాలమున నీశ్వరమునికిఁ గుమారుఁ డవతరింపఁడయ్యెను. ఇఁక నాకార్యమును నిర్వర్తించు భారమును నీమీఁద నుంచుచున్నాను. మన యాచార్యుల యాజ్ఞను నీవు తప్పక పాలించవలె' నని చెప్పి యోగమార్గమునఁ బరంధామమును జేరెను.

ఉయ్యక్కొండాను నిర్యాణానంతరము కొంతకాలమున కీశ్వరమునికిఁ గుమారుఁ డుదయించెను. మణక్కాల్‌నంబి యావార్త విని తనగురువునాజ్ఞను బురస్కరించి పండ్రెండవదినమున నీశ్వరముని నివాసమున కరిగి, విష్ణుసూక్తములు పఠించుచు శిశువునకు స్నానము చేయించి, ఆ శిశువు కుడిచెవియందు, అష్టాక్షరిని, ద్వయమును ఉచ్చరించి, శిరస్సుమీఁదఁ దనచేతి నుంచి ద్వాదశాక్షరమంత్రమును జపించి,

అనంతరము పరమాచార్యుల యాదేశానుసార మాశిశువునకు యమునైత్తురైవ రను విష్ణుసంబంధమగు పేరు పెట్టెను.

2. యామునాచార్యుని పూర్వాశ్రమములకు సంబంధించిన వృత్తాంతము:

ఈశ్వరముని సముచితకాలములందు యమునైత్తురైవరుకు సన్నప్రాశన చౌలోపనయనాదులను జరిపెను; అయిదవయేఁడు రాఁగానే వేదములను జదువఁబంపెను. గురువు వేదమును సంతచెప్పఁగా యమునైత్తురైవరు సహాధ్యాయులతోఁ గలసి యొకమాఱు చెప్పెను. గురువు రెండవమాఱు సంతచెప్ప మేధావియు, ఏకసంధాగ్రాహియు నగు నాతఁడు వెంటనే తనయింటికిఁ దిరిగివచ్చెను. తండ్రి 'యేలవచ్చితి?' వని యడుగఁగా 'నాయనా, గురువు చెప్పినదానినే మఱలఁ జెప్పుచున్నాఁడు. వచ్చిన దానిని మఱలఁ జెప్పుట నాకిష్టములేదు. కావున నధ్యయనము చేయ నొల్లక వచ్చితి' ననెను. అంత నొక్కసంతతో నాతఁడు వేదములను క్రమాంతము సాంగోపాంగముగా నధ్యయనముచేసెను; అనంతర మాఱవయేఁట మహాభాష్యభట్టరునొద్ద శాస్త్రాభ్యాసము చేయుచుండెను.

ఆ దినములలో ఆక్కియాళ్వాను మహావిద్వాంసుఁడొకఁడు చోళరాజునకుఁ బురోహితుఁడై, ఆతని మన్ననలకుఁ బాత్రుఁడై యుండెను. అతఁడు విద్వజ్జనకోలాహలుఁ డను బిరుదు వహించి దేశమునందలి పండితులనందఱి నవమానించి, పీడించి, అక్రమముగాఁ బ్రతిసంవత్సరమును గప్పము రాఁబట్టుకొనుచుండెను. అతఁ డొకనాఁడు మహాభాష్యభట్టరు చెల్లించవలసిన కప్పమును రాఁబట్టి కొనితెచ్చుటకై యాతని పేర నొక తరువుచీటి వ్రాసియిచ్చి తన సేవకులను బంపెను. ఆచీటిని గని భాష్యభట్టరు భయపడి వడఁకుచుండ యమునైత్తురైవరు చూచి, యందుకుఁ గారణ మాయన నడిగి తెలిసికొని, తరువుచీటిని బుచ్చుకొని చించిపాఱవైచెను. అంత, తరువుకాండ్రు మరలిపోయి, యావర్తమానము నాక్కియాళ్వానుకుఁ జెప్ప నాతఁడు మండిపడి తన చీటిని జించినవాఁడు కేవలము కవియో, తంత్రపారగుఁడో తెలిసికొనిరం డని వారిని మరలఁ బంపెను. వారు పోయి యమునైత్తురైవరు నడుగఁగా నాతఁడు 'నవయం కవయస్తు కేవలం' అని మొదలిడుశ్లోకము నొక పత్రము

మీఁద వ్రాసి ఆక్కియాళ్వానుకుఁ బంపెను. ఆతఁడు దానిని గని 'నాకు నీవిధముగ వ్రాసిపంపు విద్వాంసుఁడుగూడ నీ దేశములో నున్నాఁడా,' యని యాశ్చర్యచకితుఁడై వెంటనే రాజునొద్ద కేఁగి యాచీటి నాతనికిఁ జూపెను. రాజు తోడనే 'మా యాస్థానమునకు రావలె' నని యమునైత్తురైవరుకు శాసనపత్ర మంపెను. దానిని సైత మాతఁడు ముక్కలు చేసి పాఱవైచెను. రా జాసంగతి విని నివ్వెఱపడి తన శాసనపత్రము నొక బాలకమాత్రుఁ డిట్లు చించివేయుటకుఁ గారణ మేమైయుండునా యని తన మంత్రులతో దీర్ఘముగా నాలోచించి, యేమియుఁ దోఁపక యంతిపురమునకుఁ బోయి యచటఁ జింతాక్రాంతుఁ డయియుండ, రాజపత్ని యతనిని సమీపించి యతఁ డట్లుండుటకు హేతువు నడిగి తెలిసికొని, యొకింత యాలోచించి 'విద్వాంసులకుఁ దగినమర్యాదను మీరు చూపనందున నాతఁ డట్లు చేసియుండునని నాకుఁ దోఁచుచున్న' దని చెప్పెను. రాజు 'అట్లే కావచ్చు'నని యెంచి యాతనిఁ గొనితేరఁ దన ముత్యాల పల్లకి నంపఁగా యమునైత్తురైవరు దాని నధిరోహించి రాజాస్థానమునకుఁ జనుదెంచి 'ఆశైలా దద్రికన్యా' అని మొదలిడు శ్లోకము నొక పత్రముపై వ్రాసి ఆక్కియాళ్వానుకుఁ జూపెను. అతఁ డది చదివి యత్యంతము నాగ్రహము నొందినవాఁడై యమునైత్తురైవరుతో వాదింప రాజు ననుమతిని వేఁడెను. అపుడు రాజు యమునైత్తురైవరును దన పురోహితునితో వాదింపఁగోరెను. అతఁడు 'మా వాదమునందలి జయాపజయములను నిర్ణయింపఁ గొందఱు విద్వాంసులు మధ్యవర్తులై యుండుట న్యాయ్య' మని రాజుతో ననియెను. రా జది యుచితమే యాని మధ్యవర్తిత్వమునకై కొందఱు మహావిద్వాంసులను రప్పించెను.

ఇంతలో రాజపత్ని యంతఃపురముననుండి జాలకమార్గమున యమునైత్తురైవరు ముఖమండలమును సందర్శించి, యబ్బురపాటుతో, రాజు నంతిపురమునకుఁ బిలిపించి 'దేవా, నే నాబాలకుని జాలకమార్గమునఁ గాంచితిని. అతఁ డొక సామాన్యబాలుఁడని తలఁపఁ జనదు. అతఁడు శుద్ధసత్త్వమయపరబ్రహ్మాంశసంభూతుఁడుగాఁ జూపట్టుచున్నాఁడు. మీ రాక్కియాళ్వానుమాట విని యతని శ్రీపాదముల కపచారము

కావించు టుచితముకా' దనెను. రా జామెపలుకుల నాలకించి 'పొలఁతీ, ఆ బాలుఁడు మన యాస్థానమునందు విద్వజ్జనుల సమక్షమున, మన పురోహితునితో వాదించి తనవాదమును నిలువఁ బెట్టుకొనఁ గలుగునేని, నీ వనినమాట సత్యమని భావింతును' అనెను. 'మీ రేల యిట్లందురు ? నే నిదే శపథము చేయుచున్నాను : అతఁడు జయమును గాంచకపోవునేని, అప్పటినుండి నేను మీ కుక్కలకు తిండిపెట్టుపనిని జేయుదును' అని రాణి దృఢముగాఁ బలికెను. అందుకు రా జొకింత కినుకఁ జెంది 'ఆక్కియాళ్వా నోడిపోవునేని నా రాజ్యమునఁ జక్కసగముపాలు పంచి యా బాలున కిచ్చెద' నని ప్రతిశపథము చేసెను. అంత రాజ్ఞి 'మన యీ శపథములసంగతి సభలోఁ బ్రకటింపక, పక్షపాతరహితమైన భావముతో వాదమును నడపించుటయే కాక, వాదసమయమున నన్నును మీ సమీపమున నుంచుకొనవలె' నని రాజును గోరెను. రా జందు కంగీకరించెను.

రాజు పండితోత్తములతో నిండిన కొలువుకూటమున కేతెంచి సతీసమేతముగ సింహాసనముమీఁదఁ గూర్చుండి యమునైత్తురైవరుతో వాద మారంభింప నాక్కియాళ్వాను నాదేశించెను.

అంత నాక్కియాళ్వాను సభ కభిముఖుఁడై యమునైత్తురైవరును జూచి, 'మీరు పాలబుగ్గలప్రాయమున నున్న బాలకునివలెఁ గానవచ్చుచున్నారు. మీకు శాస్త్రవిషయములను జర్చించు సామర్థ్యము గలదని యెవ్వరును దలఁపఁజాలరు. కావున, లౌకికములగు యుక్తివిషయములను మూఁడింటిని మీరు చెప్పుఁడు. వానిలో మీ రవునన్నదానిని నేను గాదందును; కాదన్నదాని నవునందును. ఇందు గెలిచినవాఁ డోడినవాని తలను దన్నును గాక! ఈ నియమముతో మనము వాదమును సాగింతము' అనెను. అంత యమునైత్తురైవరు చిఱునగవు మొగముతో :

'1. త్వన్మాతా నవంధ్యా (నీ తల్లి గొడ్రాలు కాదు) ;

2. రాజా సార్వభౌమః (రాజు సార్వభౌముఁడు);

3. రాజపత్నీ పతివ్రతా (రాజుభార్య పతివ్రత);'

అను నీమూఁడు వాక్యములను జెప్పి 'అయ్యా, ఈ మూఁడు విషయములలోఁ దొలిదాని నౌననియు, రెండవదానిని మూఁడవదానిని గాదనియు నిరూపించి మీ మాటను నిలువఁబెట్టికొనుఁ' డనెను. అక్కియాళ్వా నేమియుఁ జెప్పఁజాలక యెంత బుద్ధిహీనుఁడ నైతినని వగచుచు నూరకుండెను. అంతట యమునైత్తురైవరు 'ఏమయ్యా, యూరకున్నావు? నేను బాలుఁడ నని నామాటను బాటింపకయా; ఒండె, సమాధానము తోఁపకయా?' అని యడిగెను. 'మీ రడిగిన వానికి మీరే బదులు చెప్పినయెడల మీరు జయించిన ట్లగు' నని అక్కియాళ్వా ననెను:

అపుడు యమునైత్తురైవ రిట్లనెను:

1. మీతల్లి గొడ్రాలు. 'అపుత్రస్య గతి ర్నాస్తి' (పుత్రులు లేని వానికి గతులు లేవు) అని శాస్త్రములు చెప్పుచున్నవి. కావున, లోకములో జనులు పుత్త్రులను బడయుటకొఱకు అధికవ్యయప్రయాసలను సహించి వ్రతోపవాసములు, తీర్థయాత్రలు మొదలగు పుణ్యకార్యము లనేక మొనరింతురు. ఇట్లుండ, పుత్త్రుఁడై జననమందినవాఁడు తన్నుఁగని పెంచిన తలిదండ్రులకు గతులు గలిగించుగుణములు గలవాఁడు కాక కొఱమాలినవాఁ డైనచో నట్టివాని తలిదండ్రు లపుత్రకు లగుదురు. కాఁబట్టి పరహింసానిరతి, దురహంకారము ప్రబలియున్న మిమ్ముఁ గన్న తల్లి మిమ్ముఁ బదినెలలు మోసి ప్రయాసపడి ప్రసవించినను, మీరు సజ్జనగర్హ్యములగు కార్యముల నాచరించువా రగుటచే నాయమ్మ గొడ్రాలే యగును.

2. రాజు సార్వభౌముఁడు కాఁడు: ఈ రాజు చతుస్సముద్రముద్రితభూమండలమును బాలించువాఁడు కాఁడు; శత్రువు లెదిరించినపుడు స్థిరముగ నిలిచి పోరువాఁడును కాఁడు. బ్రహ్మాది దేవతల కధిపతియుఁ గాఁడు. కాఁబట్టి యీతఁడు సార్వభౌముఁడు కాఁడు. 'రాజా

రాష్ట్రకృతం పాపం, రాజపాపం పురోహితః' అని శాస్త్రములు పేర్కొనుచున్నవి. కాన, రాజు తన ప్రజలు పాపకార్యము లాచరింపకుండఁ జూడవలెను. అట్లుచేయకున్న వారి పాపములన్నియు రాజును జెందును. ఆయా సమయములందు రాజును ప్రబోధించి ప్రజలదోషముల నెఱుకపరచి వారిని శిక్షింపఁజేసి యాతనిని బాపదూరునిఁ జేయుట పురోహితునివిధి. అతఁ డట్లుచేయఁడేని రాజుపాపముకూడ వానినే యంటును. కాన, ఈ రాజు దుర్జనులైన మిమ్ముఁ బురోహితునిఁగా వరించి మీ మాటలను బాటించుచున్నాఁడు. అందువలన నీతనిని ధర్మపరుఁడని చెప్పుటకుఁగూడ నవకాశము లేదు.

3. రాజపత్ని పతివ్రత కాదు. నిరంతరము పతిక్షేమమునందే దృష్టియుంచి యాతనిమాట కెదురాడకుండు భార్యయే పతివ్రత యనఁదగినది. కాఁగా, ఈ రాజ్ఞి తన భర్తక్షేమమునకు హానికలుగున ట్లాతని రాజ్యము రెండు భాగము లగుటకు సమ్మతించి, వాదసాక్షియై సభకు వచ్చియున్నది. ఈమె నెట్లు పతివ్రత యనఁదగును? అదియును గాక, భార్య భర్తమాటను వేదవాక్యమువలెఁ బాటించవలెనని కదా ధర్మశాస్త్రము మొఱపెట్టుచున్నది. ఈమె తన మగని మాటను నమ్మకపోవుటయేకాక, ఆయనచేత శపథమునుగూడఁ జేయించినది. కావున నీమెను బతివ్రత యనుట కవకాశము లేదు.

ఆమాట లాలించి రాజదంపతు లొండొరుల మొగము లాలోకించి తా మంతఃపురమునఁ గావించుకొనిన శపథముసంగతి నీయన యెట్లు తెలిసికొనఁ గలిగె నని యాశ్చర్యమునొంది ఆయనను సర్వజ్ఞునిఁగా భావించి, ఆయన శ్రీపాదములయందే దృష్టి నుంచియుండిరి. అక్కియాళ్వానుసైత మాయన సర్వజ్ఞుఁడని తెలియకపోయితి నని చింతించుచు నవనత శిరస్కుఁడై మౌనమువహించి యుండెను.

అనంతర మాక్కియాళ్వానునిఁ గాంచి యమునైత్తురైవరు 'అయ్యా, మీరు కోరఁగా నేను మూఁడువాక్యములు చెప్పితిని. మీరును గొన్ని వాక్యము లడిగి జయమును బొందుటకు యత్నింపవలదా! ఆరంభముననే నాకు శాస్త్రజ్ఞానము కలదో లేదో యని సంశయించితిరి. ఇపుడు శాస్త్రములకు సంబంధించిన మూఁడు, అయిదు, ఒండె, యేడు సంగతు లడిగి నన్నోడింపుఁ' డనెను. అపు డాక్కియాళ్వా నొకింత ధైర్యముతోఁ దలయెత్తి శాస్త్రవిషయములను గొన్నింటి నడుగఁగా యమునైత్తురైవరు వానికిని దగిన సమాధానముల నొసఁగి యాక్కియాళ్వానునే యోడించెను. అంత, కొలువులోని పండితమండలి యమునైత్తురైవరు జయించినట్లు ప్రకటించెను.

అపుడు యమునైత్తురైవ రాక్కియాళ్వానుని బరికించి కుంజరభీకర మనఁబడిన సింహము గుండు చట్టువముక్రింద నణఁగిపోవు పిల్లియైపోయినదే యని, ఆతనియెడ జాలిగొని 'అయ్యా, పండితాగ్రేసరా, విచారింపకుము. లోకములో రాజాభిమానమునకుఁ బాత్రులయినవారును, వయోవృద్ధులైనవారును ఏకార్యము నొనరించినను దయాదాక్షిణ్యదూరులై తమ తప్పిదములను గనుఁగొనఁజాలరు. మీ రీవిషయమును బాగుగ నెఱిఁగినవారగుటచే 'మనము రాజాభిమానము గలవారముగదా! ఈ బాలకునిఁ దన్నితఱిమివేయవచ్చు' నని తలఁచి తగని ప్రతిజ్ఞ చేసితిరి. నేను దీని కంగీకరించిన వాఁడను కాను కావునను, చిన్న పెద్ద యను తారతమ్యమును బాటింపవలయు నను ధర్మ మతిక్రమింపఁగూడనిది కావునను నేను మిమ్ముఁ దాడనము చేయఁబో' ననెను. సభలోని ధీమంతులందఱు నా మాటలకు మెచ్చుకొని, ఆక్కియాళ్వాను బిరుదములను దొలఁగించి యమునైత్తురైవరును బ్రహ్మరథముమీఁద నెక్కించి రాజమందిరములోనికిఁ గొనిపోవుచుండ రాజపత్ని పరువిడివచ్చి 'నన్నేల నరుదెంచినవారా' (ఆళవందవర్=ఆళవందార్. అదిమొద లాయనకు ఆళవందార్ అను పేరు ప్రసిద్ధి

చెందినది.) యని మెత్తి కౌఁగిలించుకొని, ముద్దాడి, దృష్టిశాంతి కావించెను. అంత, ఆయన నంతఃపురములోనికిఁ గొనిపోయి రాజదంపతు లాయన పవిత్రవాక్కునుండి కొన్ని ధర్మములను గ్రహించి యానందించిరి. తరువాత రాజసభామండపమున మంత్రులను మున్నిడికొని తన రాజ్యమును విభాగించి, అర్ధరాజ్యమునకుఁ దామ్రశాసనము చెక్కించి యిచ్చి, యొక మంచి ముహూర్తమున యమునైత్తురైవరును సింహాసనముపయిఁ గూర్చుండఁబెట్టి యర్ధరాజ్యమునకుఁ బట్టముగట్టి తనమాటను జెల్లించెను.

కొన్ని యేండ్లకుఁ దరువాత, తండ్రి యీశ్వరముని యమునైత్తురైవరుకు వివాహము కావించెను. కుమారుఁడు రాజ్యభోగముల ననుభవించుచుండ నొకనాఁ డాతని యవతారవైభవమును, ఉయ్యక్కొండాను మణక్కాల్‌నంబి యొద్ద నతనికొఱకుఁ గొన్ని పురుషార్థముల నప్పగించిపోయి యుండుటయు నాతనికి సూక్ష్మముగాఁ దెలిపి తండ్రి వైకుంఠమును జేరెను. ఆవలఁ గాలక్రమమున యమునైత్తురైవరుకు తిరువరంగప్పెరుమాళరైయరు, దైవత్తుక్కరశునంబి, పిళ్లైయరశునంబి, శొట్టైనంబి యను కుమారులు నలువురు కలిగిరి. ఇట్లు యమునైత్తురైవరు భార్యాపుత్రులతో సకలసంపదలఁ దులదూఁగుచు రాజ్యము నేలుచుండెను.

యమునైత్తురైవరు-ఆళవందారు - నభ్యుదయవృత్తాంతమంతయు నాకర్ణించి మణక్కాల్‌నంబి పరమానందభరితుఁడై యాయనను సందర్శింపఁబోవ ద్వారపాలకాది సుభట సురక్షితమగు తదాస్థానములోనికిఁ బ్రవేశ మాతనికి లభింపకపోయినది. అంతట నంబి పాకశాలకుఁ బోయి ఆళవందారుకు మిక్కిలి ప్రియమైన శాకము 'తూతుళై' (ములుముస్తెకూర) యని పాచకులవలనఁ దెలిసికొని దానిని దినముతప్పక యాఱు మాసములు తెచ్చి సమర్పించుచుండెను. దానిని వండిపెట్టఁగా నాళవందారు ప్రతిదినము భుజించుచున్నను, తచ్ఛాక ప్రాప్తిమార్గము నింతయైన నాయన విచా

రింపకపోయెను. ఇట్లును తనకోరిక తీఱకపోఁగా నంబి నాలుగుదినములు
కూరను దెచ్చియిచ్చుట మానెను. ఆ దినములలో నాళవందారు భోజన
పదార్థములలో నా శాకము లేకపోఁగా దాని నేల వండలేదని పరిచారకు
నడిగెను. 'స్వామీ, ఆ శాకము నాఱునెలలనుండి యనుదినము నొక
వృద్ధ శ్రీవైష్ణవుఁడు తెచ్చియిచ్చుచుండి యిపుడేలనో తేమానినాఁడు'
అని పరిచారకుఁడు విన్నవించెను. 'ఆయన మరల వచ్చినయెడల
నాకుఁ దెలియఁజేయు'మని యాళవందారు వానికిఁ జెప్పెను. మాఱునాఁ
డా వైష్ణవుఁడు రాఁగాఁ బరిచారకుఁ డా సంగతి నాళవందారు కెఱుక
పఱచెను. వెంటనే యాతనిని దోడ్కొనిరాఁ బంచి యాళవందారు
ప్రత్యుత్థానాభివందనాదులతో నాతనిఁ దోడితెచ్చి సముచితాసనముపైఁ
గూర్చుండఁబెట్టి 'స్వామీ, మీ రింతకాలము తూతువై శాకమును నాకుఁ
దెచ్చియిచ్చుచుంటిరి. ఇందుకుఁ గారణము ధనాభిలాషయా, ఒండె,
క్షేత్రాభిలాషయా' యని నంబి నడిగెను. అతఁడు, 'మీ పూర్వులు
తామార్జించిన యర్థక్షేత్రములను మీకోసమని నాయొద్ద నుంచిపోవ
వానిని మీ కప్పగించుటకే తప్ప మీ యార్జనమున కాశపడి రాలేదు.
మీ పితామహులగు నాథమునులు మీ రవతరింపఁబోవుదురని తమ
దివ్యదృష్టిచే గ్రహించి తా మార్జించినదాని నంతయు మా యాచా
ర్యుల కైవస మొనరించి దానిని మీ కప్పగించవలెనని నియమించి
పరమపదమును జేరిరి. మా యాచార్యులును వారి జీవితకాలమున మీ
రవతరింపకపోవుటచే దానినంతయు నావశము కావించి మీ కిమ్మని
చెప్పిపోయిరి. నేనును మీ యవతారదర్శనము లభించునో లభింపదో
యని పరితాపముతోఁ జిరకాలము వేచియుంటిని. మీ రవతరించితి రన్న
వార్త విని, మీకుఁ బ్రాయము వచ్చినతోడనే మా యాచార్య పరమా
చార్యుల యాజ్ఞ నిర్వర్తించి కృతార్థుఁడను కాగలను గదా యని సంతసించి
యుంటిని. ఇంతలో, మీరు మహారాజపదవినందితి రనుసంగతి విని నా
సంతోషము సన్నగిల్లఁగా మిమ్ము స్వయముగాఁ జూడవలెనని తిన్నగా
నిచ్చటికే తెంచితిని. రాజాస్థానములోనికిఁ బ్రవేశము లభింపకపోఁగా
ఉపాయ మాలోచించి వేచియుండినచో నెన్నఁటికేని మీ దర్శనము

లభింపకపోవునా యను భావముతో నిట్లొనరించితిని; కాని, వేఱొండు
కోరిక నాకు లే'దని తెలియఁబలికెను.

అంత నాళవందారు లేచి మణక్కాల్ నంబి శ్రీపాదములకు
మ్రొక్కి 'దేవర దివ్యచిత్తానుసారము వాని నీ దాసున కనుగ్రహింపుఁ'
డని వేఁడెను. నంబి యా పలుకులకుఁ గర మలరి 'నాయనా, ఆ నిధియు
క్షేత్రముఁ దటాలున నప్పగింప సాధ్యముకానివి; నానాఁట, కాలక్రమ
మున నప్పగింపవలసినవి. కావున, వానిని మీ కప్పఁజెప్పువఱకు నను
దినము మీకడకు వచ్చుట కనుగ్రహించి నారాకపోకల కభ్యంతరము
గలిగింపకుండ ద్వారపాలకుల కాజ్ఞాపింపు'మనెను. ఆయన యట్లుకావిం
చెను. నంబి యనుదినము నాళవందారుకడ కేతెంచుచు నాయనకు సకల
స్మృతిసారమైన మనుస్మృతిని, సకలపురాణసారమైన శ్రీవిష్ణుపురాణ
మును సమగ్రముగా బోధించెను. అనంతర మిన్నింటిసారమును గరత
లామలకముగా విశదపరచు భగవద్గీత పదునెనిమిది యధ్యాయములను
సక్రమముగా సాంగోపాంగముగా బోధపరచెను. ఆళవందారు గీతోపనిష
త్సారమును గ్రహించిన యనంతరము మణక్కాల్ నంబికి సాష్టాంగముగా
నమస్కరించి, 'స్వామీ, ఇవియెల్లఁ బ్రతిపాదించు నా పరమవస్తువును
బ్రత్యక్షముగా దర్శించుట కుపాయము కలదా'యని యడుగఁగా నాతఁడు
'కల'దని, యాయన నేకాంతమునకుఁ గొనిపోయి చరమశ్లోకార్థమును
వివరించెను. అంత నాళవందారు హృదయము శరణాగతి తత్పరమై శుద్ధ
సాత్త్వికస్థితిని బొందినది కాఁగా, ఆయనకు సంసారముపై నరుచి ఏర్పడినది.
నంబి ఆళవందారు చిత్తపరివర్తనమును గుర్తించి, ఆయనను శ్రీరంగక్షేత్ర
మునకుఁ బిలుచుకొనిపోయి 'మీ పూర్వులు సమార్జించి దాఁచియుంచిన
యర్థమును, క్షేత్రమును గ్రహింపు'మని, శ్రీరంగని శ్రీపాదములను,
ఆయన దివ్యధామమును జూపెను. అంత నాళవందారు శ్రీరంగనాథుని
దివ్యమూర్తిని పాదాదికేశాంతము, కేశాదిపాదాంతము చక్కఁగా సంద
ర్శించి పరవశహృదయుఁడై జ్ఞానోదయముకాఁగా సంసారాదికము నెడ
విరక్తిఁజెంది సన్న్యాసమును స్వీకరించెను.

VI పరమభాగవతవిలాసము :

యామునాచార్యచరిత్ర మనుపేరుగల యింకొక సరసమైన తెనుఁగు పద్యరచనము గలదు. మదరాసు ప్రభుత్వలిఖిత పుస్తకభాండాగారమునందు R. 220, D. 2123, D. 2978 సంఖ్యలు గల దాని ప్రతులు మూఁడున్నవి. దానిని ముడుంబ రంగాచార్యుని పుత్త్రుఁడు శింగరాచార్యుఁడు రచించెను. దానికిఁ గృత్యవతరణిక లేదు ;

మ. ఉరువిద్యానిధి యామునార్యులు మహాయుక్తిక్రియాదక్షులై
హరిదంతంబులఁ బ్రజ్ఞచే వెలయు మాయావాది విద్వాంసునిర్-
నరనాథాగ్రణిమ్రోల గెల్చెనని నానాకోవిదుల్ ప్రస్తుతిం
తురు నా కావిధ మంతయుం దెలియ సంతోషంబునన్ బల్కవే.

అను పద్యముతో నది మొదలిడుచున్నది.

అంతమునఁగల 'ఇది శ్రీవత్సగోత్ర భట్టార్యశిష్య ముడుంబ రంగాచార్యపుత్త్ర శింగరాచార్యప్రణీతంబైన పర(మ)భాగవతవిలాసం బను దివ్య ప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.'

అను గద్యమువలన, కవి పరమభాగవతవిలాసమను ప్రబంధమును రచింపఁ దలఁచి, యామునాచార్యుని చరిత్రముతోఁ దన గ్రంథము నారంభించినట్లు తోఁచుచున్నది. కాఁబట్టి యా రచనము యామునాచార్య చరిత్రమును వర్ణించు ప్రథమాశ్వాస మాత్రమై, కృత్యవతరణిక లోపించిన, అసమగ్రమగు పరమభాగవతవిలాసముకాని 'యామునాచార్య చరిత్ర' మను ప్రత్యేక గ్రంథము కాదు.

అందు యామునుని జన్మము మొదలుకొని, ఆయన శ్రీరంగమున కేఁగి రంగేశుని దర్శించి సన్న్యసించువఱకుఁ గల వృత్తాంతము వర్ణింపఁబడినది.